కావ్యములు

		ప్రతి
ఋతుసంహారము, సాంధ్రటీక	...	1
కవిరాజీయము, వ్యక్తికావ్యము, టీక	...	1
కుమారసంభవము, సవ్యాఖ్యానము	...	1
డిట్టో ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	3
రాఘవపాండవీయము, చక్కనిప్రతి	...	4
బకకుమారచరిత్రము, చక్కనికూర్పు	...	1
నీతిశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0
నైషధము, సవ్యాఖ్యానము, 6 సర్గలు	...	2
పుష్పబాణవిలాసము, సటీక	...	0
పంచబాణవిజయము, చక్కనికూర్పు	...	0
సంస్కృత (నాగరిలిపి) బాలశిక్ష-తెలుగు అర్థము		
రామాయణము సంగ్రహసహితము	...	0
,, ఇంగ్లీషు అర్థము	...	0
సంస్కృత (నాగరిలిపి) బాలశిక్ష, తమిళార్థము	...	0
బిల్హణచరిత్ర, సటీక	...	1
భర్తృహరిసుభాషితము, సాంధ్రపద్యతాత్పర్యము	...	2
డిట్టో సవ్యాఖ్యానాంధ్రటీకాతాత్పర్యము, పేరుగ లక్ష్మణకవి, ఎలకూచి బాలసరస్వతి, పుష్పగిరి తిమ్మన - ఈముగ్గురి ఆంధ్రపద్యములుగూడ నిందు చేర్పఁబడినవి	...	5
భాషామంజరి, సటీక	...	0
భారవి, (కిరాతార్జునీయము) సవ్యాఖ్యానము, 6 సర్గలు	...	1
భారవి, ఆంధ్రటీకాతాత్పర్యవ్యాఖ్యానసహితము 6 సర్గలు	...	3
మణిమంజరీభేదిని, రామమయూరీంద్రవిరచితము	...	0
భోజచరిత్ర, ఆంధ్రటీకాతాత్పర్యము	...	5
మేఘసందేశము, సవ్యాఖ్యానము	...	0
,, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	1

శ్రీరస్తు

శైవిమినిభారతము

పిలల్లమర్తి పినవీరభద్రకవి

కృతము



చెన్నపురి:

వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము

1958

All Rights Reserved]

[*Price Rs.* 2—8—0

పీఠిక

పిల్లలమఱ్ఱివంశసంభూతుఁడై, గాదయామాత్యునికుమారుఁడై, పెదవీరన్నకసుఱ్ఱుఁడై, భారతీతీర్థులకు శిష్యుఁడై యొప్పునీపినవీరభద్రన జైమినిభారతాశ్వమేధపర్వమును దెనిఁగించిన సత్కవిశిరోమణి. ఈతనికవిత్వ మసమానమై, గంభీరతాత్పర్యాలంకృతమై యొప్పుచున్నది. ఈసత్కవి శృంగారశాకుంతలమనునామాంతరము గల శకుంతలాపరిణయమును రచించెను. ఇవిగాక మఱియుఁ బెక్కుగ్రంథములు రచించినట్లు శకుంతలాపరిణయమునంబలి యీపద్యమువలనఁ దెలియవచ్చుచున్నది.

సీ. "రచియించినాఁడవు రమణీయవాగ్రీతి
నవరసదర్పణం బభినవముగఁ
బలికినాఁడవు తేటపడఁజేసి నాకాదీ
యము సత్కవిశ్రేణి యాదరింపఁ
జెప్పినాఁడవు శేముషీవిశేషంబున
మాఘమాహాత్మ్యంబు మంజుఘణితిఁ
గావించినాఁడవు ఘనబుద్ధిమానసో
ల్లాససారముసముల్లసితశయ్య

తే. భారతీతీర్థయతిసార్వభౌమగురుకృ
పాతిశయలబ్ధకవితావిభూతి గలిగి
గౌరవముఁ గాంచినాఁడవు కవులచేత
విపులచాటూక్తి నిర్మిద్ర వీరభద్ర."

అశ్వమేధపర్వమును సాళువగుండ నృసింహభూపాలున కంకితము చేసెను.

పినవీరభద్రన భారతకవులలో సరిపోల్పఁ దగినవాఁడు. ఇటీవలికవు లీతనికవిత్వమును మేలుబంతిగాఁ గైకొనియున్నా రనుట నిర్వివాదాంశము. ఇతఁడు స్వప్నములో భగవంతుఁడు ప్రత్యక్షమయి జైమినిభారతమును దెనిఁగించి నాభక్తుఁడగు నృసింహనరవిభునకు నంకితముచేయు మని యనుజ్ఞయిచ్చిన ట్లేల చెప్పకొనలేదో తెలియరాకున్నది. ఎందఱికో స్వప్న మునఁ దోఁచి గ్రంథరచనకుఁ బ్రోత్సాహముచేసిన కరుణా నీరధి భగవంతుఁ డీమహాకవి కేల ప్రత్యక్షము కాలేదో బోధ పడకున్నది.

సామాన్యముగఁ గవులు తమయభీష్టదేవతకరుణవలనఁ దమకుఁ గవితాశక్తి యలవడినట్లు చెప్పుకొనునాచార ముం డఁగా నీమహాత్ముఁడు తాను భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్రుఁ డయినట్లు చెప్పుకొనుటం జూడ నీతనికి గురువునందు దృఢభక్తి గల దని స్పష్టమగుచున్నది.

"భావజ్ఞులకుఁ బరాపశ్యంతి మధ్యమావైఖరు లేదేవివర్ణసరణి"

అను సరస్వతీధ్యానఘట్టమునుబట్టి చూడఁగా నీతఁడు శారదా మంత్రోపాసకుఁ డనియుఁ మంత్రతంత్రరహస్యవేత్త యనియుఁ దేటపడుచున్నది.

ఇక్కవి తనకవిత్వమునుగూర్చి యిట్లు చెప్పుకొనియున్నాఁడు.

"అల్లసవిచ్చుచెంగలువలందు రేజం బనుకప్పురంబుపైఁ
జల్లఁగఁ జల్లనై వలచుసౌరభముల్ వెదచల్లుభావముల్
పల్లవ...స్తచన్నులఁగవపయ్యెద జీఱుగఁ దోఁచుభాతిగాఁ
జిల్లలమట్లవీరన యభిజ్ఞుఁడు చెప్పఁగ నేర్చుఁ గబ్బముల్."

ఈతని యన్నయుఁ దండ్రియుఁ దాతయుఁ గవులైనట్లు ఈక్రిందిపద్యమునఁబలనఁ దెలియవచ్చుచున్నది.

క. "తాతయుఁ దండ్రియు నగ్ర
భ్రాతయుఁ బాసు భుననభాసురకృతిని
ఖ్యాతులు పిల్లలమఱవి
ఖ్యాతుని వీరభద్రవీరుఁ బోలఁగలరే సుకవుల్."

గ్రంథమంతరంబు జనవిమూఁడఁగాఁ బైపద్యములలోని యర్థమున సాధక మని స్పష్టము గాకమాన దని మూటికి ముమ్మూటికి నిర్ధూటముగాఁ జెప్పవచ్చును. శ్రీనాథాదిసత్కవు లీతని కాలమునకు బహుకాలమి సమకాలమున నుండినవారు కాఁబట్టి పూర్వకవిస్తుతిలో వారినిఁ జేర్చలేదు. అప్పటికి భారతకవులు నాచనసోమన ప్రాచీను లని తోఁచుచున్నది.

కవిచరిత్రమువలన నీతఁడు రమారమి నాలుగువందల నలువది సంవత్సరములక్రిందట నున్నవాఁ డని తేలుచున్నది. కృతికృతికాలము మొదలగువిషయము లిట ననవసరము గావునఁ జర్చింపలేదు.

ఈ పిఠాపురభద్రనమహిమలనుగూర్చినకథలను బలువురు పలువిధములుగఁ జెప్పుచున్నారు. అం దొక్కదానినిమాత్రము

వ్రాసెదను. సాళువగుండ నృసింహభూపతి యొకనాఁడు జైమిని భారతమునందలి యశ్వమేధపర్వమును దెనిఁగింపఁగలవా రెవ్వ రని సభలో నడుగఁ బండితులందఱు నేకవాక్యముగఁ బిల్లల మఱ్ఱి పినవీరభద్రన నిఘ్నుగప్పిన నిప్పువలెఁ దనమహిమ గాన రాకుండ నున్నాఁడనియు, నతఁడిప్పనికి వలఁతియనియుఁ జెప్పఁగా నానరపతి సబహుమానమున గారవించి కొంతకాలము గడువు పెట్టి యీకృతి రచింపు మని పంపెనఁట.

ఆగడువులోపల నీతఁ డకార్యమును జేయక తన కిచ్చువచ్చినట్లు తిరుగుచుండెనఁట. పెదవీరన యెన్ని సారులు హెచ్చరించినను జెవిని వేసికొనక తిరుగుచుండఁగా గ్రంథ మును వినిపించవలసినదినము మఱుదిన మైనట్లు అన్న మరల హెచ్చరించెనఁట. ఆరాత్రి యక్కవి భుజింపక తనపడకగదిని బరిశుద్ధముచేయించి దర్భాసనములు వేసి తలుపు మూసి కూర్చుండి శారదాంబను ధ్యానింపఁగా నాదేవి ప్రత్యక్షమై గ్రంథము వ్రాయ నారంభించెనఁట. గంటముచప్పుడు పదిమంది వ్రాయుచున్నట్లు కాఁగా పెదవీరన యిది యేమిచిత్ర మని మనసు నిలుపఁజాలక తలుపురంధ్రములనుండి తొంగిచూడఁగా నాదేవి బావగారు తొంగిచూచుచున్నా రని లేచిపోయెనట. పినవీరభద్రన కొఱఁతపడియున్న కొద్దిభాగమును బూర్తిచేసి మఱుదినము సకాలమునకు రాజసభకుఁ గొంపోయి సమర్పించె నఁట. రాత్రిసంగతి యెట్లో పండితులకుం దెలిసి సభలోఁ బ్రస్తావింపఁగా నీకవి "వాణి నారాణి" యని యుత్తరము

చెప్పెఁనట. నీరాణి వాణియైనది వాస్తవమే యనిమే మెట్లు నమ్మవచ్చు నని రా జడుగునంతలో నవరత్నమయము లగు కంకణము మెఱయఁ దనహస్తమును శారదాంబ తెరలో నుండి కనబఱిచి యీతనిమాట సత్యము, సత్యము, సత్య మని పలికెనఁట. ఆ యద్భుతవృత్తాంతమున కెల్ల రాశ్చర్యపరవశులై కవిని గౌరవించిరఁట.

"ప్రణవపీఠమున మంత్రపరంపరలు గొల్వ నుండు నేదేవి పేరోలగంబు

* * * * *

అమ్మహాదేవి వాగ్దేవి నభినుతింతు."

అని తనభక్తిని శారదాంబావిషయమునఁ గనఁబఱిచినఁ యీసత్కవి "వాణి నారాణి" యని చెప్పనెట్లు సాహసించెనో తెలియరాకున్నది. వాణీ లక్ష్మీ భవానులయందు మాతృ భావము గలిగియుండుట సర్వజనులకు నైజమైయుండ గురు దేవతాభక్తిపరాయణుం డగు నిమ్మహాత్ముఁడు "వాణి నారాణి" యని నోటఁ జెప్పియుండునా యని సందేహము గలుగుచున్నది. ఈకథయంచలి సత్యము భగవంతుఁడే యెఱుఁగును. చక్కఁగ నాలోచింప నీకవి శారదాభక్తుఁ డనియుఁ శారదోపాసకుం డనియు స్పష్టము కాకమానదు.

ఇంతట నీవిషయము నుజ్జగించి యిక్కవికవితాశక్తిని విచారింతము. సంస్కృతమున కిది యెట్టిపరివర్తనమో మూలము దొరకనందునఁ జెప్ప వీలుపడదు. ఇక్కవికవిత్వముమాత్ర మసమాన మైనది. ఇందు సంస్కృతాంధ్రపదములు సమానముగ

నున్నవి. కొన్నిచోవ్వుల దీర్ఘసమాసములతోఁ బద్యములు చెలయుచున్నవి. కొన్నిచోవ్వుల సులలితాంధ్రపదములు చెన్ను వహించుచున్నవి. గంగాప్రవాహమువలె నీకవిత పవిత్రమై గంభీరభావాలంకృత మైశ్రవణానందప్రదమై యలరారుచున్నది.

ఈక్రిందిపద్యములవలన నీవిషయములు తేటపడఁగలవు.

సంస్కృతపదవైచిత్ర్యము

సీ. "స్ఫాటికమణిశిలాప్రత్యగ్రరచనాతిబంధురప్రాకారభాసురంబు
పాతాళజలఝరీపరిష్కృతపక్ష్మలోలసుకుమారపరిఖాపరిక్షిప్తంబు
కనకసౌధాంచలకలితముక్తాఫలరాజలీలాగ్రతారాగణంబు
శక్రనీలశిలాశిఖాలగోపురరోచిరసమయజనితమిథ్యాతపంబు

తే. భువనకాసారకహ్లారపద్మముద, పుండరీకనీలోత్పలషండసురభి
విపులమధుకరకలనాదసితపుష్ప, చాపనినదంబు భద్రావతీపురంబు."

౨. ఆశ్వా. ౪౮. పద్యము.

మ. "అని చాణూరబకాంతకుల్ సముచితవ్యాహారులై మందటం
గని రుత్ఫుల్లసరోజహల్లకపరాగస్ఫారవీచీఘటా
కనదుత్కాజితరాజహంసబకచక్రక్రౌంచసంచారముల్
జనితాంతఃపరితాపవారణసుధాసారమ్ము గాసారమున్."

3 ఆశ్వా. ౬౪ పద్యము.

తెలుఁగుపదములు

సీ. "కోరగించెడు కొండగోఁగు బువ్వులచాయ
దీవన్నె గోర్వడం బెట్లు కలిగె

మొఱఁగుఁజుక్కలచాయ మించు నీతెల్లని
గుసువిందపే రెందుఁ గూర్చుకొంటి
నిగురుగప్పనిచంద్రనిప్పుకైవడి నున్న
దీకొడ్డిపూస నీకెవ్వఁ డిచ్చెఁ
బొసిగబ్బిక పులు సోడుముట్టెడు
నీనల్లతిరునామ మెచట దొరకొ

తే. జడలు పెండమీఁద ప్రేలెడుజల్లితోఁక
నేడ సవరించుకొంటివి బోడకోడె
యనుచు నాడెడుమూఢవాక్యములకలగి,
శ్రీధపుఁడు వారిఁ గృప నాదరించె నపుడు."

3 ఆశ్వా. 27 పద్యము.

ఉ. "భృంగి లంపఁగఁ బరమభృత్యుఁడు నర్మసఖుల్ పిశాచముల్
కంగటికాలు నమ్మఁదగుకైదువు రక్షలు శల్యఖండముల్
ఇంగితగిబ్బచారువము సర్వము నీగతి నెన్నిచూచినన్
మంగళ మేమిబ్రాఁతి పురమర్దన నీకిపుడున్ జయోన్నతుల్."

8 ఆశ్వా. 24 పద్యము.

శ్లేషకవిత్వమునందుఁగూడ నీసత్కవికిఁ జమత్కృతి కల దని యీపద్యమే చాటుచున్నది.

క. "కువలయమనోజ్ఞయును స
త్కవిసేవితయును సుధాప్రకాశయు నై రా
ఘవుకీర్తిఁ బోలు జాహ్నవి
నవనిజ గని ధన్య నైతి ననియాడెన్."

5 ఆశ్వా. 118 పద్యము.

పీఠిక

ఇక్కవి పెక్కునీతులను జమత్కారముగఁ బద్యముల యం దిమిడ్చియున్నాఁడు. అందు గొన్నింటినిమాత్రముదాహరించుచున్నాను.

క. "కలనక్ మనవారెల్లను
బొలిసిరి నీదుర్ణయమునఁ బోయినయవి పె
ద్దలె నాకును 'స్త్రీబుద్ధిఃప్రళయాంతక యనెడి పలు కబద్ధం బగునే."

౪. ఆశ్వా. ౫౭ పద్యము.

క. "జనవరుఁడు పురాణములం
దనఘా 'యభ్యాగతస్స్వయం విష్ణువు' నా
వినఁబడు నినుఁ జూచినచా
జనార్దనునిఁ జూచినట్ల సంతస మయ్యెన్."

౭ ఆశ్వా. ౨౦౯ పద్యము.

తే. "చింతతో 'నటువ్యాం నారసింహ' యనుచు
నూటయెనిమిదిమాఱు లెన్నుకొనివరుస."

౭ ఆశ్వా. ౨౧౦ పద్యము

క. "నీయెడ మముబోంట్లకు నే
లా యేసంశయము 'దుర్బలస్య బలం రా
జా' యని పలుకువిశిష్ట
న్యాయము గలుగుట మదార్తి హరియింపఁదగున్."

౭ ఆశ్వా. ౨౧౨ పద్యము.

ఈక్రిందిప్రయోగమువలన నిక్కవికి సంస్కృతవ్యాకృతి పాండిత్యము కల దని వ్యక్త మగుచున్నది.

మ. "ప్రద్యుమ్నుం డనుసాల్వపాటునకు నుగ్రంపశ్యండై ....."

౫ ఆశ్వా. ౧౮౬ పద్యము.

ఇమ్మహాకవిప్రయోగమున నేలాంకో వ్యాకరణవిరుద్ధ ప్రయోగములు కొన్ని కానవచ్చుచున్నవి. అందుం గొన్నింటి నుదాహరించుచున్నాఁడను.

క్త్వార్థకేకారసంధులు

'రథావతరణంబొనరిం చెదురేగు దెంచినన్.' ౫ ఆశ్వా. ౯౧ పద్యము.

'ఎదిరిం చాకర్ణరుక్పుంఖమండనుఁడై' ౪ ఆశ్వా. ౧౮౦ పద్యము.

'మూఁడు బలునారసముల్ దొడి గాత్ర పత్రముల్.' ౭ ఆశ్వా. ౭ పద్యము.

'పుత్రా యెఱిఁగిట్లు చేయు పితృహత్య' ౭ ఆశ్వా. ౫౬ పద్యము.

'మ్రొయిం చరిఁ జూచి' ౭ ఆశ్వా. ౧౬౭ పద్యము.

'ప్రయాసమొం దనిమిషరాట్సుతుండు.' ౪ ఆశ్వా. ౧౭౫ పద్యము.

తత్సమసంధులు

'దనుజగృహీతసీతఁ దనదారని క్రమ్మఱిఁ దెచ్చి యేలఁగన్.' ౬ ఆశ్వా. ౧౮౯ పద్యము.

'మనుజేశునితలి వీరహా తఁటఁ. ౬ ఆశ్వా. ౧౧౮ పద్యము.

మఱికొన్ని వింతప్రయోగములు

'చుట్టుక' ... 3 ఆ. ... ౧౦౩ పద్యము.

'కట్టుక' ... 3 ఆ. ... ౧౦౯ పద్యము.

'పట్టుక' ... ౪ ఆ. ... ౧౨౩ పద్యము.
'తోలుక' ... ౨ ఆ. ... ౮౨ పద్యము.
'అలందుక, ... ౨ ఆ. ... ౧౧౬ పద్యము.
'ఎత్తుక' ... ౯ ఆ. ... ౨౪ పద్యము.

కువర్ణకమునకు ముం దుకారాంతశబ్దములకు నగాగమముఁ జేర్పమికి.

"కుళిందనందచుఁడు పెట్టిన పత్రికచూపి [illegible] రాజుకుఁ." ౯ ఆశ్వా. ౫౭ పద్యము.

ఈతప్పు పోతనగారికవిత్వమున ననేకస్థలములఁ గాననగు.

ఈలాటియపప్రయోగములు కొన్ని యున్నను ఈసత్కవి కవిత్వము సర్వసుజనశ్లాఘాపాత్రమైయున్న వనుట కిసుమంతయు సందియము లేదు. షోడశకలాపరిపూర్ణుఁ డగుచంద్రుని కొక్క కళంకమువలన లోపము గలుగునా.

ఈపినవీరభద్రన పద్యములను మేలుబంతిగాఁ గొందఱు కవులు గ్రహించి వనుట యీ క్రిందిపద్యములవలనఁ దేట పడును.

సీ. "విపులబాహాశక్తి విఱిచెఁ బురారిలో
దండంబు నానిమిత్తంబకాదె
చలపట్టి దైతేయశాంబరీమృగము మ
స్తముఁ ద్రుంచె నానిమిత్తంబకాదె
పాథోధిగిరులచే బంధించి కపిసేన
దాఁటించె నానిమిత్తంబకాదె

కదనరంగమున జగద్దోహిఁ బంక్తికంధరుఁ
గూల్చె నానిమిత్తంబకాఁ

తే. యట్టిరాముఁడు తాన నిన్నడవిలోన
డించి రమ్మని సిన్నుఁ బుత్తె చెనట్ల
తీర్చితివి నీవు నన్నుప్రతిజ్ఞ నెఱియఁ
బొమ్ము తమ్ముఁడ సాకేతపురమునకును."

జైమినిభా. ఉ ఆశ్వా. ౭౧ పద్యము.

సీ. "దర్పించి పరమేశు ధన్వంబు విఱుచుట
నీనిమిత్తమెకదే నీలవేణీ
యెలమితోఁ గపిరాజు చెలిమి పాటించుట
నీకొఱకేకదే నీరజాక్షీ
విబుధేంద్ర సుతుఁ బొంచి వ్రేసి నిర్జించుట
నీకొఱకేకదే నిర్భరాంగి
క్రోధించి సాగరక్షోభంబు సేయుట
నీపనికేకదే యోపురంధ్రీ

తే. బ్రహ్మకులజునిఁ బౌలస్త్యపతి గెలుచుట
నిన్నుఁ గైకొంటకేకదే వన్నెలాడి
యకట యవియెల్ల నెంచక యొకటి రెండు
తప్పులకు నన్ను నెడఁబాయఁ దగునె నీకు"

ఉత్తరరామాయణము, ర ఆ. ౧౦౩ ప.

తే. "అనుదినము నిట్లు ప్రాతికూల్యము భజింపఁ
జండికతమున మునిబ్రహ్మచర్యనియమ
మునకు గృహమేధివర్తనమునకుఁ దొలఁగి
రంటికిని జెడ్డరేపనిరీతి యయ్యె."

జైమిని భా. ౬ ఆశ్వా. ౧౭ పద్యము.

ఉ. "నీచనుదోయి సంకుమదనిర్ఝరవాసన మేన నూన న
డ్యో చిరసౌఖ్యముల్ గనుట యొండెఁ దపం బొనరించి పాపముల్
రాచుట యొండెఁ గా కివాపరంబుల కూరక దూరమై వయఃశ్రీచన రెంటికిం జెడిన రేవణ నాదునె నీరజేక్షణా."

మనుచరిత్రము, 3 ఆ. ౧౦౧ ప.

ఇ ట్లెన్ని యో యుదాహరణములు చూపవచ్చును. గ్రంథవిస్తరభీతిచే మానితిని. ఇమ్మహాత్మునిఁగూర్చి యెన్ని యో విషయములు వ్రాయవలసియున్నవి. "అతి సర్వత్ర వర్జయే" త్తని యున్నది గదా. స్థాలీపులాకన్యాయము ననుసరించి కొన్నింటి వ్రాసితి. సజ్జనులు మన్నింతురు గాక. కవిత్వమునుగూర్చి యెంత వ్రాసినను అతిశయో క్తి గాదు. ఈ గ్రంథమే సహస్రముఖముల నీయనమహిమను గొనియాడుచున్నది. గ్రంథమును సాంతముగఁ బఠించి సరసులు తృప్తినొందుదురుగాక.

ఈ విమర్శమువలన నెన్ని యో ముద్రణస్ఖాలిత్యములను దొలఁగింపఁబడినవి. ప్రమాదము లింకను నుండవచ్చును. అవి యింకొకసారి ముద్రణసమయమునఁ దొలఁగిపోఁగల వని సజ్జనులకు విన్నవించుచు నింతటితో విరమించుచున్నాఁడను.

ఇట్లు,
బుధజనవిధేయుఁడు.
జనమంచి శేషాద్రిశర్మ.

జైమినీభారతము వచనము

పినవీరభద్రకవి తరువాత నీగ్రంథమును వచనముగా సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు రచియించియున్నాఁడు. ఈతఁడు అహల్యాసంక్రందన మను శృంగారప్రబంధమును సారంగధరచరిత్ర యను వచనకావ్యమునుగూడ రచియించి యున్నాఁడు. క్రీ. శ. 1704—31 వఱకు మధురనేలిన విజయ రంగచొక్కనాయకుని యాస్థాని.

వేంకటకృష్ణప్పనాయకుఁ డీ జైమినిభారతమును వచన ముగా రచియించునపుడు మూలసంస్కృతగ్రంథము ననుసరిం పక, పినవీరభద్రకవి పద్యగద్యరచననే యనుసరించి రచించి యున్నాఁడు. ఈక్రింది యుదాహరణములు చూడనగును.

గీ. పంకనిర్మగ్నమగు గోవు పరికరించి
సుకరముగ నుద్ధరించు గోపకునిమాడ్కి
ముదము జైవార నుద్ధరింపుదువుగాక
పంకనిర్మగ్ను నన్ను గోపాలతిలక ! (వీరభద్రకవి.)

పంకనిర్మగ్నంబైన ధేనువును గోపాలకుచందంబున శోక పంకనిర్మగ్నులమైన మమ్ము నుద్ధరింపుము. (వేం. కృ. నా.)

క. కలవక మనవా రెల్లరుఁ
బొలిసిరి నీదుర్నయమునఁ బోయిన యవి పె

ఉ. "నీచనుదోయి సంకుమదనిర్భరవాసన మేన నూన న
యో చిరసౌఖ్యముల్ గనుట యొండెఁ దపం బొనరించి పాపముల్
రాచుట యొండెఁ గా కివపపంబుల కూరక దూరమై వయఃశ్రీచన రెంటికిం జెడిన రేవఁడ నాదునె నీరజేక్షణా."

మనుచరిత్రము, 3 ఆ. ౧౦౧ ప.

ఇ ట్లెన్ని యో యుదాహరణములు చూపవచ్చును. గ్రంథవిస్తరభీతిచే మానితిని. ఇమ్మహత్తునిఁగూర్చి యెన్ని యో విషయములు వ్రాయవలసియున్నవి. "అతి సర్వత్ర వర్జయే" త్తని యున్నది గదా. స్థాలీపులాకన్యాయము ననుసరించి కొన్నింటి వ్రాసితి. సజ్జనులు మన్నింతురు గాక. కవిత్వమునుగూర్చి యెంత వ్రాసినను అతిశయో క్తి గాదు. ఈ గ్రంథమే సహస్రముఖముల నీయనమహిమను గొనియాడుచున్నది. గ్రంథమును సాంతముగఁ బఠించి సరసులు తృప్తినొందుదురుగాక.

ఈ విమర్శమువలన నెన్ని యో ముద్రణస్ఖలిత్యములను దొలఁగింపఁబడినవి. ప్రమాదము లింకను నుండవచ్చును. అవి యింకొకసారి ముద్రణసమయమునఁ దొలఁగిపోఁగల వని సజ్జనులకు విన్నవించుచు నింతటితో విరమించుచున్నాఁడను.

ఇట్లు,
బుధజనవిధేయుఁడు.
జనమంచి శేషాద్రిశర్మ.

జైమినీభారతము వచనము

పినవీరభద్రకవి తరువాత నీగ్రంథమును వచనముగా సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు రచియించియున్నాఁడు. ఈతఁడు అహల్యాసంక్రందన మను శృంగారప్రబంధమును సారంగధరచరిత్ర యను వచనకావ్యమునుగూడ రచియించి యున్నాఁడు. క్రీ. శ. 1704—31 వఱకు మధురనేలిన విజయ రంగచొక్కనాయకుని యాస్థాని.

వేంకటకృష్ణప్పనాయకుఁ డీ జైమినిభారతమును వచన ముగా రచియించునపుడు మూలసంస్కృతగ్రంథము ననుసరిం పక, పినవీరభద్రకవి పద్యగద్యరచననే యనుసరించి రచించి యున్నాఁడు. ఈక్రింది యుదాహరణములు చూడనగును.

గీ. పంకనిర్మగ్నమగు గోవు పరికరించి
సుకరముగ నుద్ధరించు గోపకునిమాడ్కి
ముదము దైవార నుద్ధరింపుదువుగాక
పంకనిర్మగ్ను నన్ను గోపాలతిలక ! (వీరభద్రకవి.)

పంకనిర్మగ్నంబైన ధేనువును గోపాలకుచందంబున శోక పంకనిర్మగ్నులమైన మమ్ము నుద్ధరింపుము. (వేం. కృ. నా.)

క. కలవక మనవా రెల్లరుఁ
బొలిసిరి నీదుర్నయమునఁ బోయిన యవి పె

ద్దలె నాకును స్త్రీబుద్ధిః
ప్రళయాంతక యనెడి పలు కబద్ధం బగునే.

నీదుర్న్యయంపుబోధనచే యుద్ధమునకుం బోయిన నాకుం గల వారెల్లరును సమసిపోయిరి. 'స్త్రీబుద్ధిః ప్రళయాంతక' యనెడి పలుకే యథార్థంబయ్యె. (వేం. కృ. నా.)

పైవిధముగా పినవీరభద్రుని సమాసములు, జాతీయములు సామెతలును యథామాత్యకముగా వచనమున వేంకట కృష్ణనాయకుఁడు రచియించియున్నాఁడు. ఉదాహరణము లింకను జూపవలసిన గ్రంథమంతయు నుదాహరింపవలసివచ్చును. వచనగ్రంథమును నాంధ్రసాహిత్యపరిషత్తువారు ప్రకటించి నారు.

మూలము - పరివర్తనము

ముందటిపీఠిక 7-వ పుటలో "సంస్కృతమున కిది యెట్టిపరివర్తనమో మూలము దొరకనందునఁ జెప్పవీలుపడదు" అని వ్రాయఁబడినది. సంస్కృతమూలమును నెట్లనువదించినదియుఁ దెలియుటకును నొకయుదాహరణము నిచ్చుచున్నాను.

శ్లో. స్థూలోదరం భీమసేనం వరం వరయ శోభనే.
త్వం తుశంభలిగచ్ఛాతు భీమాదంతవివర్జితమ్.
భీమస్తు ప్రత్యువాచేదం రాక్షసీమే గృహే ప్రియా
వారయిష్యతి మాయాతు భక్షయిష్యతి త్వాం హి సా.
తస్మాత్ కృష్ణగతాస్సంతు సర్వాః దంతవివర్జితాః
కృష్ణాభిసక్త చిత్తానాం సర్వత్ర సుఖమేవ హి.

గీ. కలయఁబడి మూపు వీపునఁ దొలఁగఁ ద్రోయ
రాని సందడి నడచు శౌర్యప్రజంబు
నరయంచును వచ్చు వృద్ధవేశ్యాజనంబుఁ
జూపినవ్వుచు మారి వాయసుతుని కనియె.

ఉ. వీరిఁ బరిగ్రహింపు మిదివేళ సమానలు నీకు భీషణా
కార కఠోరమన్మథవికారగుణంబుల నన్న నవ్వి య
మ్మారుతి పల్కి నిట్టి కొఱమాలిన జంతలఁ జక్కఁబెట్ట నీ
భారము వచ్చెకొమ్ము దురవస్థలు నీకరలాలనంబులన్.

పినవీరభద్రకవి చాలవఱకు మూలముననేనుసరించినాఁడని చెప్పనగును.

ని. వేంకటరావు,

విషయసూచిక

ప్రథమాశ్వాసము

		పుట.
ఇష్టదేవతాస్తుతి	...	1
కవివంశప్రశంస	...	5
కృతిపతివంశవర్ణనము	...	7
షష్ట్యంతములు	...	13
కథాప్రారంభము	...	14
ధర్మజునికడకు వ్యాసులు వచ్చుట	...	,,
వ్యాసుఁడు ధర్మజున కశ్వమేధము చేయ ననుజ్ఞ యిచ్చుట	...	16
అశ్వమేధవిధానము వ్యాసుఁడు ధర్మజునకుం దెల్పుట	...	19
భీముఁ డశ్వముం దెచ్చెద ననిప్రతిజ్ఞ చేయుట	...	21
ధర్మరాజుకడకుఁ గృష్ణుండు వచ్చుట	...	27
కృష్ణుఁడు భీమునిగుణంబులు ధర్మజునకుం దెల్పుట	...	30
కృష్ణభీమసేనులసరసాలాపము	...	31
భీమాదులు భద్రావతీపురంబున కరుగుట	...	34

ద్వితీయాశ్వాసము

భీమాదులు భద్రావతీనగరంబుఁ జేరుట	...	36
భీమాదులు యజ్ఞాశ్వంబును జూచుట	...	41
మేఘవర్ణుఁడు సైన్యంబుల మార్కొనుట	...	42

		పుట.
ఇంద్రుండు మేఘవర్ణునికడకు దూతను బంపుట	...	43
మేఘవర్ణుఁడు రాజసైన్యముతోఁ బోరుట	...	45
వృషకేతుఁడు సేనలం దునుముట	..	46
యౌవనాశ్వుండు వృషకేతునితోఁ బోరుట	...	49
వృషకేతుఁడు మూర్ఛిల్లుట	...	54
సువేగభీమసేనుల ద్వంద్వయుద్ధము	...	57
యౌవనాశ్వుని వృషకేతనుం డుద్ధరించుట	...	58
యౌవనాశ్వుండు భీమాదులతోఁ బురంబున కరుగుట	...	60
ముక్తపదగ్రస్తము	...	67

తృతీయాశ్వాసము

భీముఁడన్నకుఁ దమవిజయంబు నెఱిఁగించుట	...	68
యౌవనాశ్వుఁడు సైన్యంబుతో హాస్తిపురంబునకు వచ్చుట	...	70
వ్యాసులు ధర్మజునకు ధర్మంబులు చెప్పుట	...	73
వ్యాసులు ధర్మజునకు జారస్త్రీలక్షణంబులు చెప్పుట	...	74
వ్యాసులు ధర్మజునకు స్థిరలక్ష్మీయోగం బగువిధంబుఁ దెల్పుట	...	77
ధర్మరాజు భీముని ద్వారకకుం బంపుట	...	78
శ్రీకృష్ణుండు భీమునివెంట హాస్తిపురంబున కేగుట	...	81
శ్రీకృష్ణుండు సైన్యంబుతో సరోవరతీరంబున విడియుట	...	83
శ్రీకృష్ణునిసన్నిధికి గోపికలు వచ్చుట	...	85
శ్రీకృష్ణుండు హాస్తిపురంబు ప్రవేశించుట	...	88
అనుసాళ్వుఁడు మఖాశ్వంబు నపహరించుట	...	90
అనుసాళ్వుఁడు కృష్ణుని మూర్ఛనొందించుట	...	94
అర్జునుఁడు యజ్ఞాశ్వమువెంట నరుగుట	...	96

పుట.

చతుర్థాశ్వాసము

నీలధ్వజమహారాజుయుద్ధము ... 100
అర్జునునిసైన్యంబు నగ్నిదేవుఁడు కాల్చుట ... 103
నీలధ్వజునకు నగ్నిదేవుఁ డల్లుఁ డైనవిధము ... 106
నీలధ్వజార్జునుల ద్వంద్వయుద్ధము ... 110
అర్జునుని గంగ శపించుట ... 113
అర్జునుండు సౌబరియాశ్రమంబునకుం బోవుట ... 114
సౌబరిమహాముని యర్జునున కుద్దాలకమునిచరిత్రంబుచెప్పుట ... 116
హంసధ్వజమహారాజుయుద్ధము ... 121
సుధన్వుండు యుద్ధంబునకు రాక తడయుట ... 123
సుధన్వుఁడు తప్తతైలకటాహమునఁ బడి బ్రదుకుట ... 126

పంచమాశ్వాసము

వృషకేతుఁడు సుధన్వునితో యుద్ధముఁ జేయుట ... 133
ప్రద్యుమ్నాదులు సుధన్వునితో యుద్ధంబు చేయుట ... 134
అర్జునుఁడు సుధన్వునితోఁ బోరుట ... 137
అర్జునుఁడు సుధన్వుని దృతీయశరంబుచే ఖండించుట ... 141
సురథుం డర్జునునితో యుద్ధముఁ జేయుట ... 143
సురథుం డర్జునునిచేఁ జెగుట ... 147
శ్రీకృష్ణుఁడు గరుత్మంతుని రప్పించుట ... 148
హంసధ్వజునితో నర్జునుఁడు స్నేహము చేయుట ... 150
యజ్ఞాశ్వము గోడిగయై వ్యాఘ్రీరూపముఁ దాల్చుట ... 151
స్త్రీమండలవృత్తాంతము ... 153
ప్రమీల యర్జునునితో యుద్ధముఁ జేయుట ... 155

		పుట.
వృషశేశవృత్తాంతము	...	157
భీషణుం డర్జునునితో నని చేయుట	...	161
భీషణుండు మడియుట	...	162
అర్జునుఁడు బభ్రువాహనుని దిరస్కరించుట	...	167
బభ్రువాహనుఁ డర్జునుసైన్యంబు సైన్యంబు నొందించుట	...	169

షష్ఠాశ్వాసము

శ్రీరామచరిత్రము	...	176
శ్రీరాములు దుస్స్వప్నముఁ గనుట	...	179
శ్రీరాములు చారులచేఁ బౌరులవృత్తాంతంబు దెలియుట	...	181
శ్రీరాములు సోదరులతో జానకి నెడఁబాసెద ననుట	...	183
లక్ష్మణుఁడు సీతాదేవి నరణ్యమునకుఁ గొనిపోవుట	...	186
జానకి మార్గమున దుశ్శకునములు కనుట	...	188
లక్ష్మణుఁ డు సీతకు రామాజ్ఞ నెఱిఁగించుట	...	190
సీత తనదురవస్థ లక్ష్మణునితోఁ జెప్పి శోకించుట	...	191
వాల్మీకియాశ్రమంబున సీత కుశలవులం గనుట	...	193
శ్రీరాముఁ డశ్వమేధంబుఁ జేయ నారంభించుట	...	197
లవుఁ డధ్వరఘోటకంబు బంధించుట	...	200
మూర్ఛితుఁ డైన లవునకు కుశుఁడు దోడ్పడుట	...	204
కుశునియుద్ధము	...	,,
శత్రుఘ్నుఁడు కుశునిచేఁ బడుట	...	206
రాముఁడు సౌమిత్రిని యుద్ధమున కనుపుట	...	208
సమరంబున లక్ష్మణుఁడు నిహతుం డగుట	...	215
శ్రీరాముఁడు లక్ష్మణుంగూర్చి పలవరించుట	...	217
భరతాదులు యుద్ధంబునకు వెడలుట	...	219

పుట.

భరతుఁడు బడుటఁ దెలిసి శ్రీరాముఁడు యుద్ధభూమికి వెడలుట 222
శ్రీరాముఁడు మూర్ఛితుఁ డగుట ... 224
వాలీకి శ్రీరాములను స్తోత్రముఁ జేయుట ... 226
శ్రీరాములు సోదరపుత్రసైన్యసమేతముగా నయోధ్యాపురంబు చేరుట 230

సప్తమాశ్వాసము

అర్జునుఁడు తనకుఁ దోఁచుదుర్నిమిత్తంబులు వృషకేతనుతోఁ జెప్పుట 235
అర్జునుఁడు వృషకేతనుని మరణంబునకు శోకించుట ... 239
బభ్రువాహనుం డర్జునుఁ దెగనేయుట ... 242
అర్జుననిమరణంబు విని చిత్రాంగదాదు లగునంతఃపురస్త్రీలు దుఃఖించుట 243
ఉలూచి చిత్రాంగదను నూరార్చి మృతసంజీవనీరత్నంబు దెచ్చుటకు
పుండరీకుని పాతాళంబున కనుచుట ... 247
పుండరీకుఁడు శేషునిచేఁ దిరస్కృతుండై మరల నులూచికడకు వచ్చుట 251
బభ్రువాహనుఁడు నురగులతోడి యుద్ధంబున కేగుట ... 252
బభ్రువాహనుఁడు నురగుల నోడించి జీవమణి గొనివచ్చుట 253
నాగకుమారులచే నపహరింపఁబడిన యర్జునుతల గానక చిత్రాంగ
దాదులు శోకించుట ... 255
శ్రీకృష్ణుఁడు మొదలగువా రర్జునుకడకు వచ్చుట ... 256
శ్రీకృష్ణుం డర్జునుని బ్రదికించుట ... 257
నకులధ్వజుఁడు పాండవహయంబుఁ బట్టుట ... 261
కృష్ణార్జునులు తామ్రధ్వజునితోఁ బోరుట ... 262
సుచిత్రార్జునుల ద్వంద్వయుద్ధము ... 267
తామ్రకేతునితో నర్జునుఁడు పోరుట ... 269
తామ్రధ్వజుఁడు కృష్ణార్జునుల జయించి హయంబుఁ గొని పురంబునకుఁ
బోవుట ... 270

		పుట.
కృష్ణార్జునులు మాయావిప్రరూపంబుల మణిపురంబు ప్రవేశించుట		272
రాజు విప్రకార్యార్థంబు దనశరీరము నిచ్చుట	...	277
కృష్ణార్జునులు స్వస్వరూపంబుతో ప్రత్యక్షం బగుట	...	280


అష్టమాశ్వాసము

వీరవర్మ పాండవహాయంబుఁ బట్టుట	...	284
కృష్ణుఁడు విజయునకు యమునివృత్తాంతంబు చెప్పుట	...	285
వీరవర్మ కృష్ణుని తనపురంబునకు దోడ్కొని పోవుట	...	289
నారదుఁడు చంద్రహాసునివృత్తాంతంబు చెల్పుట	...	291
చంద్రహాసుఁడు రాజ్యంబు చేయుట	...	295
కుంతలేశునికూఁతురు వనవిహారమునకు వచ్చుట	...	298
దుష్టబుద్ధి చంద్రహాసుని కాళికాగృహమునకుఁ బంపుట	...	303
కుంతలుండు చంపకమాలినిఁ బెండ్లి చేయుట	...	307
చంద్రహాసుండు దుష్టబుద్ధిని బ్రతికించుట	...	308
కృష్ణుండు తా నొక్కరుండు కరిపురంబు ప్రవేశించుట	...	320
ధర్మజుం డశ్వమేధంబు కావించుట	...	325



జైమినిభారతము

అశ్వమేధపర్వము, పీఠిక



ఇష్టదేవతాస్తుతి

లావణ్యపయోనిధిత్రివళివీ
చీమధ్యరోమావళి
వ్యాళానల్పసుఫైకతల్పుఁడు జగ
ద్వ్యాపారలీలావతా
రాలంకారవిహారి శౌరి సదయుం
డై సాళ్వగుండఱుమా
పాలాగ్రేసరనారసింహుని నద
భ్ర శ్రీయుతుం జేయుతన్. 1

చ. జడముడి జాహ్నవీతటనిశాకరపోతముఁ జూచి యెవ్వ రీ
కొడిమెలు గట్టి పెండ్లికొడుకుం గడియారము మోవఁజేసిరం
చడుగ వివాహవేదిపయి నంబిక నెచ్చెలిఁ జూచి నవ్వు నా
మృడుఁడు నృసింహశౌరికి సమిజ్జయమ ల్ దయసేయుఁ
గావుతన్. 2

మ. పలుకుందొయ్యలితోడికూటములు పెంపం దమ్మికూటంబులో, నలుమోముల్ సమకాలసౌఖ్యములఁ జెందఁ రామినొయ్యారపుం, బొలయల్కఁ ముఖమండలిఁ మలఁచునంభోజాసనుం డిచ్చు భూ,తలనాథాగ్రణి నాసింహునకు నిత్యం బైనదీర్ఘాయువున్. 3

మ. తొలుమ్రొక్కుల్ గొనువేల్పుఁ గొల్తు శశభృత్కోటీరుఁ గోటీరట, త్కలభూషాంకితగాత్ర గా త్రమకసంఘస్తోత్ర వేళా నిర,ర్గళ థాగాళ కట ప్రదానతటినీ రంగ ద్విరే ఫాలికా, కలికాలోలవిచారుఁ జారుహరిభుక్వాలిలంబు లం బోదరున్. 4

సీ. ప్రణవపీఠమున మంత్రపరంపరలు గొల్వ
నుండు నేదేవి పేరోలగంబు
భావజ్ఞులకుఁ బరాపశ్యంతి మధ్యమా
వైఖరు లేదేవి వర్ణసరణి
జపహార కీర పుస్తక విపంచిసమంచి
తంబు లేదేవి హస్తాంబుజములు
కుందేందుమందారకందళీబృందంబు
చంద మేదేవియానందమూర్తి

తే. కాంచె నేదేవి కాంచనగర్భచతుర
పూర్వదంతకవాటవిస్ఫుటమనోజ్ఞ
చంద్రకాంతశిరోగృహస్థలవిహార
మమ్మహాదేవి వాగ్దేవి నభినుతింతు. 5

మ. కవులం బంకజగర్భసన్నిభుల వక్కాణింతు వల్మీకసం,భవునిఁ వ్యాసునిఁ గాళిదాసు బిలహణ బాణుఁ మయూ

రుఁ శుకుఁ, భవభూతిఁ శివభద్రు మల్లాణుని ఘంటా
మాఘుసుం జోరు భా,రవి మానన్నయభట్టుఁ దిక్కకవి
నేఁ బ్రాపైగ్గడఁ సోమునిన్. 6

క. అని యిష్ట దేవతా ప్ర
ణమ్ము నాడిసుకవివినుతమునుం గావిం
చి నిలిచి పెల్లగునుల్లం
బునందు నే నొకపురాణముం జెప్పంగన్. 7

క. ఉద్యోగించి సుకవిజన
హృద్యంబును నాద్యము మతి యితిహాసానే
కద్యోతితపదార్థావై
శద్యం బైనదియుఁగా విచారించి తగన్. 8

క. స్తుత్యముఁ గలికల్మషరా
హిత్యము నాఖ్యాయికావిహితబీజచతు
స్సిత్యము శ్రీహరికథలను
నిత్యంబును నైన జైమినిజభారతమున్. 9

శా. జంబూద్వీపములోన నెంతయుఁ బ్రశస్తం బైనదీని న్నట
ద్దృంభూకుండలజూటకోటరకుటీధృత్స్వర్ధునీవీచికా
లంబిస్విన్న నవేందుకందళసుధాలంకారవాగ్వైఖరిఁ
జంబూకావ్యము చేసెదఁ బుధజనశ్లాఘూనిరాఘూటతన్. 10

క. సాళువ నరసింగమహీ
పాలుని నత్యంతఘనకృపాలుని నసుహృ
త్పాలితనగరీపశ్యా
శ్వాలుని నాచేయుకృతికిఁ బతిఁ గావింతున్. 11

వ. అని ప్రబంధంబుఁ జెప్ప నుద్యోగించుసమయంబున. 12

ఉ. భారతవంశమండనుఁడు పాండవ గాండివముక్త బాణసం
భార తత ప్రభావ నుతిపాత్రగుఁ డంచిత గో మహీ తులా
భార తదంగ దాన పరిపాక సముగ్ర యశోవిలాస శో
భా రతశాలి గుండనరపాలనృసింహుఁడు గహ్వరీస్థలిన్. 13

సీ. తనభుజాపరిఘచేత ధరావగారోహ
భరియించి బర్బరబాహుఁ డయ్యెఁ
దనప్రతాపంబుచేత దిగంతరంబుల
దీపించి యంబరాదిత్యుఁ డయ్యెఁ
దనదానగరిమచేత సురాగముల పెంపు
దండించి యైవరగండఁ డయ్యెఁ
దనమహత్త్వంబుచేతఁ బురాణపురుషుని
మఱపించి చౌహత్తమల్లుఁ డయ్యె

తే. రాజమాత్రుండె ధరణివరాహబిరుద
వర్ణఫలకాయమానదుర్వారగర్వ
తాహితోర్వీశవిపులదోరంతరుండు
సాళ్వగుండయనరసింగజనవిభుండు. 14

వ. ఆరాజపరమేశ్వరుం డొకనాఁడు కురు కుకుర కరూశ
కేక మగధ మరాట లాట భోట గాంధారాది సింధుపరి
వేష్టిత వసుంధరారమణ కిరీట మణిగణ కిరణజాల బాలా
తపస్తేర రంజిత తరుణచరణారవిందుండును, లీలావతీ కర
కిసలయాలోల చమరవాల చామర సమీరచలితాంత
కుంతలుండును, నాయికామధుర గానతానమాబిరుద
ప్రపంచసంచితానందకందళిత మందస్తితవికస్వరగండమండ
లుండును, సభాభవనాభినవ రత్న స్తంభదర్పణప్రతిబింబిత

మనోహరాకారుండును నై యర్హాసన సమాసన్న రాజన్య శిరఃప్రసవవాసనాముద్రితం బైన భద్రాసనంబునం బేరో లగం బుండి పురాణేతిహాసకథాప్రసంగంబుల వినోదిం చుచు. 15

ఉ. ఆదట సప్తసంతతులయందును నొక్కొకకాలమందు వి
చ్ఛేదము గల్గు నాజటికిఁ జెప్ప విపర్యయ మేయుగంబునఁ
లేదు కవిత్వసంతతికి నిక్కము తత్కవితావిలాసముల్
జాదులు నిష్టదైనము ప్రసాదము నౌ హరికీర్తనంబునన్. 16

క. నామది నిరతము భారత
రామాయణకథలఁ బ్రేమ రంజిలు నందున్
జైమినిభారత మనఁగా
భూమి నపూర్వము పురాణముల గణియింపన్. 17

తే. ఆపురాణంబు గనఁ దెనుఁ గయ్యెనేనిఁ
జెప్ప నేర్చినకవియుఁ బ్రసిద్ధుఁడేనిఁ
దెనుఁగు నుడికారమున మించు గనియెనేనిఁ
గుందనము కమ్మవలచినచంద మగును. 18

వ. అని సభాసదుల మొగంబులు చూడ నవధరించిన నారాజ
సత్తముచిత్తం బెఱింగి వా రిట్లని విన్నవించిరి. 19

కవివంశప్రశంస

క. ఏరీతి నెఱిఁగెనో పిన
వీరన దేవరతలంపు విఖ్యాతముగాఁ
బేరును బె ట్టిదియును దన
పేరుగ రచియింపఁ బూనెఁ బేశలఘణితిన్. 20

క. తాతయుఁ దండ్రియు నగ్ర
భ్రాతయునుం దాను భువనభాసురకృతిని
ర్హాతలు పిల్లలమఱవి
ఖ్యాతునిఁ బినవీరుఁ బోలఁ గలరే సుకవుల్. 21

సీ. అమృతాంశుమండలం బొలవాలముగాఁగ
మెలిచె నొక్కటి జగన్మోహనముగఁ
జిగిరించె విలయసింధుగతకైతవడింభ
శయనీయవరఫలాశములతోడఁ
బితృదేవతలకు నంచితసత్రశాల యై
చెట్టు గట్టెను గయాక్షేత్రసీమ
నిలువ నీ డయ్యె నిందీవరప్రియకళా
కోటీరునకు భోగికుండలునకు

తే. మట్టిమాత్రంబె పిల్లలమట్టి పేరు
పేరువలెఁ గాదు శారదాపీఠకంబు
వారిలోపలఁ బినవీరువాక్యసరణి
సరసులకు నెన్నఁ గర్ణరసాయనంబు. 22

క. అని విన్నపంబు చేసిన
ననుఁ గనుఁగొని యలరి నాధనంబు ఋణముగాఁ
దినక యుపార్జించె యశో
ధన మిటు గా వలదె యాశ్రీతత్వం బనుచున్. 23

క. దరహాసరసముఁ దాంబూ
లరసముఁ గప్పురపుఁబలుకులం గుంకుమపూ
బెరసినగతిఁ దోఁపఁగ సా
దరమున ని ట్లనియె భారతజ్ఞులతోడన్. 24

ఉ. అల్లన విచ్చుచెంగలువలందు రజం బనుకప్పురంబు పైఁ
జల్లఁగఁ జల్లనై వలచుసౌరభముల్ వెదచల్లు భావముల్
పల్లవహస్తచన్నుఁగవపయ్యెద జీబుగఁ దోఁచుభాతిగాఁ
బిల్లలమఱ్ఱి వీరన యభిజ్ఞుఁడు చెప్పఁగనేర్చుఁ గబ్బముల్. 25

వ. అని సమీపంబునం గొలిచియున్న నన్నుఁ గృపాతరంగితాపాంగంబున విలోకించి మామక మనోరథం బెఱింగినట్లు చెప్ప నుద్యోగించితివి హృద్యానవద్యగద్య పద్యానుబంధంబుగాఁ బ్రబంధం బాంధ్రభాషను జైమినిభారతమునందశ్వమేధపర్వంబు నిర్విఘ్నంబుగా రచియింపు మని యానతిచ్చినఁ బ్రసాదం బని యంగీకరించి యిమ్మహాప్రబంధంబునకు మంగళాచారంబుగాఁ దదీయవంశావళీవర్ణనం బభివర్ణించెద. 26

కృతిపతివంశవర్ణనము

సీ. శార్ఙ్గబాణాసనజ్యావల్లరీజాత
జృంభబంధురకిణగణోద్భాసితంబు
లీలోపధానవేళాలాలితశ్రీక
బరిపుష్పవాసనాభాసురంబు
నభసంగమాన్వయనాథవాహనరాజ
కందరాస్ఖలనకర్కశంబు
పాంచజన్యోద్భూతపాండుచ్ఛవిచ్ఛటా
చంద్రికారసముహాసకౌళితంబు

తే. దానవారాతిదక్షిణేతరకరములు
రాజితం బందు వెలయించె రాజకులము

కైరవాప్తుండు దనకుఁ బక్షంబుగాఁగఁ
గువలయానందకరలక్ష్మిఁ గొమరు మిగిలి. 27

చ. ఉడుపతి వంశకర్తమహిమోన్నతి కెయ్యది మేర నాఁడు పా
లకడలి జనించినప్పుడు దళంబుగ నంటిన మేనిజిడ్డు వోఁ
గడుగుకొనంగ నబ్బెనని కా శివు నొదలయేటఁ బాదముల్
దడఁబడ నోలలాడుచు హళాహళిగా పడి నీఁదులాడెడిన్.

శా. ఆవంశంబున నుద్భవించె నమిత శ్రీధీశ కోటీరకో
టీ విన్యస్త వినూత్నరత్న రుచివాటీ విస్ఫుర త్పాదరా
జీవద్వంద్వుఁడు గుండశౌరి జయలక్ష్మీకంధరా బంధుర
గ్రైవేయాంతర పద్మరాగసఖ దోర్గఖడ్గప్రతాపార్కుఁ డై. 29

మ. జననం బందిరి గుండభూవిభునకున్ సంధాకబంధారి గౌ
తనయున్ శ్రీనిధి వీరయాబళుఁడు నుద్యత్కీర్తి మాధ
వ్యయున్, ఘనతేజోనిధి గుండబమ్మఁడును సంగ్రామస్థలీ
పార్థ స,జ్జనమందారులు సాళ్వమంగనృపుఁడున్ సావిత్రి
మంగాంకుఁడున్. 30

క. వీరలలో నుతి కెక్కెను
వీరాగ్రేసరుఁడు లోకవిశ్రుతివిభవ
స్వారాజు సాళ్వమంగ
క్షోరమణుఁడు సుగుణరత్నకలశాంబుధి యై. 31

సీ. దురములో దక్షిణసురతాను నెదిరించి
కొనివచ్చి సంపరాయనికి వచ్చె
సామ్రాజ్యమున నిల్పి సంపరాయస్థాప
నాచార్య బిరుదవిఖ్యాతిఁ గాంచె

శ్రీరంగవిభుఁ బ్రతిష్ఠించి యర్వాదివేలు
మాడ లద్దేవుమ్మడికి నొసఁగె
మధుకాసుర త్రాణు మడియించి పరపక్షి
సాళువబిరుదంబు జగతి నెరపె
తే. గబ్బితనమునఁ దేజిమొగంబు గట్టి
తఱిమి నగరంపుగవఁకులు విఱుగఁ ద్రోలి
తాను వ్రేసినగౌరు నుద్ధవిడిఁ దెచ్చె
సాహసంబున నుప్పొంగు సాళ్వమంగు. 32
ఆ. అట్టిసాళ్వమంగయకు సింగవిభు గుండ
శౌరి గౌతరాజ సావడిక్షి
తీశ హాన్న మానవేశ్వరు ల్నా మల్లి
నాథుఁ డనఁగ సుతులు నమదహితులు. 33
తే. చక్రవర్తులతోడుత సవతు వచ్చు
వీర లార్వారలోపల వినుతకీర్తి
మదవతీజనపర్యాయమదనమూర్తి
గౌతరాజవసుంధరాకాంతునకును. 34
సీ. సర్వసర్వంసహాచక్రరక్షణమునఁ
జక్రాంకునాల్గుహస్తములు వోలె
స్థిరతర ప్రజ్ఞావిశేషంబున హిరణ్య
గర్భునినాల్గువక్త్రములు వోలె
దుర్దాంతనిష్ఠురదోఃప్రతాపంబునఁ
గాలాగ్ని నాల్గుశృంగములు వోలె
మహితధర్మమున మన్మథవైరి వాహ గో
రమణుని నాల్గుపాదములు వోలె

తే. సంభవించిరి సుతులు సౌజన్యయుతులు
హరిపదధ్యానరతులు లోకైకకీర్తులు
గుండపరివృఢ సాళువకువలయేశ
బొప్పజననాథ సాళువతిప్పవిభులు. 35

ఉ. వీరలలోన నగ్రజుఁడు విక్రమకేసరి గుండధారణీ
ధారుఁ డుదారుఁడాతనిప్రతాపము దిక్కులఁ బిక్కటిల్లు దు
ర్వార విరోధివీర నగరంబులకుఁ హారుకంటిమంట లై
వైరినృపాలసైన్యవనవాటికి దావకృశానుపంట లై. 36

క. గుండనృపాలునితమ్ముఁడు
దండితరిపురాజి సాళ్వధరణిపుఁడు మహీ
మండలి కాధారం బగు
కుండలి కాధారమయ్యె గురుభుజశక్తిన్. 37

క. అప్పార్థివుననుజన్ముఁడు
బొప్పాధీశ్వరుఁడు సమరభూభాగములఁ
బప్పన్న మేదినీశుల
బొప్పానామము లడంచె భూవిదితముగాఁ. 38

శా. ఆబొప్పాధిపుసోదరుండు నుతజన్యశ్రీసుధాసౌధహే
లాబాహాపరిరక్షణాంబునిధివేలామేఖలాచక్రుఁ డై
ప్రాబల్యంబున సాళ్వతిప్పధరణీపాలుండు పాలించెఁ దా
శాబప్రీతి వహించి నిత్యవినుతశ్రీనాథయూథంబులన్. 39

సీ. అమితవైభవముచే నసమానవైభవ
కులిశాయుధుల నద్రిగుహాల కనిచె
దోఃప్రతాపంబుచేఁ దులితప్రతాపదా
వానిలాప్తుల నరణ్యములఁ ద్రోచె

వినుతవైశ్యంబుచే విఖ్యాతవైశ్యమం
థానాద్రులను సముద్రముల ముంచె
ఘనకీర్తిచే సముత్కటకీర్తిచంద్రులఁ
గడకొండయవలిచీఁకట్టఁ గలిపె
తే. నౌర మీసరగండకటారిసాళ్వ
పంచఘుంటానినాదాభిభయదబిరుద
కాహళారానసంపాతకంపితారి
దీప్తబలసీరి సాళువతిప్పశౌరి. 40

వ. ఇట్లు చతుసముద్రంబులుఁ హారిచతుర్భుజంబులుం జతు
ర్విధపురుషార్థంబులుం జతురుపాయంబులుం జతుర్దిగీశులుం
బోలె వర్తించువీరలయందు. 41

ఉ. గుండమహీవిభుండు తనకుం గులభామిని మల్లనూంబ గాఁ
గుండలికుండలుండు వలిగుబ్బలిపట్టియు నైనతేయవా
హుండును నాదిలక్ష్మియుఁ బయోరుహగర్భుఁడు వాణి
యుఁ సముద్రుండును జహ్నికన్యయును దుల్యముగా
మతి కెక్కి నిమ్మహిన్. 42

ఉ. ఆమహితానుభావునకు నాసుచరిత్రకు నుద్భవించి రు
ద్దామయశోధనుల్ విజయధామములు విక్రమభీము లాహవ
స్థేములు సార్వభౌములు ప్రసిద్ధులు తిమ్మనరేంద్రచంద్రుఁ
డుఁ, శ్రీమదహోబలేశ్వరనృసింహునియంశమునఁ నృసిం
హుఁడున్. 43

సీ. హతరిపుక్షత్రియుం డగుట్యు సామ్రాజ్యంబు
గరిమఁ జేయనినాఁటికడమ యొకటి

యోగీంద్రవంద్యుఁడయ్యును నుగ్రసేనుని
నోలగించిననాఁటియొచ్చె మొకటి
భువనైకవీరుఁడయ్యు విభాకరతనూజు
తాఁపుఁ గోరిననాఁటితక్కు వొకటి
యాదిలక్ష్మీనాథుఁడయ్యును బలిదైత్య
నడుగఁబోయిననాఁటి నైన్య మొకటి
తే. తలఁచి మూర్ధాభిషిక్తుఁడై ధరణిపతులు
గొల్వ నసహాయశూరతె వెలసి దాన
శక్తి నవతార మెత్తినశౌరి గాక
క్షితిపమాత్రుండె సాళ్వనృసింహవిభుఁడు. 44
సీ. తిగుళభూములు తెంకులుగఁ జరించినదొడ్డ
చెవులపోతుల నెల్లఁ జెండివైచి
ఘన మైనకండక్రొవ్వునఁ బాఱు తెంచిన
యొడ్డినిపెనులావు లూడఁదన్ని
పఱతెంచి చక్కఁగఁ బాలదుర్గము మెట్టి
సుడివడ్డచామలఁ జుట్టుముట్టి
పెనుఁగొండకడ వ్రాలి పిక్కఁళ్లు మొదలైన
ప్రతిపక్షులను హతాహతము చేసి
తే. సక్కవులత్రుప్పు డుల్చు వసంతవేళ
రాయమిాసుగండధరావరాహ
విజయవిఖ్యాతగుండభూవిభునృసింహ
సార్వభౌమునిబిరు దైన సాళువంబు. 45
మ. ప్రతివారంబును నారసింహధరణీపాలుండు భూమిాసుర
ప్రతతిం గామితవస్తుసంపదల సంభావించుచోఁ దక్కరో

ద్గతదానాంబుసరి త్తటీతృణసుఖోదంచన్మృగీలోచన
ద్యుతు లిందీవరదామసంపదలఁ జేయుక్ దిక్పతిస్త్రీలకున్. 46

మధ్యంతములు

క. ఈదృగ్వీథగుణమణీకల
శోదధికిని మథితగర్వతోర్వీధవసే
నోదధికి భువనవినుతా
సాదదయావధికి సాధుజనసేవధికిన్. 47

క. ధరణీవరాహునకు బ
ర్బరబాహున కహితరాజరాహునకు దిగం
తరముఖరిత జయభేరీ
సరభస భాంకారనాద సన్నాహునకున్. 48

క. ఆకాశకేశకంధర
కాకోలసదృక్షనిశితకౌక్షేయజయా
నీకనిరాతంకున కరి
భీకరచౌహా త్తమల్లబిరుదాంకునకున్. 49

క. మిాసరగండనికిఁ గటా
రీ సాళువమునకుఁ గిన్నరీజనవిద్యా
వాసపరిపఠితదిగ్గయ
శాసనగీతప్రబంధసంబంధునకున్. 50

క. పాండురతరకీర్తిమా
గండూషితనిర్జరాపగాపాథునకుక్
గుండయనరసింగమహీ
మండలనాథునకు విక్రమసనాథునకున్. 51

కథాప్రారంభము

వ. అభ్యుదయం బొకల్పంబుగా నాకల్పింపం బూనిన జైమిని భారతంబునకుం గథావతారిక యెట్టి దనిన నట్లు జనమే జయమహీశక్రుండు చక్రియాగంబు నిర్వ్యక్రతం గావించిన యనంతరంబ సుఖాసీనుండై జైమినిం గనుంగొని మహాత్మా సకలకలికలుషలతికాలవిత్రం బైనకురుక్షేత్రంబునం దజాత శత్రుం డగుధర్మపుత్రుండు ధార్తరాష్ట్రబలంబు నష్టాదశ వాసరంబుల ధూళిధూసరంబు గావించి శాశ్వతైశ్వర్య ధుర్యం డై విశ్వజగన్నుతంబుగా నశ్వమేధం బేవిధంబున నాచరించె నెఱింగింపు మనుటయు నమ్మునివల్లభుండు జన వల్లభున కిట్లనియె. 52

తే. ధారుణీనాథ వినుము మీతాత యైన
ధర్మసూనునియశ్వమేధక్రమంబు
తనపితామహుఁ డైనశంతనుతనూజుఁ
డమరపురి కేగ శోకాకులార్తుఁ డగుచు. 53

ధర్మజునికడకు వ్యాసులు వచ్చుట

క. ఉన్నంత నానృపాలుని
సన్నిధి కేతెంచె వ్యాససంయమి తతవి
ద్వన్నుతబహుపుణ్యకథా
సన్నపురాణేతిహాసశాలి *యదృచ్ఛన్. 54

---

* యథేచ్ఛన్.

క. వచ్చినమాని నెదురొ
కాని
తెచ్చి యుచితపీఠి నునిచి దీక్ష తరంబై
వాచ్చినశోకము మదిలో
నచ్చునలాడంగ ననియె నమ్మునితోడన్. 55

ఉ. సత్యవతీతనూభవ నృశంసత భీష్మునిఁ గుంభజన్మ నా
దిత్యకుమారు నూరక వధించితి రాజ్యరమావిభూతి కౌ
ద్ధత్యముతోడుతఁ సమరధర్మము వీసరపుచ్చి వంచనా
కృత్యజ మైనయీనిబడకిల్బిష మేమిటఁ జక్కనయెయ్యెడున్.

చ. తటుచుగ భానునందనుని థానమునందు నభీష్టవస్తువుల్
గుటుతులుమీఱఁ గొం చరుగుకోవిదకోటులసమ్మదా శ్రువుల్
వటుదలు వాఱుఁ బ్రస్తుతరవంబులు మిన్నులు రాయుచుం
దు న, కుక్కఱిగట శోకజాశ్రువులుఁ గో యనునేడ్పులు
నుప్పతిల్లెడున్. 57

ఆ. గురుఁడు కుంభజుండు సురనదీసూనుండుఁ
జూడలేని రాజ్యసుఖము నాకుఁ
గన్నదోయి లేనికాయంబు తోయంబు
గాని మిగుల సౌఖ్యకరము గాదు. 58

ఉ. పిన్నటనాఁటనుండి ననుఁ బెద్దఁగఁ జూచినవంశవృద్ధులక్
మిన్నక చంపి చేకొనినమేదిని నా కిదియేల సత్త్వసం
పన్నిధి వాయునందనునిఁ బట్టము గట్టెద నేఁటితోన నే
నన్నియు మాని కానలకు నేఁగెద నిష్ఠఁ దపంబుఁ *జేసెదన్.

---

* సేయఁగన్.

క. ఏతపముల నేజపముల
నేతీర్థవిలోకనముల నేక్రతువుల నీ
జ్ఞాతివధం బొనరించిన
పాతకము హరించు ననఁ దపస్వి యతనితోన్. 60

వ్యాసుఁడు ధర్మజున కశ్వమేధము సేయ ననుజ్ఞ యిచ్చుట

సీ. తలఁకకు ధర్మనందన నీకు గోత్రవ
ధం బొనర్చినదురితంబు వాయు
నశ్వమేధంబుఁ జేయ నుపక్రమింపుము
తొల్లి రాముఁడు జగం బెల్ల నెఱుఁగఁ
బౌలస్త్యుఁ జంపినపాతకంబు హరించె
హయమేధయాగత్రయం బొనర్చి
శౌరిశాసనమున సంగ్రామజయలబ్ధ
మైనరాజ్యంబు నీ కగునె విడువ
తే. సకలయాదవులును నైవసంబు నీకుఁ
గాన నీకానితలఁపులు గట్టిపెట్టి
తురగమేధంబుఁ జేసి కౌతుకముతోడఁ
గురుకులంబున సతీ_ర్తిఁ గుదురుకొల్పు. 61

క. అన విని వేదవ్యాసునిఁ
గనుఁగొని దైన్యంబు దోఁపఁగాఁ ధర్మజుఁ డి
ట్లనియెఁ జనునయ్య కడుని
ర్ధనునకు నాకిమ్మహాధ్వరం బొనరింపన్ 62

క. మొలకలు రాజకుమారులు
తలిదండ్రులు లేనివారు దయ కర్హులు భూ

తలమునఁ గలప్రజ లందఱు
నొలిచిననొలి వాడెదరు సుయోధనుబాధన్. 63

ఉ. కాఁక నెదిర్చి సంగరముఖంబున హెచ్చినరాజవంశముల్
గూఁకటివేళ్లతోఁ బెఱికి గోత్రవధంబును జేసినట్టియా
వ్రేఁకపుఁగీడు గాక ప్రజ వేఁచఁ దలంచిన గోరుచుట్టుపై
రోఁకటిపోటు చందముగ రోసి జనుల్ నసుఁ జూచి తిట్టరే.

క. కావునఁ దురంగమేధము
గావింప ధనంబు గూర్చుగతి గానఁగ లే
నీవేళ నన్ను నవ్వుచు
నీ వేల తలంకెద ననుఁ మునీశ్వరుఁ డనియెన్. 65

ఉ. వాలినవేడుకఁ బహుసువర్ణముఖంబున మున్నరుత్తభూ
పాలునిచే మహీసురు లపారసుదక్షిణ లంది తెప్పలం
దేలి యథేచ్ఛఁ గొం చరుగ నిల్చినవిత్తము వెక్కసంబుగా
మూలుగుచున్న దిప్పుడు సముద్రితమై తుహినాద్రిచేరువన్.

క. ఆధనము నీకు నచ్చిన
సాధనముగ నధ్వరంబు సాఁగించి బుధా
రాధనము చేయు నిరతా
యోధనచణు లైనతమ్ము లూఱటగాఁగన్. 67

సీ. అన విని ధర్మనందనుఁడు పారాశర్యు
తోడ నిట్లను మరుత్తుండు బహుసు
వర్ణయాగము చేసి వసుధామరశ్రేణి
కెల్ల దక్షిణలుగా నిచ్చి మొదల
విప్రార్జితం బైనవిత్తంబు గొనివచ్చి
క్రతువు చేయుటకంటెఁ గలదె గీడు

తమసొమ్ము తమ కిచ్చె ధర్మరా జని మహీ
సురులు దానము సేయఁ జూచి నగరెఁ

తే. యాగడంబున బ్రహ్మస్వ మపహరించి
తెచ్చి పుణ్యంబు సేయంగఁ దివురు కొల్లఁ
గుడిచి కూర్చుండి శిలఁ దెప్పకొయ్యఁ జేసి
జలధిలో నీదులాడంగఁ దలఁచినట్లు. 68

శ. మొదలఁ గుల మెల్లఁ ద్రుంచుట
యదయత గురులయెడఁ గల్లలాడుట యదిగా
కిదియును జేయఁ దలంచినఁ
గాద లే దివేళ దొంతికొల సిద్ధించున్. 69

వ. నావుడు. 70

క. ఆమాటలు విని మౌని
గ్రామణి ధర్మజున కనియెఁ గళ్యపునిది గా
దా మేదిని యె ల్లిరి
భూమిపతులు కానిత్రోవఁ బోయిరె వారల్. 71

చ. వినుము నృపాల భూసురులు వెక్కసమైనఁ బరిత్యజించిపో
యినకనకంబుఁ జేకొన మహీపతికిం జనుఁ గాని వారికిం
జనవొకనాఁడు లే దొకనిజం బెఱిఁగించెద నెవ్వఁ డేలు మే
దిని ధన మెల్ల నాతని యధీనము మాటలు వేయు నేటికిన్.

తే. అడియుఁ గాక మరుత్తుండు యజ్ఞవేళ
నుచితదక్షిణ లర్పించి యున్న ధనముఁ
గొల్ల విడిచిన బ్రాహ్మణు లెల్లఁ దనిసి
విడిచి రర్థంబు దీనికై వెఱవ వలదు. 73

అశ్వమేధవిధానము వ్యాసుఁడు ధర్మజునకుం జెల్పుట

వ. కావున నీమనంబున ఘనం బైనవంత యావంతయును బెట్టు కొనక నెట్టుకొని యమ్మహాధ్వరంబు సాఁగింప నుద్యో గింపుము. తద్విధానంబు సావధానంబుగా నెఱింగించెద నాకర్ణింపు మఖిలవేదశాస్త్రపురాణేతిహాసకథాసుధానుభవు లును నంచితాన్వయసంభవులును నచ్యుతపదారవిందసంద ర్శనానందకందళితహృదయారవిందులును నతిమనోహర ప్రభావవిడంబితరవీందులుఁను నగునగ్రజన్ము లిరువదివేలు ఋత్విజులు గావలయు నం దొకొక్కనికి హాటకసమేతం బొకొక్క ఘోటకంబును నొకొక్క మదద్విరదంబును నొకొక్కయరదంబును రత్నప్రస్థసహితంబు గోసహస్రం బును భారపరిమితంబు హేమంబును బ్రేమంబున నేమంబు వం దురంగంబు నర్పించి విసర్జించు మొదలిదివసంబున సమ ర్పింపవలయు నిది దక్షిణాప్రకారంబు. 74

క. పాటీరహీరవర్ణము
హాటకపుచ్ఛమును నల్ల నగు చెవులు నిరా
ఘాటజవంబును నధ్వర
ఘోటకలక్షణము లివి యగోచర మైనన్. 75

ఉ. కాయము చిత్రవర్ణములు గల్గి మనోజవ మైనయశ్వమే ధీయహాయంబు నాగమవిధిఁ విడువం దగుఁ జైత్రపూర్ణి మఁ, రాయుచు సైన్యముల్ గొలిచి రా సుతు లైనను దమ్ము లైన న, త్యాయతశక్తిఁ గావ నొకహాయన మూర్విఁ బరిభ్రమింపఁగన్. 76

క. శూరులు గల్గినఁ బట్టుఁడు
ధీరత నని హయము నిటల దేశంబున బం
గారపుఁబట్టముపైఁ బతి
వీరాంకము వ్రాసి కట్టి విడువఁగవలయున్. 77

సీ. విఘ్నాత్రములు సప్తి విడిచినతావుల
నెల్ల హోమంబు సేయించి యచట
గోసహస్రంబు ధాత్రీసుపర్వుల కాగ
మోక్తదక్షిణలతో నొసఁగవలయు
దీక్షితుండు హయంబు తిరిగివచ్చెడుదాఁక
నియతభోగంబు లన్నియును మాని
భార్యతోడుత నసిపత్రవ్రతముఁ బూని
బ్రహ్మచర్యంబు సల్పంగవలయు
తే. నమరపతి నూఱుతురగమేధములుచేసెఁ
గాని యీనిష్ఠఁ జరియింపఁ గానఁడయ్యె
వ్రతయుతంబుగఁ జేయు మీక్రతువు నీవు
పాండునందన సకలపాపములు నడఁగు. 78

క. అంగజుని గెలిచె నొక్కఁడ
గాంగేయుఁడు తమకు నలవి గా దని మహిభృ
త్పుంగవ లీవ్రత మోపక
చెంగిరి నీ కలవి యైనఁ జేయుము నియతిన్. 79

చ. అన విని ధర్మసూనుఁ డనఘూ బవరంబుల డస్సినారు నా
యనుజులు కర్ణసూనుఁడు మహాబలుఁ డీవృషకేతుఁ డర్భకుం
డనుపఁగఁ జాల నాజికి మదర్థహతుండు ఘటోత్కచుండు త
త్తనయుని మేఘవర్ణుని నధర్మము పంపుట చాలఁ బోరికిన్. 80

భీముఁడశ్వమ్ముం దెచ్చెద నని ప్రతిజ్ఞసేయుట

క. ఎవ్వని ప్రాపున గెలిచెఁ
గవ్వఁడి నెవ్వఁడి విరోధిగణముల ననిలో
నవ్వనజాక్షుఁడు గృష్ణుఁడు
దవ్వుల నున్నాఁడు క్రతువు తరమే చేయన్. 81

క. అని భీమునిదెసఁ జూచిన
వినయంబున నతఁడు వలెఁ విష్ణుఁడు నికటం
బున లేఁ డననేటికి మన
మునఁ దలఁచిన దురిత మడఁగి పుణ్యము దొరకున్. 82

వ. అదియునుంగాక నీ కొక్కరహస్యం బవశ్యం బెఱింగించెద వాసుదేవునిశాసనంబునంజేసి మనకు బంధునాశంబున నైన దోసంబు వీసంబును లేదు జన్నంబు సేయకున్నను నవ్వెన్నుండు నిన్ను ధన్యునిం జేయు నయిన లోకంబునం గల రాజలోకంబులోన నుత్తమశ్లోకుండ వగుటకుం దగ నియ్యాగంబు సుప్రయోగంబుగా సాఁగింప నుద్యోగింపుము యోగ్యం బగునశ్వంబు విశ్వంబునం గల్గినం జాలు దుర్వారభుజాగర్వం బఖర్వంబుగా నుర్వీపతు లెవ్వ రెదిర్చినం బేర్చి నేన నిర్వహించి తెచ్చెద నెచ్చటం గల దడుగ నవధరింపు మనుటయు సాత్యవతేయుండు కౌంతేయునిం గనుంగొని. 83

సీ. పావనివాక్యంబు పావనంబును శుభ
ప్రదమును శ్రేయస్కరమును వరము
నశ్వ మున్నది యాహవనాశ్వవిశ్వంభరా
ధిపుఁ డేలుభద్రావతీపురమునఁ

బిసిడి యర్థముఁ గూడఁబెట్టిన ట్లూవంకఁ
బొతుటేఁగకు నైనఁ బొలయరాదు
సందడించుచు దశాక్షౌహిణీసైన్యంబు
లనిశంబుఁ గొలకొల మనుచునుండు

తే. మనకు నది దక్కెనేని నమ్ముఖము సాఁగు
ననిన విని భీముఁ డిట్లను నన్నతోడ
నతనిబల మేల దేవత లడ్డమైనఁ
బట్టి తెచ్చెద హాయము నీపాద మాన. 84

తే. వాసుదేవునికృప గలవారి కెందు
నరయ దుర్ఘట మైనకార్యమును గలదె
కాన భద్రావతికి నేఁగి క్రతుహయంబు
నొంటిఁ గొనివత్తు నటు తేకుంటినేని. 85

సీ. వేదఘోషణలేని వీటఁ నున్న యతండుఁ
దలిదండ్రులకు రెండు దలఁచునతఁడు
నూరు వాడనినూత నీరు గ్రోలునతండు
భూసురావళితోడ బొంకునతఁడు
నిటలాక్షుగుడిలేనికొటిక నున్న యతండు
నిల్లరిధన మొకఁ యేఁచునతఁడుఁ
దగిలి విశ్వాసపాతకముఁ జేసినతండు
శివచింతఁ జెవిచెంతఁ జేర్చనతఁడుఁ

తే. బోవుగతికి నవశ్యంబు పోదు ననుచు
శపథములు పల్క కదల నిశ్చయము చేసి
యన్నసన్నిధి మఱుమాట లాడకున్న
ధర్మసుతుఁ డాదరమున సోదరునిఁజూచి. 86

మ. బలియుం డుగ్రుఁడు యీవనాశ్వధరణీపాలుండు దత్తై
న్య లా,జుల ముక్కాఁకల నారితేఱిన మహాశూరుల్ చలం
బెత్తి మొ,క్కలముల్ పలికితి ఘూోటకంబు గొనిరాఁగా
నైన నీవెంట రా,వలదా యెక్కరుఁ డన్నఁ గర్ణసుతుఁ
డావాక్యంబు లాలించుచున్. 87

క. అనిలతనూజునివెంటన్
ననుఁ బంపుము వేడ్క ధర్మనందన యనినన్
విని భీముఁడు వృషకేతునిఁ
గనుఁగొని దయ చెంగలింపఁగా నిట్లనియెన్. 88

ఉ. వీచినయగ్రహంబు వహియించి భవజ్జనకుఁ గఠోరనా
రాచపరంపరల్ గొని దురంబునఁ గూల్చిననాఁటనుండియున్
ద్రోచినశోకవేదనలతోడఁ గుమారక నీముఖాబ్జమున్
జూచినయప్పు డెల్ల మది చుట్టినుఁ దీఱనిలజ్జపెంపునన్. 89

తే. అనిన వృషకేతుఁ డిట్లను ననిలజునకు
సమరమున నైన మీచేతిశస్త్రనిహతిఁ
జాల నుపకార మయ్యె మజ్జనకునకును
గలుషములఁ బాసి సద్గతిఁ గనియెఁ గాన. 90

క. అంతరము దప్పి లక్ష్మీ
కాంతునిఁ గృష్ణునిఁ భజింపక దయారహిత
స్వాంతు సుయోధనుఁ గొలిచెన్
జింతామణి విడిచి గవ్వఁ జేకొనుభంగిన్. 91

ఆ. ద్రుపదువీటిలోన ద్రౌపదికయ్యము రేఁచెఁ
బసులఁ బట్టె విరటుపట్టణమున

మఱియు నెన్ని లేవు మార్తాండతనయుండు
దొడరి మనకుఁ జేయుదుండగములు. 92

చ. ఖలుఁ గురురాజుఁ గొల్చుటయ కాక సభాస్థలి నుత్తమాం
గనఁ, బల దనశక్తి గల్గియును వస్త్రము లొల్వఁగఁ జూచె
నమ్మహాఁ; కలుషము లోర్చి సంగరముఖంబునఁ బార్థుఁడు
తండ్రిబిడ్డలఁ, గలపిన మేల కాక కొఱగామియుఁ గీడును
నెడ్డి పేరొఁకొనన్. 93

క. అధిప విను ధనంజయుచే
నిధనంబై ముక్తిఁ జేకొనియెఁ గావున న
వ్విధుకులజుఁ డుత్తమర్ణుం
డధమర్ణుఁడ కర్ణుఁ డిది యథార్థం బైనన్. 94

చ. శమనతనూజమార్గజులు సాక్షులుగాఁ జని యావనాశ్వదు
ర్గము వడిఁ జొచ్చి యధ్వరతురంగముఁ బావని కిచ్చి తండ్రి
పాపముల నడంచి సద్గతికిఁ బంపినక్రీడిఋణంబు నేన త
త్సమరతలంబునఁ వినుతశౌర్యము నుత్తిగఁ బెట్టి తీర్చెదన్.

తే. అనిన వృషకేతుఁ జూచి ధర్మావరజుఁడు
నెమ్మి రెట్టింప నాలింగన మ్మొనర్చి
తనదుపయనం బెఱిఁగి ఘటోత్కచసుతుండు
మేఘవర్ణుండు గడు సంభ్రమింపఁ జూచి. 96

క. తండ్రీ ఘటోత్కచుఁడు మీ
తండ్రి గలుగఁగాదె తల్లి ద్రౌపదితోడం
తండ్రులహారిదీశ్వరులైన
మండ్రుఁ బొగడఁ దెచ్చె గంధమాదనమునకున్. 97

గా. వాత్సల్యంబున నీవు నట్లు భుజగర్వస్ఫూర్తిఁ బెంపారుబీ
భత్సుం బాయక ధర్మజుం గొలువు తాత్పర్యంబునఁ శౌ
ర్యసం,పత్సారుఁ వృషకేతుఁ గూడుకొని యాభద్రావతీ
సైనిక, ప్రోత్సాహం బెడలించి యధ్వరహయంబుఁ దెచ్చు
పర్యంతమున్. 98

క. అన విని మేఘువర్ణుఁ డనిలాత్మజుతో ననుఁ నీకుఁ బుట్టి మ
జ్జనకుఁడు మజ్జగంబునఁ బ్రశస్తి వహించె నహల్య రామచం
ద్రసనిచరణాబ్జరేణువునఁ దొంటిశిలాకృతి వీడుకొన్నలా
గునసుతసింధుతోయములఁగూడిన యోడికవాఁగునైవడిన్. 99

ఉ. కావున నీకు సేవకుఁడఁ గాఁ దగుదుఁ నినుఁ గొల్చి వచ్చి భ
ద్రావతిలోన నుండెడుతురంగముఁ దెచ్చెదఁ గూయివచ్చినఁ
నీ వటు దండగో లగుచు నిల్చినఁ జాలు నగస్త్యమూర్తియై
యీవృషకేతనుం డరిమహీశబలాంబుధి నోరఁ బట్టెడున్. 100

కం. అహితసేనలు రా నతఁ డడ్డగించి
యాహవము చేయుచుండ హాయంబు నేన
గొఱియవలెఁ బెట్టుకొని వత్తు నఱికడమునఁ
దడవు సేయక ధర్మనందనునికడకు. 101

ఉ. అనిన వినిపరమానందకందళితహృదయారవిందుండై సమీర
నందనుండు ఘటోత్కచనందనుం బరిణమించి కరుణ మిం
చినచూపులం జూచి పౌత్రప్రాత్రధర్మభూషణంబును
నమిత్రవిభీషణంబును నగునీభాషణంబు మదీయశౌర్య
భూషణంబునకు హేతుభూతం బయ్యె భూతనాథుండు
వచ్చినను మనమువ్వురతోడం జివ్వకుం దొడర వశంబు
గాదని యుద్ధసన్నద్ధులైన సోదరపుత్రపౌత్రులం గనుంగొని

ధర్మపుత్రుండు హర్షాశ్రుమిళితనేత్రుండును బులకకలికాభి
రామగాత్రుండును నై యగ్నిత్రయంబు గలుగ నాకు
లోకత్రయంబున నెయ్యది యసాధ్యం బని యుత్సహించి
యుండె నంత భానుమంతుం డపరదిక్కాంతాకబరికాంత
రంబునకుఁ జెంగలువబంతిచెలువు సంతరించె నప్పుడు. 102

తే. ధర్మనందనుచిత్తఖేదంబు మాన్పి
తురగమేధంబు గావించువెరవు దెలిపి
పోవఁదలఁచిన నమ్మౌనిపుంగవునకు
ననుజులును దాను విహితపూజనము లొసఁగి. 103

శా. చేదోయిఁ ముకుళించి వీడుకొనె నక్షీణప్రమోదంబునఁ
వేదవ్యాసుఁ బ్రసాదభాసురవచోవిన్యాసు సంహాస్యను
త్సాదార్థ్యసు సుధీవిలాసు నుతవిద్యాభాసుఁ బ్రజ్ఞాకళా
సాదజ్ఞానసముల్లసచ్చిదమృతాస్వాదోదితోల్లాసునిన్. 104

సీ. మునినాథుచే ధర్మతనయుండు వీడ్కొని
యపరసంధ్యాక్రియ లాచరించి
యనుజులు గొల్వ సింహాసనంబున నుండి
క్రమ్మఱఁ జింతాభరంబు దాల్చి
యంతరాయము లేక హయము వచ్చుట యెట్లు
సత్క్రియాయాగంబు సాఁగు నెట్లు
దానదక్షిణలకు ధనము గల్గుట యెట్లు
మునిరూట కే నియ్య కొనుట యెట్లు

తే. చాలదుష్కర మైనయీజన్నమునకుఁ
దోడుదొన యైనచుట్టంబు దొరకు నెట్లు

దేవకీసూతి త్రిభువనాధిపుఁడు తాన
యెఱిఁగి సాధింపకున్న నీడేఱు గెట్లు. 105
తే. ఈ సరోజాక్షు గోత్రదగ్ధార్ణవమున
మునిఁగియున్నాఁడఁ జేయూర్చుకొనఁగ లేక
నీకృపాదృష్టి వేరొడ గాకయున్న
వెడలఁబడు గెట్లు మఖము గావించు గెట్లు. 106
క. కౌరవసభలో లజ్జా
వారిధి దిగ నుద్ధరింపవా ద్రౌపది న
న్నారీతి నుద్ధరింపుము
నీరజదళనేత్ర కలుషనీరధివలనన్. 107

ధర్మరాజుకడకుఁ గృష్ణుండు వచ్చుట

వ. అని పెక్కుఁదెఱంగుల నక్కమలోదరుం బేరొక్కొని దీనాతి దీనంబు లగువాక్యంబులం బ్రస్తుతింప సమస్తభువనవ్యాపియు విశ్వరూపియు నగుగోపికారమణుండు దత్క్షణంబు వచ్చి వాకిట నిలిచి ప్రతీహారిం గనుంగొని మదీయాగమనంబు ధర్మపుత్రున కెఱిఁగింపు మెంతవారి కేని మహీకాంతునియవసరంబు దెలియక చనవు మెఱసి యంతఃపురంబునకుం జనుట యనుచితం బనిన వాఁడును గృతవందనుం డయి గోవిందున కిట్లనియె. 103
సీ. దేవర యేవేళ నీవు వేంచేసిన
సమయంబ యని ధర్మసంభవుండు
నాతోడ మొదల నానతి యిచ్చె నవసరా
నవసరంబులు మీకు నడుగ వలదు

పరధనాపహులును బరదోషనిరతులుఁ
బరవధూరతులును బడయలేరు
నీదగుకరుణ గణింపఁగా నిట్టిదు
ర్గుణములు ధర్మపుత్రునకు లేవు
తే. తగ విలోకించి తదాంఛితంబు దీర్పఁ
దాను దమ్ములు నీపదధ్యానపరత
నున్న వా రని పఱతెంచి సన్నుతోక్తిఁ
గృష్ణుఁ డేతెంచె నగరివాకిటికి ననిన. 109

ఉ. దిగ్గన లేచి యవ్వసుమతీపతి భీముఁడు సవ్యసాచియుఁ
డగ్గతి కొల్వ నానమునఁ దరహాసమనోజ్ఞచంద్రికల్
నిగ్గులువాఱ మత్తగజలీల రయంబున నేఁగుదెంచెఁ దా
నగ్గరుడాంకుఁజేరఁ బులకాంకురముల్ దనువెల్ల నిండఁగన్.

ఉ. వచ్చినధర్మజుం గదిసి వారిజనాభుఁడు మ్రొక్కి మ్రొక్కినన్
గ్రుచ్చి కవుంగలించుకొనెఁ గూర్మియు భక్తియుఁ బొత్తు
నేయఁగా, ముచ్చట వాయఁ గొంతవడి మూర్ధము మూ
ర్కొని లోచనంబులం, బిచ్చిలి రాలుబాష్పజలబిందులు
మాలి నలంకరింపఁగన్. 111

క. గోవిందునిపాదములకుఁ
బావనియును నర్జునుండుఁ బ్రణమిల్లిరి రా
జీవయుగళంబుపైఁ గ్రొ
త్తావులు గొన వ్రాలుతుమ్మెదల చందమునన్. 112

చ. ఇ త్తెఱింగునం బొండునందనులు వసుదేవనందను సంభా
వించి యంతగపురంబునకుం దోడ్కొని పోయి యర్ఘ్య
పాద్యాదివిధులం బూజించి యర్హాసనంబుల నాసీనులయి

యున్న యెడం బొంచాలరాజనందన వినయంబున న మ్ముకుం
దునకు వందనం బొనర్చి మందస్మితవదనారవింద యగుచు
నరవిందనాభురాకకు విస్మయం బందుచున్న యన్నరవరా
గ్రణిం గనుంగొని యి ట్లనియె. 113

తే. అర్ధరాత్రంబు వచ్చె నీహారి యటంచు
మనమునం దేల వెఱఁగంద మనమ కాదు
దాసజనుఁ డెందుఁ నేయుపద్రవముఁ జెందు
నందులకు వచ్చి రక్షించు నచ్యుతుండు. 114

ఉ. ఈవు మనంబునఁ మఱచితే సభలోఁ దనచీర యొల్చుకోఁ
గా విడిపింప నందఱును గల్గియు నిర్జయులై కనుంగొనఁ
బో వసుదేవపుత్త్ర యన నట్టియవస్త్రము లిచ్చి నన్ను ల
జ్జావనరాశిలో మునిఁగి చావకయుండఁగ నుద్ధరించుటల్.

తే. మనము గాండీవి నంపుద మని తలంపఁ
దలఁపులోనన వచ్చెను దత్క్షణంబ
భక్తజనులకు ముంగొంగుపసిఁడి గాఁడె
దేవతారత్న మీవాసుదేవుఁ డనఘ. 116

వ. అని సన్నుతింప ద్రుపదజాతయెడ జాతాదరుండై సరసిజో
దరుండు మన్నించి యజాతశత్రుదిక్కు మొగం బైన
నతండు వినయవిస్రంభగంభీరంబుగా ని ట్లనియె. 117

చ. తలఁచితి దుఃఖనిర్ణతికిఁ దామరసోదర నిన్ను నీవునుం
దలఁపునకంఁటె మున్నె ప్రమదంబున వచ్చితి నామనోరథం
బులు ఫలియించె వ్యాసమునిపుంగవునానతి నశ్వమేధమున్
దలఁచితిఁ జేయ నిర్భయతఁ దత్ఫలకర్తవు నీవ కావునన్. 113

తే. అనిన ధర్మతనూజుతో నధిప నీవు
పూనుపను లెల్ల ఫలసిద్ధిఁ బొందు ధైర్య
ధనుల కరయంగ లే వసాధ్యంబు లనుచు
నచ్యుతుఁడు భీము దెసఁ జూచి యల్ల నగుచు. 119

క. మందమతియు బహ్వాశియుఁ
దుందిలుఁడును రాక్షసీకతుఁడు నిష్ఠురవా
క్సందర్భుఁడు నగుమారుత
నందనుసచివతఁ బ్రయోజనములు ఫలించున్. 120

కృష్ణుఁడు భీమునిగుణంబులు ధర్మజునకుం దెల్పుట

ఉ. అంగవిహీను నిల్లటపుటల్లునిఁ బ్రల్లదు నీచభామినీ, సంగతు
వామనుఁ బధిరు సాధ్వసమానసు మామఁ గాముకుఁ, వెం
గలి నంగనాజితుని నిర్దయు, గ్రోధిఁ బ్రమత్తు మంత్రిఁ జే
యం గొఱగామి కెల్లఁ గుదురంచుగణింతురు నీతికోవిదుల్. 121

ఉ. గంధవహోత్మజుండు పెనుగబ్బి తలంపఁడు కార్యముల్ జరా
సంధు హిడింబునిఁ బకనిశాచరు జంపినయట్లు గాదు గ
ర్వాంధులు సత్యసంధులు మహాబలసాంద్రులు నిర్జితేంద్ర
యుల్, బంధురదానశీలురు నృపాలురు వారి నెఱుంగఁ
డెన్నఁడున్. 122

తే. నాఁడు గాండీవి పూనె సైంధవు వధింపఁ
బ్రతిన యుద్ధతి నేవిచారమును లేక
నేఁడు భీముఁడు కడిమఁ బూనిన ప్రతిజ్ఞ
యంతకన్నను మిగుల సాహసతరంబు. 123

వ. ఇమ్మహాప్రతిజ్ఞ యీఁడేఱు పెట్లు నిరాఘాటంబున యజ్ఞ
ఘోటంబు దిగంతరంబుల నిరంతరంబును జరింప నితాంత

శౌర్యవంతు లగుమహీకాంతులు దేవగంధర్వాదులు నంత రాయంబు నొందింప నెడరు వేచియుండుదురు మున్ను రాఘువేశ్వరుం డశ్వరక్షకు వృక్షచరవీరు మారుతిం బనుప నతండు శక్తిమతి యనుపట్టణంబున సురథుం డనుమహా రథునిచేతఁ దురంగంబు పట్టువడి తానునుం గట్టువడియె నట్టియెడ రామభద్రుం డాయుపద్రవంబు తాన చనిచకఁ బెట్టుకొనవలనెఁ గావునఁ బావనికి సహాయం బీయర్జునుం బనుచుట కర్జం బని తర్జనిం జూపిన కంసమర్దనునకు బక మర్దనుం డిట్లనియె. 124

కృష్ణభీమసేనులసరసాలాపము

తే. అనఘ నీ వానతిచ్చినట్ల మిగులఁ
దుందిలుండను బహ్వాశి దుష్టరాక్షి
సిరతుండను నగుదుఁ జర్చించి చూడ
దేవరకు నట్టిగుణములు లేవు గాన. 125

ఏ. మొదల నత్యంతకామకుఁడ వౌటకు గొల్ల
యిల్లాండ్రగుబ్బపాలిండ్లు సాక్షి
యతినీచరతిశీలి వగుటకుఁ బాఁతిన
కమఠసూకరవిగ్రహములు సాక్షి
బహ్వాశి వగుటకు బ్రహ్మాండకోట్లును
బూరింప లేని నీబొజ్జ సాక్షి
స్త్రీలోలుఁ డగుటకుఁ ద్రైలోక్యము నెఱుంగ
ధరకుఁ దెచ్చినవేల్పుతరువు సాక్షి
తే. జడసముత్సాహి వగుటకు జలధి సాక్షి
వామనుఁడ వగుటకు బలీశ్వరుఁడు సాక్షి

ముందమతి వౌట నది మఱిపొందెఁగాక
సరవిఁ బేరొక్కనఁ దరమె నీసటలు కృష్ణ. 126

తే. చదురు లేటికి మును జరాసంధ ఖ్య
భూవరుల సంహరించుట నీ వెఱుఁగవె
నీకరుణతోడుగా వైరినృపుల గెల్తు
హయముఁ గొనివత్తు సాఁగింతు నధ్వరంబు. 127

చ. ఇది యొకదొడ్డగాఁ దలఁప నేటికి నాహృదయంబులోన నీ
పదయుగళంబు నిల్పి కులపర్వతముల్ పెకలించి వైతునో
గదగొని ధారణిం దుమురుగా వడి దంతునో దిగ్గజంబులన్
రదనము లూడఁ దన్నుదునో రాలుతునో గ్రహతారకం
బులన్.

తే. బహువిచారపిపాసార్తపాండుపుత్ర
చాతకముల కకాలవర్షంబ వైతి
విమతజనులకు నంగారవృష్టి వైతి
నీవు వేంచేసి నీరదనీలవర్ణ. 129

తే. పంకనిర్మగ్న మగుగోవుఁ ఉరిఁరించి
సుకరముగ నుద్ధరించుగోపకునిమాడిక్
ముదము దైవార నుద్ధరింపుదువుగాక
పంకనిర్మగ్ను నన్ను గోపాలతిలక. 130

వ. అని యనిలనందనుండు పలుకుపలుకులకుం బ్రమోదియై తదీ
యతేజోవర్ధనుం డగుచు గోవర్ధనుండు భీమసేను నాలింగ
నం బొనర్చి భవద్వాక్యంబుల నాచిత్తంబు కౌతుకాయత్తం
బయ్యె ధన్యుండవు మాన్యుండవు రాజన్యునకు మన్యభ
రంబు వలవదు జన్యంబున జాహ్నవీసుత ద్రోణ కర్ణులను

దత్సంబంధ బాంధవులను నిధనం బొనర్చిన దుష్కృతంబు మత్కరంబునం బెట్టి విశ్వసుతంబుగా నశ్వమేధంబు సాగింతుగా కనిన బలానుజునకు ధర్మానుజుండు దండంబు వెట్టియి ట్లనియె. 131

చ. అరసి భవత్కరాంబురుహమం దొక టిడ్డను గోటికొండలై పెరుగుటఁజేసి దుష్కృతముఁ బెట్టుగఁ జూడదు నీకరంబునఁ, నరపతి యశ్వమేధసవనం బొనరించిన నాఫలంబు నీకరకమలంబునందు నిడఁ గానికగా నది గాంచు నున్నతిఁ.

తే. హాయముఁ గొని వచ్చునంతకు యమతనూజుఁ
గాచికొనియుండ నీసవ్యసాచి ననుపు
పోయి వచ్చెద నీపదాంబురుహచింత
నాకుఁ దగుసంబళంబుగా నలిననాభ. 133

క. అని మాటలాడుసమయం
బున భోజనవేళ యయ్యెఁ బ్రొద్దంతేనిం
జనియె ననిఁ ద్రుపదనందన
చనుదెంచినఁ బొండుపుత్ర సారసనేత్రుల్. 134

వ. ప్రసంగం బుజ్జగించి మజ్జనంబు లాడి యిష్టాన్నపానంబులం బరితుష్టి నొంది యగ్ర్యప్రకారంబుల నారాత్రి సుఖసుప్తిం బొంది రంతం గొంతప్రొద్దునకు నిశావిరామం బగుటయు.

క. కలువలమురు వెడలఁగఁ జూ
కలు దివి నంతంత నొకొకటి దోఁపఁగ వె
న్నెల పడమటిదిక్కునకుఁ
బలపల నై యొడ్డగిలఁగఁ బలపల వేగన్. 136

ఉ. తూరుపు తెల్లవాఁటయుఁ దోడనె మంగళపాఠకస్తుతుల్
మీఱఁ దదీయరావముల మేల్కొనికాల్యసమంచితక్రియల్
దీఱిచిపాండుపుత్రవసుదేవసుతుల్ ప్రమదంబుమోమునల
దేఱఁగ వేడ్కతో నరుగుదెంచి సభాస్థలి నిల్చి రంతటన్.

భీమాదులు భద్రావతీపురంబున కరుగుట

సీ. ఆహవసన్నద్ధు లై భీమ కర్ణనం
దనమేఘవర్ణులు ధర్మతనయు
పాదంబులకు మ్రొక్కి పంకజాక్షునకు దం
డము వెట్టి యంతఁగపురమున కరిగి
కుంతికి నెరఁగి వీడ్కొని వచ్చి విచ్చు
గుచ్చి కోఁగిటఁ జేర్చి కుస్తరించి
యనఘు నేఁ దురగంబుఁ గొనివచ్చునందాఁక
నంగరక్షకుఁడ వై యధిపుఁ గాచి
తే. యుండు మని మాద్రిపుత్త్రుల నుపచరించి
ద్రౌపదికిఁ జెప్పి మఱియును దానవారి
యడుగులకు వ్రాలి యద్దేవు ననుమతమున
నరిగె ననుమోదమున యౌవనాశ్వపురికి. 138

క. అనుటయు విని జనమేజయ
జనపతి సంతసము నొంది జైమినితో న
య్యనిలసుత యౌవనాశ్వుల
కును దారస మైనరణముకొలఁ దడుగుటయున్. 139

శా. మల్లాంబావరపుత్త్ర గర్వితరిపుక్ష్మాపాలసంపత్తివి
ద్యుల్లావణ్యకళాశరత్సమయలీలోల్లాసి బాహాసిమ

త్తల్లీన రత్నరంగదంగదసుహృద్ధాత్రీశకోటీరమా
ద్యల్లీలాకకుబంతవారణ సువర్ణాహార్యభైరోద్యదయా. 140

క. ధరణీవరాహవార్జిత
ధరణీవరణాపరావతార మురారీ
ధరణీవరాహ రక్షిత
ధరణీవరబృంద మహితదాన ముకుందా. 141

మాలిని.—

జనితమహితసంధా చారుసాహిత్యగంధా
వినయనయవిలాసా విద్వదంతర్నివాసా
ఘనతరమదగర్వగ్రంథిభారానమద్ధు
ర్జనపహృదయభల్లా రాయచౌహత్తమల్లా. 142

గద్యము.—

ఇది భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్య పుత్ర వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైనజైమిని భారతంబునం దశ్వమేధపర్వంబునం బ్రథమాశ్వాసము.

శ్రీ

జైమినిభారతము

అశ్వమేధపర్వము, ద్వితీయాశ్వాసము

రమణచరణకలితవి
చారణ పరభయదఖడ్గశార్దూలమహా
ధారానఖముఖదారిత
వీరారికురంగ గుండవిభునరసింగా. 1

వ. అవధరింపుము జైమినిమునీంద్రుండు జనమేజయనరేంద్రున
కి ట్లనియె నట్లు ధర్మజ వాసుదేవులచేత ననుజ్ఞాతుం డై హస్తి
పురంబు నిర్గమించి నిరర్గళప్రయాణంబులం గతిపయవాస
రంబులకు. 2

భీమాదులు భద్రావతీనగరంబుఁ జేరుట

ఉ. పావని కాంచెఁ గాల్చెదుర భర్మశిరోగృహతుంగశృంగసం
భావితపద్మరాగజగభస్తిసమాజవిరాజమానలీ
లావిపరీతసాంధ్యనిశలం దిశలందు నలంకరించు భ
ద్రావతి యావనాశ్వసురరాజవిరాజదిరామరావతిన్. 3

సీ. స్ఫాటికమణిశిలా ప్రత్యగ్రరచనాతి
బంధుర ప్రాకారభాసురంబు

పాతాళజలఝరీపర్యాప్తకల్లోల
సుకుమారపరిఖోపశోభితంబు
కనకసౌధాంచలకలితముక్తాఫల
రాజిలీలాగ్రతారాగణంబు
శక్రనీలశిలావిశాలగోపురరోచి
రసమయజనితమిథ్యాతపంబు
తే. భవనకాసారకహ్లారపద్మకుముద
పుండరీకనీలోత్పలషండసురభి
విపులమధుకరకలనాదవిజితపుష్ప
చాపనినదంబు భద్రావతీపురంబు. 4

ఉ. పంబినవేదఘోషణల భాషణములో వినరాక హోమధూ
మంబులు గ్రమ్మి కారొకొన ఖమూర్ధము గానఁగనీక యూపసం
ఘంబులసందడిక్కనడువఁ గాల్దెరువైనను లేక సాధుర,మ్యం
బును శత్రుభీషణము నై పుర మొప్పుచునుండు నెప్పుడున్. 5

శా. నానాపక్వఫలాతినమ్రతరుసంతానంబులక్ విస్ఫుర
న్నానాపుష్పలతాప్రతానముల నానాపక్షిరావంబులక్
నానావర్ణమృగప్రచారముల నానాకేళికుంజంబులక్
నానాభంగి నుతింప నొప్పుఁ బురి నానాభోగసంపన్నతన్. 6

ఉ. ఆనగరంబువైభవము లర్కజసూతికిఁ జూపుచుక్ మరు
త్సూనుఁడు గాంచె నొక్కయెడఁ దోయజహల్లకకైరవోత్ప
లా,నూనమరందగంధినటదూర్మిఘటాపరిఘట్టనార్ద్రిమా
లానఘకూలదేశసముదంచితపూగము వాస్తటాకమున్. 7

తే. కాంచి యాబావి యగుఁ దురంగములు నీరు
ద్రావునది గాకయున్న నుద్యత్ఖురప్ర

కాండముద్రలచేత సంకలిత మగుచు
మృదురజోరాజి మెదుగ నేరదు పథంబు. 8

క. తురగములు నీరు గొనునవ
సరమును నేతెంచె మనము చాటువడుద మి
గ్గిరిరాజంబున ననియరి
గిరి మువ్వురు నరిగి కుంజగృహసంస్థితు లై. 9

తే. ఉండి కర్ణసుతుండు వాయుజునితోడ
నృపతి కీతని కక్షౌహిణీదశకము
కలిగినను నందు నొకకొంతగాని పెకలి
యంతయును రాదు చనుదెంచు హాయముబడిని. 10

సీ. త్రిపథగావాహినీతీరంబుఁ జేరిన
జనులపాతకసముచ్చయముఁ బోలె
సంవర్తశిఖిశిఖాజ్వాలకీలంబును
డాసినకాలకూటంబుఁ బోలె
వసుదేవసుతపదద్వయచింతనంబున
మలినమానసునిజన్మంబుఁ బోలె
సాధితగయుఁ డైనసత్పుత్రుఁ గాంచిన
పితృవర్గవిషమదుర్గతియుఁ బోలె

తే. నడఁగిపోవును నీచేత యావనాశ్వ
భూమిపాలాశ్వరక్షకభూరిసైన్య
సముదయం బెల్ల నుగ్గునూచంబు లగుచు
నీగదాఘాతమున నొక్కనిమిషమునను. 11

మ. అని సల్లాపము లాడుచున్నయెడ నుద్యద్వాద్యఘోషం
బులుక, ఘనఘ్రీంకారరవంబులుక బృథుగళత్రైవేయఘంటా

కఠో,రనినాదంబులు గండదానజలధారాలోలరోలంబమో
హనరుంకారములునైలంగనివహంబైవచ్చెశుండాలములో. 12

ప. ఇ ట్లెఱంగున మత్తగజంబులు వచ్చి సరోవరంబుఁ జొచ్చి
మచ్చికలు మీఱుచుమీఱుం గరంబుల బలంబులు పూరించి
కరులు కరేణువులమీఁదను గరేణువులు కరులమీఁదనుం
జల్లుచు నుల్లసిల్లుచు దంతకోరకంబులం గోరిక లీరిక లెత్త
మెత్తమెత్తనఁ గఁడూయనంబులు సేయుచు శుండాదండం
బులం బుండరీకంబులు వెఱికి నిండిన కుతూహలంబున గండు
మిగిలి వ్రేట్లాడుచు ననోన్యవదనసౌరభంబు లాస్వాదించి
మోదంబున బృంహితంబులు సేయుచుఁ బిక్కటిల్లిన
మక్కువ నక్కతోడ నక్కును, జెక్కతోడఁ జెక్కును,
జెవితోడం జెవియును, బరితోడం బరియును సరిచెరయ
నొరయుచుఁ బుష్కరాగ్రంబుల జలంబులు పూరించి
చిమ్మనఁ గ్రోవులం బోలె నొండొంటిపయిం జిమ్ముచు ననేక
ప్రకారంబులఁ గ్రీడించి మావంతుల బలవంతంబునం జల
విహారం బుజ్జగించి పురంబునకు మగుడు నంత. 13

సీ. నేమినిర్గతధారుణీరేణుకల్పిత
తిమిరబృందస్యందనములతోడఁ
గల్పాంతరుద్రఢక్కారావధిక్కారి
సముదగ్రవాదఘోషములతోడ
వ్యాలోలమృత్యుజిహ్వాపల్లవాభీల
సందీప్తలిరుదధ్వజములతోడ
గ్రీష్మఘర్మత్విషద్భీష్మదీప్తిచ్ఛటా
కలితాస్త్రసుభటసంఘములతోడ

తే॥ వచ్చుసైన్యంబు చటులగర్వంబుఁ జూచి
యాహవనాశ్వంఁడు గాఁబోలు ననుచుఁ గర్ణ
సుతుఁడు దిగ్గన లేచి చూచుచును నీరు
ద్రావనే తెంచుహారులసందడిగఁ దెలిసి. 14

చ. పరువడి భూసురాస్యములభంగిఁ బదక్రమముల్ దలిర్పఁ ది
త్తిరినకులోష్ట్రకేకులగతిం గతు లొప్పఁగఁ జేరి వాహకుల్
పరిపరిలాగులం గుదియఁబట్టుచు రా వలనత్రయంబులుఁ
దురగము లేఁగుదెంచె నవె త్రొక్కినచోటులు త్రొక్క
కుద్ధతిన్. 15

చ. వివిధము లైనయశ్వములు వేలతరంబులు నీరు ద్రావుచున్న
వియును బోవుచున్నవియు నైనవి యారయ నిందులోపలఁ
సవనహయంబు వచ్చుట కనంబడ దింటన కట్టి గడ్డియుఁ
గవణము నీరు చూపఁ బతి కట్టడ చేయఁగఁబోలుఁ బోవనీ. 16

తే. అనిన వృషకేతుఁ గనుఁగొని యనిలసుతుఁడు
పలికినారము తురగసంబంధ మైన
ప్రతిన లెన్నేని ధర్మసంభవునియెదుర
మనము దోయిడిచేతుల మగుడు నెట్లు. 17

సీ. పుత్రహీనుం డైనపురుషునకుఁ బరలో
కసుఖముపొందు గల్గనివిధమున
నంగనాజితుఁ డైనయట్టిపాలసునకు
బంధుసంఘుంబు చొప్పడనికరణి
మంత్రినిస్పృహుఁ డైనమనుజనాథునకును
స్థిరరాజ్యగరిమ సిద్ధింపనట్లు

శ్రీవిష్ణుపదభ క్తి చి త్తంబులో లేని
వానికి శుభములు లేనిపగిది
తే. శంకరునిఁ బూజ నేయనిపంకమతికి
గురుతరైశ్వర్య మొదవనిసరణి మనము
వాయముఁ గొనిపోక విఫలప్రయత్నమునను
గరిపురికి నేఁగు టపకీర్తికారణంబ. 18

క. అని మాటలాడుసమయం
బున రథకరితురగభటసమూహము బహువా
ద్యనినాదభీషణంబై
చనుదెంచెఁ దదీయవిపులసైన్యమునడుమన్. 19

భీమాదులు యజ్ఞాశ్వంబును జూచుట

క. తురగంబు వచ్చెఁ బరిపరి
మురువునఁ జరణములు నేల మోపకయుండన్
ధర బహువల్లభ యగుటను
ఖురపుటములు మోపకుండఁ గొసరెడుభంగిన్. 20

వినుతానేకవిభూషణాభినవమై శ్వేతాతపత్త్రద్యుతుల్
మ. తనపై వెన్నెల చల్లఁ జామరశిరోదంచన్మరున్మంజరీ
జనితానందమున స్మనం బలర నుత్సాహంబునన్ సార్వభౌ
మునిచందంబున నేఁగుదెంచె విహితాంభోజాకరక్రీడకున్. 21

క. ఈకరణి వచ్చుతురగముఁ
బైకొని పట్టంగఁ దమకపడుపుత్త్రుని నా
లోకించి వలదు వేగము
నీకని వారించి మనుమనిం గనుఁగొన్నన్. 22

మేఘువర్ణుఁడు సైన్యంబుల మార్కొనుట

సీ. భీమసేనునకుఁ బ్రణామంబు గావించి
మేఘువర్ణుఁడు విక్రమించి పలికె
సేనలనడిమితేజీఁ దెత్తు మందలోఁ
జెవిపట్టి క్రేపు నీడ్చినవిధమున
దళము లేలెక్క నీసెలవు గల్గినఁ జాలు
యీవనాశ్వనిఁ దనూజాన్వితముగ
బలిమిమై మూటకట్టులు గట్టి తెచ్చెద
మ్రుచ్చులఁబోలె నీముందటికిని
తే. నేల మన కింత తురగంబ చాలు ననినఁ
దడవు సేయక నిమిషమాత్రంబులోనఁ
దార్చి కట్టెద నీయున్న తరువుతోడఁ
గీచకాంతక నను విలోకింపు మనుచు. 23

వ. సంగరోత్సాహంబున నంగంబు వొదల నకుధరశృంగం
బుననుండి లంఘనజంఘాలం బగుసింగంపుఁగొదమకరణి
ధరణికిం జనుదెంచి మించినమాయాప్రభావంబునం గాల
కంధర కంధరామూల కాకోలవిష మప్రీసగంధం బగునంధ
కారంబు గల్పించు కల్పాంతకాలమేఘుంబుల నుత్పాదించి
తన్ముఖంబున దిఙ్ముఖంబులం దళతళలు గడలుకొన విద్యు
ల్లతామతల్లికల నల్లుకొనం జేసియు నెల్లెడలఁ బెల్లుకొని
యుల్లంబులు జల్లనం బిడుగులు వడం జేసియు నుత్పాతం
బులు గావించుచు దేవదానవాదులకు భయంకరంబుగా
గగనవీథీవిటంకంబున నిలిచి మేఘునాదుండునుం బోలె

మేఘనాదంబున సింహనాదంబు చేసి యద్దనుజసింహుండు విక్రమింప నవ్విక్రమంబు శక్రుం డొక్కచారునివలన విని సక్రోధుండై యా క్రవ్యాదుం డెవ్వం డరసి రమ్మని యొక్కదూతం బుత్తేంచిన నతండు సత్వరంబుగ వచ్చి యంబరంబున శాంబరీడంబరంబు నెరపుహిడింబాపౌత్రపాలికిం జనుదెంచి. 24

ఇంద్రుండు మేఘవర్ణునికడకు దూతను బంపుట

క. నీ వెవ్వ రేల చేసెద
వీవిపరీతములు నిన్ను రేశ్వరుఁడు త్రిలో
కీవిభుఁడు తెలిసి రమ్మనఁ
గా వచ్చితి నిజముఁ జెప్పఁగాఁ దగు ననినన్. 25

చ. అమరవిభుండు నన్నడుగ నంపెఁ గృతార్థుఁడ నైతి భీమసే
నుమనుమఁడఁ ఘటోత్కచతనూజుఁడఁ బేరున మేఘవర్ణుఁ
డఁ, శమనజుఁ డశ్వమేధసవనం బొనరించుచు యాగవా
శ్వదుర్గమున మఖాశ్వ మున్న దనఁగా విని తెమ్మని పంపు
వెట్టినన్. 26

తే. నీతికై చేయుమాయావిభూతిగాని
యొండు గా దన విని దూత యుత్సహించి
యరిగి యవ్విధ మెఱిఁగింప నమరవిభుఁడు
సంతసమునొందె నిచట రాక్షసవరుండు. 27

సీ. ఒకచోట జీమూతనికరంబుఁ బొడమించు
నొకచోటఁ గురియించు సుపలవృష్టి
వెదచల్లు నొకచోట విస్ఫులింగంబులఁ
బడఁజేయు నొకచోటఁ బిడుగుగములల

నతులవాతూలసంహతి ముంచు నొకచోటఁ
దొరఁగించు నొకచోట ధూమపటలి
సవరించు నొకచోటఁ జటులాంధకారంబు
నొకచోటఁ బెళపెళ నుఱుమఁజేయుఁ
తే. బెక్కు లీరీతి మఱియుఁ గల్పించి మించి
యహితసేనల నెల్లఁ జీకాకుపఱచి
పట్టి యశ్వంబు మూఁపునఁ బెట్టికొనుచు
గగనగమనంబు నైకొని కదలె వడిని. 28

చ. అతఁడు సమీరవేగమున నశ్వముఁ గొం చుడువీథి నేఁగ న
ద్భుతపడి పోయెఁ బోయె హయముం గొని దానవుఁ డంచు
సైనికుల్, వితథఫలప్రయత్న లయి విస్మృతిఁ గన్గొన వేలు
పుల్ కృపా,హితమతి మేఘవర్ణునిపయిం గురియించిరి పుష్ప
వర్షమున్. 29

తే. ప్రసవవర్షంబు గురియించి ప్రస్తుతించి
త్రిదశు లేఁగంగ హయముతోఁ జదల నున్న
యతనిఁ గన్గొని భీమకర్ణాత్మభవులు
సింహనాదంబు చేసిరి చెంగలించి. 30

వ. ఇవ్విధంబున భీమసేనపౌత్రుండు మాయాబలంబున హ
యంబు నపహరించుకొని పోవుట భటులవలన విని యీవ
నాశ్వమహీకళత్రుండు పుత్రబంధుజనమిత్రసహితుండై నిర్ని
రోధం బగు క్రోధంబు నిష్ప్రతీపం బగుప్రతాపంబున
వెడలి వియత్పథంబునం జనురథికవీరుల నావేళ నాలుగువేల
ననుప ననుపమాన సంరంభంబున విజృంభించి వార లంబరం
బున కుద్గమించి మించినపరాక్రమంబుఁ జక్రశరశూల

ముద్గర ముసలాది సాధనంబు లంకించుచు నవ్వీరునిఁ జుట్టు
ముట్టిన నాజెట్టిబిరుదునుం దట్టువారక యట్టహాసంబు చేసి
బెట్టిదం బైనరా చట్టుఁ బెఱికి చుట్టుకొనిన మూఁకలఁ గిట్టి
వడిం జాఁపకట్టు నడంగొట్టి యమిరపతిపట్టణంబున కనిచి పట్టి
తెచ్చిన హాయంబును ననిలుపట్టికట్టెదురఁ జెట్టునం గట్టి
దండంబు వెట్టి నిలిచిన నట్టియెడ. 31

మేఘవర్ణుఁడు రాజసైన్యముతోఁ బోరుట

చ. వెనుకొని యౌవనాశ్వపృథివీపతిసేనలు చుట్టు ముట్టినఁ
గనుఁగొని మేఘవర్ణుఁ డధికం బగురోషమునం దదీయసై
న్యనివహముఁ వడిఁ దఱిమినఁ సుర లచ్చెరు వంది రప్పుడ
ద్దనుజుఁడు మందరాచలవిధంబున నబ్బలవార్ధిఁ జొచ్చినన్. 32

సీ. కలగుండు వడి హల్లకల్లోల మై చాలఁ
గలఁగె వాహినులు భంగములతోడఁ
గటకశోభితవిశంకటకూటములతోడఁ
బెకలె సపక్షభూభృచ్ఛయంబు
చండభాస్కరసముజ్జ్వలితహేతులతోడ
బాడబోద్భూతవిభ్రమము లడఁగె
నాలోలకీలాలహతులతోడఁ బెనంగి
కడలేనివివిధశంఖములు దేలెఁ

తే. బవనసుతపౌత్రదుర్దాంతబాహుదండ
మందరాచలమంథానమథ్యమాన
యౌవనాశ్వమహీపాలకాగ్రగణ్య
వర్ణితాభీలవిపులసైన్యార్ణవమున. 33

క. ఈకరణి దానవుం డతి
భీకరముగ రణము సేయఁ బిఱుతివియక పై
భాకరసేనలు శస్త్ర
సీకంబుల ముంచి రాతనిశరీరంబున్. 34

తే. అపుడు వృషకేతుఁ డమ్మహాహవముఁ జూచి
మేఘవర్ణుండు హరి విక్రమించి తెచ్చు
నవసరంబున నయ్యాజి నలసినాఁడు
తలము గా దొక్కరునకు నీదళము గెలువ. 35

క. అని పలికి కార్ముకము గొని
యనిలతనూజునకు మ్రొక్కి యనుమతి గొని రాఁ
జనియెఁ రణం బొనరింపఁగఁ
గనుఁగవ నునుసోఁగ కెంపు గడలుకొనంగన్. 36

శా. జ్యాటంకారకఠోరరావము దిశాజంఘాల మై మ్రోయఁ దీ
వ్రాటోపంబున యౌవనాశ్వనృపుసైన్యంబు ల్వీలోకించి త
ద్ఘాటీనిష్ఠుఖేలనంబునకు సంత్రాసంబు నొంద న్నిరా, ఘూ
టోత్సాహత మేఘవర్ణుఁడు మదిం గౌతూహాలం బందఁగన్.

తే. ఇవ్విధంబున వృషకేతుఁ డేఁగుదెంచి
యలసినాఁడవు వత్స నీ వరుగు మనుచు
భీమపౌత్రుని ననిపి యుద్దామసింహా
వృత్తిఁ బరసైన్యమత్తేభవితతి కుఱికి. 38

వృషకేతుఁడు సేనలం దునుముట

ఉ. బాణనఖప్రకాండముల భద్రగజంబుల సంహరించి కం
ఖాణములక్ వధించి రథకాండములక్ నుఱుమాడి సద్భట

శ్రేణుల మర్మవర్మములఁ జెండి విశృంఖలవృత్తి నాహవ
క్షోణిఁ జరించి జన్యజయశోభితనిష్ఠురసింహనాదుఁ డై. 39

ఉ. హాటక శైలధన్వి త్రిపురాసురవీరుల సంహరించున
ప్పాటునఁ గార్ముకాంబుధరబంధురనూర్ణవృష్టి ముంచినఁ
ఘోటరథేభవీరభటకోటులు రూపఱి పోవ వీటికిఁ
జే టెఱిఁగింపఁ గంఠగతజీవుఁ డొకం డరిగెఁ రయంబునన్. 40

సీ. అరిగి భద్రావతీశ్వరుఁ జేరి ప్రణమిల్లి
సేన లన్నియు సమసిన తెఱంగు
వీతిఁ గోలోయినవిధమును విన్నవిం
చిన రోషవిహ్వలచిత్తుఁ డగుచు
నెట్టెట్టురా దళం బెంత వచ్చె హయంబు
పరుల కేగతిఁ బట్టువడియె ననిన
దేవర మువ్వు రేతెంచిరి వారిలో
నడుకొ త్తి కొంతసైన్యము వధించి

తే. సవనహారిఁ గొంచునెగసె నద్ధివికి నొక్కఁ
డుఱికి బలమెల్ల సమయించె నొక్కఁ డతని
దండ నున్నాఁడు వెనునిట్టకొటివంటి
గుదియ మూఁపున సవరించుకొని యొకండు. 41

క. అని విన్నఁబు చేసిన
మనమున రోషాద్భుతములు మల్లడిగొన న
య్యనఘులు కారణజన్ములు
జనులకు లే వరయ నిట్టిసామర్థ్యంబుల్. 42

చ. ముగురును నాకుఁ జూడఁగఁ ద్రిమూర్తులు తప్పదు లేక
వాహమ్ము, బొగరున నొక్కఁ డెత్తుక నభోగతి నేఁగుట

యెట్లు లెక్కకుఁ, మిగిలినసేన నొక్కఁడహమించి వధిం
చుట యెట్లు వారిలో, మొగఁ దగువాని కింత మసి మోవక
త్రుంగుట యెట్లు సైన్యములో. 43

తే. అశ్వమేధంబునకు విఘ్ను మాచరించి
తిగిచి రశ్వంబుఁ దిగిచినఁ దిగువ నిమ్ము
వానితోడన సంగరాధ్వర మొనర్చి
దేవతల నెల్లఁ దృప్తిఁ బొందింతు ననుచు. 44

వ. ఆహవోత్సాహదోహలమ్మున నమ్మహీవిభుండు శతాంగ
మాతంగతురంగసుభటపుంగవసంగతుం డై పురంబు నిర్గ
మించి సమరభూమిసమీపంబునకు వచ్చి యాసమీపంబున
యుగాంతకాలకాలుండునుంబోలెఁ బ్రచండగదాదండమం
డితభుజోద్దండుం డై భండనంబున కెదురుచూచుచున్న
వృకోదరు విలోకించి యలోకసామాన్యంబు లగునతనితేజో
విశేషంబులకు నద్భుతంబు నొందుచు జన్యంబున సైన్యంబు
నెల్ల సమయించి సన్యస్తభయుఁడై నిజధనుర్లకోటివిన్యస్త
హస్తుం డై యున్నవృషకేతుం గనుంగొని శిరఃకంపంబు
చేసి తనమనంబున. 45

ఉ. కంపితదిగ్విభాగమున గాసిలి వచ్చిన న న్నొకింత వీ
క్షింపఁడు సైన్యముక సరకు సేయఁడు సింహకిశోరవృత్తిగ
ర్జింపుచు నున్న వాఁడు మది మృత్యుభయం బిసుమంత లేక
యీ, తెంపరి కర్ణపాశములు ద్రెంపఁగ నిల్చిన యోగికైవడిన్.

తే. అని బలంబులఁ గన్ననందనునివీఁదఁ
బంపువెట్టిన వానిసంభ్రమము చూచి

రోషతామ్రాక్షుఁ డగుచు మారుతసుతుండు
ఘనగదాదండమంకించి కదలుటయును. 47

యూపనాశ్వుండు వృషకేతునితోఁ బోరుట

సీ. భీమసేనునిసముద్దామతఁ గన్గొని
యెదురుగా వృషకేతుఁ డేగుదెంచి
యీ రేడుభువనంబు లెత్తి పచ్చినఁ గాక
యల్పసైన్యంబు లక్ష్యంబె నీకు
నీపుత్రు నన్ను మన్నించి చూచుచునుండు
నే నీఋణంబున నీవు మెచ్చఁ
బరబలారణ్యంబు భస్మంబు చేసెద
నస్మత్కరోరబాణాగ్నిశిఖల

తే. నఖిలజనులకు దేహంబు లస్థిరములు
ప్రాయములు చంచలంబులు పౌరుషమునఁ
గాని త్రైలోక్యవర్తిని యైనకీర్తి
గలుగనేరదు తండ్రి యొక్కాలమునను. 48

మ. కరియూనం బటుపాశహస్తఁ బృథుశంఖగ్రీవఁ జక్రస్తనిన్
బరసేనారమణి న్వరించితి నురోభాగంబునన్ నిల్చె ని,ర్భరకే
ళిన్ విషమాస్త్రచిహ్నములు సేసన్ వావి గా దింక మా,ను
రణోత్సాహము నీవు జన్యరతిఁ గాంతు న్నే యశస్సంతతిన్.

తే. నన్ను వరియించినది కారణంబుగాఁగ
దేవరకుఁ గోడ లైనసేనావధూటి
సిగ్గుపెంపున మొగమువాంచినది చిత్ర
వైజయంతీనవాంశుకవ్యాజమునను. 50

ఉ. నావుడు వాయునందనుఁడు నంబన పొమ్ము చమూవధూటినీ
కైవస మైన లెస్స యటుగాక నినుం దల మీఱెనేని దా
దౌవుల నిల్చి మద్భుజగదాపటువిభ్రమతాడనంబులన్, జేవ
యడంతు నెందు గురుశిక్షుఁ గదా మతి గాంతు రంగనల్. 51

తే. వత్స నీవు పదాతివి వారు రథికు
లెట్టు పంపుదు నిను మది గట్టి చేసి
యనిన నీకృప నాకు వజ్రాంగిజోడు
చింత వలవదు పనుపు మాజికిని ననుచు. 52

ఉ. భీముఁ బ్రదక్షిణించి మెయిఁ బెంపుచుఁ గెంపగుకన్నుదో
యితోఁ, గామువకవృత్తి నేగి నవకం బగుచందనకుంకుమా
బ్జధూళీమృగనాభికర్దమవిలిప్తఁ జమూసతి సాయకాంబకక్
షామజకుంభకర్కశకుచన్వారియింపఁగ నుత్సహించుచున్. 53

క. వీతభయుండై యావృష
కేతుఁడు గుతుకమునఁ బెండ్లికిం జనుగతిఁ బ్ర
స్థితగతి వచ్చి మును తన
చేత హతం బైనసమరసీమాభూమిన్. 54

సీ. ప్రథమపయోరాశిపగిది నొక్కొకచోట
క్షీరకీలాలసంకలిత మగుచుఁ
గైలాసశైలంబుకరణి నొక్కొకచోటఁ
గరిరాజవదనవిస్ఫురిత మగుచుఁ
బార్థప్రతిజ్ఞాజిభంగి నొక్కొకచోట
దళితసైంధవముఖోద్ధామ మగుచు
శౌరిదక్షిణబాహుసరణి నొక్కొకచోటఁ
బృథులరథాంగాతిభీమ మగుచు

తే. నిష్ఠురాత్మీయకింఖారునికరనిర్భి
దేళిమారాతిసైన్యప్రతీకళకల
వితతవిషమితసంగరోర్వీతలంబుఁ
జూచి యల్లన నగుచు నచ్చోట నిలిచి. 55

మ. తనపై వచ్చు విరోధిసైన్యముల నుద్యద్బాణజాలంబులఁ
దనువుల్ సించియు నశ్వసంతతులగాత్రంబుల్ విభేదించి
యుఁ, ఘనదంతావళకుంభకూటములముక్తాశ్రేణులఁ రా
ల్చియుఁ, దిననాథాత్మజసూతి రౌద్రరస మున్నిద్రస్థితిఁ
జూపుచున్. 56

సీ. సైన్యంబు నీగతి సమయించుచును వచ్చు
నతనిఁ గన్గొని యాఁవనాశ్వవిభుఁడు
దంతావళము నెక్కి తపనపౌత్రునిఁ జూచి
యాదివిష్ణువుఁబోలె నాత్మలోనఁ
దెలియకున్నాఁడ నీకులగోత్రనామంబు
లని నేయఁగా దన్యాయం బెఱుంగ
కెవ్వరితనయుండ వెద్ది నీనామంబు
నీరాక కిపు డేది కారణంబు
తే. నాకు నెఱిఁగింపు మనిన భూనాథుతోడఁ
గశ్యపుఁడు వంశకర్త పంకజహితుండు
తాత త్రిలోక్యవినుతప్రదాత కర్ణుఁ
డనఘు మాతండ్రి వృషకేతుఁ డండ్రు నన్ను. 57

తే. ధర్మనందనునశ్వమేధంబుకొఱకు
వచ్చి కనుఁగొనునాతండు వాయుసూనుఁ

డతనిపౌత్రుండు తురగము నపహరించె
నేను నిల్చితి నిల్చిననేనలకును. 58

తే. అనుచు వృషకేతుఁ డాడిన యాహవనాశ్వ
ధరణిపాలుండు మదిఁ బ్రమోదంబునొంది
యనఘు యొక్కింత శ్రమమార్చుకొనుము మిగుల
నలసినాఁడవు తడవు కయ్యంబుచేసి. 59

క. నీవు పదాతివి నే దం
తావళరాజంబు నెక్కినాఁడఁ దగవుగా
దోవత్స యరద మెక్కుము
నావుడుఁ జిటునవ్వుమోమునం దళుకొత్తన్. 60

చ. తరువులు తీలు గొడ్లును బ్రదాత ల వెవ్వనివీట నట్టియా
సురపతి నర్థిఁ జేసినయశోనిధికూర్మసుతుండ నీవు న
న్నరదముఁ బుచ్చుకొమ్మనెద వందిన వందిన కాదె మీఁదసం
గరము ఘటిల్లునే చెలిమిగాఁ బడుఁగా కిటు మాటలాడినన్. 61

క. అనిన వృషకేతుఁ గనుఁగొని
యనురాగముఁ బొంది యాహవనాశ్వమహీశుం
డనియె మును చూపుమా నీ
ఘనకార్ముకముఖశిలీముఖంబుల ననినన్. 62

చ. తురగముసుద్ధి చెప్పిన నెదురొక్కనుకోపముతోడ నాత్మమం
దిరములు నిర్గమించుచుఁ బ్రతిజ్ఞలు వల్కఁగఁ గాదు వారిని
ష్ణురతరశౌర్యముల్ మొదలఁ జూడుము నాశరవృష్టి ముం
చినఁ, మరల జనింప దీబలము మంత్రజలంబులు మీఁదఁ
జల్లినన్. 63

పీ. అదియునుం గాక నీకనుగుణం బైనయీ
బంధువర్గముఁ బుత్రపౌత్రచయము
సముదవారణహయస్యందనారూఢులై
చనుదెంచి యుభయపార్శ్వముల నిలిచి
బిరుదకాహళములు పెనుపడం బ్రైమ్రోయ
ఘనశస్త్రరోచు లాకసముఁ బ్రాఁక
విజయకేతనములు వివిధంబు లై క్రాలఁ
గాలు ద్రవ్వుచును సంగరముఁ జేయఁ
తే. మెండుకొని యున్న వారందుమీఁద నీకు
వార్ధకం బొత్తినది లావువయసు నాకు
నన్ను నేకాకి యని కన్గొనంగ వలదు
శౌరికృపఁ గాదె నాకు నక్షీయబలంబు. 64

క. వల దింకఁ బెక్కుమాటలు
తొలిపోకై నిలిచినాఁడ దుర మొనరింపన్
దలపడు మనుటయు నాతం
డలిగి మదావళము డిగి రథారూఢుం డై. 65

క. బెడిద మగు కార్ముకం బె
క్కిడి నిష్ఠురసాయకంబు లీరైదు వడిన్
దొడి యేయ నక్కుమారుఁడు
నడుమన యొకమార్గణమున నవి త్రుంచి వడిన్. 66

తే. అర్ధచంద్రాశుగంబేయ నధిపుగొడుగుఁ
జామరయుగంబుఁ దుమురయ్యె సగుణధర్మ
రహితు లైనట్టికుటిలవర్తనులఁ గూడ
సజ్జనుని ప్రీతిగుణములు సనుసినట్లు. 67.

ఉ. అంతటఁ బోక మూఁడునిశితాస్త్రము లుద్ధతి నేయఁ జూప
మొ,క్కంతగఁ ద్రుంచి యశ్వనివహంబుల నొంచి నృపాలు
దేహమ్ము, గ్రంతలు చేసి చొచ్చె విశిఖంబులు గహ్వారిఁ
గూటసాక్షు ల,త్యంతకఠోరఘోరనిరయంబులు దూఱఁగఁ
బోవ్వుకైవడిన్. 68

చ. నరపతి యొండువి ల్లొని గుణధ్వని చేసి కుమారుమీఁద ని
ర్భరగతి నేసె నర్వదిశరంబు లురంబునఁ గాఁడ నెత్తు రా
బిరుసగుగుటులం దొరఁగి పింజనగ్రోవులరీతిఁ బాఱఁగా
నరుణమరీచి మాలిక్రియ నక్కజుపట్టి వెలింగె నాజిలోన్.

సీ. అవ్విధంబున యావనాశ్వభీకరశాత
శరభిన్నవక్షుఁడై తరణిఁ పొత్రుఁ
డడరి బెబ్బులిఁ గోల నడచినగతి రేఁగి
చండమార్గణచతుష్టయముచేత
రథరథ్యములను సారథిశిరోధియుఁ ద్రుంచి
జననాథు నమ్ముల మునుఁగఁ జేసి
తపనమండలము శస్త్రపరంపరలఁ గప్పి
కదన మంతయును జీఁకట్లు గొలుపఁ

తే. బొలిసి రాజన్యసేనలు కళవళింప
వెఱఁగుపడఁ బావకాస్త్ర మవ్వేళఁ దొడిగి
నృపతి తత్కాండనివహంబు నీఱుచేసి
వారుణం బేసి యార్చి యవ్వహ్ని నార్చె. 70

వృషకేతుఁడు మూర్ఛిల్లుట

ఉ. భానుజసూనుఁడుం గనలి పావకవారుణదారుణాస్త్రసం
తానము లేయ నద్ధరణినాయకుఁ డాగ్రహావృత్తి నుద్ధతుం

డైనగబాణ మేసిన రయంబున నమ్మహానీయసాధనం
బెనికగున్నలం గడవ నెక్కుడుగుండుల నివ్వఁ జొచ్చినన్.

మ. కులిశాస్త్రంబున నమ్మహాశిలల నుగ్గుల్ చేసి హాలాహలా
నలసంకాశము లైనబాణముల నోనాటింప నల్క న్మహీ
తలనాథుండు కఠోరభల్లమున వత్సం బేయఁ జండాంశుమ
త్తులితం బైనశరంబు నాటి వృషకేతుం డాజిలోమూర్ఛిలెన్.

చ. మిహిరతనూజుపట్టి రణమేదిని వ్రాలిన భీమసేనుఁ డా
గ్రహమునఁజూచికన్ను లెదురఁ వృషకేతునిపాటుగాంచియా
యహితులనెల్ల డించి సవనాశ్వముతోఁ బురి కేగుదెంచి య
మ్మహిపతిఁ గాంచి యాతనిక్రమంబపు డేమని విన్నవించెదన్.

క. ఆలమున యాహవనాశ్వన్ను
పాలుని వరపుత్రమిత్రబంధుయుతముగాఁ
గాలునిపురి కనుపక యీ
బాలునికొల దీఱి దనుచుఁ బట్టినకినుకన్. 74

వ. భీమసేనుండు రెండవదండధరుండునుంబోలె నుద్దండభుజా
దండభీషణగదాదండుండై కనలి భండనంబున కెదుర
వేదండకాండంబులు తండతండంబులై పయింబడం బడలు
వడం గనుపుకొట్టినయప్పట్టునఁ బడినయట్టలతిట్టలం జుట్టు
కొని వెడలు శోణితప్రవాహంబులు దురవగాహంబులై
పాఱం బాఱి వళంబు గాక తెరలి పారలంబడు వాహా
నంబులును దత్తటంబున నెత్తుటం దడిసి జొత్తుపాపలవిధం
బున నొత్తొత్తుల నలసి యమ్ములతిత్తు లైనరాహుత్తులును
సమల్లోలకల్లోలమాలికాభీలకీలాలవేల్లితంబులం దలక్రిం

దుగాఁబడి శకలితాంగంబు లైనశతాంగంబులును జెంగట గృతాంతపురపథికు లైనరథికులును గూలంబులయోలం బులం గాలు గాలం బెనంగఁ దేలియాడుకాలుబలంబునుంగా నాలంబు త్రిజగదాభీలం బయ్యె నప్పుడు. 75

ఉ. భీమునిజానుదేశముల భీషణవాయువు లుప్పతిల్లి సం
గ్రామతలంబున న్విసరఁగా జతురంగసమస్తసైనిక
స్తోమము లభ్రమండలముతో నొరయం జనెబొంబితోన సు
త్రామునివీటి కేగెడువిధంబున దివ్యులు చోద్యమందఁగన్.

ఉ. ఆహవభూమి సోఁకఁ బడె నంతట దంతిరథాశ్వసైనిక
వ్యూహము గీలుగీలునకునూడి వడిఁ రుధిరంబుగ్రక్కుచుఁ
శ్రీహరికీర్తనంబుఁ జెవిఁ జేర్పక దుర్మతిఁ జన్నవైష్ణవ
ద్రోహులు ముక్తకేశములతో నిరయంబునఁ గూలుచైవడిన్.

సీ. దంతంబు లిడిసి మూర్ధంబులు ప్రక్కలై
కూలినభద్రశుండాలములును
గళములు మలఁగి డొక్కలు మీఁది కెత్తుక
చాఁపకట్టుగఁ బడ్డసైంధవములు
విటతాటనములుగా విజిగి చక్రములతోఁ
దలక్రిందు లైనరథవ్రజములుఁ
దొడగులు సడలి కుత్తుక లెండి మిక్కిలి
వెడరూపులై పడ్డవీరభటులుఁ

తే. గలనఁ బ్రోవులు గొనుచుండ గజతురంగ
సుభటవిగ్రహసంజాతశోణితములు
వఱదలై పాఱె భీముదుర్వారజాను
తటసముద్భూతవాతూలతాడనమున. 78

సువేగభీమసేనుల ద్వంద్వయుద్ధము

ఉ. అప్పుడు యావనాశ్వసుతుఁ డైనసువేగుఁడు కీచకాంతకున్
దప్పక చూచి తానును గదాఘనదండము కేలఁ గ్రాలఁగాఁ
ద్రిప్పుచుఁ దేరు డిగ్గి పఱతెంచి వడిం దనవేరు వాడి వా,త
ప్పక వ్రేసె నొక్క మొగిఁ దార్క్ష్యుని భీముఁ శిరంబునట్టిమున్. 79

క. పెట్టు బయలుగాఁ గరువలి
పట్టి బెడంకుచు సువేగుబరులునురంబున్
జుట్టుకొని విసర నాజగ
జెట్టి మిగుల నడిఁకి బొంకు చేసితి ననుచున్. 80

చ. తొలఁగిన నుప్పరం బెగసి దూఁటి శిరం బది త్రిప్పి వ్రేయ న
వ్వల నటు దూఁటి చిత్రగతి వాయుజుఁ డిట్లపసవ్యసవ్యమం
డలవికటప్రచండకరణస్ఫుటవిభ్రమఖేలనంబులన్
దలపడి చేసి రిద్దఱు గదారణముఁ బటుదారుణంబుగన్. . 81

క. కోలాట మాడఁ బాత్రల
పోలిక నరు డైనకీలుబొమ్మలగతి నా
భీలతఁ బెనఁగిరి గదలను
వేలుపులు నుతింపఁ బెక్కువిన్నాణములన్. 82

తే. కొదలు డెలియంగవలె ననుకోర్కిఁ బేర్చి
యెదలఁ బొదలినపదిలంపుటీ సమర్చి
మొదలుకొని మేనులు చెమర్చి మద మెలర్చి
గదలరొద లార్చి గగనంబు గదలనార్చి. 83

శా. ఈహం బూఁచి పెనంగఁ జొచ్చి రఫు డయ్యేకాంగవీరుల్
జయోత్సాహంబుల్ వదనంబులం బొదల మాద్యచ్చండ

గరోద్ధత, వ్యాహారధ్వను లభ్రనిభ్రమములఁ వారింప
నొక్కుమ్మడిఁ, బాహాబాహిఁ గచాకచిం దొడరి ప్రాబల్యం
బు తుల్యంబుగన్. 84

సీ. కనలి భీముఁడు సువేగుని లాగమునఁ జొచ్చి
పడవైచి చరణంబు లొడిసి పట్టి
విసరి పల్మఱుఁ ద్రిప్పివ్రేయ నమ్మేటియు
ధరఁ బడి బంతిచందమున నెగసి
పెనఁగి వాయుతనూభవుని నవ్విథమ్మునఁ
బడవేయ నవ్వడముడియుఁ గినిసి
కరటిఘోటకశతాంగములచే నొప్పింపఁ
దప్పించి కదియ నిద్దఱును మఱియుఁ
తే. బార్ష్ణిపాదోరుపర్వకూర్పరకఠోర
ముష్టినిహతులఁ బగిలి మోములను దొరఁగు
రక్తములఁ దొప్పదోఁగి మూర్ఛలను వ్రాలి
యుండి రావేళ వృషకేతనుండు దెలిసి. 85

యా వసాశ్వుని వృషకేతనుం డుద్ధరించుట

చ. వదలినద్రిండు తొంటిగతి వాటముగా బిగియించి మో
మునఁ, జెదరినఘర్మవారిఁ గొనచేలమునఁ దొలఁగించి
వీఁపునఁ, బొదు లమరించి మించి బలుముష్టి శరాసనముఁ
ధరించి క,ళ్ళెదుర విరోధిఁ గాంచి యెద నించినకోపము సంద
డింపఁగన్. 86

చ. ఎఱుకలతోడిదుష్టభుజగేంద్రముల న్నిరసించునైదు క్రొ
మ్మెఱుఁగుశరంబుల న్విభునిమీఁదఁ గుమారకుఁ డేసె నేసిన

న్నెఱుకుల నుచ్చిపాఱి ధరణీపతి తద్రథకూబరంబుపై
నొఱగి శరీరముఁ మఱచియుండెను బ్రాణము లేనికైవడిన్.

క. అరదంబువిూఁద వ్రాలిన
ధరణీశ్వరుఁ జేరి కర్ణతనయుఁడు చిత్తం
బెరియంగ గంట్లు వెంటఁ
దొరఁగెడురక్తంబుఁ గేలఁ దుడుచుచుఁ గరుణన్. 88

సీ. ముదుకనిమస్తకంబునకు దాపున నూఱు
కాండములఁ దలగడగా నమర్చి
తనువునఁ దూఱిగాడినగంట్లు పరికించి
యధిపతియుత్తరీయమునఁ బొదిగి
మెఱుఁగుదట్టియుఁ గొంత కుఱుచగా నెఱివట్టి
సురటిలాగున గాలి సోఁక విసరి
యొయ్యనఁ బెడకేల నూర్పులు పరికించి
పలుమాఱు డెందంబు పట్టిచూచి

తే. నాన్యథా దైవబుద్ధిఁ బ్రత్యహము నేను
హరిపదారాధనైకతత్పరుఁడ నేని
శూరతమిఁ దైనయిమ్మహాసుకృతరాశి
బాణజాతవ్యథలఁ బాసి బ్రదుకుఁగాత. 89

మ. అనుచుఁ శౌరిపదాబ్జములఁ దలఁచి దేహం బంటినఁ దీవ్రశ
స్త్రనిరూఢవ్రణఖేదముం దొలఁగ నంతఁ జెప్ప లల్లార్చిలో
చనముల్ మెల్లన విచ్చి కర్ణసుతునాస్యంబుఁ విలోకించి ని
ల్చిన నవ్వీరుఁడుఁ దొంటితావునకు వచ్చె న్వచ్చి వి ల్లందినన్.

ఉ. అవ్వనజాప్తపౌత్రునిఁ బ్రియంబున డగ్గఱి కౌఁగిలించి లే
నవ్వున యాపవనాశ్వనరనాయకుఁ డిట్లను నన్ను వేలుపుల్.

మువ్వారు మెచ్చుఁ బ్రోచినసముజ్జ్వలమూర్తిని నిన్నెఱింగి
యుఁ, జివ్వకు మార్కొనందలఁపు చేసినవెఱ్ఱితనంబుచాలదే.91

క. ప్రాణసముఁ డైనసఖునకుఁ
బ్రాణము లీఁగనుట చెలినిఫల మటుగా దీ
ప్రాణంబులు నీ విచ్చిన
ప్రాణము లిదె నీవె పంచి పనిగొను తఱితోన్. 92

క. దినపజుఁడు భవజ్జనకుం
డనవరతాభీష్టదాత యైనను నాలం
బునఁ దెగిన ప్రాణములు త
త్తనువున కీనేరఁ డివ్విధంబున నతఁడున్. 93

మ. జయలక్ష్మీధవుఁ డైననీకుఁ దగ మత్సామ్రాజ్యభోగంబు ల
న్నియు నర్పించితి నీకృపాతిశయత న్నీ రేజపత్రాయతా,క్షు
యదూత్తంసు మునీంద్రమానసరిరంసుం గంసవిధ్వంసున,వ్యా
యు నద్వైతు భజించి యవ్విభునిసేవం గాంతు నిష్టార్థముల్.

యవనాశ్వుండు భీమాదులతోఁ బురంబున కరుగుట

సీ. అని ప్రియోక్తుల యవనాశ్వభూపాలుండు
వృషకేతునునివీర్యవితరణములు
వినుతించి తగ నిద్దఱును మరుత్సూనుసు
వేగులు న్నచటికి వేడ్కతోడఁ
జనుదెంచి భీమసేనునిఁ గాంచి కర్ణనం
దనుఁడు ఘోరాస్త్రసంతతులఁ దన్నుఁ
జంపి రక్షించిన చందంబుఁ గొనియాడి
నిను డిది మీకు నిచ్చినశిరంబు

తే. క్రతుహయమువెంట నరిగి దిక్చక్ర మద్రువఁ
దిరిగి కొనివత్తుఁ దెమ్మని తిథికి మునుప
ధర్మజునిసమ్ముఖము సేయ దళసహస్ర
ధవళదంతుల నిత్తుఁ జేదర్మనంబు. 95

ఆ. ఆసమయంబునఁ గృష్ణు దయాసింధువుఁ గానిపింప నద్దేవు నుతుల్
చేసి హితబంధుయుతముగ
నాసర్వస్వము సమర్పణం బొనరింతున్. 96

వ. విశేషించియుం బ్రాణదాతలతోడియుద్ధం బసంబద్ధంబు సిద్ధం
బుగా మీకు మాన్యుండ ననిపలుకు రాజన్యసౌజన్యవాక్యం
బులం బరితుష్టమానసుండైనపవమానసూనునభ్యర్ణంబునకు
మేఘువర్ణుండునుం క్రతుహయంబు రయంబునం గొనివచ్చె
ననంతరంబ యనంతరత్న రాజీవిరాజమానకల్యాణపల్యాణప
రిస్తరణపరిస్తోమాభిరామంబులును గండపాళికాచూళికాం
తరసముల్లసితహల్లకోద్దామదామంబులును గాంచనఘంటి
కాసమంచిత కాంచీలతాప్రాంచల చంచలచ్చమరవాలచాల
నారంభ గంభీరయానంబులును నైరావణసార్వభౌమకులీ
నంబులును నిరంతరానర్గళనిర్గతసింధుసిక్యసాగర మేఘుచిక్కణ
శీకర ప్రముఖాష్టమదగంధలహరీవిహార దలినికరకోలా
హలాక్రాంతదళదిగంతంబులును నరాళకరాళదంతంబులును
నిర్వాణపర్యంతకల్పితానల్పసిందూర తిల కానుబంధబంధుర
ములు నగుధవళసింధురంబుల నాధోరణు లసాధారణప్రయ
త్నంబులం గొనివచ్చిన మెచ్చి యవ్వసుంధరారమణుండు

గంధవహతనూభవుండునుం దాను నొక్కవేదండంబును రెండవశుండాలంబు మార్తాండపౌత్రనిజపుత్రులుంగా నెక్కి లెక్కింపరానిసేన లుక్కున నొక్కమ్మడిం గ్రిక్కిఱిసి నలుదిక్కులం గొలిచి రా నిరాఘాట చాటుప్రబంధంబుల వంది బృందంబు లభినందింప నందంద ముందటం గ్రందుకొని చెలంగు శంఖభేరీమృదంగఢక్కాహుడుక్కానకర్ణుల్లరీము రజకాహళారావంబులు భైరవంబులై మెరయ సముత్తం భితశుంభచ్ఛాతకుంభరంభాస్తంభ సంభృతానర్ఘ్య మాణిక్య మకరతోరణపరిపాకరం బైనభద్రావతీపురద్వారంబు గార వంబునం జొచ్చి యచ్చటం బచ్చలగచ్చుమేడల మేలు మచ్చులం బచ్చవిలుతు నెచ్చరించుమచ్చెకంట్లు నిడువాలుఁ జూపులచాపలం దగిలినట్టు నిట్టట్టు గదలనేరక చిట్టుకంబు నం బొరలునాగరకలోకంబును గాశ్మీరగంధసార నీహార వారిధారావిలిప్తంబులయిన యంగళ్ళ ముంగిళ్ళ నత్తమిల్లిన ముత్తియంపురంగవల్లికలమీఁదఁ బసిండిజాలవల్లికల నమర్చిన మంగళద్రవ్యంబులును నంతరిక్షంబునకు వింతసింగా రంబు సంతరించు వైజయంతీవితానంబులును భాసురం బులుగ భూసురాశీర్వాదనాదమేదురంబుగా నాదరం బునం బురంధ్రీజనంబు లల్లుకొని చల్లునాచారలాజాకృత ప్రసూనంబు లనూనవైభవంబులం దేజరిల్లు రాజమార్గం బునం జని వాసరాధిపరథావరోధినిజారం బగుమాజారంబు డగ్గతి మదావళంబు డిగ్గి దండనాయక పురోహితామాత్య సామంతభృత్యవర్గంబు నైసర్గికదయావలోకంబునం జూచి యథోచితప్రకారంబుల వీడుకొలిపి యావనాశ్వవిశ్వం

భరాధీశ్వరుండు పురస్కృతపాండవుండై యంతఃపురసమీ
పంబులోపలికొలువుకూటంబున హాటకమణిగణోన్నిద్ర
భద్రాసనంబుల వారునుం దానును సుఖాసీనుండై యుండె
నాసమయంబున. 97

చ. పనివడి నాథుపంపునఁ ప్రభావతి భామిను లర్థిఁ గొల్వఁ గుం
దనపుమెఱుంగుఁబల్లెరమునఁ ఘనసారజదీపికావళు, ల్గొని
మును భీముఁగాంచి యనిలోఁ దనమంగళసూత్రమూడఁగా
ననువున నిల్పె నేసదయుఁ డాతనికిఁ జయమంగళం బనెన్.

తే. కర్ణజునికీర్తి లోకవిఖ్యాత మగుచుఁ
బ్రబలుఁ గా కని దీవించి పరమసాధ్వి
వారి కత్యంతభక్తినివాళు లూనఁగి
రమణులును దాను నంతఃపురమున కరిగె. 99

క. అంతటఁ గనుపట్టెను భా
స్వంతుఁడు చరమాద్రిమీఁద వారుణదిక్కీ
మంతిని జలకేళికిఁ జిఱు
బంతిపసుపుముద్ద సన్నెపై నిడుభంగిన్. 100

క. మసమసక నయ్యె దిక్కులు
పసి క్రేపుఁ దలంచి తిరుగఁబడె గూండ్ల శకుం
తసమూజమునికలకలము లె
గసె వెడవెడ కన్ను మొగిచెఁ గమలవనంబుల్. 101

క. ఆవేళ యాపవనాశ్వ
స్రోవరుఁడు సువర్ణకుంభసలిలంబుల న
ప్పావనిముఖ్యులతో సం
ధ్యావిధు లొనరించి బొంధవావలితోడన్. 102

సీ. పవనసంభవునికోపప్రసాదంబులు
పదివేలభంగులఁ బ్రస్తుతించి
వృషకేతుఁ డాహావోర్వి నిజంబుగాఁ దన్నుఁ
జంపి రక్షించినపెంపుఁ బొగడి
పీతి నెత్తుక వినువీథి కేగినమేఘు
వర్ణనిబాహుగర్వము నుతించి
ధర్మజాచ్యుతుల సందర్శింపఁ గల్గిన
తనపుణ్యపరిపాకమునకు మెచ్చి
తే. కదల నియమించి తనవెంట గజపురమున
కౌదనికచిత్రకారకలాదరజక
తంతువాయకులాలవర్ధకులు మొదలు
గాఁ గలుగుమేటిపనుల నాగరికవరుల, 13

శా. కుంతీద్రౌపదులం బ్రభావతి కనుంగో నేగెడుఁ మీరు శు
ద్ధాంతస్త్రీనికురుంబులై కదలి రండంచుఁ బ్రియోక్తిన్మహీ
కాంతుం డాప్తులనంపి పాండవులజోకఁ సాత్వికాన్నంబు ల
త్యంతాభీష్టత నారగించి సుఖనిద్రం జెంది యావేకువన్. 104

క. పురజనుల నెల్ల ముందటఁ
దెరలుచుకొని హస్తినావతీనగరికి నా
దరమునఁ గొనిపొమ్మని భూ
వరుఁడు సుదేవునకుఁ జెప్ప వాఁడును వేడ్కన్. 105

తే. సకలజనులకుఁ బయనంబు చాటఁబంచి
బలముఁ జదలంబు గదలింపఁ బంచిపెట్టి
తాను గమనింప సమకట్టి తద్విధంబుఁ
దల్లి కెఱిఁగింప నిజనిశాంతమున కరిగి. 106

మ. జననీ భూపతి ధర్మనందనునియజ్ఞం బర్మిలిం జూడఁ గో
రి ననుం గట్టడ చేసెఁ బట్టణమువారిం గొంచుఁ బొమ్మంచు నీ
వును వేగం బయనంబు గమ్మన సుదేవుం జూచి కోపించి యీ
ధనధాన్యాదులు వీఁటిబుచ్చి ననుఁ బుత్రా వెల్లి రమ్మందు రే.

తే. కుడిచి కూర్చుండి రాజ్యంబు విడిచిపోవ
విభునకును నీకు నెటువంటివెట్టి పుట్టెఁ
బురజనులు మీరు నెట్లైనఁ బొండు నేను
వేయుఁ జెప్పిన నిలయంబు వెడల ననిన. 108

సీ. అంబతో నగుచు ని ట్లనియె సుదేవుండు
భాగీరథీపుణ్యపరిసరమున
ధర్మజుఁ డశ్వమేధముఁ జేయుఁగాఁ గోరి
రప్పించె మౌనివర్గంబు నెల్ల
రుక్మిణీముఖవరారోహలతో వాసు
దేవుఁ డచ్చటకి నే తెంచినాఁడు
వారల దర్శించువారిదుష్కృతములు
పంచబంగాళమై పాఱు ననిన

తే. తండ్రితరమునఁ బెనిమిటితరమునందు
వీసమంతయుఁ బుణ్యంబుఁ జేసి యెఱుఁగ
వార్ధకంబున నిం కేల వట్టితొడుసు
కృష్ణు దర్శింప కున్న నా కేమి చిక్కు. 109

క. ఏరీతి ధర్మసుతునకు
శౌరికి నధ్వరముఁ జేయ సంతస మగు నా
కారీతిన తప్పదు సం
సారము సేయునెడ నిది నిజంబు కుమారా. 110

చ. అని జనయిత్రి వల్కెడుదు రాగతభాషలు యూవనాశ్వపా
వనులకుఁ జెప్పి కొంతవడి వారికి హాస్యముఁ బుట్టఁజేసి యా
పెనపరివక్కరాలు మొఱి పెట్టుచు నీడిగిలంగ నందలం
బున వడిఁగట్టి వైచుకొనిపొం డని చెప్పి సుదేవ్యుఁడంతటన్.

క. కరితురగస్యందనభట
వరసైన్యము లుబ్బి రెండువంకలఁ గొలువం
గరినగరికిఁ దెరలించెఁ
బురజనములఁ బ్రాణిమాత్రమును లే కుండన్. 112

ఉ. పల్లకులఁ మహోష్ట్రముల భద్రగజంబుల నందలంబులఁ
గొల్లెనబండులఁ నడకగుఱ్ఱపుమోటుల వేసడంబులం, బెల్లుగ
నెక్కి పౌరజనబృందము వోఁ బురి నైదునాళ్లు భూ,వల్లభుఁ
డుండి తాఁ గదలె వాయుజముఖ్యులతోడ వేడుకన్. 113

తే. అనుచుఁ జైమిని చెప్పిన నాత్మలోన
నలరి జనమేజయక్షమాతలవిభుండు
యతికులోత్తంస మీఁదివృత్తాంత మెల్లఁ
దెలివిపడ నాకు నానతీవలయు ననిన. 114

ముక్తపదగ్రస్తము

మ. ప్రమదాస్వాంతనిశాంత శాంత నవశౌర్య ప్రౌఢిమాభోగభో
గమరుద్రాజసమాన మానకలనాకౌరవ్య రవ్యగ్రజ
న్మమనోజ్ఞస్మృతిమార్గ మార్గణకుటుంబస్థైర్యసంకల్ప క
ల్పమహీజప్రతిమానదానసుషమాభాస్వత్కరాంభోరుహా.

క. త్రైలోక్యనుతకథారీ
సాళువబిరుదాంక మథితజలధిభవమహా
హాలాహలకోలాహల
కీలాభీలాసిజైత్ర కీర్తికళత్రా. 116

పృథ్వీ.—

బుధావనపురూరవా భుజగజిద్భుజాభైరవా
విధావితమదాహితద్విపచమూపకంఠీరవా
సుధాకరనిధానరాట్సురమహీజదానప్రథా
విధాయిగుణగౌరవా బిరుదపంచషుంటూరవా. 117


గద్యము.—

ఇది భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్య
పుత్ర వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైనజైమిని
భారతంబునం దశ్వమేధపర్వంబున ద్వితీయాశ్వాసము.

శ్రీ

జైమినిభారతము

అశ్వమేధపర్వము, తృతీయాశ్వాసము



కరవిశాలకరుణా
లోకనసంరక్షితార్థిలోక హిమానీ
రాకేందురుచికీర్తి
స్వీకృతదిగ్జాల నారసింహనృపాలా. 1

వ. అవధరింపుము జైమినిమునీంద్రుండు జనమేజయనరేంద్రున
కిట్లనియె. 2

క. సామజనగరం బిరువది
యామడ గల దనఁగ యావనాశ్వనృపాల
గ్రామణితోడుత నిట్లని
సామిరణి పలికె సంతసము రెట్టింపన్. 3

భీముఁడన్నకుఁ దమవిజయంబు నెఱిఁగించుట

ఉ. మించి కళత్రబాంధవసమేతముగా నిటు మీర లర్థినే
తెంచువిధం బతిత్వరగతిం జని ధర్మజుతోడ ము న్నెఱిం
గించెదమిమ్ముఁ గొల్చి వృషకేతుఁడు రాఁగలఁడంచుఁ బల్కి ని
ర్వించితలీలహాస్తినగరంబునకుం జని మ్రొక్కి నన్నకున్. 4

క. తమ్ములతో నపు డాస్థా
నమ్మునఁ గొలు వుండి ధర్మనందనుఁడు ప్రమో
దమ్మునఁ దమ్ముఁడ రమ్మని
ప్రమ్మనఁ గదియంగ భీముఁ గౌఁగిటఁ జేర్చెన్. 5

సీ. తనకు మ్రొక్కిన శక్రతనయమాద్రేయుల
నెమ్మితో నాలింగనమ్ము చేసి
వాయునందన నేమమే యన్న నన్నకుఁ
గరములు మొగిచి నీకరుణ గలుగ
నఖిలంబు నేమంబ యధ్వరాశ్వముఁ గొంచు
వచ్చె భద్రావతీశ్వరుఁడు తాన
యతనిదేవియుఁ బ్రభావతి కామినీసహా
స్రంబు నేనింపఁ బొంచాలిఁ జూడఁ

తే. గా నరుగుదెంచె వృషకేతుఁ డానరేంద్రుఁ
బోర మెచ్చించె నన ధర్మపుత్త్రుఁ డీజ
యంబు కృష్ణకుఁ జెప్పి పొ మ్మనిన భీముఁ
డంతిపురమున కేఁగ నయ్యాజ్ఞసేసి. 6

ఉ. అచ్చెరువంది గొబ్బున నిజాసనముం దిగి సమ్ముఖంబుగా
వచ్చి సువర్ణపీఠమున వాయుతనూభవు నుంచి నెమ్మదిఁ
వచ్చిరె కర్ణనందనుఁడు నామనుమండును నంచు మేనిముల్
వ్రచ్చి వెడందగాయములుపాణితలంబున నంటిచూచుచున్.

క. కుశలం బడిగిన సర్వము
కుశలము భద్రావతీశకులసతి రాకా
శశివదనలు గొల్వనిచం
తుశవృత్తిని నిన్నుఁజూచుకోరిక వచ్చెన్. 8

శా. కాంతా నీవు నలంకరింపు సభలోఁ గానంగరాఁ డిందిరా
కాంతుండేఁగెనె ద్వారకాజనుల వేడ్కం జూడ నన్నఁ విభు
డంతస్సౌధములోన వాఁడె యన నట్లొనఁ భవన్మందిరం
బెంతే వన్నెకు నెక్కెఁబో హరి దయ నీక్షింపఁగాఁ గల్గుటన్
తే. చెల్ల దొక్కింతయును దామసింప నిచట
సఖులు నీవును లోచనోత్సవముగాఁగ
నాయితము గండనుచుఁ బల్కి వాయుసుతుఁడు
చనియెఁ గృష్ణయు శృంగారశాల కరిగి. 1(
క. పన్నీట జలక మాడెను
నున్ననివీణాముఁ గట్టెను విరు ల్దుఱిమెఁ
సన్నముగ నలఁదెఁ గస్తురి
చన్నుల ముత్యాలబన్నసరములు దాల్చెన్. 1:

యౌవనాశ్వుండు సైన్యంబుతో హస్తిపురంబునకు వచ్చుట

ఉ. అంతట యౌవనాశ్వవసుధాధిపుసేనలు హస్తినావతీ
ప్రాంతవిశాలచంపకవనాంతరసీమలు డాయ వచ్చినఁ
దంతిరథాశ్వసైనికవితానము గొల్వఁగ వచ్చి రాత్మలఁ
సంతసమందుచుఁ మదగజంబులనెక్కి యుధిష్ఠిరాచ్యుతుల్
ఉ. ఆనకశంఖదుందుభిమహారవముల్ దశదిక్కులఁ బ్రతి, ధ్వా
నము లీనఁగాఁ గదియవచ్చువిభుం గని యధ్వరాశ్వముఁ
గానిక వెట్టి కూర్మి దొలఁకఁ బ్రణమిల్లినఁ బొండవాగ్రజుఁ
డేనుఁగు డిగ్గి యవ్విభుని నెత్తి కవుంగిటఁ జేర్చి యిట్లనున్.
క. నరనాథ వినుము భీముఁడు
నరుఁడును మాద్రిజులు గూడ నా కనుజులు న

ల్వారు కృతమున నేఁటికి నే
గురుసోదరు లైరి నీవు గూడినకతనన్. 14

క. సందర్శింపుము వాఁడె ము
కుందుని లోకైకరక్షకుఁ బ్రభావతి మ
న్మందిరమున కంపుము కుం
తిం దామరసాక్షి ద్రౌపది న్వీక్షింపన్. 15

క. నావుడు నంతఁపురికిఁ బ్ర
భావతిఁ గదలించి ధరణిపతి దనశిర మ
గ్గోవిందునిపాదంబుల
మోవఁగఁ బ్రణమిల్లి వినయమున ని ట్లనియెన్. 16

సీ. దేవ ధనుష్మండ నైతిని భవత్పాదాబ్జ
ములు మోవఁగా మ్రొక్కఁగలిగెఁ గాన
నాపట్టణము పావనం బయ్యె భీమాది
శూరత్రయము మట్టి చూచెఁ గానఁ
గీర్తనీయము వృషకేతుశౌర్యం బాజిఁ
జెల్లిన నన్ను రక్షించెఁ గాన
సఫల మీతురగంబుజన్మంబు ధర్మజుం
డొనరించుక్రతువున కొదవెఁ గాన

తే. నిన్నిటికి శేఖరంబుగా నింద్రతనయుఁ
జూడవలె నాకు నతఁడు నీజోడు గాఁడె
యనఁగ నర్జునుఁ డరుదుంచి యీవనాశ్వ
నరవరేణ్యునిఁ బరిరంభణం బొనర్ప. 17

చ. అనయము నీవు ధర్మజునియట్టికృతార్థుఁడ వర్థి నిన్నుఁ గ
న్గొనినజనంబు లెల్ల ననఘుల్ మును చేసినపుణ్య మెట్టిదో

నినుఁ గనుఁగొంటి నంచు ధరణీపతి ప్రస్తుతిచేసెఁ దత్కులాం
గనయునుగుంతికిఁ ద్రుపదకన్యకుఁ జాఁగిలమ్రొక్కె నచ్చటన్.

క. ఆగుణనిధినందనుఁడు సు
వేగుఁడు ధర్మాదులకును వినతుండై మా
కీగోవిందునిఁ గరుణా
సాగరుఁ గనఁ గల్గెఁ గర్ణసంభవ్రుకతనన్. 19

క. శౌరి వెలియైనధనము శ
రీరము సామ్రాజ్యమును బరేతసమంబుల్
వేరు గొనఁదగదు గాన ము
రారిపదాబ్జములు విడువ ననవరతంబున్. 20

చ. తురగము వెంట నంపుము కుతూహలినై చని మోహరించు
భూ, వరులఁ దృణీకరించి కొనివచ్చెద నధ్వరవేళ కన్న శ్రీ
హరి వృషకేతు రాసుతుఁ బ్రియంబునఁ గౌఁగిటఁ జేర్చ
హాస్తినా,పురి కరుదెంచి రందఱుఁ బ్రభూతపురందర వైభ
వంబునన్. 21

తే. అందు నొకమాస ముండి ముకుందుఁ డనియె
ధర్మజునితోడ నింక ముందఱనువచ్చుఁ
బదునొకండవనెల చైత్రపౌర్ణమాసి
నాఁడు ముఖ్యంబు నీకు జన్నం బొనర్ప. 22

ఉ. కావున నుగ్రసేనభుజఖడ్గసురక్షితయై తనర్చుద్వా
రావతి కేఁగెదఁ గ్రమఖతురంగము నీవును యాదవనాథ్యుఁడుఁ
గావుఁ డతిప్రయత్నమునఁ గైకొను మధ్వరదీక్ష వేళకుఁ
నీ వెఱిఁగింప వత్తు ధరణీవర యేనుఁ బంధుకోటితోన్. 23

క. అని పలికిన గోవిందుని
మన నెఱిఁగి విభుండు సబహుమానముగా నం
పినఁ జనియెఁ నయ్యశోదా
తనయుఁడు వరభోగవతికి ద్వారావతికిన్. 24

సీ. వనజాక్షుఁ డరిగినవెనుక వేదవ్యాసుఁ
డరుగుదెంచిన యుధిష్ఠిరుఁడు మ్రొక్కి
యాది మరుత్తుఁడు యజ్ఞంబుఁ జేసిన
వైభవం బానతీవలయు ననిన
విను మానవేశ్వరుం డనిమిషగురుని నా
చార్యుఁగాఁ గోరిన శక్రుఁ డతని
వారింప నారదువలన నెఱింగి సం
వర్తుని నధ్వరకర్తఁ జేయఁ

తే. దనమహత్త్వంబుచేత నత్తపసిఁజేఁడు
శతమఖాదుల వాకట్టి క్రతువొనర్చి
భూమిభర్తకు వరమిచ్చి పోవ నాన్న
పతియుఁ బూతాత్ముఁడై దివ్యపదముఁ గనియె. 25

క. అంచు మరుత్తునికథ విని
పించిన మునితోడ జననభీరువులకు నే
యంచున నిహాపరములు సి
ద్ధించు ననుచు నడుగ నయ్యుధిష్ఠిరుతోడన్. 26

వ్యాసులు ధర్మజునకు ధర్మంబులు చెప్పుట

సీ. ధర్మశాస్త్రములయర్థరహస్యము లెఱిఁగి
జపపు బ్రాహ్మణుఁడు మోక్షంబు గాంచు

న్యాయమార్గము నొకింతయును దప్పక ధాత్రిఁ
బాలించుజనపతి పడయు ముక్తి
క్రయవిక్రయములఁ బొందక సర్వసముఁ డైన
వైశ్యుండు పొందుఁ గైవల్యపదము
నారాయణస్మరణయు విప్రపూజయుఁ
గావించుశూద్రుండు గనుఁ బరంబు
తే. నాల్గువర్ణంబులును నిట్లు నడచి పొందు
ముత్తరంబుగ నైహికాముష్మికములు
స్త్రీలవర్తన లేర్పరించెదను సావ
ధానమతితోడ వినుమింక ధర్మతనయ. 27

వ్యాసులు ధర్మజునకు జారస్త్రీలక్షణంబులు చెప్పుట

చ. ఒఱిపరిఁ గన్నఁ గూడఁ జను నూరక సన్నలు వాటి నాడుఁ
ద, త్తఱిపడు బోటిఁ బిల్చెడువిధంబున నొత్తిలి పల్కు
నవ్వుఁ బ,ల్మఱుఁ బొరుగిండ్ల కేఁగు నొకమట్టున నిల్వదు చంటి
మీఁద ముం,జేఱుఁ గెడలించు వైశికపుసిగ్గు నటించుచు
జార ధారుణిన్. 28

ఆ. పరులఁ గన్నఁ జంకపాపని ముద్దాడు
గోడ నిక్కి చూచుఁ గొప్పు దీర్చు
మాఱుమలయు నత్తమామలతో లేని
కిటుకు వెట్టి బంధకీవధూటి. 29

తే. మాలకరి దాసి సైరంధ్రి మాఱుఁదల్లి
మగఁడువిడిచినసతి దూతి మంత్రసాని
జోగుఁరా లాఁకు లమ్మెడిజోటి విధవఁ
గలసి వర్తించునది జారగా నెఱుంగు. 30

క వీరలలోపల మిక్కిలి
జారకు దూతియును దాది సాహసపారా
వారముతీరముఁ జేరుపఁ
బేరోడలు పాయరానివెనఁకువకతనన్. 31

క. ఎచ్చోటవిలాసినులకు
మచ్చికఁ జన విచ్చినం బ్రమాదము పతికిన్
వచ్చునవశ్యము కాంతలు
చచ్చినపుడు విశ్వసింపఁ జన దెవ్వరికిన్. 32

క. అత్తయు మామయు మగఁడును
గత్తులబోను లయి బిఱుసు గావలె నెపుడున్
మత్తచకోరాక్షులకును
జిత్తము పరపురుషభోగశీలం బగుటన్. 33

సీ. ఉపవాసములఁ దద్దయును గృశింపక మేను
దిండిచేఁ బోషించు చుండె నేని
మస్తకాంబరముల మాలిన్యభావంబు
నందక వన్నె బెట్టయ్యె నేని
దానధర్మముల నర్థంబు వెచ్చింపక
కట్టఁడియై గూడఁ బెట్టె నేని
తనపుట్టినింట వంచనతోడ నిల్వక
పొరుగిండ్లపా లయి తిరిగె నేని

తే. సంతతంబును శ్రీహరిస్మరణ లేక
కఱకుఁదనమున దుర్భాష లఱచె నేని
విధవ పెనిమిటితోఁ గూడ వివిధనరక
కూపబాధలఁ బడుఁ గడు గుఱుతు లేక. 34

క. నాలుకయును దాలువులును
నీలరుచిం గలిగెనేని నెఱిచరణంబుల్
నేల సరిమోవ వేనియు
వాలాయము నది వహించు వైధవ్యంబున్. 35

క. కంతుసుఖకేళిఁ దేలు వి
తంతువుతో నెప్పుఁడే నతఁడు దనపుణ్యం
బంతయుఁ గోల్పడి కూలు ని
రంతరమును రౌరవాదులగు నరకములన్. 36

తే. బాల్యమునఁ దల్లిదండ్రులు ప్రాయమున భ
వుండు వార్ధకమున నందనుండుఁ జెప్పి
నట్లు చేయంగఁ బగుఁగాని యరసి చూడఁ
దెఱవలకు నెందుఁ దమయిచ్చఁ దిరుగఁజనదు. 37

వ. ఇది నీ వడిగినయర్థంబునకు నుత్తరంబు నీవు నాస్తికదూ్యత కారపిశునాసూయకుల డాయనీక నిజోపలాలనంబునఁ బ్రజాపాలనంబు సేయుము ప్రజానురాగంబున ధనంబును ధనంబున ధర్మంబును ధర్మంబునఁ గీర్తియుం జేకురుఁ గావున భూవల్లభునకుఁ బ్రజాపాలనం బవశ్యకర్తవ్యంబు మర్త్య లెయ్యెడం గీర్తనీయంబు గానివ్వనంబునఁ బ్రవర్తిల్లక నారాయణధ్యానపరాయణులై యుండవలయుఁ బుండరీకాక్షభక్తివిరహితుం డగుబ్రాహ్మణుండును జండాలుండు చండాలుండును విష్ణుభక్తుం డయ్యెనేని సకలలోకపూజ్యుం డగును గావున నీవు వాసుదేవచరణస్మరణాయత్తచిత్తుండ వగు మనిన నిత్తపోధనసత్తముం గనుంగొని యుధిష్ఠిరుం డిట్లనియె. 38

వ్యాసులు ధర్మజునకు స్థిరలక్ష్మీయోగం బగువిధంబుఁ దెల్పుట

క. వీరీతి సంభవించు ము
రారిపనాంభోజపూజనాభ్యాసము ల
క్ష్మీరమణి మర్త్యకోటియ
గారంబుల నెట్లు నిల్చుఁ గదలక యనినన్. 39

సీ. కలిమి దాఁపక పైతృకంబుఁ జేసినవాఁడు
పుణ్యతీర్థము లాడఁబోవువాఁడు
వితరణశీలుండు వినయంబు గలవాఁడు
పరకాంతలకు నాస పడనివాఁడు
శూరత మెఱసి ప్రస్తుతికి నోర్వనివాఁడు
సత్యశౌచంబులు సల్పువాఁడు
బాంధవపితృమాతృభక్తిఁ జెందినవాఁడు
కిల్బిషంబులకు శంకించువాఁడు

తే. సప్తసంతానవిఖ్యాతి జరగువాఁడు
నిఖిలభూతదయాసక్తి నెగడువాఁడు
మేలు మఱవనివాఁడు లక్ష్మికిఁ బ్రియుండు
వానియొద్దనె హరియును వదలకుండు. 40

ఉ. జూదరి దుష్టు దుర్వ్యసనుఁ జోరుని సజ్జనదూషకున్ మృషా
వాదిఁ గృపావిహీను గృహవప్రవిఘాతకు లోభి సంతత
సోదరవైరకున్ బిశును నుద్ధతినిం బెడఁబాయు లక్ష్మి వే
దాదిసమస్తవిద్యలు పరాన్నపరాయణుఁ బాయుకైవడిన్. 41

శా. సోశాదోప్పియు నెత్తమున్ మొదలుగా జూదంబు నీవా
డునా, వేళం గాదని బాంధవుల్ శకునిదుర్వృత్తం బెఱిం

గింపవే, హళిం బుట్టినకాఁక నొడ్డితివి రాజ్యం బెల్ల నక్కి
డునఁ, జాలం గంటిమి నేము కౌరవులనాశంబుఁ యశో
హానియున్. 42

క. అదిగానఁ గాదు జూదము
మదిఁ దలపోయంగ నెట్టిమానవులకు నీ
విది దెలిసి నడవు ధర్మా
స్పదబుద్ధిఁ విష్ణుభక్తిపరతంత్రుఁడవై. 43

క. వ్యతిపాతయోగమున వై
ధృతి సంక్రాంతులను బర్వదినములఁ దీర్థ
వ్రతచర్యలఁ బైతృకముల
నతివలఁ గామించువాఁ డనర్హుఁడు సిరికిన్. 44

ఉ. ఇన్నియు నీకుఁ దేటపడ నే నెఱిఁగించితి నింక ముందటఁ
జన్నము సేయఁగావలయు శౌరి వెసం బిలిపింపు నీకు న
భ్యున్నతిహేతు వయ్యదుకులోత్తముఁడన్న మహీవిభుం
డు నిఁర్భిన్నవిరోధిసైన్యుఁ డగు భీమునిఁ జేరఁగ బిల్చి యి
ట్లనున్. 45

ఉ. ద్వారక కేఁగి యధ్వరవిధాన మొనర్పఁగఁ జైత్రమాసముఁ
జేరఁగ వచ్చుటం దెలియఁ జెప్పి సమస్తకుటుంబినీసుహృ
త్పౌరపురోహితార్యగురుబాంధవమంత్రిపురస్సరంబుగా
వారిజనాభునిఁ సుజనవత్సలుఁ దోడ్కొని రమ్ము పొ మ్మనన్.

తే. అన్నపాదంబులకు మ్రొక్కి యనిలసుతుఁడు
ద్వారవతి కేఁగి దివ్యరత్నప్రభావి

రాజితం బైనహరిమందిరంబుఁ జొచ్చె
నడిమి మొగసాలజగతిముందటికి వచ్చి. 47

వ. దౌవారికుం గనుంగొని తనరాక నెఱిఁగింపు మనవుడు నిర్వృత్త దేదీప్యమానరత్న దీపికానిర్వృత్తిభాపూరదూరీకృతాంధకారంబును గాలాగురు గంధసారకర్పూర ధూపనిరవధికవాసనాగభీరంబును భగద్భగితశాతకుంభరసవిసరకుసుంభరాగసముత్తంభిత విచిత్ర చీనిచీనాంబరతిరస్కరిణీ వితాన చ్ఛాయాపరిష్కారంబును నానావర్ణసముదీర్ణప్రభాఘటుల జటిల నూత్న రత్నకంబళ పరిస్తరణవిస్తారంబును బారావత కపోత శుకశారికా చకోర మయూర ప్రముఖ నిఖిల విషదోష పరిహరణక్రియా నిపుణచాతుర్యధుర్య గ్వీహారంబును బ్రస్తుత ముక్తాఫల స్వచ్ఛ గుచ్ఛాంతరవిలంబిదరవికాసి వాసంతి కాపూగపున్నాగ చంపకహల్లకమల్లికోద్దామశృంగారంబును నగుభోజనాగారంబునుం గుసంగమదకర్దమానులిప్తమణి మయవితర్దికాప్రదేశంబునం గేశవుండు సుఖాసీనుండై. 48

తే. కనకపీఠఁ జతుష్షష్టికాకచోల
విరచితం బైనపసిఁడిపల్లెరమునందు
దేవకీదేవి వడ్డింపఁ దృప్తిమీఱఁ
బంకజోదరుఁ డారగింపంగఁ దొడఁగి. 49

సీ. మెత్తనై మిలమిల మెదలురాజాన్నంబు
నోలపుఁబప్పులును సదోఘృతంబు
నప్పడంబులు వడియములుఁ దాలింపులుఁ
బలుచనినులివెచ్చపడిదములును

బులుసుఁగూరలును బజ్జులుఁ దియ్యచేరులుఁ
బంచదారలు నానవాలు జొన్నుఁ
బులగంబు బహువిధంబులపిండివంటలుఁ
బాయసంబులు వడపప్పుఁ దేనె
తే. పానకంబులు సిగరులు ఫలరసాయ
నములుఁ బచ్చళ్లుఁ గలవంటకములుఁ బెరుఁగు
నూరుఁగాయలు మొదలుగా నుచితవృత్తి
నారగింపఁ జతుర్విధాహారములను. 50
తే. మఱియు భూచరజలచరాంబరచరములఁ
బేరుకలమాంసములు నంజి ప్రియముతోడ
రుక్మిణీసత్యభామ లిరువురుఁ గదిసి
తాళవృంతంబు లిడుచుఁ ద్రస్తరులు నేయ. 51
ఉ. భీమునిరాకఁ జెప్పిన నుపేంద్రుఁడు రమ్మని పంప వచ్చి యా
త్తామరసోదరుం గదిసి దండము వెట్టుఁ గరంబుఁ బట్టి వ్యా
యామభరంబున న్నిగుల నాఁకలి గొంటివి నేద దేఱఁగా
నేమములన్నియుం దెలియఁజెప్పుదుగాని భుజింపు నావుడున్.
సీ. తల్లిచన్నులపాలు ద్రావి యంతటఁ బోక
వ్రూతనఁ బొరిగొంటి పురిటిలోన
జనని యుగ్గునఁ దృప్తి సనక నిన్నటిదాఁక
వెరఁజితి వ్రేపల్లెవెన్న లెల్ల
నంబపొత్తునఁ దనియక వెక్కసం బైన
యుదరాగ్ని నార్చి తిం ద్రోత్సవమున
జనయిత్రియొసఁగుభక్షణము చాలక తింటి
వాకుచేలునిచేతియడుకు లొడిసి

తే. కడుపులోపల సకలలోకములు వరుసఁ
గూరుకొన్నప్పుడును నటిగొఱఁతగాని
తుష్టుఁడవు గావు నీదుపొత్తున భుజింపఁ
దీఱునే నాకు ఘనమైన దీక్షనంబు. 53

మ. అని సల్లాపము లాడ శౌరి వివిధాహారంబులఁ వాయనం
దను సంతృప్తునిఁ జేసి యొక్కెడఁ బ్రమోదం బారఁ గూ
ర్చుండి వచ్చినకార్యం బఖిలంబు నాపఁడు విశేషింపంగ
మాల్యానులే,పన తాంబూల విభూషణావళుల సంభావించి
యత్యున్నతిన్. 54

శ్రీకృష్ణుండు భీమునివెంట హస్తిపురంబున కేఁగుట

మ. కృతవర్మ బిలిపించి కేశవుఁడు పల్కెం బౌరులఁ హస్తినా
వతికిఁ వే కదలింపు తత్తదుచిత వ్యాపారలీలాసమం
చితవృత్తిఁ యమసూతియధ్వరము వీక్షింపఁ బురీరక్షణ
స్థితికిఁ గట్టడ చేసి మజ్జనకునిఁ సీరి న్ని యోగించెదన్. 55

మ. అనిఁ భోజమహీవిభుండు లయకల్పాంతోగ్రధారాధర
స్తనితాభీలపటుప్రయాణము ఖనిస్వానంబు వ్రేయించినఁ
జనితోత్సాహభరంబునం గదలె యజ్ఞప్రేక్షణాలంబసౌ
ఖ్యనిరాయాసపథంబునం బురజనం బాబాలవృద్ధంబుగన్. 56

క. పురజనము లెల్ల ముందటఁ
దెరలినపిమ్మటను వాసుదేవుఁడు గమన
స్ఫురణము దండ్రికిఁ జెప్పఁగ
నరుదెంచినసుతునితోడ నతఁ డిట్టనియెన్. 57

సీ. హరికథావిముఖుని సన్మార్గవర్తుఁ
బురుషాధరహితుఁ దపోవిహీను
మిత్రవంచకుని స్వామిద్రోహిఁ బతితుని
యుద్ధభీరువు ననన్యయోనిరతుని
జామాతృవిత్తభక్షకు ధర్మబాహ్యుని
యతి విదూషకుని దుర్వ్యసనశీలు
బహుభాషి విశ్వాసపాతకు ఋతుకాల
కర్మపరిత్యాగిఁ గష్టు లోభి
తే. ఖలు వికత్థను బహువాదకరుఁ గృతఘ్ను
నాత్మభృత్యప్రకారణు నాతతాయిఁ
దగదు కొనిపోవఁగా నెంతధనికు లైన
నధ్వరాలోకనానర్హు లగుటఁ జేసి. 58

క. నినుఁ బాసి నిలువ నేర్తునె
వనజోదర యనుచు నపుడు వాత్సల్యభరం
బున వసుదేవుఁడు రాఁ దలఁ
చిన నొడఁబడఁ జెప్పి యతనిచే ననుమతుఁ కై. 59

వ. అప్పుడు. 60

చ. శకునమనోజయంబుగఁ బ్రశస్తముహూర్తమునందు వే
డ్కఁ బల్లకులు గదల్చి పెట్టెల కెలంకుల సాత్యకిఁ బోవఁ
బంచి యం,ధక యదువృష్ణి భోజులు సుతప్రకరంబును గొల్చి
రా మురాం,తకుఁడు మహేంద్రవైభవమునఁ గదలెం
దురగాధిరూఢుఁడై. 61

సీ. గండమండలదానగంధలుబ్ధమధాళి
ఝంకృతులకుఁ గాక జడియుకరులుఁ

గరటిఘీంకృతులకుఁ గాక రాహుత్తులు
జలదరింపఁగ దాఁటునైంధవములు
హయహేషలకుఁ గాక యదరి వృద్ధులఁ గూల
వైచి పాఱెడుబలీవర్ధములును
దుష్టశాక్వరథావితులకుఁ గాక ధరిత్రి
బడిదైవమ్ములదూఱుభారవహులుఁ
తే. గలయఁబడి మూపుమూఁపునఁ దలఁగఁ ద్రోయ
రానిసందడి నడచుపౌరవ్రజంబు
నరయుచును వచ్చువృద్ధవేశ్యాజనంబుఁ
జూపి నవ్వుచు హరి వాయుసుతున కనియె. 62

ఉ. వీరిఁ బరిగ్రహింపు మిదివేళ సమానులు నీకు భీషణా
కారకఠోరమన్మథవికారగుణంబుల నన్న నవ్వి య
మ్మారుతి పల్కె నిట్టికొఱమాలినజంతలఁ జక్కఁబెట్టి నీ
భారము వన్నె కెక్కు దురవస్థలు నీకరలాలనంబునన్. 63

శ్రీకృష్ణుండు సైన్యంబుతో సరోవరతీరంబున విడియుట

మ. అని చాణూరబకాంతకుల్ సముచితవ్యాహారులై ముంద
టఁ,గని రుత్ఫుల్లసరోజహల్లకపరాగస్ఫారవీచీఘటా
కనదుత్కాజితరాజహంసబకచక్రక్రౌంచసంచారముఁ
జనితాంతఃపరితాపవారణసుధాసారమ్ముఁ గాసారమున్. 64

క. ఆరమణీయసరోవర
తీరామలకీపటీకతిలకాగురుక
ర్పూరతరుచ్ఛాయలఁ బ్రజ
నీరజనాభుండు విడియ నియమించుటయున్. 65

సీ. విప్రవరక్షత్రవిట్శూద్రగాయక
నటవిదూషకవందినాగరికులు
గుడ్యకృత్కారుశాకునికరంగాజీవ
జటకారసౌచికశాంబవికులు
నిర్ణేజకగ్రామణీకులాలకువింద
దాశకళాదవైతంసికులును
జర్మకర్మఠచికిత్సకపుష్పలావిక
తక్షకపాషాణదారకులును
తే. గంధసారగోరోచనాగరుసితాభ్ర
పట్టుపటరత్నభూషణాపణికవరులుఁ
బట్టు చాలక వీథు లేర్పడఁగ విడిసి
రంబుజాకర ముభయపార్శ్వంబులందు. 66

చ. కమలదళాక్షుఁడంత నిజకామిని రుక్మిణితోడ నిట్లనుక, గమ
లినిఁ జూచితే ప్రియుఁడు గన్గొనరామి మరాళసామజ, భ్రమ
రకులంబు పైఁబడఁ గరంబు సుఖించెడుఁ గామ మెప్పుడుక
రమణునికంటె నెన్మిదిగుణంబులు గాదె లతాంగి కారయన్.

క. అన విని రుక్మిణి విభుతో
ననుఁ దనయునివాహనంబు హంసము దనవా
హన మేనుఁగు దేఁటులయెడఁ
దనుజాభావ మగుఁ గానఁ దగ దిటు పల్కన్. 68

క. తా మొదలం బద్మిని యఁటఁ
గామించునె యన్యపురుషుఁ గలలో నైనక
దామరసనేత్ర యంత
ర్యామివి నీ వెఱుఁగనట్టియర్థము గలదే. 69

వ. అని పరిహాసపల్లవితంబు లగు సల్లాపంబులం బల్లవోష్ఠి
తోడం గలసి యాజగద్వల్లభుం డుల్లసిల్లుచున్నంత. 70

శ్రీకృష్ణునిసన్నిధికి గోపకులు వచ్చుట

ఉ. తెల్లని పట్టెనామములు దీఁగెల నట్టెనుఁగులుం బదంబులఁ
బిల్లలచెప్పులుఁ జెవులఁ బించములుఁ మొలనున్న క్రొత్తకం
బల్లను వన్నెగాఁబెరుఁగుఁబాలును నేతులు వీఁక వంకకా
వల్లఁ ధరించి శౌరిఁ గనవచ్చిరి కొందఱు గొల్ల లర్థితోన్. 71

వ. ఇట్లు వచ్చి. 72

క. తెచ్చినగవ్యముఁ గానుక
యిచ్చి ప్రణామములు చేసి యిన్నాళ్లకు మా
ముచ్చటలు దీఱె నని హరి
గ్రుచ్చి కవుంగిటను జేర్చుకొని మోదమునన్. 73

సీ. కోరగించెడుకొండగోఁగుఁబువ్వులచాయ
దీవన్నె గోర్వడం బెట్లు గలిగె
మెఱుఁగుఁజొక్కలచాయ మించు నీతెల్లని
గురువిందవే రెందుఁ గూర్చుకొంటి
నిగుఱు గప్పనిచంద్రనిప్పుకైవడి నున్న
దీకొండ్రిపూస నీ కెవ్వఁ డిచ్చెఁ
బొలసినగబ్బుకంపులు సోడుముట్టెడు
నీనల్లతిరునామ మెచట దొరకె

తే. జడలు మెడమీఁద వ్రేలెడుజల్లితోఁక
నేడ సవరించుకొంటివి బోడకోడె
యనుచు నాడెడుమూఢవాక్యముల కలరి
శ్రీధరుఁడు వారిఁ గృప నాదరించె నపుడు. 74

చ. హరి కొకలేమ యిచ్చెను సమర్పణగా ననవీతకుంభముల్
బెరుఁగును వంటకంబు నొకబింబఫలాధర దెచ్చె నొక్క తా
మరసదళాయతాక్షివనమాలిక ముందఱఁ బెట్టె నొక్క సుం
దరి గొనివచ్చె నెంతయు ముదంబున సాంద్రపయఃప్రపూర
మున్. 75

సీ. తెఱవ యొక్కతె జుంటితేనె కానుక చేసి
తలఁపించె నధరామృతంబుచవులు
తరుణి యొక్కతె పూవుదండ సూడిదఁ బెట్టి
హేలాపరీరంభ మెచ్చరించెఁ
బడఁతి యొక్కతె బిల్వఫల ముపాయన మిచ్చి
పచరించె ఘనకుచస్పర్శనంబు
నువిద యొక్కతె పింఛ ముపదగా నర్పించి
రూపించెఁ గంఠాలాక్షేపణంబు

తే. నెమ్మి నీరితిఁ జేపర్శనమ్ము లొసఁగి
ప్రియుల సన్నిధి నత్యగర్భితముగాఁగఁ
బ్రౌఢగోపాంగనలు దమ ప్రాఁతవలపు
వెల్లివిరిఁ జేసి రించిరావల్లభునకు. 76

శా. ఈలీలం బొడచూప సాదరముగా నీక్షించి కృష్ణుండు గో
పాలవ్రాతము వీడుకొల్పి యచటఁ బ్రత్యగ్రసౌగంధిక
వ్యాలోలానిలమున్ పథశ్రమము వాయం జేయ నా
వేకువఁ, గాళిందీనఁ జేరి యందు విడియంగాఁ బంచె
సైన్యంబులన్. 77

క. విడియించి యశోదాదుల
కడకుం జని మీరు కుంతిఁ గని పరిచర్యల్

నడపుఁడు వినుఁ డాయమ క
వ్వడికిని జనయిత్రి భగిని వసుదేవునకున్. 78

వ. కావున నద్దేవి మీకుం బెద్దఱికంబు చేయందగిన దని యూన
తిచ్చి ప్రద్యుమ్నాదికుమారులం గనుంగొని మీరు ద్వా
రకానగరంబునంబోలెఁ *దేరకాఱతనంబున నుండక పాండ
వాగ్రజునధ్వరంబు సముద్ధరింపవలఁదు నని మఱియును. 79

ఉ. ఆనవజాతుఁ డిట్లనియె నందఱు నెప్పుడు నప్రమత్తులై
సేవలు చేయఁగా వలయు సింహబృహస్పతి కూడుకొన్నగో
దావరిఁ జూచి తీర్థము లుదారతఁ దక్కినయట్లు మీరు గాం
డీవిపరాక్రమంబు గని నిల్వఁగ నేర్చినపాటిభక్తితోన్. 80

సీ. కోదండ్ర గమి గూర్చుకొని దేవకీదేవి
భక్తిఁ గంతి భజింపఁ బాలువెట్టి
సఖులతోఁగూడ నుషాకన్య పాంచాలి
ననయంబు సేవింప నానతిచ్చి
ప్రద్యుమ్ననకుఁ గుమారసమేతముగ ధర్మ
పుత్రునికడ నిల్వ బుద్ధిఁ జెప్పి
వాయుసూనునిఁ గృతవర్మాదియోధులఁ
జదలంబువెంటనే కదలఁ బనిచి

తే. వారువము నెక్కి మితపరివారుఁ డగుచు
సూరిజనవందిమాగధస్తుతులు తనదు
దివ్యలీలలు వరుసతోఁ దెలుప నగుచు
వాసుదేవుండు హస్తినావతికి వచ్చి. 81

---

* తేరకాఱతనంబునన్ =జోక్యము కల్గించుకొనని సోమరితనముతో.

శ్రీకృష్ణుండు హస్తిపురంబు ప్రవేశించుట

క. ధృతరాష్ట్ర విదుర కృప సం
గతుఁ డగుధర్మజునిఁ గదిసి కంసారి నమ
స్కృతిఁ జేయ నాధరిత్రీ
పతి యతనిం గౌఁగిలించి పరమప్రీతిన్. 82

తే. తనకు మ్రొక్కిన శక్రనందనునిఁ గవల
నాదరించుచుఁ దక్కినయగ్రజనుల
నుచితసంభాషణంబుల నుపచరించి
స్వర్ణమయపీఠమున నున్న శౌరిఁ జూచి. 83

ఉ. నీవు సమస్తబంధుజననీజనకానుజపుత్రపౌత్రభా
ర్యావిసరంబుతోఁ గదలి రా కిటు వత్తువె యన్న నవ్వి య
ద్దేవుఁడు రానివారు నసుదేవుఁడు సీరియుఁ దక్క యజ్ఞదీ
క్షావిభవంబుఁ జూడ నధికస్ఫురణన్ జనుదెంచి రందఱున్.

క. ముందఱి వచ్చితిఁ దానక
సందర్శన మర్థిఁ గోరి సకలంబును గా
ళిందిని విడియించితి వా
రిందులకుం గదలి వత్తు రెల్లిట్టి కనినన్. 85

క. ముద మొంది విభుఁడు పార్థునిఁ
గదియం బిలిపించి రేపకడ విభవముతో
నెదురుకొనవలయు సేనలఁ
గదలింపుము యజ్ఞహోటకసమేతముగాన్. 86

వ. అని పలికి ధర్మనందనుండు మఱునాఁడు వనజోదర నిజసోదర
యశోవనాశ్వసహితంబుగా నధ్వరాశ్వంబు నలంకరించి కుంతీ

ద్రౌపదీప్రభావతులం గదలించుకొని తాఁ గంచుకీజనంబు
నియోగించిన వారు నారాణివాసంబులం జిత్రపటనిచోళి
కాదోళికల నునిచి వారి కుభయపార్శ్వంబులు ఘోటి
కారూఢచేటికాసహస్రంబు లజస్రంబునుం గాంచనదండ
మండితంబు లగుధనళచామరంబులు వీవం గట్టడచేసి దేవకీ
యశోదాదులకుం దగినకట్టణంబులు వెట్టియల నలవరించి
కట్టాయితం బైపట్టణంబు వెడలుసమయంబునం బాండవా
గ్రజుండును రెండవ సురేంద్రుండునుం బోలె నఖండ
వైభవంబునం గదలి కాళిందీతటంబు సేరం జనియె నంతకు
మున్న భీమసేనకృతవర్తాదులును సకలసన్నాహంబులు
మెఱసి యెదురుకొనునప్పు డనోన్యభూరిభేరీభాంకారం
బులు నితరేతరసోవిదల్లహుంకారంబులును బరస్పరకరటి
ఘీంకారంబులును ననేకచామరగ్రాహిణీకరకంకణ క్రేంకా
రంబులును సాహంకారంబులై చెలంగెనప్పుడు. 87

సీ. ప్రణమిల్లెఁ బాండవాగ్రజుఁడు దేవకిపాద
సరసిజంబులకు సోదరులుఁ దాను
మ్రొక్కెఁ నన్నకు వడముడి భద్రకి డిగ్గి
సకలయాదవకుమారకులుఁ దాను
దేవకీదేవి కుంతికి వేడ్కతోడ దం
డమునఁ బెట్టెఁ గదిసి కోడండ్రుఁ దాను
నతిఁ జేసె నపుడు నందకపాణితల్లికి
వచ్చి ద్రౌపది ప్రభావతియుఁ దాను

తే. మఱియుఁ దమలోనితారతమ్యము లెఱింగి
వందనాలింగనక్షేమవాక్యవిధ

పారితోషికవిధుల సంభావ్యమాను
లగుచు వర్తించు చుండి రయ్యశ్వసార్థమున. 88

అనుసాళ్వుఁడు మఖాశ్వంబు నపహరించుట

మ. అనుసాళ్వుం డనువాఁడు సోదరుని నన్యాయంబునఁ బట్టి చం,పినశౌరిఁ బరిమార్తు నే ననుచు బల్మిం దాఁక నుద్యుక్తుఁడై, తనసైన్యంబుల నెల్ల నొక్కయెడ గృధ్రవ్యూహముఁ బన్నఁ బం,చి నిరాఘాటపథావరోధమతి నిల్చెన్ వ్యగ్రుఁడై యత్తఱిన్. 89

ఉ. దేవకి మున్నుగాఁ గలసతీనివహంబుల కెల్ల జూప న,ద్దేవు నియజ్ఞ వాహకులు దెచ్చునెడఁ నడుకొత్తి యొంటిమ్మఁ జూవున కోహటింప కనుసాళ్వుఁడు సాళ్వము దూఁతెనట్లు యో,ధావలిఁ గిట్టి పట్టె సవనాశ్వము విశ్వభయంకరం బుగన్. 90

క. ఉట్టిపడి యివ్విధంబునఁ
బట్టినతురగంబు నాత్మ బలమధ్యమునఁ
గట్టి చమూనాయకుఁ డై
నట్టిసుతారకునితోడ నతఁ డిట్లనియెన్. 91

ఉ. ఈహరిఁ బట్టి తెచ్చుట యహీనభుజాబలగర్వరేఖమై, నా హరితోడ సంగరవిహార మొనర్చుటకే తదర్థని,ర్వాహక బుద్ధి వెన్దగిలి వచ్చు నతండును మీరు విక్రమో,త్సాహ మెలర్ప నొక్కమొగిఁ దాఁకుఁడు వీఁక నెదిర్చి యందఱున్.

ఆ. శౌరికంటె బలుఁడు చర్చింపఁగా లేఁడు
పట్టుఁ డతని నెఱిఁగి పట్ట కున్న

వాఁడు నాకు హితుఁడు గాఁడు సూనుఁడు గాఁడు
బాంధవుండు గాఁడు భటుఁడు గాఁడు. 93

క. అవ్యాహతుఁ డచ్ఛేద్యుం
డవ్యయుఁ డాద్యంతరహితుఁ డచ్ఛిద్రుఁడు లో
కవ్యాపకుఁ డజరుఁ డశ
రవ్యుఁడు వినుఁ డతని గెల్వ రా దెవ్వరికిన్. 94

క. శుకదాల్భ్యవిభీషణశౌ
నకరుక్మాంగదవసిష్ఠనారదబలివా
యుకుమారకులకువలె నతఁ
డొకరికి లోఁబడఁడు తెలిసియుండుఁడు మదిలోన్. 95

క. అని యిట్లు బహువిధంబులఁ
దన యోధుల హెచ్చరించి తానుఁ బ్రతాపం
బున వచ్చి నిలిచె మొనతల
ననుసాళ్వుఁడు శౌరితోడియాహవకాంక్షన్. 96

వ. అంత నిక్కడ నధ్వరహయాపహరణకోలాహలం బాలకించి సరభసంబుగ. 97

ఉ. పాశమురుట్టు గాచుటకుఁ బార్థునిఁ బొజులనీయఁ బంచి
తన్మూలబలంబుతో నగరిముందట ధర్మజు నుంచి కృష్ణుఁ డా
భీలపరాక్రమస్ఫురణ భీముఁడు దానును దాడిమై జగ
జ్జ్వాలము సంచలింప ననుసాళ్వునివెంబడి నేఁగి ముందటన్. 98

క. ప్రద్యుమ్ను ని వృషకేతు స
మిద్యోధుల ననికిఁ బొండు మీ రనినఁ ద్రయీ
వేద్యుఁ డగుకృష్ణుముంపటఁ
బ్రద్యోతనపౌత్రుఁ డపుడు ప్రతినలు వలికెన్. 99

చ. సమరముఖంబునఁ సవనసైంధవముఁ గొనివత్తు బాహుగ
ర్వమున విరోధి గెల్చి కొని రాక తొలంగితి నేని బ్రాహ్మణో
గమనము సేయఁ గోరినజఘన్యజుఁడుఁ బుత్తువేళలం గుల
ప్రమదఁ బరిత్యజించెడుదురాత్ముఁడుఁ బోయెడుత్రోవఁ బో
వుదున్. 100

వ. అని యిట్లు సంధాధురంధరుం డైనవృషకేతుండు సహా
యుండుగానాహవోద్యోగంబునం బ్రద్యుమ్నుండు గృధ్ర
వ్యూహంబు సాహసంబునం జొచ్చి కుండలీశసముద్దండ
దోర్దండకుండలీకృతకోదండచండకాండప్రకాండంబుల స
మదశుండాలంబులం జెండియు నిరాఘాటజవఘోటకంబు
లం గీటడంగించియు నందంద ముందటం గ్రందుకొను మణి
మయస్యందనంబులం జిందఱవందఱఁ జేసియు సముద్భట
వీరభటపటంపరల వెంపర లాడియు సైన్యంబు ధైర్యంబు
నొండించి యవష్టంభసంరంభంబున విజృంభించినం గనుం
గొని యనుసాళ్వుండు గినుక రెట్టింప నతని కిట్లనియె. 101

చ. తరుణులఁ బొంథులఁ వెడఁగుఁ దాపసులఁ ప్రసవాశుగం
బులఁ, బొరిగొనునట్లు గాదు ననుఁ బోర జయించుట యన్న
నవ్వినారాశరములు పువ్వులౌట సహజంబులు వారికి నిన్ను
నొంచుచో, గరళముకంటె నుక్కు లని గ్రక్కున నైదు
శరంబు లేసినఁ. 102

క. అనుసాళ్వుఁడు దచ్ఛరములు
దునియలుగా నేసి యొండుతూపున నుర మే
సినఁ జొట్టుకపడె నతఁ డ
వ్వనజాక్షునియెదుర మెఱుము వైచిన భంగిఁ. 103

చ. తనయునిపాటుఁ జూచి యట దానవమర్దనుఁ డల్క మో
మునఁ, దనుక విరోధిఁ జూపుచును దారుక యద్దెసఁ దేరు
వోవ ని,మ్మని లయకాలరుద్రపటహోర్భటి నొత్తె నుదాత్త
మూర్తియై, యనిమిషసిద్ధసాధ్యనివహావనధన్యముఁ బొంచ
జన్యమున్. 104

క. వెంటన రిపుసేనల నద
రంటఁ దలమి పవనజుఁడు గదాహతి నొకఁడుఁ
గెంటువడ కుండఁ బీనుఁగుఁ
బెంటలు గావించె దివిజబృందము పొగడన్. 105

క. అది చూచి భీమసేనునిఁ
గదియఁగ నేతెంచి పలికెఁ గర్ణసుతుఁడు నే
మొదల నభిలాష చేసిన
కదనఫలం బిట్లు నీకుఁ గైకొనఁ దగునే. 106

చ. కినుక మదేభముఁ విడిచి కేసరి యొండుమృగంబుఁ జీరికిం
గొనునె భవత్ప్రతాపమునకున్ బ్రతియే యితఁ డంచుఁ
జూపఁగాఁ, గని యనుసాళ్వుఁ డుగ్రవిశిఖం బరిఁ బోయు
చు నార్చి భీముని, న్జనుమఱి నాట నేసిన రణస్థలి వ్రాలె
నతండు స్రుక్కుచున్. 107

క. కలన బకవైరి వ్రాలినఁ
గలుషించి మురారి నీదుగర్వ ముడిపెదఁ
నిలునిలు మని యదలించినఁ
దొలఁగక యనుసాళ్వుఁ డతనితో నిట్లనియెన్. 108

చ. మిడుక మదగ్రజన్ముఁ గుశమీఁదికిఁ గట్టుకపోయి బావిలోఁ
గెడపితి వట్టి ని న్నిపుడు గీటణఁగింపక పోవ నిత్తునే

కొడుకు మఱందియుం బడినకోల్తలఁ జూచి రసాతలంబులో
నడఁగినమౌనిమానసగృహంబులు చొచ్చినఁ బంతమిచ్చినన్.
క. వినుఁ నేఁ గడుఁ బ్రాయమువాఁ
డను నీవు పురాణపురుషుఁడవు తెలియఁగ నీ
కును నాకు నెంతయంతర
మని వికటభ్రకుటిభీషణాననుఁ డగుచున్. 110
ఉ. నాలుఁగుతూపులక్ బరులు నాటఁగ నేసిన మ్రొగ్గి యుగ్మ
ముల్, దూలుచుఁ దేరిఁ బోరికిని దూరముగాఁ గొనిపోవ
నంతలోఁ, బాలుగఁ బగ్గముల్ గుదియఁ బట్టి పిఱిందికి
నోసరించి యు,ద్వేలభరంబునక్ మగుడఁ ద్రిప్పెను దారుకుఁ
డెట్టకేలకున్. 111

అనుసాళ్వుఁడు కృష్ణుని మూర్ఛ నొందించుట

ఉ. వచ్చి మురాంతకుం డతనివక్షమునక్ బదుమూఁడుకాండ
ముల్, గ్రుచ్చిన నొచ్చి వాఁ డపుడ కోల్కొని భీషణ
కార్ముకంబునం, జిచ్చులు రాల్చు బాణ మెదఁ జిక్కఁగ నేసిన
నాటి మూలముక్, ముచ్చుముడింగి వ్రాల వెడమూర్ఛ
తనుక్ బొదువక్ రథంబుపైన్. 112
సీ. హరిపాటుఁ జూచి సైన్యము పటాపంచలై
తండ్రిబి డ్డన కన్నతమ్ముఁ డనక
విడిచి పాఱఁగఁ గాంచి వృషకేతుఁ డదలించి
పోరికిఁ దిరుగ సమ్ముఖము చేసి
యనుసాళ్వ నిలునిలు మని బాణసప్తకం
బతనిపై నిగిడింప నడరి వాఁడు

పదిశరమ్ములఁ గర్ణుపట్టివఱుము నొంప
నలిగి యాతఁడు దేరిహారులఁ ద్రుంచి
తే. విరథుఁజేసినఁ గవలి యవ్వీరవరుఁడు
రథముమీఁదికి నుఱికి కర్ణజునిఁ దన్నఁ
బడ కతఁడు వానిముంబల నొడిసి తిగిచి
పుడమిఁ బడఁద్రోచి బలిమి నుక్కఁడఁగఁబట్టి. 113
ఉ. అట్లున వింటినారి బిగియం దగిలించి విరోధిమోము క
ట్టెట్టి వహించుకన్నుల నిరీక్షణ మొప్పఁగఁ దెచ్చి వేఁటకాఁ
డిట్టియుఁబోలె నవ్వీచు నుపేంద్రునిముందటఁ బెట్టి వీఁడుగో
గుట్టిపుదొంగ చిక్కె— నమకొన్న ప్రతిజ్ఞ ఫలించె నావుడున్.
క. ధన్యుండవ వీవు త్రిజగ
న్మాన్యుండవు నీవు కర్ణనందన నేఁ డీ
జన్యమున నీవు దక్కఁగ
నన్యుల కిటు పట్టి తేర నలవియె వీనిన్. 115
క. అని కృష్ణుఁడు వృషకేతనుఁ
గొనియాడఁగఁ గంఠలగ్నగుణబంధనసం
జనిత మగుమూర్ఛ వీడొఁకని
యనుసాళ్వుఁడు శౌరిఁ జూచి యను వినమితుఁడై. 116
క. స్వామీ నీ పదములకుఁ బ్ర
ణామము సేయంగ దొరకె నాకుఁ బ్రియముతో
నీమహిమ నఘటనాఘట
సామర్థ్యము దొరకెఁ గర్ణసంభవున కిటన్. 117
వ. అని మఱియు ననేకప్రకారంబులం బ్రశంసించునతనిం
గృపాతరంగితంబు లగు నపాంగంబులం గనుంగొని కౌఁగి

లించి యతనికరంబు నిజకరతలంబున నవలంబించి కొనిపోయి ధర్మనందనుం గానిపించి దండప్రణామంబు చేయించినం బొండవాగ్రజుం డాదరించి నాకు నీవు వృకోదరాదుల యట్ల గాదిలిసోదరుండవు గావునం గ్రతుదక్షిణంబున సావ ధానుండవై యుండు మని యానతిచ్చి యధ్వరాశ్వంబు నచక్రవిక్రమంబునం గొనివచ్చిన ప్రద్యుమ్నవృషకేతులం బ్రీతులం జేసి తెకలి కరిపురంబునకుం జని మున్నాయి తంబు చేయించిన బిడారంబుల సకలయాదవుల విడియించి కృష్ణానుసాళ్వయావనాశ్వమహీపతుల బహుమానపూర్వ కంబుగా సముచిత నివాసంబులకుం బోవంబనిచి తాను నభ్యంతరమందిరంబున కరిగి యజ్ఞదీక్షాసమయంబుఁ బ్రతీ క్షించు చుండె నంత. 118

క. కరిపురములోన నందఱు
నిరువదిదివసములదాఁక నిష్టకథావా
క్యరసస్థితులఁ జర్చింపఁగఁ
బరువడి నటఁ జైత్రశుద్ధపౌర్ణమి వచ్చెన్. 119

అర్జునుఁడు యజ్ఞాశ్వముఁ దెంట నరుగుట

సీ. ఆపుణ్యదివసంబునందు ధర్మసుతుండు
ద్రుపదపుత్త్రియుఁ దాను నుపవసించి
జపహోమదానసంస్కారపూర్వకముగా
నధ్వర వ్రతదీక్ష నలవరించి
తురగరత్నంబుఁ గౌతూహలంబున గంధ
పుష్పాక్షతాదులఁ బూజ చేసి

నిజబిరుదాంకురాన్వితహేమపట్టిక
ఫాలభాగంబునఁ బదిలపఱచి
తే. చిత్రపటరత్నఖచితమంజీరకనక
కింకిణీచామరముల నలంకరించి
మ్రొక్కి వలగొన బహువాద్యములు చెలంగఁ
గదలె నశ్వంబు మధ్యాహ్నకాలమునను. 120
క. ఆతురగమువెంబడిఁ బురు
హూతకుమారకునిఁ బనుచు టుచితం బని సం
ప్రీతిఁ బలికింప నతఁడవ
ధౌతాంబరరుచిరమాల్యతనుఁడై వచ్చెన్. 121
శా. ఉర్వీజానియు సవ్యసాచిగమనోద్యోగంబు వీక్షించి య
జ్ఞార్వం బీతఁడు గావ నర్హుఁడని యాజ్ఞాపించి తత్కింధరన్
దూర్వాచంపకదామకం బిడ నతండున్ భక్తితో మ్రొక్కినా
శీర్వాదం బొనరించి గెల్వుమని చేర్చెం దమ్మునిన్ గౌఁగిటన్.
మ. అతఁడున్ శౌరిపదాబ్జముల్ గదియ సాష్టాంగంబుగా మ్రొక్కి
నూర్జితసౌహార్దము గానరా బిగియ నాశ్లేషించి ప్రద్యుమ్న
కర్ణతనూజాతులు తోడుగా నరుగు మన్నన్ దల్లికిన్ దేవకీ
సతికిన్ వందన మాచరించి కదలెన్ జంచద్రథారూఢుఁడై. 123
క. తనవెంట యూవనాశ్వుఁడు
ననుసాళ్వుఁడు మొదలుగా మహారథికవరుల్
ఘనసేనాపరివృతులై
చనుదేర నిరంకుశప్రచారముతోడన్. 124
మ. కదలెన్ దత్తురగోత్తమంబు నగరగ్రామావనీభృన్నదీ
నదవేశంతసరిత్తటాకతటనానాభూమి సీమాదురా

సదకాంతారకఠోరమార్గము లవష్టంభంబునం దాఁటి యా
మ్యదిశామండలమండనం బయినయామాహిష్మతిక్ చీరఁగన్

క. అన విని జైమినిఁ గనుఁగొని
జనమేజయనృపతి యజ్ఞసప్తి యథేచ్ఛ
జనినయనంతరకథ నా
కినఘూ తెలియంగవలయు నని యడుగుటయున్. 126

శా. చండాంశుప్రథమానవిక్రమకళాసంపన్న హేలాసమి
ద్దాండీవాయుధనిర్ణిరోధకమహాదానాంబుధారాధునీ
డిండీరాయితకీర్తివిభ్రమ ధరిత్రీమండలాఖండలా
గుండక్షోవరపుత్ర శాత్రవజయాకుంఠార్థకంఠీరవా. 127

క. దంభకిటిజరథకచ్ఛప
కుంభీనసరాజకుంభిగోత్రమహీభృ
త్సంభావితపటుబాహా
స్తంభసమారూఢవిశ్వధరణీభాగా. 128

ఉత్సాహ.—

మానినీమనోజ వర్ధమానమానుషక్రియా
నూనలబ్ధజయరమావినోద నిత్యవైభవా
దీనసర్వశాస్త్రవిత్సుధీనిధాన పంచముం
టానినాదబిరుద రిపుకటారిపక్షిసాళువా 129


గద్యము.—

ఇది భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్య
పుత్ర వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైనజైమిని
భారతంబునం దశ్వమేధపర్వంబునం దృతీయాశ్వాసము.

శ్రీ

జైమినిభారతము

అశ్వమేధపర్వము, చతుర్థాశ్వాసము



మందిరనయన సుధా
ధామాన్వయతిలక ధైర్యధరణీధర ది
క్ప్రీమాధికజయధాటీ
సామజహయసుభటరంహ సాళ్వన్నృసింహా. 1

వ. అవధరింపుము జైమినిమునీంద్రుండు జనమేజయనరేంద్రున
కిట్లనియె నవ్విధంబునఁ దురంగంబు మాహిష్మతీపురపరిసరో
ద్యానవాటికానేకప్రసూన విసృమర గంధబంధురమందాని
లాందోళన ప్రసరదూర్మిమాలికానవరతపథికజన హృదయళ
ర్దం బయిన నర్మదాతటంబు జేరం జని. 2

ఉ. అధ్వపరిశ్రమాపనయనార్థము తీరవనాంతరాళముఁ
సాధ్వస మేది చొచ్చి వెడ సాగఁ బ్రవీరుఁడు నాఁగ మేటినీ
లధ్వజుకూర్మిపుత్త్రుఁడు కళత్రము చూడఁగఁ జూచె వచ్చున
య్యధ్వరఘోటకంబును మహామహిమఁ వనకేళిఁ దేలుచున్. 3

ఉ. చూచి సుధాకరాభ్రకరిశుభ్రశరీరముఁ బీతపుచ్ఛముఁ
మేచకకర్ణముం దరుణమిత్రసమోదరముఁ బ్రవాళగో
రోచనకుంకుమారుణశిరోధియు నీతురగోత్తమంబు రా
మా చెలువన్న నమ్మదనమంజరి నాథునితోడ నిట్లనున్. 4

క. ఈహయరత్నము గన మన
సాహిణమున నున్న నీదుసామ్రాజ్యశ్రీ
కూహించి తెలియఁ బ్రథమో
దాహరణము కాదె యన ముదంబున నతఁడున్. 5

క. చని పట్టి ఫాలపట్టికఁ
గనుపట్టెడుకనకపత్రికావిలిఖితనూ
తనబిరుదాక్షరములు పే
ర్కొని లోలోపలనె చదువుకొనె వివరముగన్. 6

ఉ. దుర్జయరాజమండలవిధుంతుదమూర్తి యుధిష్ఠిరక్రతూ
త్సర్జిత మైనయీహయవతంసము త్రిమ్మర నంగరక్షగా
నర్జునుఁ డేగుదెంచె నిటలాక్షుని గెల్చినజోదు విక్రమో
ర్జితలీలఁ బట్టుఁడు రయంబున శూరులు ధాత్రిఁ గల్గినన్. 7

క. అని వ్రాసినపద్ధతిఁ గని
వనితా యీహాయము వెంట వచ్చునతని నే
ననిఁ గెల్చి దీనిఁ దెచ్చెదఁ
జను మిచ్చట నుండ వలదు సకియలు నీవుఁ. 8

క. నావుడు నాగంధర్వము
పై వాంఛలు గట్టిపెట్టి భయరసపూరా
ప్లావిత యై కలఁగిననిజ
భావమున సఖీసహస్రపరివృత యగుచున్. 9

నీలధ్వజమహారాజు యుద్ధము

సీ. అంగవల్లులకుఁ బర్యాయంబు లైనట్టి
వ్వాలపుఁదీఁగలు వంచి వంచి మానీ

హస్తపల్లవముల కభిధాంతరము లైన
కిసలయంబులు గిల్లి గిల్లి మాని
కుచగుళుచ్ఛములకు విచికిత్సలేన పూ
గుత్తు లుబ్బునఁ గోసి కోసి మాని
యధరామృతములకు నాస్రేడితము లైన
తేనె లింపున నానియాని మాని
తే. మదనమంజరి మానినీమణులుఁ దాను
పనవిహారంబు చాలించి చనియెఁ బురము
త్రోవఁ బట్టి పదంబులు తొట్రుపడఁగ
నధిపుఁ బెడఁబాసి చతురంతయానమునను. 10
క. తరళాయతాక్షి నీగతిఁ
దెలిచి తురగంబు నొక్కఁ దెసఁ గట్టి భయం
కరకరటిస్యందనభట
హరిపరివృతుఁ డగుచు ఘరథారూఢుం డై. 11
తే. ఘటితగోధాంగుళీత్రాణకనచదివ్య
బాణతూణీరుఁ డగుచు విభాసమాన
సజ్యకోదండకోటినిషణ్ణమకుట
భాగుఁడై యుండె నమ్మహీపాలసుతుఁడు. 12
శా. అంతఁ బార్థుఁడు యజ్ఞఘోటకనయవ్యాపారకృత్యంబు ల
త్యంతప్రీతి నొనర్చి గాండివధనుర్జ్యారావముల్ సర్వది
గ్దంతిశ్రోత్రపుటీకఠోరముగ నాఁగా సేన మున్నాడి దు,ర్ధాం
తుండై వృషకేతుఁ డాహాయనిరోధంబుఁ విలోకించుచున్.
క. విడువిడు తురగముఁ బట్టక
విడువక మారొక్కఁ నుద్దవిడిఁ బ్రాణంబుల్

విడిపించి కాని పాఱఁగ
విడువఁడు కర్ణసుతుఁ డనఁ బ్రవీరుఁడు నగుచుఁ. 14

క. అనికిఁ దలమీఱఁ వచ్చిన
నిను నిపుడ వధించి విజయునిం దుర్జయసా
ధనుఁ బిదపం దెగటార్చెద
ననుచుఁ వృషకేతుఁ గదిసి యాగ్రహ మెసఁగన్. 15

చ. శరములు నాల్గిటఁ హరుల సారథి నొక్కశిలీముఖంబునఁ
గెరలిచి వఱి మైదిటఁ బగిల్చిన నాతఁడు నేడుతూపులఁ
బొరిది హయంబులఁ గెడపి సూతుని నుబ్బడఁగించి నాల్గు
తోమరముల నుగ్రుఁడై నిటలమధ్యము నొంచిన వాఁడు
నల్కతోన్. 16

మ. ఘనశస్త్రాహతిఁ గర్ణసంభవుని స్రుక్కంజేసి వేఱొండుతూ
పున భూపాలతనూభవుండు వికటభ్రూదుర్నిరీక్షాస్యుఁడై
యనుసాళ్వం దెరలించినం గినిసి వాఁ డత్యగ్రబాణోత్క
రం,బున నవ్వీరవరాగ్రగణ్యుఁ బొదివెఁ బుంఖానుపుంఖం
బుగఁ. 17

క. ఆహవముఁ దక్కి విశిఖ
వ్యూహమునఁ బ్రవీరుఁ డొదిఁగి యున్న మిగుల సం
దేహించి కలఁగి సేనలు
హాహాకారం బొనర్చె నలమిన భీతిన్. 18

క. ఆలం బీగతిఁ జెల్లఁగ
నాలో నక్షౌహిణీత్రయసమన్వితుఁ డై
నీలధ్వజుఁ డేతెంచెను
గీలి సహాయముగ నచటికిఁ దీవ్రగతిఁ. 19

ఉ. వచ్చి కుమారుతేరి కతివారణ నడ్డము సొచ్చి నిల్చి భా
స్వచ్చటులాస్త్రవృష్టి ననుసాళ్వని ముంచి పదేసిబాణముల్
హెచ్చిన వీరయోధులపయిన్ నిగిడించిన సేన లెల్లనుం
బచ్చముపాడుగా విఱిగి పాఱ ధనంజయుఁ డడ్డగించుచున్.

ఉ. భూవరువీఁదఁ నైదుశరముల్ నిగిడింపఁ దదంబకంబులన్
ద్రోవనె త్రుంచి యార్చుటయుఁ దోడన యవ్విభునిన్ సమ
స్తయోధావళిఁ జండకాండనివహంబుల ముంచిన నల్లుఁ
డైనయ, ప్పావకుఁ డస్త్రమై నిలువఁ బార్థునిపైఁ దొడి యేసె
నేసినన్. 21

అర్జునుని సైన్యంబు నగ్నిదేవుఁడు గాల్చుట

తే. ఇంద్రసూనుండుఁ బ్రతిబాణమేయుటయును
వారుణము చేతనది యనివార్యమగుచుఁ
జిటచిటార్భటి నావర్తశిఖలతోడ
సేన లన్నియు భస్మంబు సేయఁ దొడఁగె. 22

సీ. పగిలి భద్రేభకుంభములమౌక్తికములు
పెటిలి నల్దిక్కులఁ బ్రేలిపడఁగ
గమకంబు చెడి హాటకస్యందనంబులు
క్రొమ్మించుఁబూదలై కూడఁ గరఁగ
వీరాగ్రగణ్యకోటీరరత్నంబులు
పుట మెక్కి వన్నెచూపుచును మెఱయఁ
జర్మతూణీరశీర్షకపతాకాదులు
సమసి భస్మావశేషములు గాఁగ

తే. ధనము పెఱికలు పడవైచి తల్లడమునఁ
గమరి యుష్ట్రప్రజంబులు భ్రమసి పాఱి
సుడిసి పావకుఁ డిబ్బంగిఁ జుట్టుముట్టి
ప్రళయకాలానలస్ఫూర్తిఁ బరిఢవించె. 23

క. ఈలీలఁ బరబలంబుల
ధూళీపటలంబు చేసి తురగముఁ గొని యా
నీలధ్వజుఁ డేఁగెను బురి
కాలము చాలించి లోక మభినుతి చేయన్. 24

ఉ. అప్పుడు క్రీడి వహ్నికిఁ బ్రియంబునఁ జేతులు మోడ్చి దేవ
యీ,చొప్పున సేవకుం జుఱుకుఁ జూపుదురే యిఁక నేఁడు
క్రొత్తగాఁ,జెప్పె డిదేమి నీవు కృపచేసిన వీరథచాపతూ
ణములో, తప్పక శాంతిఁ గైకొను ముదంబున నిన్ శర
ణంబు వేఁడెదన్. 25

తే. ధర్మజునికార్య మఖిలబ్రుంచారకులకు
నానన ము నీవు నీకుఁ బ్రియంబుగాఁగఁ
జేయఁబూనినక్రతువుఁ బక్షీకరించి
కరుణ దళుకొత్త రక్షింతుకాక యనుచు. 26

క. ఏరీతిఁ బ్రస్తుతించిన
మేర గడచి మిగుల వేఁడినిమిం జూపఁగ జం
భారిసుతుఁ డతనిమీఁదను
బోరన నారాయణాస్త్రముఁ దొడుగుటయున్. 27

శా. చండాంశుగ్రహతాగకంబు లెడలెఁ జాతెఁ ఘనశ్రేణి ది
క్కుండాలంబులు మ్రొగ్గె భూతగణ మాక్రోశించె భీతిఁ

ద్రయీ, పాండిత్యం బుడిగెక్ విధాత తెమలెం బాఱెక్
సురౌఘంబు బ్రహ్మాండక్రోడకటాహ ముర్మిపడె మ్రోయం
జొచ్చె నంభోనిధుల్. 28

క. ఆసాయకంబు గని సం
త్రాసము నొందుచును బిఱుసు దక్కి దహనుఁ డ
వ్వాసవనందను పాలికి
భూసురుఁడై వచ్చి వినయమున నిట్లనియెన్. 29

మ. క్రతువుల్ నూఱును వేయిదానములు లక్షల్ తీర్థసంసేవనల్, వ్రతముల్ కోటులు నేయ నేమిటికి శ్రీవత్సాంకవక్షఃస్థలమా, పతిఁ గీర్తించినఁ జాలు నాతఁడు భవత్ప్రాణంబయై యుండఁగా, నితరవ్యాప్తిఁ బ్రయాస మొందఁ బనిలే దెబ్బంగి నూహించినన్. 30

తే. హరి విసర్జించి దేవతాంతరముఁ జేర
దుగ్ధపాథోనిధానంబు దొరఁగి మేఁకఁ
బిదుకఁ జూచుట యినరశ్మి పెంపు విడిచి
యవల ఖద్యోతదీప్తికి నాసపడుట. 31

క. కావున నవ్వనజాక్షుని
సేవింపుదు నీకు నిష్టసిద్ధిగ హాయమున్
గావించు నెంతపని యా
భూవరుఁ గొనివచ్చి నీకుఁ బొం దొనరింతున్. 32

చ. అనుచుఁ బ్రసన్నవాక్యముల నాతనినెంతయుఁ బ్రీతుఁజేసి కూ
డినతనపూర్వమైత్రిఁ బ్రకటించుచు రూపఱి కానరాకభం
డనమునఁ బడ్డసేన మగుడం బ్రదికించి హుతాశనుండు వే
చనె నపు డైంద్రజాలికునిచందముఁజూపి నృపాలుపాలికిన్.

నీలధ్వజునకు నగ్నిదేవుఁడల్లుఁడైనవిధము

క. నావుడు జనమేజయధర
ణీవరుఁ డిట్లనియె జైమినిం గనుఁగొని య
ప్పావకుఁడు నీలకేతున
కేవిధమున నల్లుఁ డయ్యె నెఱిఁగింపు మనన్. 34

క. నీలధ్వజునగ్రమహిషి
జ్వాల యనువధూటి గాంచె స్వాహాకన్యం
బ్రెలోక్యనుతవిశేషక
శాలలితసమస్తభాగ్యలక్షణధన్యన్. 35

వ. అంతం దజ్జనకుండు. 36

ఉ. ఆతరుణీమణిం బరిణయం బొనరింపఁ దలంచి విశ్వథా
త్రితలనాథసూనులఁ బరిస్ఫుటరూపకళావిలాసవి
ఖ్యాతుల వ్రాసి తెచ్చిన సమంచితచిత్రపటంబుఁ జూపి పు
త్రీతగ నిందు నొక్కని వరింపు మనన్ దరళాక్షి సిగ్గునన్.

క. మనుజులు గర్వాగ్రంధులు
పెనులోభులు మోహమతులు పేరొక్కన నాకున్
మన సొడఁబడ దర్థానిఁగా
ననిమిషులం దొకని వెదకు మనుటయు నతఁడున్. 38

క. మంచిపని వాసవుని ర
ప్పించెద వరియింపు మనిన బింబౌధర యొ
క్కించుక మదిలోన విచా
రించి పలికె దివిజపతి వరిష్ఠుం డైనన్. 39

క. కులగోత్రభేది జారుం
డలఘుతపోవిఘ్నకారి యదియునుగాక

జ్జలజాక్షునిఁ దమ్మునిఁగాఁ
దలఁచుకృతఘ్నుండు వానిఁ దడపకు మెపుడున్. 40

క. పావకుఁడు పూజ్యుఁ "డగ్నిము
ఖావై దేవా" యనుచు నిగమములు చాటుం
గావున సంతతమును మ
ద్భావము నిశ్చలత నతనిపైవర్తించున్. 41

తే. పతిపరోక్షుంబునందుఁ దద్భార్య తనళ
రీక మాహుతిగా విసర్జించె నేని
వారిపరితంబు లడఁచి కైవల్య మొసఁగు
వహ్నిఁ బోలంగ నొండుదైవంబు గలదె. 42

క. సురగరుడోరగవిద్యా
ధరముఖ్యులమీఁద మనసు దగులదు వైశ్వా
నరుఁడ వరుఁ డన్న విని య
త్తరుణీమణిఁ జూచి చెలులు దరహాసమునన్. 43

చ. ఉడుగక రాఁజుచుండఁ, మొగ మూరక నిప్పులు రాల్చు
నొక్కచో, మడుఁగఁడు తిండిపోతు పెనుమంటల ప్రోఁగవి
చారశీలుఁ డే, వడువునఁ జూచిన మలినవర్తనుఁ డౌటఁ
దలంప కెట్లుగాఁ, గడఁగితి మూఁడుఁగాళ్లముదుక వరి
యింప లతాంగి నావుడున్. 44

సీ. చెలులమాటలు చెవిఁ జేర్పక తండ్రిచే
ననుమతిఁ గొని తపోవనము దఱిసి
నియతయై విప్రసన్నిధి సమంత్రకముగా
నచట వైశ్వానరు నావహించి

ఘనసారకుంకుమాగరులవంగపటీర
శర్కరాఘృతపాయసమధుబిల్వ
తాంబూలపుండ్రేక్షుదండరంభాఫలా
ర్చనవిధానమునఁ బ్రసన్నుఁ జేయఁ
తే. బావకుఁడు మెచ్చి విప్రరూపమున నృపతి
పాలి కేతెంచి పూజలు వడసి తనకు
స్వాహా యనియెడుకన్య నుద్వాహమునకు
నిమ్ము నీ వన్న నమ్మేదినీశ్వరుండు. 45

చ. అనలునెకాని యొండొకని నాలలితాంగి వరింప దిత్తు నా
తనయలయందు నొక్కతె ముదంబునఁ జేకొను మన్న హా
వ్యవాహనుఁడను నేన యంచుఁ దనయాకృతిఁ జూపిన
నుబ్బి చిత్రభానునకు నృపాలుఁ డవ్వరతనూభవఁ బెండిలి
చేసె వేడుకనఁ. 46

క. జననాథ నాఁడు మొదలుగ
ననయముఁ బురరక్షణంబు నాహవజయముఁ
గొన నస్త్రమునై నృపతికి
ననలుం డిల్లటపుట్లుఁడై వర్తిల్లున్. 47

వ. ఇది జాతవేదసుండు భూతలాధీశునకు జామాత యైనవిధం
బట్లు చని వీతిహోత్రుండు ధాత్రీధవుం గాంచినం గనుం
గొని ప్రసంగంబు దిగిచి నీచేత జన్యంబున విమతసైన్యం
బశేషంబు నిరవశేషంబుగాభస్మంబు సేయంబడెనే యని
యడిగిన సస్మితుం డగుచు నతండు నారాయణపరాయణుం
డమ్మహాపూర్ణాహంబు దురవగాహంబు దాహంబు సేయ
నెట్లు వచ్చు నదియునుం గాక పూర్వంబున గీర్వాణవల్ల

భుని దోస్తంభ సంభావిత కఠోరదంభోళి విజృంభణంబు సం
స్తంభింపం జేసి ఖాండవం బఖండదర్పంబున నాకు నర్పించె
నీదృగ్విధోపక్రియానుబంధంబు భవత్సంబంధంబున విస్మృ
తం బయ్యె నిరర్థకవికోథంబు సమర్థింపక నీవు హాయంబు
రయంబునం గొనిపోయి యప్పార్థునిం గని కృతార్థుండవు
గ మ్మనిన నంగీకరించి రాజపుంగవుండు తనకులాంగనం
గసుంగొని. 48

క. పావకుఁడు హితవు చెప్పెం
గావున నీసవనఘోటకము నంపుద మ
ద్దేవేంద్రసుతునికడ కన
నావనజదళాయతాక్షి యధిపునితోడన్. 49

ఉ. పట్టినకార్య మీశ్వరుఁడు పట్టి పెనంగినఁ జేర నీక చే
పట్టుట రాజధర్మ మని పల్కెడునీతిఁ దొఱంగి కీర్తికిం
బట్టగుసాహసంబు నిజబాహుబలంబును వీటిఁబుచ్చి యీ
పట్టినవాహమున్ దిరుగఁ బంపిన నవ్వలె తోడిభూపతుల్. 50

క. ధర యెల్ల నేలు గెలిచిన
సుర రాజ్యం బేలుఁ దెగిన శూరున కెపుడున్
దుర మొనరించుట మంచిది
పరులకుఁ బ్రియ మాచరించి బ్రదుకుటకంకెన్. 51

క. అనిన విని వాని మదిఁ దోఁ
పఁ నిరంకుశవిజయ భేరిభాంకృతు లెసఁగన్
మొన లేర్పరించి తోడనె
జననాథుఁడు గదలె సమరసంరంభమునన్. 52

నీలధ్వజార్జునులద్వంద్వయుద్ధము

మ. ఇరువాఁగుం దలపడ్డ నాసమయమం దింద్రాదు లగ్గింప భీ
కర మయ్యెన్ సమరంబు పార్థుఁ డపు డడల్కన్ శింజినీ రా
వని,ష్షురగాండీవధనుర్లతావలయనిష్ఠ్యూతాస్త్రజాలంబు దు
ర్ధరలీలందొరఁగించినన్ సమసెఁ దత్సైన్యంబు శూన్యంబుగన్.

చ. తనయులు నిష్టబాంధవులుఁ దమ్ములు నన్నలుఁ గాలు గాలు
నం,చెనఁచుక పడ్డ నవ్విభుఁడు బీకము డింపక పోరిపోరి య
ర్జునునిశితాస్త్రజాలముల స్రుక్కఁగ సూతుఁడు రాజుమేనఁ
గ్రమ్మిన పెనుమూర్ఛఁ జూచి తఱిమెన్ వడితోడ రథంబు
పీటికిన్. 54

ఉ. అంతట భానుమంతుఁ డపరాబ్ధికి నొయ్యన జాఱె దిక్కులన్
సంతమసంబు మాఱె జలజంబులు డయ్యఁగఁ బాఱె జక్కవ
ల్వంతలఁ దాఱెఁ గైవదళంబుల నొక్కులు దీఱె రోహిణీ
కాంతునిరాకఁ జూచి కుతుకంబునఁ గేరెఁ జకోరదంపతుల్. 55

క. అప్పుడు గదిరినమూర్ఛం
దెప్పిఱి యవ్వసుమతీపతి హితజనములన్
రప్పించి దైన్య మొందిన
యొప్పమిఁ బరికించి నిజతలోదరి కనియెన్. 56

క. కలనన్ మనవా రెల్లను
బొలిసిరి నీదున్నయమునఁ బోయినయవి పె
ద్దలె నాకును 'స్త్రీబుద్ధిః
ప్రళయాంతక' యనెడిపలు కబద్ధం బగునే. 57

చ. అని తలకొన్న నెవ్వగయు నాగ్రహమున్ దమకంబు నాత్మ
లోఁ, బెనఁగొనఁ దద్ధ్వాటిఁ బుట భేదనమున్ వెడలంగఁ

ద్రోచి య,జ్ఞపతి హేమరత్న హయసామజముఖ్యము లైనకానుకల్, గొని చనుదెంచి యన్నరునకున్ సవనాశ్వ ము నిచ్చి మ్రొక్కినన్. 58

ఉ. ప్రేమఁ గవుంగిలించుకొని పెక్కువిధంబుల నాదరించి సు త్రామతనూభవుండు నియతం బొకయేఁడు దురంగరక్షగా నామనుజేంద్రునిన్ బయనమై చనుదెమ్మనునంత దక్షిణా శామఖవీథిఁ నేఁగె మఖసైంధవ ముద్భటవేగసంపదన్. 59

చ. మగఁడు పరాభవింప నట మానిని భూరివిషాదవేదనన్ బొగులుచుఁ గాశికాపురికిఁ బోయి సమున్నతబాహువైభ వుం,డగుతదధీశు నుల్లుకుని నాత్తసహోదరుఁ గాంచి యెంత యున్,దగిలిన వంత నాతనిపదంబులపైఁబడియేడ్చి నేడ్చినన్.

క. అతఁడు సహోదరిఁ గరుణా
యతమతి నూరార్చి యొంటి నరుదెంచుట య
ద్భుత మీచందంబునకున్
గత మెయ్యది యనుచుఁ దెలియఁగా నడుగుటయున్. 61

క. సవనాశ్వముఁ బట్టుట మొద
లవనీవతి తన్ను వెడల నడుచుట తుదగా
వివరించి చెప్పె నంతయుఁ
గువలయదళనేత్ర పూసగ్రుచ్చినభంగిన్. 62

వ. చెప్పి మఱియునుం దద్విరోధంబు నిర్ణిరోధంబు సేయం దలంచి యిట్లనియె. 63

చ. పఱచి దవాగ్నిఁ బడ్డశలభంబులకైవడిఁ బార్థుఁ దాఁకి రూ పఱి సుతులున్ సహోదరులు నాలమునం దెగటాఱఁ జూచి

నీ,మఱఁది భయంబునఁ గలఁగి మార్తువకుఁ శరణంబు
చొచ్చె నే,తెఱఁగున నైన నా నేగులు తీర్పఁగ నెవ్వరు నీవు
దక్కఁగన్. 64

క. ఈయాపదలకు మూలం
బాయింద్రతనూజుఁ డతని నాహవభూమిం
జేయారఁ జంపి నామదిఁ
బాయనివగ పార్పు మన నృపాలుఁ డబలతోన్. 65

చ. విను మిఁక నేఁటి యేఁటను వీతిబడిఁ జనుదెంచు నర్జునుం
డని నెవిరించి పట్టెద మఖాశ్వముఁ దోడనె లంకె పెట్టెదఁ
మనమున నూఱడిల్లు మన మానిని వాఁడు హయంబు పోవు
త్రోవనె చనుఁగాక యీకడకు వచ్చుట యెట్లనినఁ
లక్కాంగితోన్. 66

క. రా కతఁడు గడచి పోయిన
నేకార్యముఁ దప్పిపోవ దింతటిలోనఁ
శోకింపవల దవశ్యము
నీకొఱఁ తంతయును దీర్తు నింకొకవేళన్. 67

క. నావుడు మొట్టినజగడం
బీవేళనె తీర్ప వేని యేండ్లం బూండ్లన్
నీ వేమి తీర్చె దనుటయు
నావెలఁదుకఁ జూచి పలికె నాగ్రహ మెసఁగన్. 68

క. అతిమించి చొచ్చిని ల్లటు
చెతిచితి వికఁ బుట్టినిల్లు చెఱిచెద ననియే
పఱతెంచితి రెండిండ్లకుఁ
జెఱిపనచేట వయి తేమి చేసెడి దనుచున్. 69

క. విడనాడఁ జూచి మును పిడు
గడిచినతనిఁ గొఱవిఁ జూఁడిన ట్లగుటయు న
క్కడ నుండ కేఁగె మదిలో
మిడుకుచు భాగీరథీసమీపంబునకున్. 70

అర్జునుని గంగ శపించుట

తే. ఇంతి యటఁ జని వేరొండ యెక్కి దరికిఁ
జనఁగఁ దనవామచరణ మజ్జలము సోఁక
నంటితి నమశ్శివాయ పాపాత్ముఁడాలి
నంచు నాదీపవతిని దూషించుటయును. 71

క. అచ్చోటితీర్థవాసులు
వచ్చి తగునె నీకుఁ బుణ్యవాహిని నిటు వా
క్రుచ్చితి వని వడి నందఱు
గ్రచ్చగదలినట్లు గువ్వకరిగొని తిట్టన్. 72

సీ. అద్దివ్యతటిని ప్రత్యక్షమై ముందఱ
నిలిచి యి ట్లనియె నోనిర్మలాంగి
నాయందు నెట్టియన్యాయంబు పొడగంటి
వెఱఁగింపు మనిన నత్తెఱువ నీవు
సుతుల నేడ్వురను మ్రింగితివి తోడ్తో నిల్చెఁ
గడపట నొకఁ డుప్పొఁగల్లువోలె
నట్టిసత్యవ్రతు నర్జునుండు వధించె
ననిలోఁ శిఖండిప్రాపునఁ గడంగి

తే. యతనికొలయును నెడపలే వైతి గానఁ
బుత్రహీనవు ని న్నంటఁ బోల దనిన

నలిగి పార్థునిశర మాఱునెలల కుర్వీఁ
ద్రెళ్ళఁ బడియించి దేవి యదృశ్య యయ్యె. 73

క. జ్వాలయు నాదివిజనదీ
కూలంబునఁ జితి యమర్పుకొని చిత్రముగాఁ
గాలి ధనంజయుఁ జంపఁగ
నాలో మృత్యుస్వరూప మగుశర మయ్యెన్. 74

చ. అట మఖసైంధవంబును జవాతిశయంబున వింధ్యభూమిభృ
త్కటకసమీపనీపతిలకక్రముకార్జునదాడిమీశమీ
కుటజకుసుంటకామలకగుగ్గులుసాలరసాలపాటలీ
వటలవలీలవంగవనవాటిక లుద్ధతిఁ జొచ్చి పోవుచున్. 75

తే. ఎదుర ఘన మైనయొకశిలఁ గదియఁ బోయి
బరులకండూతివాయ బిట్టొరసికొనఁగ
నంటుకొనె నధ్వరాశ్వ మగ్గంటితోడ
జిగురుగడ దాఁకి విహగంబు దగిలినట్లు. 76

చ. అది గని సైనికుల్ గడుభయంబునఁ జేర్చి మహోపలంబు
తో, నదికినరీతి నున్నసవనాశ్వము ధేయని కక్కసంబులఁ
సదసదగాఁగ వ్రేసియును జాటులఁ బెట్టియు నేమి చేసియుఁ
గదలుప లేక యవ్విధము కవ్వడి కేర్పడ విన్నవించినన్. 77

అర్జునుండు సౌభరియాశ్రమంబునకుం బోవుట

క. అరుదంది హాయము పడియెడు
దురవస్థకు నేమివెరవు దోఁప కచటిసౌ
భరి యనుమునివరుఁ జేరఁగ
నరుదేరఁ దదాశ్రమాంతికారామమునన్. 78

సీ. భేరుండములు ప్రక్కఁబెట్టి చన్నులపూరి
పాటించి శరభడింభముల కిచ్చు
శరభముల్ శయనించి హరికిశోరములను
బొదుఁగులపా లిచ్చి నిదుర పుచ్చు
నీనినసింగంబు లేనిక లేఁజూళ్లు
గుడువ మై నాకుచుఁ గుస్తరించు
లేడిపిల్లలకు బా లెంతచివ్వంగులు
పంకంబు లిచ్చుచుఁ బంచితిల్లుఁ
తే. బక్షములు గప్పి పసిపాపపాములకును
మేపు లొసఁగి రక్షించు నెమిళ్లు పిల్లు
లెలుకబోదలఁ బ్రోలుఁ జన్నిచ్చి యచటి
జంతునివహంబు జాతివైషమ్య ముడిగి. 79

వ. అవ్వనంబున కనతిదూరంబున సర్వసైన్యంబుల నిలువ నియ
మించి ప్రద్యుమ్నవృషకేతనానుసాల్వయూపనాశ్వనీలధ్వజ
సమేతంబుగాఁ జని చని ముందట. 80

ఉ. అక్షయపుణ్యశీలు నిగమార్థరహస్యకథాప్రవీణు రు
ద్రాక్షవిభూతివల్కలమృగాజినశోభితగాత్రు శ్రీమద
ష్టాక్షరమంత్రలబ్ధమహిమాధికు సౌబరిఁ గాంచి యాసహా
స్రాక్షతనూభవుండువినయంబునఁ జాఁగిలిమ్రొక్కి యిట్లనున్.

చ. శమనతనూభవుండు మునిసత్తమ గోత్రవధం బొనర్చి చి
త్తమున నపారమైన పరితాపమునొందఁ బరాశరాత్మజుం,డు
మనుజనాథుఖేదముఁ గనుంగొనియూఱడఁబల్కి యశ్వమే
ధమున కుపక్రమింపు మనఁ దద్దురితాతిశయోపశాంతికిన్. 82

సీ. మునిసార్వభౌముపంపున ధర్మతనయుండు
భక్తిఁ జైత్రవిశుద్ధపౌర్ణమాసి
దీక్ష గైకొని ధరిత్రీదేవతలకును
క్తప్రకారంబున దాన మొసఁగి
వీతి నర్చన చేసి విడుచుచో నేనును
బయనమై హరికి భూపతికి మ్రొక్కి
చన యాావనాశ్వానుసాల్వనీలధ్వజ
ప్రద్యుమ్నకర్ణసంభవులతోడఁ

తే. గదలి దేశంబు లన్నియుఁ గడచి వచ్చి
వచ్చి యావింధ్యవనవాటిఁ జొచ్చియోజ
నాయతం బగుశిలతోడ నంటుకొనియె
స్తుతఁతుతురంగ మోసంయమీంద్ర. 83

క. కావున నీమహనీయ
గ్రావంబున నంటువడ్డ క్రతుసైంధవ మిం
కేవిధమున విడువడి చను
నావిధ మెఱిఁగింపవే దయానిధి యనినన్. 84

సౌబరిమహాముని యర్జునున కుద్దాలకమునిచరిత్రంబు చెప్పుట

క. విను ముద్దాలకుఁ డనియెడు
మునివర్యుఁడు బ్రహ్మచర్యమును జరిపి వరిం
చెను జండిక యనుపేరఁ
జనుకన్నియ నతిపరుషవచన దుశ్శీలన్. 85

తే. బాల్యముననుండి యాావనప్రాయ మైన
యపుడుఁ దనభార్యయందు నయం బొకింత

గానఁ డయ్యెను వేము వెగ్గలము పెరుఁగ
గలదె మాధుర్యగుణము తిక్తంబ కాక. 86

సీ. సంధ్య వార్వఁగ నిమ్ము జలపాత్ర మనఁ బోవఁ
గొట్టిన నతికించుకొనఁగ వలసెఁ
దడిదోవ తిమ్మన్న నడిమికి వడిఁ జింపఁ
గట్టుకోఁబడె బ్రహ్మకమ్మి వైచి
యక్షమాలికఁ జూపు మనఁ ద్రెంచి వైచినఁ
బనిచెడి మఱి గ్రుచ్చికొనఁగవలసె
సమిధ లిమ్మన్న వ్రేలిమిగుండ మార్చిన
నూఁదుకోబడె మండ నొకవిధమున

తే. ననుదినము నిట్లు ప్రాతికూల్యము భజింపఁ
జండికతమున ముని బ్రహ్మచర్యనియమ
మునకు గృహమేధివ్రతనమునకుఁ దొలఁగి
రెంటికిని జెడ్డ రేవని రీతి యయ్యె. 87

క. అంతట ముని కౌండిన్యం
డంతేవాసులు భజింప నరుదెంచె మదిన్
జింతిలునుద్దాలకుని ని
శ్చింతమునకుఁ దీర్థయాత్ర చనియెడుత్రోవన్. 88

క. చనుదెంచి యర్ఘ్యపాద్యము
లొనరించి నమస్కరించు నుద్దాలకునిం
గని నేమ మడుగ నెగులున
దనసతిగతిఁ జెప్ప విని యతని కిట్లనియెన్. 89

తే. అయినపని కింక నేమి సేయంగ వచ్చు
నగ్ని సాక్షిగ నుద్వాహ మైనవెనుక

విడువవచ్చునె సతు లెంత వెట్టు లైన
దీని కొకయు క్తిఁ జెప్పెదఁ దెలియ వినుము. 90

క. చేయఁగవలసినకార్యము
చేయకు మను మదియుఁ గడఁగి చేయు నిజముగాఁ
జేయనికార్య మవశ్యము
చేయు మనుము చాలు నదియుఁ జేయక మానున్. 91

ఉ. కాన మదీయవాక్యములు గైకొని నెమ్మది నూఱడిల్లు మం
చానతి యిచ్చి యమ్మునిగృహంబున మజ్జనభోజనాదులం
దా నతితృప్తిఁ బొంది మఱునాఁ డిదె వచ్చెద నెల్లి గొత
మీ, స్నానము చేసి యంచు మునినాథుఁడు శిష్యులుఁ దాను
నేఁగినన్. 92

తే. చండి వినుచుండ నుద్దాలకుండు వలికె
నహహా నాయింటఁ బైత్యకంబనుచుఁ గాదె
యెల్లి వచ్చెద నని పోయె నీతపస్వి
పైత్యకం బేల తన్నుఁ జెప్పంగ నేల. 93

క. తిథి యని చేసిన నథవా
విధవానందనుల ఖలుల వృషలీపతుల
బధిరుల నవైష్ణవుల న
న్నధనాపహారులనుఁ గాని యర్హులఁ జెప్పన్. 94

క. ఉలవలు చామలు కోద్రవ
ములు కందులు రాజమాషములు నిష్పావం
బులు చణకంబులు దవ్విం
దలు జొన్నలుఁ గాని గూర్పఁ దగుధాన్యంబుల్. 95

ఆ. ఉల్లి పుచ్చకాయ ముల్లంగి సొరకాయ
పిండికూర నేతిబీరకాయ
చిట్టిమేడికాయ చెంచలి వంకాయ
గాని మంచికూరగాయఁ దేను. 96

వ. మఱియు నొక్కటి విను మెల్లి తెల్లవాఱినంగాని ధాత్రీ సుపర్వాల నీరాత్రి నియమింప నియమించిన నపరాహ్ణంబునం గాని కుతపకాలంబునం బెట్ట నట్టింట దట్టంబుగాఁ జిట్టుము కయు గోవ్వడంపుబట్టలు నెఱపుదుంగాని గృహం బలంక రింప బ్రాహ్మణులకు వస్త్రదక్షిణ లొసంగ శ్రాద్ధం బశ్రాద్ధంబు గావింతు ననిన మండిపడి చండి సకల విద్యావిచక్షణు లైన భూసురాధ్యక్షుల నిశాసమయంబునంద క్షణియించి రంగ వల్లికాదులచేత నిలుముంగిలి శృంగారించి తానునుం గత స్నానయై మాషముద్గయవశాలి గోధూమాదిమనోహర ధాన్యంబులు యోగ్యంబు లైన శాకంబులు పాకంబు లేర్పడంజేసి ప్రేక్ష్యంబు లైనభక్ష్యంబులు ప్రాజ్యంబు లైన భోజ్యంబులు సహ్యంబు లైనలేహ్యంబులు సంస్తవనీయంబు లైనపానీయంబులు నూతనభాండంబులు నిండ నలంకరించి దక్షిణావస్త్రయుక్తంబుగా శ్రాద్ధంబు యుక్తకాలంబునంద నిర్వర్తించినం గని యుద్ధాలకుండు పెద్దయుం బ్రొద్దు సంతోషించి యిష్టులుం దానునుం దుష్టిగా భుజియించు సమయంబున. 97

క. కమలవనీబాంధవబిం
బము బింబఫలాశపాలిపాటలరుచిఁ బ

శ్చిమధరణీధరసౌధా
గ్రముపైఁ గనుపట్టుఁ గనకకలశేముభంగిన్. 93

క. ఆలోనఁ జండితోఁ నను
ద్దాలకుఁ డిట్లనియె సమ్మదంబున విపరీ
తాలాపసరణి మనమున
శీలింపక తుష్టిగా భుజించినకతనన్. 99

క. ఈపార్వణంబు గొని గం
గాపావనజలములోనఁ గలుపు మటన్నన్
గోపించి చండి యింటిస
మీపంబున నున్న పెంటమీఁదఁ నైవ్వచెన్. 100

మ. అపుడుద్దాలకుఁ డాగ్రహించి నిజభార్యం జూచి నిర్భగ్యే
రా,ల పవిత్రం బగుపార్వణంబు నవలీలం బొటపైవైచి కుం
టుపడఁ జేసితి శ్రాద్ధకర్మ మని కన్గోనల్ చిగుర్పంగ వే,శపి
యించెఁ ఘనవింధ్యశైలవనిఁ బాషాణత్వముఁ బొందఁగన్.

చ. అని శపియించినం గడుభయంబునఁ గంపమునొందుచుండిఁ గ
న్గొని మని శాంతచిత్తుఁ డయికొన్నిదినంబుల కిందు ధర్మనం
దనుమఖవాజి నిన్నొరసి తారొఁకినఁ విడిపించ వచ్చు న
ర్జునుకరపంకజోదరము సోఁకి కృతార్థవు గమ్ము పొ మ్మనెన్.

సీ. ఇది శిలావృత్తాంత మింద్రనందన నీవు
తటుకునఁ జని కరతలమునందు
నంటుము విడువడు నశ్వమేధహయంబు
సతియును శాపమోక్షంబు గాంచు
ననిన నమ్మునికి సాష్టాంగంబుగా మ్రొక్కి
యమరేంద్రనందనుఁ డట్లు చేయ

శిలతోడ నంటు వాసె హయంబు రఘురాము
నంఘ్రిరేణువున నహల్య వోలెఁ
తే. జండియును వేగ శాపమోక్షంబు గాంచె
నంత నుద్ధాలకుండు సన్న్యాసియయ్యెఁ
గాని గార్హస్థ్యధర్మంబుఁ బూనఁ డయ్యెఁ
దరుణి చేసినవెనుకరోఁతల దలంచి. 103

ము. హయరత్నంబును వింధ్యశైలవనకథ్యాసీమముల్ దాఁటి దు
ర్జయసైన్యంబు లశేషశేషభుజగేంద్ర స్ఫారభోగావలీ, భయ
దాహంకృతిఁ జూపుచుఁ గదల శుంభల్లీల హంసధ్వజా,హ్వా
యభూపాలకుచంపకాపురము డాయం బోయె వేగంబునన్.

క. ఆహయము వెంటఁ గూడి ము
హోహవసన్నాహవిక్రమాటోపకళా
సాహసిక యోధవీరుల
తో హరిహయసుతుఁడు వచ్చె దోర్గర్వమునన్. 105

క. అధ్వరఘోటకమును నా
నాధ్వజినీయుక్తుఁ డగుధనంజయుఁ గని దూ
తాధ్వగులు చెప్ప విని హం
సధ్వజుఁ డిట్లనియె వృద్ధసచివులతోడన్. 106

హంసధ్వజమహారాజు యుద్ధము

చ. ఇట మఖవాజివెంట నమరేంద్రతనూజుఁడు వచ్చుచున్న వాఁ
డఁట చతురంగసైన్యయుతుఁడై చని యేనును నత్తురంగముఁ
దటుకునఁ బట్టెదఁ ఘనరణం బొనరించెద నంతభక్తసం,కట
మెడలింప వచ్చుహరిఁ గాంచి కృతార్థుఁడనై సుఖించెదన్.

క. అని సంగరసన్నాహం
బున ధర్మని విజయపటహమును వ్రేయింపన్
విని నిల్వక వెల్వడిఁ గ
క్కున సైన్యము లెల్లఁ గోలఁ గొట్టినభంగిన్. 108

సీ. జననాథ హంసధ్వజునకు సప్తతిసంఖ్య
సైనికు లత్యంతశౌర్యనిధులు
ప్రతిసైనికునకు డెబ్బదియొక్కవేయిగ
జ బు లన్నియు మణిస్యందనములు
జవసత్త్వములఁ గల్గుసైంధవంబులు లక్ష
వివరింప నందఱు వీరభటులు
ధన బల సురథ సుధన్వ సుబల ధర్మ
బాహు లవ్వసుమతీపాలసుతులు

తే. వీరు వా రన కందఱు విష్ణుభక్త
నిరతు లందఱు నేకపత్నీవ్రతస్థు
లందఱును సత్యభాషణు లందఱును వ
దాన్యు లందఱు నాహవోత్సాహరతులు. 109

తే. ఇట్టిసేనలతో నమ్మహీశ్వరుండు
వెడలుచును శంఖలిఖితు లనెడు పురోహి
తుల నియోగించి రానివారలను వైవుఁ
డరసి కాఁగినచమురుఁ గొప్పెరలలోన! 110

ఉ. అంచు రథంబు నెక్కి వసుధాధిపుఁ డేగఁ బురీవిలాసిను
ల్లాంచనసౌధజాలకములఁ గుతుకంబునఁ జూడఁ దత్కటా
క్షించలరోచు లత్తనువు నంటిన నొప్పెఁ గిరీటిఁదాఁక నూ
హించినమాత్ర నెట్లు దివిజేశ్వరుఁ డయ్యె నరేశ్వరుం డనన్.

చ. అనికి సుధన్వుఁడేగ నపు డాయితమైజనయిత్రిఁ గాంచి వం
దన మొనరించినఁ గుతునిఁ దల్లియుఁ గౌఁగిటఁజేర్చికీర్తిఁగై
కొనుమనిపంచినఁ గువలఁ గూరిమిసోదరిఁ దల్లి యట్లు వీ,డ్కో
ని వెస నాత్మగేహమునకుఁ జనుదెంచి ముదంబుతోడుతన్.

అ సుధన్వుండు యుద్ధంబునకు రాక తడయుట

క. తనదేవి యగుప్రభావతిఁ
గనుఁగొని గమనగతిఁ జెప్పఁగాఁ దొయ్యలి నా
థునకు ఘనసారనీరా
జన మర్పణచేసి కేలిసౌధము పొంతన్. 113

క. తనకోర్కి విన్నవించిన
విను మిప్పుడు వేళ గాదు విజయుని శాలం
బున గెలిచి వేగ వచ్చెద
ననుపుము నీ వన్న మఱియు నధిపునితోడన్. 114

చ. తలఁపఁగ నేఁటిదాఁక ఋతుధర్మము దాఁటవు గాన నీకునేఁ
దెలియఁగ విన్నవించితి మదీయమనోరథకల్పవల్లిక, స్ఖలిత
ముచేసి పొమ్ము కదనంబున కన్న దివాప్రసంగముల్, గలవె
మహోగ్రశాసనుఁడు గాఁడె నృపాలకుఁ డాగ్రహించినన్.

చ. నియమితదుందుభిధ్వని వినీవినమిం బురిలోనిసైనికుల్
హయరథవారణేంద్రసుభటావలితోడఁ గిరీటిదాఁక ని
ర్భయగతి నేఁగి రింకఁ బివపం జన నే మను భూవిభుండు ని
ర్దయమతు లెన్న శంఖలిఖితప్రవరుల్ దెలియంగఁ జెప్పితిన్.

తే. రమణి తావకఋతువాసరములు పెక్కు
గలవుగాని విరోధి నెక్కటి జయించి

నిలువ మఱిలేదు దివసంబు నేఁడు దక్క
సమర మొనరించి వచ్చి నీచనవుఁ దీర్తు. 117

చ. అనవుడు నేఁటితోడఁ బదియాఱుదినంబులు నిండె ముంద
టఁ, దినములు లేవు పైతృకతిథిఁ బ్రతుదానము నేయఁ
జెల్లు యూ,మినికడజాముననఁ విను సమీకము చేసెద నంచు
నిట్లు పో,వ నుచిత మౌనె నీ వెఱుఁగవా నిగమాగ్రరహస్య
థర్మముల్. 118

చ. కలనికిరాక తక్కినని కాఁగిననూనియతోఁట్టిలోపలఁ, దొలఁ
గక పట్టి శంఖలిఖితుల్ పడఁద్రోయుదు రంచు నాత్మలో, నలి
కెదు భ్రూణహత్యకుఁ గృతాంతునిదూతలు చేయుబాధ లీ
కొలఁదులె మీఁద నంచు గిటికొన్న మనోజవికారవేదనన్.

ఉ. ఇందునిభాస్య నాథుఁ జన నీయక మంగళభూషణద్యుతుల్
గ్రందుకొనంగ డగ్గటి యురంబున బింకపుగుబ్బచన్ను లం
టం దమకంబుఁ గాఁకయు ఘనంబుగ మక్కువఁ జేర్చెఁ
గౌఁగిటఁ, గందపుమ్రోఁకుతావి గొనఁగా బెనఁగొన్న భుజంగి
కైవడిన్. 120

క. జననాథసుతుఁడు కామిని
చనవులు చెల్లించి కాని చనరా దనుచుఁ
దనిపె రతికేళి నపు డ
త్యనురాగముతోడ!నంత హంసధ్వజుఁడున్. 121

వ. భండనంబునకు సుధన్వుండు రాకుండు టెఱిఁగి మండిపడి
మహీవిభుండు దండధర కింకర భయంకర విశేంకట పటుభుజా
హంకారు లైనలెంకనాయంకులవంకం గనుంగొని మీర
లాజ్ఞాభంగంబు గావించు నక్కించు నొక్కించు కంతయు

విచారించక పట్టుకొనిపోయి మత్పురోహితుల ముందఱం బెట్టి నండు పొం డనిన మహాప్రసాదం బని పంపువడి చంపకాపురంబున కరుదెంచువారు ముందట సఫలితసతీ మనోరథుండును నారూఢమణిరథుండును నాహవోత్సాహ సంపాదకవచుండును నాబద్ధగోధాంగుళీత్రాణతూణీరకవ చుండును నధిజ్యధన్వుండును నై వచ్చు సుధన్వుం గాంచి కోపించి. 122

చ. తగునె సుధన్వ నీకు వసుధాతలనాథునియాజ్ఞ మీఱి యి
ప్పగిది రయంబు దక్కి పిదపఁ జనుదేర విభుండు నీపయిఁ
మిగులఁగ నాగ్రహించి బలిమి న్నినుఁ బట్టుకపోయి ధర్మ్మా
స్త్రగురువు లైనశంఖలిఖితద్విజవర్య్యులచేతి కిమ్మనెన్. 123

చ. అనవుడుఁ దండ్రియందుఁ బతియందు సుతుండును బంటు
నర్థవం,చనమును బ్రాణివంచనము సంగతి గా దొనరింప
నక్కఁ,తై,నను నెలవైనఁ దండ్రియును నాథుఁడుఁ దా నటు
గాన నాకు న,జ్జనకునియాజ్ఞ సేయుటయె జన్మఫలం బని
తేరు డిగ్గినన్. 124

క. పట్టి మరాళధ్వజస
మ్రాట్టుపరిజనములు రాకుమారుని నంటం
గట్టుకొని శంఖలిఖితుల
కట్టెదుటం దెచ్చి రాజ్ఞఁ గడవఁగ రామిన్. 125

సీ. తెచ్చి యీతఁడు ధరిత్రీనాయకుఁడు సవ్య
సాచిపై దండెత్తి చనెడుచోట
రాజువెంటనె కొల్చి రాక కృష్ణునిపాద
కమలంబులను భక్తిఁ గాన లేక

యంగన బుతుదాన మడుగ నింటనె నిల్చి
కామాంధుఁడై యాజ్ఞ గడచెఁ గాన
నృపసూనుఁ డని చూడ కపుడు మీమముందటఁ
జేసినశపథంబు చిత్తగించి
తే. యీకుమారు సుధన్వుఁ బోనీక బలిమిఁ
దప్తతైలకటాహమధ్యంబునందుఁ
గట్టి వేయింపుఁ డనినఁ గింకరులతోడ
లిఖితుఁ డిట్లనుశంఖుఁ డాలించి వినఁగ. 126

క. తనపలుకు సత్యముగ నే
మనుజుఁడు భూమండలిఁ సమర్థింపఁడు ప
ర్వినభయలోభంబున 'న
జ్జనపతి పడు రౌరవముల శతవత్సరముల్. 127

మ. తనరాజ్యంబును విశ్వధాత్రియును తాత్పర్యంబునంగాధిపు
త్రున కర్పించి కళత్రముఁ వరకుమారుఁ గాశిలో విక్రయిం
చి నిరూఢం బగుసత్య ముర్వరఁ బ్రతిష్ఠించెఁ సురల్ మెచ్చుఁ
గా, జననాథాగ్రణి సార్వభౌముఁడు హరిశ్చంద్రుండు వి
ఖ్యాతిగన్. 128

సుధన్వుఁడు తప్తతైలకటాహమునఁ బడి బ్రదుకుట

క. వనమునకు రామచంద్రుని
ననిచి దశరథక్షితీశుఁ డఖిలము నెఱుఁగఁ
మును కైకతోడ నాఁడిన
తనసత్యము నిలిపికాదె తనువుఁ దొఱఁగెన్. 129

ఉ. సత్యవిహీనుఁ డై చను రసాతలనాథునితోడఁ జేయుసాం
గత్యము కోటి వచ్చినను గాదు సుధీజనకోటి కాశ్రయం

వ్యత్యయభూతి నెవ్వఁ డభివాంఛితుఁడౌ భువి నట్టిసత్య రా
హిత్యుఁ డొనర్చుదుష్కృతుల కెల్లఁ బురోహితుఁ డెల్ల
యఁడు దుదిన్. 130

క. ఇతఁ డొకఁ డననేల మహీ
పతియాజ్ఞ యలంఘనీయపథ మగుట సుహృ
త్పితృభూతృబాంధవానుజ
తతి మొదలుగ వధ్యు లన నతం డెల నగుచున్. 131

చ. అలఘు భయంకరాహవముఖార్జితరత్న విభూషణావళుల్
చెలఁగుచు నూడ్చిమాల్యతులసీప్రసవాంబుజబీజమాలికా
కలితవిశాలవక్షుఁ డయి కంజదళాక్షునిఁ బీతవాసు హృ
ద్జలజనివాసుఁగా నుపనిషద్వచనంబులఁ బ్రస్తుతించుచున్. 132

చ. తడయక మండుతైలపరితప్తకటాహము కేలుదామరం, దొడి
కిలిపట్టి రాహువు విధుం గబళించినరీతిఁ జూపఁ గ్రొమ్మడుఁ
గున కేగుభద్రకరిమాడ్కి సుధస్వాఁడు చొచ్చె బిట్టుగా
నుడికెడినూనెతొట్టి బలియుర్ హరిదాసులు సత్యసంపదన్.

క. కీలిశిఖాముఖదారుణ
తైలకటాహంబు కంఠదఘ్న మయిన భూ
పాలసుతువదన మొప్పెఁ
గాళిందీనదములోనికమలముభంగిన్. 134

క. ఆహేమకృతకటాహ
స్నేహము దనుజారిదాసునికిఁ జారుశర
స్నేహరకిరణచంద్రిక
యై హర్ష మొనర్చుండె నాసమయమునన్. 135

తే. శంఖలిఖితద్విజన్మ లాశ్చర్య మంది
యిక్కుమారకుఁ డిట్లుండు నెల్లనింద్ర
జాలవిద్యావిధంబు గాఁబోలుఁ దైల
మరసి పరిశోధనము చేయ నన్నా మనుచు. 136

సీ. రయమున నారికేళఫల మొక్కటి వేయఁ
బెటిలి పెంచికలు నొప్పించెఁ బ్రజల
వీక్షించి యప్పు డాద్విజులు తప్ప దితండు
హరిభక్తిరతుఁడు ప్రహ్లాదునట్లు
విష్ణుభక్తుఁ బరాభవించినదురితోప
శాంతికిఁ దప్తకాంచనకటాహ
గర్జితస్నేహవగాహంబు ముఖ్య మీ
దేహంబులకును సందేహ మేల

తే. యని ప్రవేశంబు చేసి రుద్యత్కఠోర
దహనకీలాకలాపనృత్యత్కరాళ
తైలదారుణపాత్ర మత్తగవు చూచి
దేవతలు మెచ్చి రమ్మహీదేవతలను. 137

క. మువ్వార మీఁద మరందపు:
దువ్వారఁ జల్లుచుఁ బరాగతోయధరంబుల్
నువ్వారఁగఁ జొచ్చెఁ దనుచుఁగఁ
బువ్వులజడివాన వేలుపులు గురియింపన్. 138

సి. చాలు సుధన్వా నీసత్యవ్రతము చూచి
పరిణమించిరి హరిశ్చాలవరులు
హరిభక్తిరతుఁడ వౌటరయక నిన్ను న
ప్పగిది నొప్పించినపాపకర్మ

లకుఁ బ్రాచితంబు గల్గఁగనేర దదియు నీ
దేహసంసర్గంబు తీఱఁ జేసె
ననుచుఁ జైలకటాహ మవగాహనము చేసి
వెడలుచందమున వెల్వడిన ముగురు

తే. సముచితస్నానకృతపరిష్కారు లగుచు
హంసకేతనుపాలికి నరుగుదేర
శంఖలిఖితద్విజులు సత్యసంధుఁ డైన
తనయుకథఁ జెప్పఁ దండ్రిమోదమునఁ బొంది. 139

ఉ. ధూపితతైలపాత్రమునఁ ద్రోయఁగఁ బంచిన నిన్ను నార్తర
క్షోపరుఁ డైనశౌరి దయఁ గాచె ధరిత్రి మదీయశాసనం
బేపున నిర్వహించితి వహింపుము వేడుకతోడ నింక నే
నాపతిపట్ట మంచు నరనాథుఁడు నంచనుఁ గౌఁగిలించినన్. 140

చ. తగిలినభక్తిఁ దండ్రికి ముదంబునఁ జాఁగిలిమ్రొక్కి హస్తముల్
మొగిచి నిజాంగభూషణ ముజ్జ్వలరత్నమరీచిమాలికా
ద్విగుణితరోచులం దనరుతేరు ముదంబున నెక్కెఁ దత్త్వబో
ధగురువు లైనశంఖలిఖితద్విజవర్యులు సన్నుతింపఁగన్. 141

వ. అనిన విని జనమేజయుండు తరువాతివృత్తాంతం బానతిత్తు
గాక యని యడిగిన. 142

మ. శివరాత్రిప్రమదావలోకనతరస్వీకోణిభక్తన్యకా
భవసేవానుగ వాలుకాగణనభక్తవ్రాతయాత్రాసము
ద్భవభారాపగమప్రమోదభరదృప్యద్రాజతాహార్యవై
భవలీలాపరపాకశాసన వచఃపర్యాయపద్యాసనా. 143

క. వివిధప్రతిదినదానో
ద్భవసాగరఘనతరంగధట్టసముద్య
న్నవనీహారకణాయిత
లవణేక్షుసురాజ్యదధికలశజలజలధీ. 144

మానిని.—

మీసరగండసమీహితవైరిసమీకజయాతిసమిద్ధయశో
వాసితవాసవవహ్నియమాసురవార్ధిపసన్నరవాహభవా
వాసవిలాసనివారితమన్మథ వారిజభూనిభవాగ్భవో
ల్లాసవికాసకళామృగలాంఛనలాలితభాస్వదిళామహిళా. 145

గద్యము.—

ఇది భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్య
పుత్ర వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైనజైమిని
భారతంబునం దశ్వమేధపర్వంబునం జతుర్థాశ్వాసము.

శ్రీ

జైమినిభారతము

అశ్వమేధపర్వము, పంచమాశ్వాసము



వేంకటాద్రినాథద
యావర్ధితరాజ్య సన్ను తార్థిజనమహీ
దేవాగ వైరినృపరా
జీవనికరచంద్ర నారసింహనరేంద్రా. 1

అవధరింపుము జైమినిమునీంద్రుండు జనమేజయనరేంద్రున
కిట్లనియె నవ్విధంబున సుధన్వుండు తండ్రిచేత సేనాధి
పత్యంబు గైకొని. 2

రథచక్రనేమినిర్గతభూరజోరాజి
వార్ధు లొక్కుమ్మడి వారబట్టి
బిరుదకాహళశంఖభేరిరావములు ది
గ్గంతులచెవులు చీదఱలు గొలుప
వలమానకేతనోజ్జ్వలవితానశ్రేణు
లాకాశతటినిలోఁ తరసి చూడ
శస్త్రవిక్షేపణోచ్చండస్ఫులింగంబు
లుష్ణాంశురోచుల కుమ్మ చూప

తే. సమధికోద్ధామసంగ్రామజయపటిష్ఠ
చటుల థాటీనిరాఘాటచాతురంగ
వాహినులతోడ నపుడు వెల్వడె నధిజ్య
ధన్వుఁడగుచు సుధన్వుఁ డుత్సాహమునను. 3

క. ఆహంసధ్వజుఁడును గౌ
తూహలమున సప్తతంతుతురగముఁ బట్ట
వ్యూహాంబునడుమ నిడి రణ
దోహలి యై యరుగుదెంచె దోర్గర్వమునన్. 4

వ. ఇత్తెఱంగునం గదలివచ్చునప్పు డెదుర నతి భయంకరా
రణ్యంబునుం బోలె నుద్దండపుండరీకవిలసద్గజాసహ్యసింహ
నాదగర్వదుర్వారభీషణంబును నంతరిక్షంబునుంబోలె నక్ష
త్రమాలికాశ్లేష రాజహంస శంసనాదభ్రకేతు విభ్రమంబును
నంబుజాకరంబునుంబోలె ననేకపక్షిప్రకరవిహారదధికతర
వారిపూరితాబ్జపరాగపటలవారితాళావకాశంబును నంభో
ధియుంబోలె ననంతవాహినీవిలక్షితసపక్షభూభృత్పేక్షణీ
యంబును నై వృషకేతనాధిష్ఠితం బయ్యును బ్రద్యుమ్న
వైభవాభిరామంబై సర్వతోముఖసంభ్రమం బయ్యును
ధనంజయప్రతాపదర్పితం బై యనల్పకుతారధరవిహారం
బయ్యును ననుసాల్వభుజావిజృంభణం బై ప్రచండభీషణా
శుగంబయ్యును మేఘవర్ణసముదీర్ణవర్ణితం బైవచ్చువివ్వచ్చు
సైన్యంబు నాలోకించి యాహవంబునకు మోహరించుసమ
యంబున. 5

వృషకేతుఁడు సుధన్వునితో యుద్ధముఁ జేయుట

మ. బలముఁ గన్గొని సవ్యసాచి పలుకుం బ్రద్యుమ్నుతో మ
దుభజా,బల మీఁకుంపుము నీవు నీనృపులు శుంభల్లీలఁ
బ్రత్యర్థులఁ, దలరింతుఁ రణభూమి నన్న హరి సేనం గూర్చి
న న్నంపె శ,త్రులు నాపా లని పలుఁ జూచి వృషకేతుం
డిట్లనుం గ్రీడితోన్. 6

చ. పుడిసెఁడునీటిచే నడఁగిపోయెడు ధూళికిఁ గాలమేఘముల్
దొడరునె తెప్పవేయఁ జెమదోమలమీఁద సుపర్ణుఁ డెత్తిపోఁ
గడఁగునె యీసుధన్వప్రథికప్రభుఁ డెన్నఁగ మీకు నీడుగాఁ
డుడుగుఁడు సంభ్రమం బితని నోర్చెద దెచ్చెద నధ్వరా
శ్వమున్. 7

మ. అని సుత్రామతనూజు వీడ్కొని శతాంగారూఢుఁడై ధూర్తవ
ర్త్మనిరూఢక్రమచక్రవిభ్రమసముద్యద్విస్ఫులింగచ్ఛటల్
వినువీథిఁ వెదచల్లుచుఁ గదియునవ్వీరుఁ సుధన్వుండు గ
న్గొని కాఁడీతఁడు శక్రసూతి పడగఁ గోరాజువర్తించుటన్. 8

సీ. అని కర్ణసుతునితో ననఘ నీవంశాభి
జాత్యంబు లెఱిఁగింపు సరవి ననినఁ
గశ్యపమునిగోత్రక్రకృత్త నీ వనిలోనఁ
దివిరి యెవ్వాని భేదింపఁ గోరె
దామహత్తుఁడు మత్పితామహుఁ డాతనీ
తనయులం దధికప్రదాత శౌర్య
ధనుఁడు కర్ణుండు మాతండ్రి నానామంబు
వృషకేతనుం డన విని యతండు

తే. తగు మధుస్యందనుండు మద్వంశమునకు
గురుఁడు హంసధ్వజుఁ డావరుఁడు నాకు
జనకుఁడు సుధన్వుఁ డనుపేరఁ దనరువాఁడ
దొరయు నీకును నాకు సంగర మొనర్ప. 9

మ. అనినఁ గ్రోధకషాయితాక్షుఁ డయి మిథ్యాజల్ప నీవాఁడు
ముల్, గొన విచ్చో నని మండలీకృతరణత్కోదండనిర్ముక్త
శ, స్త్రనికాయంబుల సేనలం గెడపి యంతం బోవ నైదింట
నా, తనిబాణాసనకేతుసూతరథరథ్యవ్రాతముం ద్రుంచినన్.

మ. అరదం బొండొక చెక్కి విల్లు గొని పంచాస్త్రంబులం గెంటి
భా, స్కరపౌత్రుండెరలించి చాపములుకఁ ఖండించి సైన్యం
బులఁ, బురికొల్పఁ వడిఁ జుట్టుముట్టి యతనిం బోనీకయత్యు
ద్ధతిఁ, బరిభూసితోరికాకుతారముసల ప్రాసంబులం గప్పినన్.

తే. చిక్కు వడియును మదిఁ జేవచెడ కతండు
కైటభారాతి హృదయసంకలితుఁ జేసి
యొక్కరథికునిచేతివి ల్లొడిసి తిగిచి
దురము సేయ సుధన్వుఁ డచ్చెరువు నొంది. 12

మ. ఘనశస్త్రం బరిఁబోసి యార్చిబలువీఁకఁ పటుముఁ దూఱిపా
అ నతం డేసినఁ గర్ణసూతి వెనుమూర్ఛఁ వ్రాలఁ గేడించి చ
య్యన సూతుండు మరల్చెఁ దేరనికిఁ బాయఁ ధీరుఁడై య
త్తఱిఁ, గని ప్రద్యుమ్నుఁడు పోరికిం గడిసె దోర్గర్వం బఖ
ర్వంబుగఁ. 13

ప్రద్యుమ్నాదులు సుధన్వునితో యుద్ధంబు చేయుట

సీ. అదలించి నిలు నిలు మని సుధన్వుని నైదు
నారసంబుల నొంచి తేరిహరుల

శరచతుష్కమున వింశతిఖండములు చేసి
నొగ లష్టశకలంబులుగ శిలీము
ఖత్రయం బడరించి కార్ముకం బొకకోల
నటనికిఁ ద్రుంచి యార్చుటయు నతని
కరకాశలమునకుఁ బరిణమించి పదాఱు
తూపు లొకుమ్మడిఁ దొడిగి చాప
తే. సారథిధ్వజకూబరాశ్వములఁ గెడపి
కనలి మఱియును వాఁడు నిశ్శాతభయద
సాయకత్రితయమునఁ గేశవునిపట్టి
తనుపు నొప్పించి సింహనాదంబు చేసి. 14
క. గగనమునకుఁ బక్షులగతి
నెగయుచుఁ బెనఁచుకొని పడి యహిప్రభులగతిఁ
జగతిఁ బొరలుచుఁ బాయుచుఁ
దగళ్లచుదమున మలసి తాఁకుచుఁ గినుకఁ. 15
క. సరి పోరి పోరి మూర్ఛా
పరవశులై రఘుఁడు బాహుబలుఁడు సుధన్వుం
డు రయంబునఁ దెప్పిఱి యొం
దురథం బపు డెక్కి వాహినుల సమయింపన్. 16
ఉ. వంచన లేక తాఁకి కృతవర్మ నవాంబకముల్ నిగిడ్చినఁ
ద్రుంచె నతండు మూఁడుబలుతూపుల వెండియు నైదుబా
ణముల్,నించె విరోధిపై నవి గణింపక తొమ్మిదికోల లేసి నొ
ప్పించినవాఁడు తేరుదిగి భీతిఁ బలాయితుఁ డయ్యెనయ్యెడఁ.
మ. అనుసాళ్వుం డెదిరించిపల్కె నిజబాహాటోపముఁ జూపితా
ననిలో రెండుబలంబులుం బొగడ నీయస్త్రంబు సైరింతు వే

గని మెచ్చుం దగు నంచు బొడబసదృక్కుం బైనభల్లంబు మ
ర్మనిభూతంబుగనేయఁ దూల కతఁడుగ్రస్ఫూర్తిమైనిల్చినఁ.
ఉ. వాఁడిమితోడవెండియు నవారణనెంతయు నాగ్రహించి ము
మ్మూఁడుశరంబులేయ వడి మూర్ఛిలి తోడనె తేఱికొనారతఁ
వాఁ డనుసాల్వఁ దీవ్రశరవర్షనిరుగ్ధునిఁ జేసి సేనలఁ, బోఁ
డిమివూపి యంతకుఁడుఁబోలె విజృంభణవృత్తిఁజూపుచుఁ.
వ. మఱియు నక్కిరీటి సైన్యంబు లెక్కగొనక యుక్కుమిగిలి
యక్కజంబుగాఁ జక్కుపడఁ బెక్కునారసంబు లీరసంబునం
బఱపినం బారసం బగుచుఁ గొఱప్రాణంబులతోడ సాధో
రణంబులుగాఁ దోరణంబులై పడినమత్తవారణంబులును
జక్రకూబరయుగపతాకానీకవిశ్లథంబు లగుచు సరథ్యధిక
సారథికంబుగా జయశ్రీకథాకథనపథంబు లగుచు విరథంబు
లై కూలినరథంబులును నీరంధ్రంబుగాఁ దొఱఁగునెత్తురు
టేఱులఁ దడిసి కెడసిన బిసదకావాహత్తుల బంధంబులసం
బంధంబులు విడువక పెడమరలు బంధురతరస్కంధంబుల
తోడ శిథిలీకృతసంధిబంధంబులై వసుంధరం బొరలుసైం ధ
వంబులును వెగ్గలం బగునగ్గలిక మొగ్గరంబులు నుగ్గునూచం
బుగా నటికి స్రగ్గి నిసర్గవిక్రమక్రమానగ్గళవీరమార్గంబు
గైకొనుపదాతివర్గంబునుం గలిగి విజృంభించినకుఱుగడలును
విటతాటంబు లైనఖేటంబులును దుండెంబు లైనకండెంబు
లును దుత్తుము ళ్లయినయత్తళంబులును నఱువు లైనమై
మఱువులును నందంబు చెడిన చిందంబులును నాభీలంబు
లగుసమరభూభాగమధ్యంబున నిట్టివొడిచి తెట్టువలు గట్టు
నట్టలతోడం గట్టవిసి పఱిచురుధిరప్రవాహంబులు ధాతు

మయధరిత్రీవిహగంబున సగరకుమారులపై బహుముఖంబు
లం బ్రవహించు భాగీరథి విడంబించె నాసమయంబున. 20

శా. శైనేయుం డెదిరించిన న్నిశితశస్త్రంబుల్ సుధన్వుండు తో
డ్తో నాటింప నశీతిబాణముల వాడుక గ్రుద్దుడై తద్రథా
జానేయధ్వజసూతులం దునిమెఁ బెల్చ వానితే తాతఁ డ
స్త్రానీకంబులఁ గూలిచె న్వీరథులైర ట్లిద్దఱుం బోరిలోన్. 21

తే. వేఱొయగదంబు లెక్కి యవీ్వగవర్యు
లసము డింపక పోరి నాగాస్త్రనిహతిఁ
దొరఁగుశోణితములఁ దొప్పదోఁగి యచటఁ
బుష్పితాశోకములరీతిఁ బొలుపుమిగిలి. 22

ఉ. సాత్యకిపై సుధన్వుఁడు ప్రచండభుజాబలవైభవోన్నతిఁ
మృత్యుకరాళదంష్ట్రఁ బురుడించుభయంకరశక్తి వైవ నౌ
ద్ధత్యము దక్కఁ ద్రాలె వసుధాస్థలి సంతఁ గిరీటి శత్రులో
కాత్యయగర్వరేఖ మెఱియం దగ నాతనిఁజూచి యిట్లనున్.

అర్జునుఁడు సుధన్వునితోఁ బోరుట

మ. గురుభీష్మార్కతనూభవాదులమహాకోదండవిద్యాధురం
ధరపాండిత్య మెఱింగినాఁడ భవదుద్యత్సంగర క్రీడకుఁ
సరిగా దన్న నృపాలసూనుఁ డను నస్త్ర బ్రాణసంధావిశే
షరహస్యంబులు నీవ చూచె దిఁక వాచాలత్వ మిం తేటికిన్.

తే. కృష్ణసారథ్యమున మున్ను గెలుపు లొదవెఁ
గాక యి ట్లొంటి వచ్చినఁ గలదె జయము
అతఁడు తోడైనఁ బట్టినహాయము విడువ
నశ్వమేధంబు మాతండ్రి కశ్వమగుట. 25

మ. అనినఁ బార్థుఁడు నూఱుబాణములు బిట్టల్కఁ న్నిగుడ్పఁ
రయం,బున వాఁ డన్నియుఁ ద్రుంచి వైచి పదితూపు ల్తేనఁ
గీలించి న,వ్విన నవ్వీరుఁడు మార్గణావళుల దోర్విక్రాంతిఁ
జూపఁ రణం,బు నభోభాగము నాతఁడస్త్రవితతిఁ ముంచె
న్విచిత్రంబుగన్. 26

శా. ఆయోధాగ్రణిపైనరుండు కినుకఁ హాలాహలార్చిశ్ఛటా
దాయీదోత్కటకీలలం దిశలు నిర్దగ్ధంబు గావించునా
గ్నేయాస్త్రం బడరింప వాఁడు విలుతన్నిర్ఘాతకల్పాంబుర
చ్ఛాయావిభ్రమగర్భితం బయినపర్జన్యాస్త్ర మేసె న్వడిన్. 27

క. మెఱపులు దఱచుగఁ బెళ పెళ
నుఱుముచు వడగండ్లతోఁ బయోధారలు పె
న్వఱదలుగా నెల్లెడఁ జి
చ్చఱిసిడుగులతోడ వాన జడిగొని కురియన్. 28

క. జల్లెడెలును బక్కెరలును
బల్లంబులు జోళ్లు నాతపత్త్రాదులు న
వ్వెల్లిఁ బడి కలిసి మిట్టును
బల్లము నొక్కటిగఁ బొరలి పాఱుగఁ దొడఁగెన్. 29

క. వాయవ్యాస్త్రంబున నపు
డాయింద్రతనూభవుఁడు తదాళుగ మహిమన్
మాయింప నతఁడు భీషణ
సాయకమున నరునిదేరసారథిఁ దునిమెన్. 30

ఉ. వెండియు వాఁడు తీవ్రశరవేదనఁ జూపుచుఁ దూఱినాడ నా
ఖండలసూతి యప్డు పెనఁగంబడురథ్యములన్ మరల్పఁగా

నొండువిధంబు గానక పయోరుహనేత్రుసమక్షవేదవే,ద్యుం
డగుకృష్ణునిం దలఁపఁ దోడనె సన్నిధి యయ్యె నయ్యెడన్.

సీ. అల్లఁగుదెంచిన హరికిఁ బ్రణామంబు
గావింపఁ బార్థుని గారవించి
మలగొన్న దేరివాజులఁ బగ్గములచే బి
గించి సారథ్య మంగీకరింపఁ
గని సుధన్వుండు ఘల్లున నీకు నిబ్భంగి
నబ్జనాభుండు సహాయుఁ డయ్యె
నంపపోకడ చేయునాహవం బేటికిఁ
బ్రతిన వట్టుము నిల్చి బంటవైన
తే. ననిన విశిక్రయంబున నవనిఁ గూల్తు
నీశిరం బట్లు చేయకుండిన మదీయ
పూర్వజులు పుణ్యహీను లై భూరినిరయ
కూపబాధలఁ బొరలి వేఁగుదురు గాక. 32

చ. అన విని యాతఁ డిట్లనురయంబున నీ వడరించు బాణముల్
తునుమఁదుఁ ద్రుంపకున్న ఘనదుర్గతి పాటిలుఁ బుణ్యసంపదల్
దనుజసమూహ్యతంబు లగుఁ దప్పినవాఁడను విశ్వనాథున
ర్చనల కరుంధతీరమణుఁ జంపినవాఁడఁ ద్రివాచికంబుగన్. 33

మ. అనుచుక్ గాంచనపుంఖబాణశతకం బబ్జాక్షువక్షంబునన్
జొనుపక్ దద్విశిఖచ్ఛదప్రభవదుచ్ఛ్వాసోగ్రవాతూలవ
ర్తనసంరంభమునక్ బిఱ్ఱిందికి రథోత్తంసంబు విభ్రాంతమై
చనియెన్ నిష్కచతుష్కతంబు విదళచ్ఛాత్కారఘోరంబుగన్. 34

క. అమ్మాధవార్జునులఁ బెను
దుమ్ము పొదుగ రథము దిరుగఁ దొడఁగెఁ దడవుగా

బొమ్మరము తిరుగునురవడిఁ
గుమ్మరిసారె గుడి దిరుగుకొనెడు విధమునన్. 35

వ. ఇత్తెఱంగునఁ బరిభ్రమించురథంబు రయంబునం గుదియం
బట్టి కృష్ణుండు గ్రీడి నాలోకించి. 36

ఉ. తీవ్రశరప్రకాండములఁ దేరు విభూతముగా నొనర్చి వీఁ
డవ్రణశౌర్యశాలి యగు టారయ కాడితి వాడినం బ్రతి
జ్ఞావ్రతహాని కాని కొనసాఁగుట దుస్తర మీతఁ డేకపి
త్నీవ్రతుఁ డౌట: జేసె నది నీకును నాకు నశక్య మెమ్మెయిన్.

క. అన విని నీకృప గలుగం
గ ని దెంతటికార్యమనుచుఁ గవ్వడి శరమే
ర్చిన నపుడ యునిచె గోవ
ర్ధన మెత్తినఫలము శౌరితత్కాండమునన్. 38

శా. ఆకాలానలభూరిసాయకము సాహంకారుఁడై పార్థుఁ డ
స్తోకప్రౌఢిమ నేసినం గినిసి తద్భుక్వారసంధాకథా, వైకల్యం
బుగఁ ద్రుంచి యాతనిపయిఁ వాఁ డుగ్రుఁడై మార్గణా
నీకంబుల్ పరఁగించె వెండియు సమున్నిద్రప్రతాపోన్నతిన్.

తే. అస్మహాసాధనము భగ్న మైనఁ గ్రీడి
యొండు బాణంబు దొడుగ నుద్యక్తుఁడైన
నంబుజాయతనేత్రుఁ డీ నవధరించెఁ
దచ్ఛరమునకు విశ్వాభూదానఫలము. 40

క. గాండీవజ్యారావము
లొండొండ చెలంగ నస్మహోగ్రవిశిఖ మ
ప్పాండవమధ్యముఁ డేసిన
ఖండించె నతండు దివిజగణము నుతింపన్. 41

అర్జునుఁడు సుధన్వుని దృతీయశరంబుచే ఖండించుట

ఇవ్విధంబున శరద్వితయంబు విఫలంబై పోయినం బురు హూతనందనుండు డెందంబునం గ్రందుకొను నచ్చలంబు పెచ్చుపెరుఁగ విలయమార్తాండమండలంబు వేఁడిమిం గ్రేణి సేయు మూఁడవబాణంబు తూణంబునం దిగుచున్నప్పు డప్పుండరీకలోచనుం డాత్మీయతేజోవిశేషంబును రామావ తారసంచితం బగు సమంచితపుణ్యఫలంబును దత్ఫలంబునం బ్రతిపించె నంతకమున్న రంభాద్యప్సరోగణంబును వాసవ ప్రముఖనిఖిల గీర్వాణలోకంబును వీరసంహరణరణ విలోకనకౌతుకంబున విమానంబు లనూనగమనంబునం దమిముకొని వచ్చి యితరేతరవిజయసందేహానిగుంభనం బగు ప్రతిజ్ఞాసమరవిజృంభణంబున హృద్భుతభయానకం బులు మనంబులఁ బొదల నంతరిక్షంబునం గనుంగొనుచుండి రాసమయంబున. 42.

నరుఁ డాయుగ్రశిలీముఖంబు పటుసంధాస్త్రక్రియాచాతురీ గరిమన్ దారొక్కని మింట మంట లడరంగా నేసినం జూచి వాఁడర ద్రోవం దెగ నేసె నేయ వృథగా కయ్యగ్రఖండంబు భీకరలీలం బఱతెంచి బిట్టురవడిన్ ఖండించెఁ దద్దివమున్. 43.

శర మటు దెగి హరినామ
స్మరణము చేయను దనసమక్షమునఁ బడన్
బరికించి చూచె దానవ
హరుఁ డత్తేజంబు గలసె నవ్విభునందున్. 44.

తే. కంసమర్దనుఁ డమ్మస్తకంబు వైచె
హంసకేతనుమ్రోల వాఁ డది గనుంగొ
ని దళమగుపుత్రశోకంబు నివ్వటిలఁగఁ
బొగిలి యందంద బహువిధంబులను వగచి. 45

క. మరలఁగఁ దన్మూర్ధము శ్రీ
వరునిపదాబ్జములు గదియ వైచిన నతఁ డం
బరమునకై నిగిడించినఁ
దిరుగక యది యంతలో నదృశ్యం బయ్యెన్. 46

క. అంత సుధన్వనిపాటున
కెంతయు వెఱఁగంది సురథుఁ డెడపడనిసుత
భ్రాంతిఁ బలపించుజనకుని
సంతాపం బుడుపఁ జేరఁ జని యిట్లనియెన్. 47

క. శూరుల కాహవమరణం
బారయ శోభనము వగచు టనుచితము రణ
ప్రారంభవేళఁ దగునే
ధీరత గైకొనక యింతదీనతఁ బొరయన్. 48

చ. అనుపుము నన్ను నిప్పు డభియాతిబలంబులఁ జుట్టుముట్టి
మా,రొక్కనినబలంబులక్ గనుపుగొట్టెద మాధవుప్రాపునక్
సుధన్వనిఁ బొరిగొన్న వాసవతనూభవుఁ దాఁకెద నా కె
దిర్చి ని,ల్చిన ననుజన్ముసూడు మరలించెద దిక్కులఁ గీర్తి
నించెదన్. 49

క. అని పలికి పెక్కుభంగుల
జనకుని నూరార్చి బహుళశస్త్రమరీచుల్

గనుపట్టి వెలుఁగు సురథుఁడు
చనియె రథారూఢుఁ డగుచు సమరోన్ముఖుఁ డై. 50

సురథుం డర్జునునితో యుద్ధముఁ జేయుట

క. పుంఖానుపుంఖనృహరి
ప్రేంఖద్వికటాట్టహాసభీషణరేఖా
రింఖణచటులారభటి
న్శంఖముఁ బూరించి సింహనాదము చేయన్. 51

చ. సురథునిరాక చూచి మధుసూదనుఁ డిట్లనుఁ బార్థతోడ ని
ష్ఠురలయకాలభైరవునిచొప్పునఁ గ్రాలుచు నున్నవాఁడు ని
ర్భరగతి వీని మారొక్కనఁగ బ్రహ్మకునైన వశంబు గాదు నేఁ
డురవడికిం దొలంగి విజయోన్నతి గాంచుట మేలు పిమ్మటన్. 52

క. అనఘుఁడు సత్త్వమె రూపై
జనియించినవాఁడు వీఁ డసాధ్యుం డీవే
ళను బ్రద్యుమ్నాదుల నిట
నునిచి మనము కెళవు దొలఁగి యుండుద మనుచున్. 53

క. పరబలముమీఁద సేనలఁ
బురికొల్పెడువాఁడపోలెఁ బొద వెట్టుచు న
మ్మురవైరి దఱుముకొని చనె
నరద మపుడు యోజనత్రయం బెడ గలుగన్. 54

వ. అప్పుడు. 55

క. వడి నేగుదెంచి సురథుఁడు
పిడుగులగమికంబె మిగుల బిఱు సగుశరముల్

జడి గొలిపి తద్బలంబుల
మడియింపఁగఁ జొచ్చె మారిమసగినభంగిన్. 56

ఉ. కూలినభద్రనాగములుఁ గుప్పతిలంబడుతేరులుఁ ధరఁ
ద్రాలెడుఘోటకంబులు నవారణ మ్రగ్గెడువీరయోధులుఁ
రాలినశస్త్రఖండములుఁగ్రమ్మెడురక్తనదంబులుఁ సము,ద్వేల
ముగా రణంబు గణుతింప భయంకర మయ్యెఁ జూడ్కికిన్ 57

క. ఒదుఁగువడ యోజనత్రయ
ము దలం బగువిమతసైన్యముల నీరీతిఁ
మద మడఁచి కృష్ణపార్థుల
నెదురం బొడగాంచి సుభథుఁ డిట్లని పలికెన్. 58

తే. కృష్ణ నీపుణ్య మంతయుఁ గ్రీడి కొసఁగి
పిదప నిట్లు సుభద్రాఁ జంపింపఁ దగునె
పడుచుపని చేసితివి రేఁగుఁబండ్లకొఱకు
ముత్తియంబులు వెలపోయుములుచ కలఁడె. 59

క. గోవింద నిన్ను ధర్మద
యావిందుం డనుచు లోకు లాడఁగ విందుఁ
నీ విందు సుభద్రానినెడ
సావిందుని మించి తెందు సాగెద వనుచున్. 60

ఉ. కాండపరంపరల్ నముచిఘస్మరసూతిపయిఁ నిగుడ్పఁ నా
తం డెడఁ ద్రుంచి వాని నిశితప్రదరంబులఁ గప్పుచుఁ ధను
ర్దండరథాశ్వసూతబిరుదధ్వజముల్ పొడి చేసె నంత వాఁ
డొండురథంబుఁ గైకొని సముద్యతసజ్జకఠోరచాపుఁ డై. 61

ఉ. అక్కమలాక్షపార్థుల రథాశ్వయుతంబుగ బాణరాశిలోఁ
జిక్కుపడంగఁ జేసె నవి చిత్రముగాఁ దనుమాడి క్రీడితో

నుక్కున వానితేరు దివి కుప్పన మెత్తుకపోవ నేసినక్
రెక్కలతోడి మేరుశిఖరిం దలఁపించె నిలింపకోటికిన్. 62

క. నరుని శరాసనవిద్యా
కరకౌశల మరుదు చెప్పఁగా నిమిషములో
సురథునిగాఁ గొనిపోయెను
సురథునిఁ దద్బాణరాజి సురథుని మోవన్. 63

మ. సురవర్ష్మంబున నిల్చి వాఁడు భువనక్షోభంబుగా నొక్కభీ
కరబాణం బడరింపఁ బార్థునకు నుత్కంపంబు వాటిల్ల ది
ద్దిరయంచుం బిడిసానచందమున ధాత్రీభాగముక్ గ్రొచ్చెన
య్యరదం బారభసంబు మానుపఁగ లేఁ డయ్యెన్ మురా
రాతియున్. 64

క. కరువలిసుతుఁ డయ్యెడ బి
ట్టురవడిఁ గేతనము డిగ్గ నుఱికి బిగియ బం
ధురవాలంబునఁ బెనఁచియు
నరదము పెకలింపనోప కవశుం డయ్యెన్. 65

ఉ. క్రమ్మఱఁ గంకపత్రవిశిఖమ్ములు బి ట్టుడరింపఁ దత్ప్రితా
పమ్ము సహింపలేక మురభంజనుఁ డర్జునువంకఁ జూచి నీ
కిమ్మెయి నూనకుండఁ జనునే యనినం దెలివొంది బాణజా
లమ్ముల వానితేరు శకలమ్ములుగాఁ దొరగించె మేదినిన్. 66

క. సురథుం డీచందమున
న్వీరథుం డై మాధవాంజనేయులచేతన్
దెరలింపరానిపార్థుని
యరదముఁ బెకలించి పట్టి యపు డి ట్లనియెన్. 67

చ. చదుపుదునే ధరం గెడపి సాగరములో గడపంగ వైతునే
చెదరఁగ హస్తినాపురికిఁ జిమ్ముదునే యని ఘాత చేసినఁ
బ్రదరము లైదిటకుఁ సుకథుఁ బొండుతనూజుఁడు నొంప
వాఁడు చే, వదలి విసంజ్ఞుఁడై ధరణి వ్రాలి రయంబునఁ దేఱి
యంతటన్. 68

క. సారథి వెసఁ గొనివచ్చిన
తేరతఁ డవలీల నెక్కి తీవ్రశరంబుల్
ధారాళంబుగఁ బఱపుచుఁ
బొరందరితోడఁ బోటుపంతము గొసరన్. 69

క. నినుఁ దలద్రుంపుదును భవ
జ్జనకుఁడు చూడంగ నిదియ శపథం బన నీ
తనువు ధరఁ ద్రెళ్ళ సేయుదు
ననుమానము లేదు సత్య మాడితి ననుచున్. 70

చ. అతఁడు కిరీటి శస్త్రనివహంబుల నొంచినఁ ద్రుంచి వానిపై
శితశరజాలములో నిగుడఁ జేసిన నాసురథుండు రోషరం
జితవదనాబ్జుఁ డై నరుని శింజినిఁ ద్రెవ్వఁగ నేయ నాహవో
ర్జితమతి నొండునారి సవరించి రథం బిలఁ గూల నేసినన్. 71

ఉ. ఒక్కశితాంగ మాతఁడు సముద్ధతిఁ గైకొని మోహరించినం
జెక్కలువాపెఁ బార్థుఁ డదిచీకిఁ గైకొన కొండుతేరు వాఁ
డెక్కినఁ గ్రమ్మఱిం దునిమె నింద్రతనూభవుఁ డివ్విధంబునఁ
దక్కక నూటయెన్మిదిరథంబులు రూపఱిఁ జేసెఁ జేసినన్. 72

తే. విరథుఁ డయ్యును సుకథుండు విపులచాప
హస్తుఁడైతూణమున బాణ మందుకొనఁగ

నలుక రెట్టింప నర్ధచంద్రాకృగమునఁ
గ్రీడి దునుమాడె నతనిదక్షిణభుజంబు. 73

సీ. అట్లు ఖండితబాహుఁ డయ్యును శౌర్యంబు
వదలక డాకేల గద యమర్చి
తెగువ జాళెంబులు ద్రిప్పుచుఁ బఱతెంచి
గాండీవితేరి యుగ్యములఁ జంపి
వేదండముల రెండువేల నుక్కడఁగించి
కడఁక నన్నియశతాంగములఁ జదిపి
వీరయోధులఁ బదివేవుర మడియించి
యన్నియుహారుల రూపడఁగఁజేసి

తే. సమరమధ్యంబునను సాహసంబు మెఱసి
సింహనాదంబు చేసి నిల్చినఁ గిరీటి
జిహ్మగముఁ గ్రేణిసేయునజిహ్మగంబు
దొడిగి గదతోడిభుజము దునుఁగ నేసె. 74

సురథుం డర్జునునిచేఁ దెగుట

క. ఈ రీతి సతఁడు శస్త్రవి
దారితభుజుఁ డయ్యు నుద్ధతము లాడుచు రాఁ
గా రెండుపాదములు నొక
నారసమునఁ ద్రుంచి దారుణం బగునలుకన్. 75

మ. నగభిన్నందనుఁ డుగ్రమార్గణము వింట గూర్చి యేయ్ బ్రభాస్థగితాజాండకటాహమై చని వడిఁ దత్కంఠముఁ ద్రుంచినఁ, దెగి యమ్మూర్ధము దారుయంత్రశిలభాతిఁ బార్థు మస్తంబు బిట్టగలం దాఁకిన రిమ్మ వట్టి వివశుండై వ్రాలె నమ్మేటియున్. 76

తే. అవనిపై నట్లు మూర్ఛితుం డైననరునిఁ
దేర్చి దనుజాంతకుఁడు ప్రమోదించుచుండ
నపుడు సురథునిశిరము తదంఘ్రియుగళిఁ
గదిసి నెత్తమ్మిమోఁదిపట్టదముఁబోలె. 77

వ. ఇత్తెఱంగున నిజపదంబుల నత్తమిల్లిన సురథుని యుత్తమాం
గంబు మెత్తమెత్తన శౌరికరపల్లవంబుల నెత్తి ధనంజయుం
గనుగొని యితం డుదాత్తచరిత్రుం డత్యయంబు నొంది
యును సత్యవ్రతంబు నిత్యంబుగా విహరించిన యుత్తమ
శ్లోకుండు కావున నిఖిలలోకవందనీయుం డనిన సంక్రందన
నందనుండు పరమానందంబున నందుకొని తచ్ఛిరంబునకు
వందనంబొనరించె నంత నమ్మురాంతకుం డప్పార్థివ నంద
నుం గృతార్థుం జేయ నూహించి వైనతేయుం దలంచిన. 78

శ్రీకృష్ణుఁడు గరుత్మంతుని రప్పించుట

మ. అరుదెంచెఁ వినతాతనూజుఁడు సముద్యత్పక్షవిక్షేపనిర్
ఝరజీమూతఘటాంతరాళవిచలద్రాఘిష్ఠవిద్యుల్లతా
పరిపంథిప్రథమానదీధితినటత్పక్షానిలాఘాతజ
ర్జరితోడ్డీనకులక్షమాధరదృషద్ధ్వంపాకళాసంపదన్. 79

ఉ. ఈగతివచ్చి మ్రొక్కినను వేంద్రుఁడు గాళ్యపి నాదరించుచున్
వేగమ యీశిరంబుగొని వేయుప్రయాగమునన్ ద్రివేణికా
యోగవశంబునన్ సురథుఁ డుత్తమలోకముఁగాంచు నన్న న
న్నాగవిరోధి యిట్లనియె నందకపాణికి భక్తిపెంపునన్. 80

తే. ఆత్మ నినుఁ జెందఁ గైవల్య మనఁగ నెద్ది
ధన్యుఁ డితనికి నేల దీక్షములగొడవ

గైన నీయాజ్ఞ బాఁటరా దనుచు మ్రొక్కి
శివము గొంచును దివి కేఁగె గరుడుఁ డప్పుడు. 81

క. ఆవేళ నంబికాయుతుఁ
డై వృషభేశ్వరుని నెక్కి యంబరవీథిన్
బోవుచు గరుడుని నీల
గ్రీవుఁడు వీక్షించి భృంగిరిటి కి ట్లనియెన్. 82

క. సురథునితల గరుడుఁడు గొని
యరిగెనుఁ దె మ్మనిన నాతఁ డచటికిఁ జని త
ద్గరుదనిలాహతి సుడివడి
సురగాలిం బడిన చొప్పచొరుగును బోలెన్. 83

క. ఈచందమునఁ బరాజితుఁ
డై చేవ దొలంగి వచ్చు నాప్రమథవరున్
జూచి వెడ నగుచు గుబ్బలి
రాచూ లిట్లనియె భోగిరాట్కుటకునితోన్. 84

ఉ. భృంగి దలంపఁగాఁ బరమభృత్యుఁడు నర్మసఖుల్ పిశాచముల్
కంగటికాలు నమ్మఁదగుకైదువు రక్షలు శైల్యఖండముల్
జంగిలిగిబ్బ వారువము సర్వము నీగతి నెన్ని చూచినన్
మంగళ మేమి బ్రాఁతి పురమర్దన నీకెపుడున్ జయోన్నతుల్.

మ. అనినన్ బార్వతిఁజూచి నవ్వుచు శివుం డామూర్ధమున్గొం
చు రమ్మనిశైలాదికి నానతిచ్చిన నతం డట్లేఁగి పక్షీంద్రునిన్
గని రోషస్ఫురణంబు దీటుకొన హుంకారంబు గావింపఁ ద
ద్ఘనవాతాహతిఁదూలె నాతఁడు త్రిలోకవ్యాప్తిసంధిల్లఁగన్.

మ. ప్రమథవరుండు వెనొక్కొన సువర్ణుఁడు నిల్వఁగ నూఁత లేకది
గ్భ్రమణము చేసిచేసి నిజభాగ్యవశంబునఁ దోఁచినం బ్రయా

గమున శిరంబు వైవ నది గైకొని యాతఁడు తెచ్చి యిచ్చి
నఁ, శమనవిరోధి యందుకొని శైలతనూభవతోడ నిట్లనున్.

క. శూరులు ధర్మచరిత్రు లు
దారులు విజితేంద్రియులు కృతజ్ఞులు జగదా
ధారు లని వారిశిరములు
హారంబులుగా ధరింతు ననవరతంబున్. 88

వ. అని యానతిచ్చి యప్పరమేశ్వరుండు సురథునిశిరంబు రుండ
మాలికామధ్యంబున నాయకరత్నంబుగా నవధరించి నిజే
చ్ఛం జనియె వైనతేయుండునుం దదవృత్తాంతం బంతయు
మురాంతకున కెఱింగించి చనియె నంత. 89

మ. సుతు లవ్యాహతశక్తిఁ బేర్చి సమరక్ష్మోణీస్థలిఁ వ్రాల న, ప్రతి
మాటోపవిజృంభమాణుఁ డయి భూభాగంబు గంపింప ను
ద్ధత సైన్యంబు లసంఖ్యముల్ గొలువ మాద్యల్లీలహంసధ్వజ
క్షితిపాలుం డరుదెంచెఁ బోరికి భుజోత్సేకంబు సంధిల్లఁగన్.

హంసధ్వజునితో నర్జునుఁడు స్నేహము సేయుట

చ. గురుతరశక్తి నాలమునకుం దమఁకించెడువానిఁ జూచి సు
స్థిరకరుణాతరంగితమతిం గమలాక్షుఁడు తేరు డిగ్గి రా
నరపతియుక్త రథావతరణం బొనరిం చెదు రేఁగుదెంచినఁ
హరి తగ నూఱడం బలికి యాతనిఁ గౌఁగిటఁ జేర్చి యిట్లనున్.

తే. జననమరణాదిదుఃఖముల్ సకలజీవ
లోకమున కెందు నొఱయఁ గల్గుట యెఱింగి
కాలగతి నైన పుత్రశోకంబు నూఁది
వసుమతీనాథ తగ దింత వంత యనిన. 92

క. ఆవిభుఁ డిట్లను దుఃఖం
బేవలనను గలుగనేర విహాపరసౌఖ్య
శ్రీవిభవంబుల కెల్లను
దావకసందర్శనము నిదానం బగుటన్. 93

సీ. అనిన గోవిందుఁ డిట్లను మహీధవునితో
నధిప నీతోడిసఖ్యంబు మాకు
దొరకె నీవాప్తబంధుఁడవు పాండుక్షమా
పాలనందనులు నా ప్రాణ మగుటఁ
దెలిసి యీయజ్ఞసప్తిపిఱిందఁ నఖిలనే
నాసమన్వితుఁడనై నరునిఁ గూడి
చని ధర్మసూతి కుత్సవముగా నిటమీఁది
పని నిర్వహింప నీభార మనుచు

తే. హంసకేతనుఁ బ్రియమార నాదరించి
యతనిచేఁ బూజ్యమానుఁడై యర్ఘ్యభంగిఁ
దత్పురంబునఁ బంచరాత్రములు నిలిచి
వనజనాభుండు హాస్తినావతికి నరిగె. 94

ఉ. అంత మరాళకేతుఁడు ప్రయత్నమునన్ గదలింప భూరివి
క్రాంతగతిన్ గుబేరు దెసగాఁ దురగం బటు పోవుచున్ బథ
శ్రాంతి వహించి దప్పి గదురన్ వెడ సాగెడుచో నుమావనా
భ్యంతరసీమ నొక్కజలజాకరముం గని డాయఁ బోవుచున్.

అ యజ్ఞాశ్వము గోడిగయై వ్యాఘ్రరూపముఁ దాల్చుట అ

క. సలలితమణిసోపాన
స్థలములుగా డిగ్గి కంఠదఘ్నముగ జలం

బులుగ్రోలి తనిసి వెలువడి
కొలనిసమీపమున నిలిచి గోడిగ యయ్యెన్. 96

క. క్రీడి వెఱఁగంది కనుఁగొనఁ
గేడించుచు నొండుదొరవికిం జని యచటన్
జూడ భయంకర మగుచును
గోడిగ తద్రూప ముడిగి క్రోల్పులి యయ్యెన్. 97

క. అన విని జనమేజయుఁ డి
ట్లను జైమినితోడ నంబుజాకరయోగం
బున హాయము తుదగి యె ట్ల
య్యెను శార్దూలంబు పిదప నేగతి నయ్యెన్. 98

వ. అనిన నమ్మునీంద్రుండు నరేంద్రున కి ట్లనియె. 99

మ. ధరణీనాయక శంభునిం గుఱిచి యద్దాక్షాయణీకన్య త,త్స
రసీరుధ్యమునం దపంబు ఘననిష్ఠం జేయ నక్కంచరే,శ్వరుఁ
డొక్కండు మదాంధుఁడై చెనకినన్ శ శ్వాణి తద్దైత్యుఁ జె
చ్చెరఁగ్రోధాగ్ని శిఖాకలాపముల భస్మీభూతునిం జేయుచున్.

క. ఈజలజాకర మిదిమొద
లేజంతువు చొచ్చి వెడలు నెడపక పుంస్త్వం
బోజచెడి యాఁడురూపం
బై జగతిఁ జరించు నంచు నంబ శపించెన్. 101

క. దేవివచనం బమోఘము
గావునఁ దురగమున కట్టిగతి వాటిల్లెఁ
భూవర వినుమది బెబ్బులి
యై విహరించినవిధంబు నవధానమునన్. 102

సీ. పొగడొందుకృతయుగంబున నకృతవ్రణుం
డగువాని తీర్థయాత్రాభిరతిని
సకలపుణ్యాశ్రమస్థలములఁ గలనదీ
నదముల నవగాహనం బొనర్చి
వచ్చుచోఁ దత్సరోవరముఁ గన్గొని భక్తి
నఘమర్షణస్నాన మాచరింపఁ
గా నందు నొకమహాగ్రాహ మాతనిపాద
కమలంబు బలువుఁగాఁ గఱచి తిగువఁ
తే. గళవళించుచు మకరంబుగా నెఱింగి
వెనఁగి విడిపించుకొని పోవుచును మునీంద్రుఁ
డిది మొదలుగాఁగ నేజంతువిందుఁ జూచ్చు
నది మహావ్యాఘ్రిమగుఁగాక యని శపించె. 103

క. నరనాథ యివ్విధంబునఁ
దురగము పులి యైన విధము దోఁచక నరుఁ డం
బురుహాక్షుఁ దలఁప నవ్విభు
కరుణా వ్యాఘ్రంబు ఘోటకం బయి నిలిచెన్. 104

← స్త్రీమండలవృత్తాంతము →

ఉ. ఆయెడ వాద్యభాంకృతు లహంకృతి మీఱి సమస్తవాహినీ
నాయకకోటితోడుత ధనంజయుఁ డుత్సవమంద నశ్వమే,ధీ
యహాయంబుమారుతగతిఁ బహుదేశము లంతరించుచుఁ
మాయని వేడుకఁ యువతిమండలముఁ గదిసెఁ సమున్నతిన్.

ఉ. అంబలిముఖ్యనాయిక మృగాక్షి ప్రమీల యనంగ నొక్కరా
కేందునిభాస్య యత్తరుణి కెన్నఁగ నొక్కొకలక్షవారణ

స్యందనఘోటకంబు లది సాహసవృత్తిఁ బ్రతాప మెల్లెడఁ
గ్రందుకొనం జరించు వృషకన్యక లిమ్ముల నంగరక్షగాన్.

మ. సరసాలాపవిలాసవిభ్రమకళాసౌభాగ్యరేఖామనో
హారకేళీపరిరంభణక్రియల నాహ్లాదంబు పుట్టించి నిర్భరపుం
బ్రేమ వశీకరింపుదురు తద్భామాజనుల్ పాంథులఁ, సురత
ప్రౌఢివిహారవైభవములఁ జొక్కించి చిక్కించుచున్. 107

క. ఈసరణిఁ గామతంత్రా
భ్యాసపరిశ్రాంతి మిగులఁ బరవశ మైనఁ
నాశిలి ధాతుక్షయ మై
మాసములోపలన వాఁడుమరణము నొందునే. 108

తే. తోడగతి చేయుదురు వానితోరమించు
కాంత లందఱు నందోర్తు గర్భమైన
నిలుచు నమ్మానవతికి జన్మించె నేని
కొడుకు గానేరఁడెపు డాఁడుఁబడుచ కాని. 109

క. ఇవి యాదేశచరిత్రము
లవనీశ్వర యధ్వరాశ్వ మవ్విధమున నా
యువతిజనపురసమీపో
పవనాంతరములను మేఁతబడిఁ జరియింపన్. 110

సీ. నెలవంక బొమలకుఁ దలఁకి మ్రొక్కుచునున్న
పగిది నానమితచాపములు మెఱయఁ
గలికిచూపులకు భీతిలి డాఁగి నిలిచిన
కైవడిఁ బొదులమార్గణము లమరఁ
గుచమండలములఁ గన్గొని భయం బందెడు
రీతిఁ జక్రము లు పరిభ్రమింప

నలువొందురోమావళులకుఁ గాక వడంకు
కరణిఁ బల్బొంబులు గంప మొంద
తే. వీరశృంగారములు మేళవించినట్టి
చెలువమున నిందుముఖులు తేజీల నెక్కి
వచ్చి రాహవ మొనరింప వారిలోనఁ
బడఁతి యొక్కతె మున్నాడి పాఱు తెంచి. 111

ప్రమీల యర్జునుతో యుద్ధముఁ జేయుట

ఉ. ఆమఖవాజిఁ బట్టి యసహాయమునం గొనివచ్చి తా నిజ
స్వామినిపంపునం దురగశాలకు నప్పన చేసె నంతనత్తామర
సేక్షణల్ హయవతంసముఁ బట్టిన నాగ్రహించి సు,త్రామ
తనూభవుండు సమరంబున కుద్యతుఁ డయ్యె నయ్యెడన్. 112
క. భూరితురంగమరథమద
వారణములతోడ సతులవారణఁ గొలువం
బోరికిఁ బ్రమీల గదిసి గ
భీరగుణారావ మడర భీకరభంగిన్. 113
చ. శతమఖసూతిపై వివిధసాయకముల్ నిగిడించి యొక్కువ
త్రుతులితబాణఘట్టన నురస్థలి నొంచినఁ గ్రీడి మూర్ఛ,త్రిత
యము వానిమోఁద నడరించినఁ దోడనె త్రుంచె నంతలో
నితరవధూటులుం దెరల నేసిరి తక్కినవీరయోధులన్. 114
క. ఈరీతి నుభయబలములుఁ
దారసమునఁ బోరునెడఁ బ్రతాపము మెఱయం
గారమణీమణి మధురవ
చోరచన దలిర్ప నింద్రజున కిట్లనియెన్. 115

చ. కనుఁగొనినన్ను సాహవముఖంబున మార్కొనినిల్వ నీక కా
దనిమిషసిద్ధసాధ్యులకు నైన నసాధ్యము కార్యకాంక్ష నె
మ్మనమునఁ గల్గెనే దురభిమానము మానిప్రియం బెలర్వ న
న్నెనసినవేడ్కతోడ వరియింపు హయంబుఁబరిత్యజించెదన్.

తే సోమపానంబు నీయగ్రజుం డొనర్చి
యిష్టఫలభోగములఁ బొందనిమ్ము నీవు
నిట మదీయార్ధరాజ్యంబెలమిఁ గ్రోలి
యువతిమండలమున కెల్ల నొడయఁ డగుము. 117

చ. అనిన ధనంజయుండు దరహాసమనోజ్ఞముఖారవిందుఁ డై
వనిత నిను న్వరించిన నవశ్యముఁ జచ్చు నరుండు చచ్చి య
మ్మనుజుఁ డధోగతిఁ యువతిమండల మేగతి నేలు ధర్మనం
దనునకు నెవ్వరీహయవితంసముఁ జేర్చెదు వారు పిమ్మటన్.

క. నావుడుఁ బ్రమీల యిట్లను
దేవేంద్రజుతోఁ మదీయదేశంబునకుఁ
గావలసె ధైవికంబునఁ
బోవచ్చునె నీకుఁ బ్రాణములతోఁ నింకన్. 119

చ. రణమున నాదుభీకరశరంబుల నైన లసత్కటాక్షవీ
క్షణముల నైన నిన్నిపుడు చంపుట తప్పదు రిత్త చావఁగా
రణ మది యేల నన్ను రతిరాజసుఖంబులఁ దేల్చి తీవినఁ
గణనకు నెక్కఁ బావకముఖంబున నీబడి నేఁగుదెంచెదఁ.

ఉ. అనినఁ గైకొన కింద్రనందనుఁడు మాద్యల్లీల నాఅమ్ము లే
సిన నకాంతయు నేడుకాండముల మైఁ జిక్కించి తోడ్తో
న శస్త్రనికాయంబుల ముంప నాతఁ డలుకఁ సమ్మోహనా

స్త్రంబు వింటి నమర్పి సతి త్రుంచె మార్వియును నన్నా
రాచముఁ జయ్యనన్. 121

తే. నరుఁడు గాండివమున నొండునారి గూర్చి
యతివఁ దెగటార్తు ననుచుఁ గట్టల్కతోడఁ
దీవ్రతరబాణ మొకటి సంధించి యేయఁ
గదలఁ గన్గొని పల్కె నాకాశవాణి. 122

క. పదివేలేఁడులు పోరినఁ
దుదినెప్పుడు గెల్పు నీకు దుర్లభ మిపుడీ
సుదతి వరియించి హయమును
గదలింపుము ముదముతోడఁ గరిపురి కనినన్. 123

ఉ. అంబరవాణిపల్కు విని యరునుఁ డవ్విధ మాచరించె వా
హంబును వృషదేశమునకై చనె నం దుదయించు ప్రాణివ
ర్గంబు ప్రభాతవేళ నెఱప్రాయము దాల్చుఁ బగల్ దినావసా
నంబునఁ జచ్చుఁ దద్విహరణస్థితు లవ్విపినోపరిస్థలుల్. 124

వృషదేశవృత్తాంతము

వ. మఱియు నవ్వృషదేశంబునఁ జరించు తిర్యగ్మనుష్యవర్గంబు
నైసర్గికవిశేషంబునుం గనుంగొనుచుఁ గదలి బహువిధ
స్వకర్మానురూపజాతు లయినయేకపాద ద్విపాదత్రిపాదా
నేకవికటపాదులును శశ వృకాచ్ఛ భల్ల వలీముఖోష్ట్ర
ఖర కురంగతురంగమ స్తబ్ధరోమ గోమహిష వ్యాఘ్రఋ
మార్జారముఖులును నేకశృంగ ద్విశృంగ త్రిశృంగ
చతుశ్శృంగ వక్రశృంగ దీర్ఘశృంగులును నులూ
కాక్ష కోకిలాక్ష కుళిరాక్ష కేకరాక్ష పింగళాక్ష

విషమాక్షులును నాదిగాఁ గల వికృతవేషులు చరించు
నానావిధజనపదంబు లతిక్రమించి పోవుచుఁ దురంగం
బగ్రభాగంబున ననేకపిశాచనిశాచర శాకినీడాకినీభూత
బేతాళగణశరణ్యంబును బ్రచండగండభేరుండ చమరవేదం
డగండకరురువరాహ శరభశార్దూలాదిమృగసమృద్ధ నిర్ధయ
విహారానుగుణ్యంబును నగనొక్క దారుణారణ్యంబుఁ
బ్రవేశించె. 125

క. ఘనదుష్కృతాలవాలము
ననయము నశుభముల కెల్ల నాకరమును నై
జనలోకభయంకర మగు
దనుజపురం బొకటి మెఱయుఁ దద్వాసినమునన్. 126

మ. భయదాకారులు మూఁడుకోట్లుదనుజుల్ పార్శ్వంబులం
గొల్వ నిర్ధయచిత్తుండు పటుస్ఫులింగవికిరద్దంష్ట్రాకరాళాన
నుం,డయుతాళాంతమదేభసత్త్వుఁ డనివార్యస్ఫూర్తిమై
భీషణా,హ్వాయదైత్యుండు బకాసురాత్మజుఁడు రాజై
యుండు నవ్వీటికిన్. 127

క. నగరోపకంఠకానన
జగతీధరబిలనివాసి సాహసకర్తా
నుగవిశసనవిద్యాపా
రగుఁ డొకఁడు చరించు బ్రహ్మరాక్షసుఁ డచటన్. 128

సీ. అమిత యజ్ఞోపవీతాంత్రగుచ్ఛంబులు
వఱలు నెత్తురుపల్లెవర్ధనంబు
మనుజకపాలాక్షమాలికావలయంబు
చర్మకాషాయవస్త్రద్వయంబుఁ

గరటివిస్ఫారకర్పరకమండలువును
వ్రేలను గర్ణపవిత్రకమును
గరమునందుఁ బురాణకంకాళయష్టియు
నలర మేదోహూత యనెడు పేరి
తే. వాఁడు దనుజపురోహితవర్యుఁ డచటి
కరుగు దెంచినయజ్ఞ వాహంబుఁ జూచి
వచ్చి కొలువున్న దానవేశ్వరునిఁ గదిసి
సన్ను తోక్తుల ని ట్లని విన్న వించె. 129

శా. మీతండ్రిం బకదానవేంద్రుని బలోన్మేషంబునం జంపి వి
ఖ్యాతిం జెందినభీముతమ్ముఁ డురుబాహాదుర్జయుం డర్జునుం
డాతం డిందుల కేగుదెంచెఁ బగసాధ్యంబయ్యెఁగైకొందు ను
ద్ధాతృత్వంబు భజింపు మీవు నరమేధం బాశరప్రీతిగన్. 130

సీ. జరపిరి నియతి నాషాఢమాసంబున
వరుసతో రుధిరాసవములుగ్రోలి
శ్రావణంబునఁ దపశ్చరణ ముగ్రంబుగాఁ
జరిపిరి మాచకమ్ములను మ్రింగి
చపలత్వ ముడిగి భాద్రపదంబునందు జ
పం బొనర్చిరి పాశుపతుల నమలి
నడపి రాశ్వయుజంబునను వ్రతంబులు బ్రహ్మ
చారుల విఱిచి భక్షణము చేసి
తే. నియమవిధు లన్నియును దీర్చి నిష్ఠతోడఁ
గార్తికమున భుజించిరి కన్యకలను
గలరు నీవీట బ్రహ్మరాక్షసులు మఱియుఁ
గాలవంచకు లరయ నక్తంచరేంద్ర. 131

క. వీరల కందఱికును సుఖ
పారణ గావింపవలయుఁ బార్థునిబలముల్
థారాదత్తము చేయు ను
దారత విచ్చేయు మన నతం డెల నగుచున్. 132

చ. ఎనయఁగ నీకు నెద్ది ప్రియ మిందులలో ననినం బురోధసుం
డనుపదతృప్తిఁ జెప్పితి సహస్రము దంతితురంగవీర యో
ధనివహామస్తకంబుల మెదళ్లు సమస్తము నిచ్చినం బ్రియం
బనినఁ గరంబు వ్రేసి దనుజాధిపుఁ డాతనిఁజూచి నవ్వుచున్.

క. ఆగమవిధ్యుక్తముగాఁ
జాగింపుము వేది యజ్ఞసంభారంబుల్
వేగ నొడఁ గూర్పు మని భూ
భాగము గంపింపఁ గదలెఁ బ్రథనోన్ముఖుఁ డై. 134

క. హుంకారముఖరదానవ
కింకరచటులాట్టహాసకృతసఖ్యనిరా
తంకపటువిజయభేరీ
భాంకారము లెసఁగ నాప్తబలములతోడన్. 135

తే. భీషణుం డేఁగ నప్పుటభేదనంబు
దానవాంగన లుత్సేధతనులు ద్విత్రి
యోజనపయోధరలు వికటోగ్రముఖులు
కామరూపిణు లద్రిశృంగంబు లెక్కి. 136

క. ఏ తెంచుపాండుపుత్త్రుని
కేతనముననుండి పోరికిఁ మలనెడున
వ్వాతూలసుతునిఁ గని సం
జాతస్మరణముల రక్కెసలు దమలోనన్. 137

అతి భీషణుం డర్జునునితో నని చెయుట

క. వీఁడు మనలంక తోఁకఁ
జూఁడినమర్కటము వీనిఁ జూచిన గుండెల్
నేఁడును గలఁగుచు నున్నవి
వీఁ డేటికి వచ్చె వేరువి త్తయి యిటకున్. 138

ఉ. అంచుఁ గలంగఁబాఱు సమయంబున నోడకుఁడంచు నొక్కఁ
క్తంచరి మింటి కుప్పరముగా వెసఁదాఁటి పయోదభంగి మే
న్వించి కఠోరహుంకృతులఁ బేరెము వాఱుచుఁ జుట్టి ముట్టి
మ,ర్దించెఁ గిరీటిసేన నతిదీర్ఘకుచద్వయతాడనంబులన్. 139

క. తక్కినదానవకాంతలు
మిక్కుటముగ నట్ల బలిమి మెఱయ బలంబుల్
దిక్కఁ చెడి పాఱఁ గనుఁగొని
యక్కపివీరుండు మిగుల నాగ్రహ మెసఁగన్. 140

చ. ఒడిసి మహోగ్రవాలమున నుక్కడఁగంగబిగించి ప్రాణముల్
మిడుక సమీపశైలములమీఁదికి నుద్ధతిఁ ద్రిప్పి వైచియున్
బిడికిటఁ గూర్పరంబులఁ జపేటతలంబునఁ బార్ష్ణి భూతలం
గెడపియు దైత్యభామినులగీటడఁగించుచు నుండ నత్తఱిన్.

మ. రథచక్రార్భటి భూరినిష్ఠురధనుర్జ్యారావముం గూడి ది,క్పథ
వాటీసుహళం బ్రతిధ్వనులు సంపాదింపఁ గేతుప్రభా, గ్రథి
తాహాస్కరమండలుం డగుచుఁ గింకఁ భీషణుండుల్లస,త్ప్రీథ
నారంభవిజృంభమాణుఁడయి యప్పార్థున్ వెసన్ దాఁకినన్.

క. ఉభయబలంబులు నప్పుడు
రభసంబునఁ గలయఁబడి పరాక్రమమున న

క్షుభితగతిఁ బోరె బాహా
విభవంబులు చూచి సురలు విస్మయ మందన్. 143

ఉ. నరుపై దానవనాథుఁ డేడుశరముల్ నాటించినం గ్రీడి నిష్ణు
రథల్లంబుల మూట నొంచె నతఁ డాటోపంబునం బేర్చి తో
మరషట్కం బడరించినం దునిమి శుంభల్లీల నైదస్త్రముల్
బరులం గ్రుచ్చి కిరీటియొక్కబలుఁగోలం జాపముం ద్రుంచినన్.

సీ. దైతేయుఁ డొండుకోదండంబు సవరింప
సగుణంబుగాఁ ద్రుంచె సవ్యసాచి
రాత్రించరుండు చక్రముఁ బ్రయోగించిన
నరత్రోవఁ దునుమాడె నర్జునుండు
బకతనూభవుఁడు గృపాణంబు జళిపింప
నడిమికి విఱిచె ధనంజయుండు
క్రవ్యాదభర్త భీకరశక్తి నిగిడింపఁ
బఱిపఱిగాఁ జేసె ఫల్గునుండు

తే. మఱియు దనుజుండు శాంబరీమంత్రమహిమఁ
బర్వతారణ్యజీమూతపటలభయద
మృగసరీసృపవితతి నిర్మింప నరుఁడు
మట్టువడ నేసె నాయాయిమార్గణముల. 145

భీషణుండు మడియుట

క. అపుడు ధనంజయుకడ కొక
తపోధనుఁడు వచ్చె బహువిధంబులఁ గార్యం
బుపదేశింపఁగ దానవు
కపటమకాఁ దెలిసి వానిఁ గడతేర్చుటయున్. 146

మ. గదకేలంగొని తేరు డిగ్గి యపు డాక్రవ్యాదుఁ డవ్యాహతిం
గదియం బొండుతనూభవుండు కినుకం గల్పాగ్నికీలానిభ
ప్రదకం బేసినఁ గూలె నత్తఱి నిలింపద్రోహిమస్తం బిలఁ
భిదురాఘాతనిపాతమేచకమహీభృత్తుంగశృంగం బనన్. 147

క. అసుర వధించి తదీయా
వసథంబునఁ గల సమస్తవస్తువులును సం
తసమునఁ బార్థుఁడు చేకొనె
మసలక తురగంబు నరిగె మణిపురమునకున్. 148

సీ. పద్మరాగోపలప్రాకారభాసురం
బారసాతలపరిఖావృతంబు
ప్రోత్తుంగహేమగోపురపరిష్కారంబు
పటురత్నసౌధవిభ్రాజితంబు
వినుతవర్ణాశ్రమవిశ్రమస్థానంబు
చతురంగవాహినీసంకులంబు
వివిధవస్తువ్రాతవిరచితాపణకంబు
బహుతటాకారామపరిసరంబు

తే. ప్రతిదినోత్సవదేవతాభవనఘటిత
లలితమంగళవాద్యకోలాహలంబు
బభ్రువాహనభుజపరిపాలితంబు
మానితైశ్వర్యధుర్యంబు మణిపురంబు. 149

చ. అనుపమమైనతద్విభవమంతయుఁ జూచి మరాళకేతనుం
గనుఁగొని పార్థుఁ డగ్రకటకం బది యెవ్వని దన్న నవ్విభుం
డను భవదాత్మసంభవుఁ డహార్పతితేజుఁడు బభ్రువాహనుం
డనునరనాథుఁ డేలు సముదగ్రతమై నిజరాజధానిగన్. 150

చ. ప్రకుపితవైరివీరనరపాలసమున్నతకంఠలుంఠన
ప్రకచమితండు నే మొదలుగా నిటఁ గల్గుసమస్తభూమిభృ
న్నికరమునికుమారవరునిఁ భజియించు సహస్రసంఖ్యాభా
టకభరితంబు లైనశకటంబు లుపాయన మిచ్చి నిచ్చలున్.

క. సుతజనకబాంధవంబున
నతఁ డూరకయున్న లెస్స యటుగాక సము
ద్ధతిఁ దురగముఁ బట్టిన నే
గతి మఱి విడిపింప వశముగా దెవ్వరికిన్. 152

క. అనునెడ సుబుద్ధి యనఁ
జ్జనపతిసేనాని ఖురళిసంభ్రమ మెసఁగఁ
జని మడుగుత్రోవఁ బ్రమదం
బున మెలఁగెడు నమ్ముఖాశ్వముం గని పట్టెన్. 153

వ. అయ్యవసరంబున. 154

శా. సామామోదవినోదియై చనియె భాస్వంతుండు శాకుంతమా
రామక్షోణిరుహాగ్రనీడముల నాక్రందించి నాకాళవీ
థీమధ్యంబునఁ దారకాగణము సందిగ్ధచ్ఛవిం బొల్చె ది
క్సీమాగోళము నంతకంతకును గొంచెం బయ్యె లేఁజీఁకటిన్.

క. సరసిజబాంధవుఁ డీగతి
చరమాంబుధివీచికావశంవదుఁ డైనఁ
దురగంబుఁ గొనుచుఁ బురమున
కరుదెంచె సుబుద్ధి వేడ్కఁ నాసమయమునన్. 156

సీ. కురువిందమయకుడ్యకుట్టిమంబులచేతఁ
బగడంపుఁ జేవకంబములచేతఁ

బళతళ మెఱయుదంతకవాటములచేతఁ
గనకసోపానమూర్ధములచేతఁ
దోరంపుముత్యాల చూరు మొగ్గలచేత
జిగినించుసాలభంజికలచేత
మృదులాంబరంబుల మేలుకట్టులచేత
సరిలేనిధూపవాసనలచేత
తే. మహిమఁ బెంపొందు నాస్థానమంటపంబు
నందు మూర్ధాభిషిక్తులు సందడింప
బభ్రువాహనుఁ డధికసౌభాగ్యగరిమ
గడలుకొన రాత్రి పేరోలగమున నుండి. 157

చ. క్రమమున స్తుతిపఠకులు క్రందుకొనం గరదీపికాసహా
స్రములు వెలుంగఁ జిత్రపటచామరహేమఖలీనకింకిణీ
కములగునుత్తమాశ్వములఁ గన్గొనుచుండెడుచో సుబుద్ధి భూ
రమణునిఁగాంచి యత్తురగరత్నముఁ గానుక పెట్టిమ్రొక్కినన్.

తే. అవ్విభుఁడు దానిరేఖ కాహ్లోద మంది
కదియఁ దెప్పించి చూచి మొగంబు నిమిరి
ఫాలసంస్థితకలధౌతపత్రలిఖిత
చారుతరశబ్దబంధంబు చదువుకొనియె. 159

ఉ. దుర్జయరాజమండలవిధుంతుదమూర్తి యుధిష్ఠిరక్రతూ
త్సర్జిత మైనయీహయవతంసము త్రిమ్మర నంగరక్షుగా
నర్జునుఁ డేగుదెంచె నిటలాక్షునిగెల్చినజోదు విక్రమో
పార్జితలీలఁ బట్టుఁడు భయంబున శూరులు ధాత్రిఁ గల్గినన్.

వ. అని పఠించి. 161

ఉ. భూపకుమారుఁ డిట్లను సుబుద్ధిఁ గనుంగొని సాదరంబుగా
మాపెదతండ్రి ధర్మజుఁ డమానుషవిక్రముఁ డశ్వమేధదీ
క్షాపరతంత్రుఁ డై విడువఁగా నిట వచ్చిన దీహయంబు నా
నాపురవాటికావిహరణంబుల మజ్జనకుండు తోడుగన్. 162

మ. శివుతో నెక్కటికయ్యముం దొడరి మెచ్చించెఁ బ్రతాపించి
వా,సవునర్థాసనమెక్కి వేలుపులు మెచ్చం గాలకేయాదిదా
నవులం గీటడఁగించె నట్టిత్రిగజన్తాన్యుండు చిత్రాంగనా,ధవుఁ
డిచోఁటికి నేగుదెంచె నఁట మద్భాగ్యంబు సామాన్యమే. 163

క. కావున మన మెదురుకొనం
గా వలయు సమస్తసైనికవ్రాతముతో
నీ విందుకుఁ దగుయత్నము
గావింపుము వెస బ్రభాతకాలంబునకున్. 164

తే. అనుచు సేనాని వీడ్కొల్పి యర్ఘ్యభంగి
జనపతుల నెల్ల నిజనివాసముల కనిపి
సవనహయము సాహిణులవశంబుఁ జేసి
యంతిపురమున కరిగె భూకాంతుఁ డపుడు. 165

వ. అంతం బ్రభాతసమయం బగుటయు నకుఁ మారవగుండు
సముచితప్రకారంబున మేలుకని కాల్యకరణీయంబులు
సర్వంబు నిర్వర్తించి వివిధమణిభూషణాంబరమాల్యాను
లేపనంబుల నలంకృతుం డై నిఖిలసామంతమంత్రిపురో
హితాదానేకహితజనంబులు పరివేష్టింప నాస్థానమండపంబునకు
వచ్చి హయాధిరోహణంబు సేయునెడ గంచుకిజనంబు
లంతంత ముందఱిం గ్రందుకొనుసందడిం దొలంగ జడి
యుచు హుంకారంబులు సేయఁ బుణ్యాంగనానివహంబులు

చల్లులాజాక్షతదూర్వాంకురప్రసూనంబు లంగీకరించుచు
వందివైతాళికమాగధస్తుతిరవంబులును బ్రచండభేరీమృదంగ
శంఖబిరుదకాహళరవంబులును నపరిమితచతురంగవాహినీ
నివహకోలాహలంబులును నొక్కింత నిగిడి దశదిగంత
రంబులం గడలుకొన బహువిధోపాయనపురస్సరంబుగాఁ
బురంబు నిర్గమించి. 166

సీ. తర్కించి హేమభూధరముఁ దేఁడనికాని
సౌవర్ణవితతికి సంఖ్య లేదు
లక్షించి మలయశైలమ్ముఁ దేఁడనికాని
గంధసారమునకు గణన లేదు
దట్టించి గంధమాదనముఁ దేఁడనికాని
ఘనసారపాళికిఁ గడమ లేదు
చర్చించి రోహిణాచలముఁ దేఁడనికాని
వివిధరత్నములకు వెలితి లేదు

తే. నాఁగఁ దనవీటఁ గల్గునానావిశేష
వస్తువులతోడ నధ్వరాశ్వంబుఁ గొనుచు
వచ్చి వాహంబు డిగ్గి వివ్వచ్చుఁ గాంచి
బభ్రువాహనుఁ డందంద ప్రణతిఁ జేసి. 167

అర్జునుఁడు బభ్రువాహనుని దిరస్కరించుట

ఉ. అప్పుడ మాక్తికాంజలిఁ బ్రియంబునఁ జేయుచు దేవ నిన్నకై
తప్పునఁ జేరె నీహయము తండ్రికి నోర్వక పోదు బిడ్డఁ డే
యొప్పమిఁ జేసె నేనియు ననూనకృపామతి నన్నుఁ జూచి యీ
తప్పుసహింపు మంచు వసుధాస్థలిఁ జాఁగిలి మ్రొక్కెఁ గ్రమ్మఱన్.

ఉ. మ్రొక్కిన నాదరింపక నరుండు వియన్నదిళాపవాక్యముల్
చెక్కొన నాగ్రహం బుడుపలేక కుమారునిఁ దన్నెఁ దన్నినఁ
గక్కస మొంద కాతఁ డవికారత నిల్చిన రాజు లందఱుఁ
గ్రక్కున నాప్తవాక్యములుగా నపు డిట్లని రింద్రసూతికిన్. 169

సీ. తనయునిఁ గృపఁజూడు మనియె సాత్యకి యింత
కలుషింపఁ జనదనెఁ గర్ణసుతుఁడు
హంసకేతనుఁ డిది యవకార్య మని చెప్పె
నీలధ్వజుండు మన్నింపు మనియెఁ
బనిలేనిపని యని పల్కెఁ బ్రద్యుమ్నుండు
కృతవర్త తగ దపకీర్తి యనియె
ననుసాల్వుఁ డనియె భావ్యంబు గా దని యూవ
నాశ్వుఁ డీచంద మపాయ మనియె

తే. మఱియుఁ దక్కినరాజు లందఱును వేన
వేలభంగుల నీరీతి విన్నవింప
నాచరింపక మదిఁ గోప మంతకంత
కడరఁ బార్థుఁడు బభ్రువాహానునిఁ జూచి. 170

ఉ. ముంగలఁ బాఱ తెంచుహయముం గని పట్టి పిఱుందవచ్చునే
నం గని ప్రాణభీతిఁ గదనంబునకుం జొర వైతి వోరి మూ
వంగడ మాట బొంకు మును వైశ్యునకుం గనెఁ బోలు
నిన్నుఁ జిత్రాంగద యన్నఁ బొక్కిపడి యానృపసూనుఁడు
పల్కుఁ దండ్రితోన్. 171

మ. నను నేమన్నఁ గొఱంత లేదు సభలోనం బుణ్యచారిత్ర మ
జ్జననిం దప్పఁగ నాడి తీనికృతికిఁ నైరింపఁగా నేర నా, విన
యం బింతకుఁ దెచ్చుఁ జాలుఁ బలుకుల్ వేయేల నేఁ క్షత్రి

యుం,డనో వైశ్యుండనో చూడు మంచు మగిడెకా సంగ్రా
మసంరంభియై. 172

చ. అపుడు సుబుద్ధిసైన్యముల నన్నిటి నొక్క మొగంబుగా నమ
ర్చి పురికిఁ గానికల్ మగుడఁ ద్రిస్పిజయావహార్ఘుల్లరీమృదం
గపటహారావముల్ దిగిభకర్ణపుటీకుటికాంతరంబులం, దుపహా
తిఁజేయఁదత్కీతుహాదోత్తమమొక్కడఁగట్టఁబంపుచున్.

బభ్రువాహనుఁ డర్జునుసైన్యంబు సైన్యంబు నొందించుట

సీ. కల్పితధ్వజఘంటికామాల్యసముదీర్ణ
హేమశతాంగంబు లేడుకోటు
లొకయర్బుదము మదవ్యాధనిరాఘాట
సన్నాహములు భద్రసామజములు
చటులథాటీసముద్భటమనోజవనిర్ణి
రోధవాహంబు లర్బుదయుగంబు
మూఁడర్బుదములు సముద్యద్భుజాటోప
విజయధౌరేయులు వీరభటులు
తే. క్రందుకొనసైన్యనాయకాగ్రణి ఘటించెఁ
గాక చక్రసమాకృతిగాఁ గపీంద్ర
కేతుబలనాశకుఁధూమకేతు వనఁగ
నాహవభయంకరం బైనమోహరంబు. 174

చ. అనుపమరత్నబంధురము ఘటకనిర్మితముక్త మయూరవా
హనపరిశోభితంబు వివిధాయుధగర్జితముక్త విచిత్రకే
తనరుచిరంబు నైనయరదంబు ముదంబున నెక్కి బభ్రువా
హనుఁడు తదగ్రభాగమున నాయితమై నిలిచెం జలంబునన్.

శా. ఆరీతిన్ నరనాథసూతి కృతజన్యారంభుఁడై నిల్వ నా
సీరస్ఫారబలంబు లొండొరు లధిక్షేపంబు లేపారఁగా
వీరావేశభరంబునం బెనఁగె విద్వేషించి ప్రాక్పశ్చిమా
భోరాసుల్ దలపడ్డచందమున నార్భుల్ మింటితోనంటఁగన్.

మ. చతురంగంబులు నిట్లు మెండుకొనివాచాటోగ్రరేఖాసము
ద్గతి సంధావిధులన్ బరస్పరజయోత్సాహంబు లుప్పొంగ న
ద్భుతవృత్తిం దెగి పోర నుచ్చలితమేదోమాంసమస్తిష్కశో
ణితకీర్ణం బగుచుండె భండన మకుంఠీభూతశస్త్రాహతిన్. 177

క. ఈలీల దుర మొనర్పఁగ
వాలినదర్పమున బభ్రువాహనధరణీ
పాలుండు తేరు గదియం
దోలించి సురేంద్రతనయుతో నిట్లనియెన్. 178

చ. తనయుఁడఁ గాన నీచరణతామరసంబులు భక్తిఁ గొల్చువే
డ్క నరుగుదెంచినం గడవఁగా నటు లాడితి వాడు పెల్లమ
త్తునిశితబాహువిక్రమము చూచుతలంపునఁ గాదె తీర్థ నీ
మనికిత మిప్పు డందుకొనుమా నిజకార్ముకమంచుఁ బల్కనన్.

మ. అనుసాల్వుం డపు డక్కుమారు నెదిరిం చాకర్ణరుక్పుంఖమం
డనుఁడై ఘోరనవాంబకంబులు నిగుడ్పన్ వాని లెక్కింప
కా, తనివిన్మోదం జడి గొల్పె నూఱుశుకపత్రద్యోతశాతా
స్త్రములన్, కినుకన్ వాఁ డవి త్రుంచి తోడన పయిన్ గీ
ల్కొల్పె బాణౌఘముల్. 180

క. ఈచందంబునఁ బటునా
రాచపరంపరలఁ దొరఁగురక్తంబులచేఁ

బూచినమోదుగులకు నెన
యై చేసిరి దుమము త్రిజగబాభీలముగన్. 181

ఆ. అపుడు బభ్రువాహుఁ డనుసాల్వుతేరియు
గ్నిముల సూతు సిడముఁ గార్తకంబుఁ
దునిమి వైచె నాలుగును నైదు నేడు నె
న్మిదియుఁ దోమరముల నదటు మిగిలి. 182

మ. అనుసాల్వుండును నప్డు నూతనశతాంగారూఢుఁడైనిల్చితో
డన సజ్జీకృతచాపుఁడై చటులకాండశ్రేణులన్ బభ్రువా
హనుఁ దూలించిన నాతఁ డెంతయును రోషావేశతంబేర్చివ్రే
కనదస్త్రాహతినాతనిన్ విరథునింగాఁజేసి పె ల్లార్చినన్. 183

క. గద కేలం గొని ధర గ్ర
క్కదలఁగ ననుసాల్వుఁ డెదురుగా నడవ నవ
ప్రదరములు బభ్రువాహనుఁ
డెడనించిన వ్రాలె నాతఁ డెత్తినమూర్ఛన్. 184

వ. అప్పుడు. 185

శా. ప్రద్యుమ్నుం డనుసాల్వపాటునకు నుగ్రంపశ్యుఁడై హేమ
పుం,ఖద్యోతాశుగపంక్తు లేయ నపు డలక్ బభ్రువాహుం
డవి,చ్ఛేదవ్యగ్రమఁ బేర్చి తత్తనువు ముంచెఁ బాణవర్షం
బునఁ,సద్యోమగ్నముగా ననంగుఁ డగుటన్ స్వాభావికా
ర్థంబుగన్. 186

మ. గురుదర్పోద్ధతి నిట్లు మత్స్యములు గీల్కొ నేయఁగా శౌర్యవి
స్ఫురణాహంకరణంబుకుంటువడి యచ్చోనేదుచందంబునఁ
శరసంవేధితదేహుఁడై నిలిచె విష్వక్సేనసూనుండు సం
గరకర్తవ్యవిచారకృత్యములో మఱచి కింకర్తవ్యతామూఢతన్. 187

క. హరిసూను నిర్విఘంబునఁ
దిరుగుడువడ నేసి మఱియుఁ దీవ్రశకములఁ
నరుని చతురంగసేనల
ను రణంబున బభ్రువాహనుఁడు సమయింపన్. 188

క. కనుఁగొని ప్రద్యుమ్నుఁడు నె
మ్మనమునఁ దెలివొంది విక్రమంబునఁ దను నొం
చినయట్లు బభ్రువాహను
తనువును నస్త్రముల నొంచెఁ దద్దయు నలుకన్. 189

వ. మఱియును. 190

శా. తత్సేనానివహంబు నుద్ధతబలోత్సాహంబునం బూతనా
జిత్సూనుండు కఠోరసాయకములం జెండాడ నాపుంఖవి
ద్ధోత్సేధోగ్రకబంధకంఠబిలనిష్ఠ్యూతాస్రధారామిళ
న్మేదశ్శోణితకర్దమదుర్దినం బగుచుఁ గాన్పించెఁ రణంబయ్యెడన్.

సీ. వడి బిఱ్ఱి దిరిగి మ్రొగ్గెడుమదావళములుఁ
దోన రూఢినయోధోరణులును
బల్యాణములఁ గ్రిందఁ బడిన రాహుత్తులుఁ
గూలి విజ్జునఁ దన్ను కొనెడుహారులుఁ
బొరపు దప్పినరథంబులసమీపంబునఁ
జక్కనరథిరథ్యసారథులును
బొలిసినవీరయోధులుఁ జెంత దుముకైన
చక్రాసిధనుర్గదిసాధనములుఁ

తే. జింపు లైనమైమఱువులుఁ జిద్రుప లైన
సీసకంబులు నలి యైనచిందములును

క్రుంపు లైన చామరములుఁ దునుక లైన
తోడఁపులును గల్గి సమర మత్యుగ్ర మయ్యె. 192

క. అప్పుడు చతురంగంబుల
కుప్పలు కులగోత్రగరిమఁ గొంచె పటుపఁగా
నుప్పొంగి మానసంబులఁ
గప్పరపడి భూతములు జిఘాంసాపేక్షన్. 193

చ. అలమి గజాశ్వమర్త్యకుణపావలి నంకములం దమర్చి తి
త్తొలిచి పృథూరుజానుజఘనోదరపార్శ్వభుజాంతరంబులక్
గలపలలాదులం దనిసి కర్పరముల్ బలితంపుఁగోఅలం, బెళ
వెళనొక్కి లోమెదడు పీల్చి మదంబునఁ జొక్కియాడుచున్.

వ. మఱియును. 195

సీ. నృకబరంబు లే మింటికి వైచి కందుక
క్రీడ వర్తించు డాకిని యొకర్తు
దంతిదంత మ్మలాతముగఁ ద్రిప్పుచు నాడుఁ
జోపదంబులకుఁ బిళాచ మొకటి
యజినంబు చెఱుఁగుగా నభినయించుచు దేశ
పాత్రయై యొకప్రేత పాత్రలాడు
భుజమునఁ గూబరంబు ధరించుకొని సోలు
దరిబేసి యగుచు బేతాళుఁ డొకఁడు

తే. భూతగణములు కరతాళములు ఘటింపఁ
జిత్రగతి నోర్తు చకచకరుంకృతులకుఁ
గొనుదువాళుల నఖిలదిక్కులు చలింపఁ
దాండవం బాడు నటభైరవుండుఁ బోలి. 196

చ. అది గని బభ్రువాహుఁ డభియాతికి నడ్డముగా వడిఁ రథం
బు దటీమి నిష్ఠురాంబకసముత్కరములో నిగిడింప గూఁటిలో
నొదిఁగిన కూబచందమున నుండియు నమ్ములు వో విదిర్చి మి
న్నదరఁగనార్చి చండవిశిఖావలి నాతని నొంచెఁ గ్రమ్మఱన్.

ఉ. నొంచుట బొంకుగా నతఁడు నూల్కొని కృష్ణతనూజుఁ డె
క్కఁగాఁ, ద్రుంచె రథంబు లిర్వది యదుప్రవరుండును బభ్రు
వాహుఁదో,రంచితవిక్రమంబు గొనియాడుచుఁ దా నరదంబు
లేయుచో, నెంచ నశక్యమయ్యె నతఁ డెక్కఁగఁ ద్రుంచిన
తేరు లేరికిన్. 198

ఉ. ఈసరవిం బరస్పరజయేచ్ఛల వెండియు దివ్యబాణవి
న్యాసపటుప్రహారకరణంబులఁ జక్రగదాపరశ్వథ, ప్రాసకృ
పాణఖేటములఁ బట్టి పెనంగిరి బాహు శౌర్యముల్, త్రాసు
నఁ దూఁపవచ్చు ననఁ దక్కువ యెక్కువ లేక యిద్దఱున్.

క. క్రోధాగ్నిజ్వలితశిఖా
యూధంబులు వెలికి నెగయుచున్న కరణి న
య్యోధవరులతనువుల నని
రోధక్షతజోగ్రనిర్ఝరులు గనుపట్టెన్. 200

క. నిండినమూర్ఛ ధృతకో
దండనమతోత్కటిభూషితశిరోధులతో
నుండునెడ బభ్రువాహుఁడు
గాండివగుణరావబోధకరనుతిఁ దెలిసెన్. 201

తే. అట్లు తెలివొంది బభ్రువాహనుఁడు పాండు
తనయుఁ గదియంగ నరదంబుఁ దటుముకొనుచు

వచ్చునప్పుడు రాఘువేశ్వరుఁడుఁ గుశుఁడుఁ
గయ్య మొనరింపఁ గడిసిన ట్లయ్యె ననిన. 202

క. విని వినయంబున ని ట్లని
జనమేజయనృపతి పల్కఁ జైమినిఁ గని నం
దనుఁ డైనకుశునితో నె
ట్లని చేసెను రామచంద్రుఁ డని యడుగుటయున్. 203

మ. కరుణాపూరితనేత్ర దారుణరణత్సౌనిర్భరక్షాత్ర బం
ధురసాలద్రుమచైత్ర నిర్దళితశత్రుక్షేత్ర రామాదిభూ
వరచారిత్ర నిరంతరోత్సనరణద్వాదిత్ర రామాసము
త్కరసమ్మోహనగాత్ర విశ్వజగదేకచ్ఛత్ర భాగ్యోన్నతా.

క. క్షితినుతమీసరగండా
ప్రతివీరపురోపకంఠ బహువిధఖురళీ
గతచతురతురగరింఖో
ద్ధతధూళీపాళిచుళుకితబ్రహ్మాండా. 205

స్రగ్విణి.—
రాజవంశాగ్రణీ రాజచూడామణీ
యాజిలక్ష్మీకరోదద్విలాసక్రియా
వీజనాకారపృథ్వీవరావాంకభృ
ద్వైజయంత్యంశుకోద్వర్తితార్కాంశుకా. 206

గద్యము.—
ఇది భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్య
పుత్ర వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైనజైమిని
భారతంబునం దశ్వమేధపర్వంబునం బంచమాశ్వాసము.

శ్రీ

జైమినిభారతము

అశ్వమేధపర్వము, షష్ఠాశ్వాసము



రామాయణభారత
చారుతరకథాసుధాప్రసన్న మనగపం
కేరుహా యసమానజయ
శ్రీరుచిరనివేశ నారసింహామహీశా. 1

వ. అవధరింపుము జైమినిమునీంద్రుండు జనమేజయనరేంద్రున
కిట్లనియె. 2

శ్రీరామచరిత్రము

క. భూనాథ కుశలవోపా
ఖ్యానం బఘుపవనలేలిహానము శ్రేయో
ధానం బా శ్రీభక్తిని
ధానం బది వినుము సావధానత మెఱయనన్. 3

సీ. తండ్రిపంపునఁ జతుర్దశవత్సరంబులు
రాముఁ డరణ్యమార్గములఁ దపము
గావించి కదనరంగమున రావణకుంభ
కర్ణాదికుటిలరాక్షసులఁ దునిమి

చటులాగ్ని ముఖమున జానకిఁ జేపట్టి
యనుజన్ముఁడు విభీషణార్కతనయ
జాంబవత్సుముఖవృకోదరవీరులుఁ గొల్చి
రా నయోధ్యానగరంబుఁ జొచ్చి

తే. పౌరు లెదురుకొనంగఁ బుష్పకము డిగ్గి
యావసిష్ఠున కర్థి సాష్టాంగ మెఱఁగి
తల్లులకు మ్రొక్కి తనకు వందన మొసర్చు
భరతశత్రుఘ్నులను భుజాంతరముఁ జేర్చి. 4

క. అంతట రఘునాయకుఁడు సు
మంత్రుఁడు మొదలైనముఖ్యమంత్రివరులహృ
త్సంతాప ముడుగ నాయా
యంతరముల గారవించు నాసమయమునన్. 5

క. పెనిమిటివి యోగమునకుఁ
దనయుఁ డడవి కేగుటకు వనరుకౌసల్యా
జనయిత్రి రామభద్రునిఁ
దనయురమునఁ జేర్చి గద్గదస్వర యగుచున్. 6

శా. అన్నా రాఘవ నన్నుఁ గన్నొని వసిష్ఠాదుల్ భవత్సూనుఁ డ
చ్ఛిన్నుం డక్షరుఁ డప్రమేయబలుఁ డచ్ఛేద్యుం డనఁ విశ్వ
సింప న్నాలో నిపుడద్దిశాస్యుఁ గలనఁ మర్దించి నీవచ్చుటం
గన్నారం గనుఁగొంటిఁగాన నిజముల్గాఁ గంటిఁ దద్వాక్య
ముల్. 7

తే. అనిన నంబకు మఱియు సాష్టాంగ మెఱఁగి
రామచంద్రుండు బంధువర్గంబు ననుజ

వర్ణమును గొల్వ నమరేంద్రవైభవమునఁ
బాలనము చేసె సాకేతపట్టణంబు. 8

సీ. పాదపంబులు పుష్పఫలసమృద్ధి వహించె
నఖిలధేనువులుఁ జన్నవిసి పిదికె
జగతీవధూటి రాజన్వతి యై మించె
గత మయ్యె నెచటఁ దస్కరభయంబు
కనరైరి పుత్రశోకము తల్లిదండ్రులు
పాలఁతులవైధవ్యములు దొలంగెఁ
బ్రాణిజాతంబు నిరామయస్థితిఁ బొల్చె
నెల మూఁడువానలు నిలిచి కురిసెఁ
తే. దేనెతలవడఁ బండె ధాత్రీతలంబు
పాదలి ధారణ పోఁకకుఁ బుట్టఁ డయ్యె
నన్నివంకల దుర్భిక్షమడఁగిపోయెఁ
బ్రస్తుతింపంగఁ దగు రామరాజ్యమునను. 9

క. తమ్ములు మువ్వురుఁ దను ని
త్యమ్మును భజియింప గుణయు తమ్మగుపరత
త్త్వమ్ముగతి రాఘవుండు న
యమ్మున జగ మేలె జలధు లవధులు గాఁగన్. 10

ము. ప్రతిభం దొమ్మిదివేల్ శరత్తులు నుతింపఁ ధాత్రఁ బాలించి
ము,ప్పుతుదం జక్కఁదనంబు చాలమికి 'నాపుత్రస్యలోకో
స్తి' యఁ, స్మృతి నూహించి పిత్యాణముక్తిఁ గనలేమిఁ
రామభద్రుండు సం,తతముఁ సంతతిఁ గోరి డెందమున సం
తాపంబునం బొందఁగన్. 11

జనకతనూభవ కంతక
గనుపట్టెఁ బ్రథమగర్భగౌరవ మెలమిఁ
జననీప్రవాసలగ్నం
బున శ్రవణచతుర్థపాదమునఁ జరవేళన్. 12

శ్రీరాములు దుస్స్వప్నముఁ గనుట

నాలుగుమాసము లరుగఁగఁ
దా లక్ష్మణుచేత సీతఁ దడయక గంగా
కూలమున విడువఁ గల గని
యాలో మేలాఁంచి గుండియ తటా లనఁగన్. 13
అరుణోదయమున రాముఁడు
తరముగ సంధ్యాదివిధులు దీర్చినపిదపఁ
గురుఁ డైనవసిష్ఠునితోఁ
జరమనిశావేళఁ గన్న స్వప్నముఁ జెప్పెన్. 14
విని యమ్మునిరాముని తో
నను సీతాగర్భరక్షణార్థము గావిం
పఁ నగుం బుంసవనక్రియ
లను జనకునిఁ బిలువఁబంపు లక్ష్మణుచేతన్. 15
అనుచు నమ్మునివర్యుఁ డానతిచ్చినయట్ల
మిథిలేశుఁ బిలుప సౌమిత్రి బంప
వాస్తుకర్మకులచే వాసుదేవమహర్షి
వినతత్రిగవ్యూతివిస్తృతంబుఁ
గనకసోపానశృంగాటకోజ్జ్వలము గాఁ
బర్జన్యమణిమండపము ఘటింప

సుముహూర్తమున వసిష్ఠుండు రాఘవు సీత
నం దుంచి పుణ్యాహ మైనపిదప
తే. నాజ్యతిలలును జరుహోమ మాచరించి
వెలఁది ధమ్మిల్లమున సూత్రవేష్టనం బ
మర్చి గోధూమయజ్ఞాంగమాలికాయు
గళము గళమున నాగమోక్తముగ సునిచె. 16

శా. భేరీకాహళఝల్లరీమురజగంభీరధ్వనుల్ దిక్కులన్
దోరంబై చెలఁగెన్రఘూద్వహుఁడుసాధుశ్రేణికిం బాయసా
హారంబుల్ కలధౌతపాత్రములఁ బర్యాప్తంబు గావించి నా
నారత్నాళ్వగజాగ్రహారములు దానం బిచ్చె మోదంబునన్. 17

తే. జనకుఁ డవ్వేళ సుతమహోత్సవముఁ జూచి
యలరి తనచేతఁ బరిపాల్య మగుసమస్త
రాజ్యమును దాశరథికి నర్పణము చేసి
చనియెఁ గౌశికసహితుఁడై వనమునకును. 18

క. కాకుత్స్థుఁ డుర్వి సర్వము
నేకాతపవారణముగ నేలఁగ నొకనాఁ
డాకాంక్ష పొడమి జానకి
యేకాంతం బైనవిభున కిట్లని పలికెన్. 19

ఉ. వల్లభ నామదిం బొడమె వాంఛిత మొక్కటి జాహ్నవీతటిక్
దొల్లిటియట్ల తాపసవధూటులతోడుతఁ గొంతకాల ము
త్ఫుల్లవనీవిహారములఁ బ్రొద్దులు పుచ్చెద నన్న రాఘవుం
డుల్లము జల్లనం గలఁగె నొప్పనికోరిక సీత కోరినన్. 20

తే. వరుసఁ గానలఁ బదునాల్గువత్సరములు
తిరిగియును భూమిసుతకోర్కి తీఱకునికిఁ

దొలుతఁ దనకన్న దుస్స్వప్న దోషలతకు
నెలఁతకోరిక ఫలముగా నిశ్చయించి. 21

క. కానిమ్ము ని న్నవశ్యము
గా నంపెదఁ గాని రేపు కదలు మనుచు న
బ్భానుకులేశుఁడు లోనికి
జానకి వీడ్కొలిపి తన్నిశామధ్యమునన్. 22

శ్రీరాములు చారులచేఁ బౌరులవృత్తాంతంబు దెలియుట

క. పౌరులవృత్తాంతంబులు
చారులచేఁ జిత్తగింప సమయం బని దా
వారికుఁడు చెప్ప విని రఘు
వీరుఁడు పిలిపింప వచ్చి వినమితు లైనన్. 23

క. ఇనకులుఁడు గూఢచారులఁ
గనుఁగొని యీ ప్రొద్దు మత్సకాశంబునకుం
జనుదెంచినార లేమే
వినఁబడియెనె పురములోన వింతలు మీకున్. 24

క. దూతలు సత్యముఁ జెప్పుఁడు
నాతోఁబుట్టుగుల నైన న న్నైన ధరి
త్రీతనయ నైన వేఱొక
రీతిగ నాడరు గదా పురీజను లనినన్. 25

క. శ్రీరామ నీవు సాక్షా
త్తారకమంత్రాధిదేవతవు నిను నర్థిం
బేరుకొనువారు దురితవి
దూరు లనిన నిన్ను నాడుదురె పురజనముల్. 26

క. కలుషములు నిన్నుఁ దలఁచిన
నిలువున భస్మమయి పోవు నేఁ డెవ్వలనఁ
దొలఁగనిపాపము వినఁబడె
నలికెఁ బ మది విన్నవింప నశుభం బగుటన్. 27

చ. రజకి యొకర్తు నాథుఁడు తిరస్కృతిఁ జేసినఁ బుట్టినింటి కే
గ జనకుఁడాత్తజం గని జగజ్జనగాత్రమలీమసాంశుక
వ్రజములు శుద్ధి సేయునిజవంశము మైల వడఁగఁ జేసి తిం
టికిజగడ మింటిలోనె హావణింపక నీ విటు లొంటి వచ్చుటన్.

చ. అని తనకూఁతుఁదోడ్కొనుచు నల్లునియింటికి నేగమామఁజూ
చనలములోన నె య్యలికినట్టుల మండుచు నిల్లు వెల్లి నాల్
దినములు నేఁడు నాకడకుఁ దెచ్చితి వే నలరాఘవుండనే
దనుజగృహీత సీతఁ దనదా రని క్రమ్మఱిఁ దెచ్చి యేలఁగన్.

సీ. అనుచు నన్నీచాత్తుఁ డాడుదుర్భాషలు
విని కర్ణములు మూసికొనుచు నచట
నిమిషమాత్రం బైన నిలువ కమ్మడివేలు
తలవంచుకొని పోయెఁ దనయఁ గొంచు
మలినాంబకాంబుకళ్ళలయవాగూచ్ఛిష్ట
కుక్షింభరులయందు గుణము లరయఁ
గలవె యైనను విన్న కార్యంబు గాన దే
వర కిప్పు డెఱిఁగింప వచ్చు టనిన

తే. గుండె నీఱుగ నవిసి కాకుత్స్థవర్యుఁ
డెట్టకేలకు ధైర్యంబు మట్టుసఱిచి
చారపురుషుల నంపి తచ్చరమరాత్రి
గడపె నొక బ్రహ్మకల్పంబుఁ గడపి నట్లు. 31

శా. ఆలోనన్ భరతాదిసోదరులు నీవాపేక్ష రామక్షమా
పాలుం గొల్వంగ వచ్చి కర్ణపరిపాకాపథ్యగ్రలోకాపవా
దాలాతగ్రథితాత్తరుక్పిశునలోలాపాలలాపంగథా
రాళాశ్రుప్రవిలిప్తగండఫలకోరస్కాక్ష విలోకించుచున్. 31

ఉ. ఎన్నఁడు లేమి నేఁ డిసకు లేళ్వయుఁ డేనికతంబొ బాష్పసం
ఛన్న ముఖాబ్జుఁడై ఘనవిషాదముఁ బొందుచు నున్న వాఁ
డు విద్వాన్నుతశీలుఁ డెంతదురవస్థకుఁ దావల మయ్యె నం
చుఁ దా,రన్నపదాబ్జముల్ గదిసి యంచలు సాఁగిలి మ్రొక్కి
లోఁగుచున్. 32

క. నీయంఘ్రిసేవ సకల
శ్రేయోమూలముగ నెఱిఁగి సేవింపంగా
మాయెడ నిపుడేమియు దయ
చేయవు నే మేమి తప్పు చేసితి మనినన్. 33

శ్రీరాములు సోదరులతో జానకి నెడఁబాసెద ననుట

క. వారలతో రఘువరుఁ డనుఁ
జారులవాక్యము లు చెప్పి సడిఁ బొందెను సీ
తారమణి లోకమున దు
ష్పూరుషచే నిందఁ బొందు శ్రుతియుం బోలెన్. 34

తే. అశనిసంకాశ మైనలోకాపవాద
భయము డెందంబు వ్రక్కలింపంగఁ దొడఁగె
సాధ్వి యగుసీత విడిచెద జననభీతి
యోగపురుషుండు మమకార ముడిగి నట్లు. 35

తే. అనిన భయకంపితస్వాంతుఁడగుచు భరతుఁ
డనియె నిట్లానతీఁ జూతురయ్య బుధులు
కపిలఘటియించి యస్పృష్టిగలనె ననుచు
దారుణాటవి విడుచునె దయఁ దొఱంగి. 36

సీ. అదిగాక లంక దశాస్యునిఁ బొరిగొన్న
వెనుక బ్రహ్మాదులు వినుతి సేయఁ
బిచ్చులోఁ జొచ్చి నిల్చినమహీసుతఁ జూచి
యీనాతి తగకోడ లైనకతనఁ
గనఁ గల్గెఁ బుణ్యలోకము లట్లు గాకున్న
సుతశోకమృతులకు సుగతి గలదె
యనుచు వానరసేన వినుచుండ నాడఁడే
మనతండ్రి దశరథక్ష్మాతలేశుఁ

తే. డలఘుచారిత్ర యిక్ష్వాకుకులపవిత్ర
జనకపుత్రిక నికటనైజనన నకట
చటులపక్షిమృగాహితాక్షసవిహార
విషమకాంతారమున నెట్లు విడిచె దనిన. 37

క. ఇనకులునితోడ లక్ష్మణుఁ
డను నపు డాలోకమాత నాడుదురాత్మా
దునుమక జానకి విడువం
జనునే యన నట్ల పలికె శత్రుఘ్నుండున్. 38

చ. అనుటయు రాఘవుండు భరతాదుల కిట్లను సీత లోకపా
వని యగు నికషైమైన నపవాదము పుట్టినచోట రాజ్య మై
నను ననుజన్మపుత్ర లయినఁ హితుఁ డైన మదీయదేహమై
నను గణుతింపఁగాఁ దృణకణం బన జానకిఁ జెప్ప నేటికి

క. మనువంశజాతులై మను
చనిహరిశ్చంద్రముఖ్యజగతీశులవ
ర్తనములు కీర్తులచేతన
కొనియాడఁగ వలసెఁ గాదె గుఱుతుగ నిపుడున్. 40

క. కావున యశోవిహీనులు
జీవన్మృతు లగుట కేమి చెప్పఁగ నిందల్
రావచ్చినచోఁ దనువులె
పోవిడుతురు తొంటిభూమిభుజు ల ట్లగుటన్. 41

క. మంగళచరిత్ర యగుసీ
తాంగన నపవాదభీతుఁ డగునాకుఁ దగ్గి
పంగ నగు నేఁడు దుష్టభు
జంగము తన ప్రాఁతకుప్పసం బూడ్చుగతిన్. 42

తే. అనిన రాముని తెగువఁ గన్గొని భయమున
భరతశత్రుఘ్ను లేగి రప్పటికిఁ దలఁగి
యన్నదుఃఖాంబునిధిమగ్నుఁ డగుటఁ దెలిసి
యుండె నావేళ సౌమిత్రి యొక్కరుండు. 43

క. ఆరామునఁ డపుడు లక్ష్మణుఁ
జేరఁ బిలిచి విడిచిరమ్ము సీతను గంగా
తీరమున విడువవే నసి
ధారఁ నాశిరమునఁ దునుము తమ్ముఁడ వేగన్. 44

క. జానకిఁ గానల కనుపం
గా నగుపాతకము నీకుఁ గా ఁబది నా కౌఁ
గాని చనుమన్నఁ దోరము
గా నిట్టూర్పులు నిగిడ్చి గమనోన్ముఖుఁడై. 45

లక్ష్మణుఁడు సీతాదేవి నరణ్యమునకుఁ గొనిపోవుట

సీ. అన్నకు మ్రొక్కి రథారూఢుఁడై త్రోవఁ
దఱచుగా దుర్నిమిత్తములు గనుచు
వైదేహిమందిరద్వారదేహళి శతాం
గము డిగ్గి సీతపాదముల కెరఁగి
తలవంచుకొని భవద్భర్త నీకోరికఁ
జెల్లించెఁ గదలి విచ్చేయు వేగ
ననిన నీరాత్రిఁ దన్నలవోక వేఁడినఁ
జన విచ్చి నిన్నుఁ దోడనిపె ననుచు

తే. నలరి రామునిమణిపాదుకలు మునీంద్ర
కన్యలకు నర్ఘ్య మగురత్న ఖచితభూష
ణాంబరసుగంధములును మేలైనవివిధ
భక్ష్యములు నేర్చి యరదంబుపై నమర్చి. 46

శా. ఆసీతాంగన యత్తలం గదిసి సాష్టాంగంబుగా మ్రొక్కియ
క్కాసల్యం గని నాదుకోర్కి నెఱపం గాకుత్స్థుఁ డంపెఁ
సుమి, త్రాసూనుం బయనంబు చేసి దివిషద్గంగావసన్మానికాం
తాసందోహముఁ జూడఁ బోయెదఁ బ్రమోదం బార మీ
రంపినన్. 47

చ. అన విని కోసలాధిపవరాత్మజ జానకిఁ జూచి యెట్టుగాఁ
జనియెదవమ్మ కంటకవిశేంకటసంకటఘోరకాననం
బునకు భవన్ముఖాంబురుహముఁ రదనచ్ఛదముఁ మలీమసం
బును గడునీరసంబు నయి పోల్పఁ జేఁబోవుటగాదు నావుడున్.

క. వనవాసియుఁ గంటకమ
ర్దనుఁడును నగుదాశరథి నిరంతరమును నె
మ్మనమున నుండఁగ రా నే
ర్చునె యశుభము లెందు మీకరుణ గలనాకున్. 49

తే. అనుపుఁ డిఁక మీమనమ సంధియంబు దక్కి
యని మహీజాత యత్తల కర్థి మ్రొక్కి
పెనఁచి పయ్యెద నీవితో బిగియఁజెక్కి
హరితపూటకయుతమైనయరద మెక్కి. 50

క. చనుసమయమున సుమిత్రా
తనయుఁడు సంజాతగద్గదస్వనుఁడై సూ
తునిఁ జూచిపలికె వేగం
బునఁ దోలుము హరుల రథము పోవలె ననినన్. 51

శా. ఆతం డిట్లను నాకు నశ్వహృదయం బీమూలచూడంబు వి
జ్ఞాతం బీశుగతిన్ సమగ్రబలజన్యక్షోణులం బో నమ
జ్జాతుల్ మా కగుఁ గాని భావిదురవస్థల్ గాన కేతెంచు నీ
సీతా తన్వి భరింపఁ జాల మని వంచెన్ జంచలప్రోథముల్.

తే. ఐన నానేర్పుఁ జూడు మీ వనుచు సూతుఁ
డలమి వలకేలఁ గందంబు లప్పళించి
సమరసముఁ జూపి నెఱియఁ బగ్గములు వదలి
సైంధవంబుల ఛేయని చబుకుసేయ. 53

ఉ. స్యందన మప్పు డప్పురనిషద్యలు లీల నతిక్రమించుచో
ముందట నడ్డగించి మృగముల్ గలఁగంబడె జంబుకంబు లా
క్రందన మార్తిఁ జేసె నవి గన్గొనుచుం దనదక్షిణాంబక
స్పందన మాటకున్ బెగడి జానకి లక్ష్మణుఁ జూచి యిట్లనున్.

జానకి మార్గమున దుశ్శకునములు కనుట

ఉ. బెట్టుగ దుర్నిమిత్తము లుపేతము లయ్యెడు నామనంబు చే
పెట్టి కలంచినట్లు దురపిల్లెడు ధైర్యముల నూఁచముట్టుగాఁ
గొట్టినశౌర్యధుర్యనకుఁ గోసలరాజతనూజనెయ్యపుం
బట్టికి రామభద్రునకుఁ బైపయిఁ జేకుటుఁగాక భద్రముల్.

సీ. దండకావనజనస్థానమం దెవ్వాఁడు
ఖరదూషణాదిరాక్షసులఁ దునిమె
నెలయించుకొని పోవ నెవ్వాఁడు పోనీక
తటిమి మారీచుమస్తకముఁ ద్రుంచె
నగములు పఱపించి నడవఁగా జలరాశిఁ
గట్టించె నెవ్వాఁడు కపులచేతఁ
గలన రావణకుంభకర్ణాదుల వధించి
కాచె నెవ్వాఁడు లోకత్రయంబు

తే. నవ్విభీషణవైరనిర్యాతనుండు
రామచంద్రుండు శరణార్థిరక్షకుండు
ప్రజలువొగడ నాచంద్రతారకముగా న
యోధ్య సుఖలీలఁ బాలించుచుండుఁగాత. 56

ము. అనుచుంజానకి కొంతద వ్వరిగి యాహ్లాదంబు రెట్టింపఁగాఁ
గనియెఁ సప్తశతప్రవాహముఖజాగ్రత్తీరభూజాతపు
ష్పనవామోదసుగంధిశంబరధర ప్రాజ్ఞీరధిఁ లోకపా
వనభాగీరథిఁ జక్రపత్రజమరుద్వాచాలవీచీరథిన్. 57

క. కని మ్రొక్కి వకులతిలకా
మ్రనమేరు ప్రియక మేదురం బైనదరిఁ

జనకతనూజ సుమిత్రా
తనయుఁడు మునుగా రథావతరణము చేసెన్. 58

క. కువలయమనోజ్ఞయును స
త్కవిసేవితయును సుధాప్రకాశయు నై రా
ఘవకీర్తిఁ బోలుజాహ్నవి
నవనిజ గని ధన్య నైతి నని కొనియాడెన్. 59

క. ఇరువురు నపుడు సనావిక
తరి నవలికి దాఁటి యూరుదఘ్నజలాభ్యం
తరమునఁ గ్రుంకిడి రుచిరాం
బరములు ధరియించి విపినమార్గోన్ముఖులై. 60

క. కంఠీరవముఖవివరా
కుంఠకఠోరారవాతిఘూర్ణితనిహతో
త్కుంఠేభగహనమహాదుప
కంఠము వైదేహి తఱిసి కళవళపడుచున్. 61

ఉ. సంకటవంశదంశకటురుంకృతులున్ నిబిరీసరిఘ్నిక్కా
ఝంకృతులుం బ్రచండమదసింధురఘీంకృతులున్ మృగద్విష
ద్భాంకృతులున్ జనశ్రుతిపదంబులు వ్రక్కలుసేయ వేల్లితా
తంకనివేశదీనలపితంబుల లక్ష్మణుతోడ నిట్లనున్. 62

సీ. ప్రాచీననీరసారణ్యంబు గాని యో
గ్యతపోవనశ్రేణి గానరాదు
వికటోగ్రఖరకంటకకుడుంగములు గాని
కర్మందిమత వాటి గానరాదు
నెగయుదావాగ్ని క్రొంబొగపెల్లు గాని యు
ద్ధతహోమధూమంబు గానరాదు

శరభగండకసింహశార్దూలములు గాని
మానిరాట్సంతతి గానరాదు
తే. కఠినపాషాణదుర్ధర్ష కాపథంబు
గాని నడయాడుమార్గంబు గానరాదు
దాశరథిఁ బాసినట్టిదుస్తరపుఁబాప
కర్మ రాలికి నవి యేల గానవచ్చు. 63

లక్ష్మణుఁడు సీతకు రామాజ్ఞ నెఱిఁగించుట

మ. అని సంతాపము నొందుసీతఁ గని ధైర్యం బేది సౌమిత్రి వా
ల్చిననెమ్మోమున బాష్పముల్ దొరఁగఁదల్లీనేఁడు లోకాపవా
ద నిమిత్తంబున రాఘవుండు నినుఁ గాంతారంబులోడించి ర
మ్మని యత్యంతకృపావిహీనుఁడగున న్నంపెఁ యథార్థంబనన్.
క. ఆతీవ్రభాషణము విని
సీతాతన్వంగి సొమ్మసిలి వ్రాలె ధర్ణి
క్షితలముమీఁద జంఘా
వాతాహతిఁ బడినపుష్పవల్లికఁ బోలెన్. 65
క. అపుడు సుమిత్రాతనయుఁడు
విపులాసుతఁ జూచి మిగుల వెఱచి నిజభుజా
గ్రపటాంచలమున విసరుచు
నుపచారము సేయఁ దెలివి నొందకయున్నన్. 66
క. ఏ నెపుడు రాఘవునిసే
వానిరతుఁడ నైతి నేని వసుధాసుత స
ప్రాణ యయి బ్రతుకుఁ గా కనఁ
గా నలమినమూర్ఛ దేఁటి కనుఁగొని భీతిన్. 67

ఆ. ఎలుఁగు రాలుపడఁగ నిట్లనుఁ బదునాలు
గేండ్లు రాఘవుండు నీవు న న్న
రణ్యభూములందు రక్షించి నేఁడు కా
అడవి నెట్టు లొంటి విడిచె దన్న. 68

సీత తనదురవస్థ లక్ష్మణునితోఁ జెప్పి శోకించుట

చ. మఱఁదులలోన నెన్నఁగలమాన్యుఁడ వావనదండకోర్వఁబ
ల్దిఱఁగులఁ బర్ణశాలలను దియ్యనిపండుల నేర్చి పెట్టుటల్
మఱచినదాననే యకట లక్ష్మణ యీయెడ నప్రసిద్ధికిఁ
బిఱుకులు గాని భానుజవిభీషణు లుండఁగ నీకు నర్హమే. 69

క. పోరానికర్మబంధము
కోరికయై చుట్టు ముట్టుకొనఁ గా కిపుడుం
గారణము లేక రాఘవుఁ
డారణ్యకోణిఁ బాఱనడుచునె నన్నున్. 70

సీ. విపులబాహాశక్తి విఱిచెఁ బురారికో
దండంబు నానిమిత్తంబకాదె
చలపట్టి దైతేయశాంబరీమృగమును
స్తముఁ ద్రుంచె నానిమిత్తంబకాదె
పాథోధి గిరులచే బంధించి కపిసేన
ఁాటించె నానిమిత్తంబకాదె
కదనరంగమున జగద్రోహిఁ బంక్తికం
ధరుఁ గూల్చె నానిమిత్తంబకాదె

తే. యట్టిరాముఁడు తాన న న్నడవిలోన
డించి రమ్మని నిన్నుఁ బుత్తెంచె నట్ల

తీర్చితివి నీవు నన్నప్రతిజ్ఞ నెఱియఁ
బొమ్ము తమ్ముఁడ సాకేతపురమునకును. 71

ఉ. దీక్షితుఁ డైనకౌశికుఁడు దేరఁగ నాఁడు వివాహవేళ నా
లక్షితకాకపక్షసమలంకృతముఁ నవరత్నకుండల
ప్రేక్షితముఁ సుధాకిరణబింబనిభంబు విశాలపుండరీ
కాక్షము నైనరామునిముఖాంబుజ మెన్నఁడుఁ బాయ
దాత్మలోన్. 72

క. ననుఁ బాసి విరహతాపముఁ
గొని తీఁగలఁ గౌఁగిలించుకొనె నఁట నేఁ డ
వ్వానవల్లులలోనన న
న్ను నునిచెనఁట రాముఁ డేమనుదు దైవంబున్. 73

తే. అత్తలకుఁ గేలు మోడ్చితి ననపరాధ
పూర్ణగర్భిణి యని మనంబున గణింప
కడవిఁ ద్రోయించె ననుఁ రాముఁ డనుము చనుము
వత్స నిర్విఘ్నమగుఁగాక వర్ష్మునిన. 74

క. కనుమలె పుణ్యాశ్రమములు
నిను రక్షింపుదురు థారుణియు జాహ్నవియుఁ
వనదేవతాసమూహము
నని యూఱడఁ బలికి డెంద మలమటఁ బొందన్. 75

చ. వలగొని భక్తితో నెరఁగి వంచినమోమున బాష్పపూర
ముల్,దలముగ రామునాజ్ఞకుఁ గలంగుచుఁ బోవ మహీజ
లక్ష్మణుం,బలవ్రుచుఁ జూచు చుండెఁ బశుపాలకుఁ డుద్ధతిఁ
గొంచుబోవఁ బెన్దలుగునఁ జికిలి హోమగవి తర్ణకముం
బొరిఁ జూచు కైవడిన్. 76

ఉ. తేరు హుటాహుటిం గదలి దృష్టి కగోచరమై యయోధ్య
కుఁ, జేరె నరణ్యరోదనము చేయుచు నమ్మిథిలేశపుత్రి మా
ర్ఛాకరభసంబునఁ ధరణి వ్రాలె మృగావలితో నుపాంతకా
సారవిహంగము.ల్ తదుపచారవిధుల్ ప్రకటించుచుండఁగన్.

ఉ. ఆకడకుఁ యదృచ్ఛనిగమాగమశాస్త్రకథారహస్యశి
ష్టాకృతకృత్యశిష్యపరిషత్పరివేష్టితుఁడై మెలంగువా
ల్మీకి మఖక్రియార్థము సమిత్కుశయూపకలాపఖండన
స్వీకృతి నేగుదెంచి పృథివీసుతఁ గాంచి కృపాసమగ్రతన్. 78

తే. అబల యేడ్చినయట్లయ్యె నడవిలోన
నేకతం బిట్లు శోకింప నేకతంబొ
యనిన నమ్మానిసాధువాక్యము నిదాఘు
తప్తకేకిని కబ్దశబ్దమును బోలె. 79

ఉ. ఉల్లము చల్లఁ జేసినఁ గృశోదరి తెప్పరి వీడియున్నఁ ద
మ్మిల్లముఁ జక్కదోఁపుకొని మెల్లన యే మిథిలేశపుత్రికన్
వల్లభుఁ డైనరాముఁ డపవాదభయంబున మోహటించి నా
కల్లనిజంబుఁ జిత్తమునఁ గానక కానలఁ ద్రోచె నిగతిన్. 80

— వాల్మీకిమాశ్రమంబున సీత కుశలవులం గనుట —

ఉ. కొంచక యీశరీరమునకుం దెగఁ జూచిన భ్రూణహత్య సి
ద్ధించు నిజంబు గావున మదిం గడుసాహసకర్మముల్ విస
ర్జించితి నాపురాకృతవిశేషమునన్ నినుఁ గంటిఁ గావవే
యంచుమహీజమానిచరణాంబురుహంబులమీఁద వ్రాలినన్.

మ. వగలం దూలఁగ నేల సాధ్వి విను మే వాల్మీకి మీతండ్రికే
మిగులం బూజ్యుఁడనై చరింతు నెపుడున్ నేఁ డెల్లిటన్

శౌర్యపాఁగులం బుత్రుల నిద్దఱుం గనెదు గర్భఖేదములు
చేయునీ, తెగువల్ సేయఁ దలంతురే యని ధరిత్రీపుత్రి
నూరార్చుచున్. 82

క. జననీ లెమ్మని వాల్మీ
కి నిజాశ్రమమునకు జానకిం దోడ్కొనిపో
యి నిజోటజాంతరంబున
కనిచి తపస్వినుల నరయుఁ డని నియమింపన్. 83

క. మునిభామ లవ్వధూమణి
ననవరతప్రసవఫలసమాకీర్ణనివా
తనివేశవివృతకృష్ణా
జినముపయిఁ విశ్రమింపఁ జేసి యడలుతోన్. 84

సీ. కాఁడినవిషకంటకములు మెల్పునఁ బుచ్చి
తను పెచ్చుపాదపద్మములు గాఁచి
కలదులే దనుపాటి గానూనె యొకింత
పంకించి తలచిక్కుఁ బాపి ముడిచి
తఱచుగాఁ జెక్కుటద్దములనోడిక లైన
కన్నీరు దుడిచి మొగంబుఁ గడిగి
పారలాడఁ బెంధూళి బ్రుంగినవలు వ్రూడ్చి
పలుచని నూత్నవల్కలముఁ గట్టి
తే. వ్రూఁటవ్రూఁటకు సుపచారములు ఘటింప
మునివతంసంబు వాల్మీకి యనుదినంబుఁ
గథలకారణమునఁ బ్రొద్దు గడప సతికి
నెలలు తొమ్మిది పరిపాటి నిండుటయును. 85

క. మిహిరునిఁ గూడక పుణ్య
గ్రహమ్ము లయి దుచ్చకేంద్రగములై వెలుఁగన్
విహితశుభలగ్నమున న
మ్మహిపుత్రిక గనియె వరకుమారద్వయమున్. 86

క. దెసలు ప్రసన్నము లయ్యెను
ముసుకుకొనియెఁ బుష్పవృష్టి మురజధ్వని పె
ల్లెసఁగె దివి శుభానిలము లొ
లనె వహ్ని ప్రదక్షిణార్చులం గనుపట్టెన్. 87

క. పుత్రవతి వైతివని భూ
పుత్రిక నగ్గించి నేరుపునఁ బ్రసవవిధుల్
చిత్రించి మునికి మ్రొ ని క
ళత్రము లెఱిఁగింప వటువులం బనుచుటయున్. 88

క. అప్ప కుమారులఁ గనె నని
చెప్పిన వాల్మీకి వచ్చి సీతాసుతులం
గప్పురపడి చూచి మనం
బుప్పొంగి పుటసృక్కృతాగ్నిహోత్రుం డగుచున్. 89

క. అర్చిష్మనగ్ని సన్నిభ
వర్చస్కులఁ గవలఁ గుశలవప్రకరములం
గూర్చి తగ జాతకర్మముఁ
దీర్చి వరుసఁ గుశలవాభిధేయులఁ జేసెన్. 90

శా. నిష్ఠ న్వారికి నబ్దముల్ వరుసఁ బంక్తిం డేగ వాచంయమ
శ్రేష్ఠుం డర్మిలి జాతకర్మమును మ్రొంజీబంధముఁ జేసి వా
సిష్ఠాగ్న్యయహావిర్భవిం దలఁప వచ్చె న్వచ్చి తద్వాసనే
దిష్ఠఘ్నోణిఁ జతుర్విధాన్నములు నుత్కృష్టంబుగా నించినన్.

మ. కలమాన్నంబును నొల్పుఁబప్పుఘృతముఁ గజ్జంబులుం బిండి
వం,టలుఁబొసెంబులు నానవాలు ఫలముల్ నానావిధవ్యంజ
నా,వలులుఁ రాజతపాత్రలఁ మునిసతుల్ వడ్డింపవాల్తికి బం
తులుసాగింపఁగ నారగించిరి మునీంద్రుల్ షడ్రసోపేతముల్.

క. పేర్పుగ భుజించి సుఖసం
తర్పణు లగుమౌనులకు ముదం బలరించెం
గర్పూరఖండతాంబూ
లార్పణములఁ బారితోషికాదులవలనన్. 93

క. ఉదితారుణసితకిరణా
భ్యుదయులఁ గుశలవుల నత్తపోధనుఁ డంతఁ
జదివింప నరితోడుతఁ
జదివిరి నానాపురాణశాస్త్రాగమముల్. 94

క. ధీశక్తి నస్త్రవిద్యా
కౌశలులై మౌని నేర్పుఁగా నేరిచి ర
ద్ధాశరథిసుతులు బహుది
వ్యాశుగసంధానమోక్షణాకర్షణముల్. 95

తే. మౌనిజల్పిత మైనరామాయణంబు
స్వరలయగ్రాహమూర్ఛల సంచుఁ దెలిసి
పాడి రాలాపములఁ ద్రిసప్తకము మెఱసి
కుశుఁడు వీణెయుఁ దాళంబుఁ గొని లవుండు. 96

క. అడవుల మౌనికుమారుల
బడిఁ జని ఫలమూలముల సపర్యలు సేయఁ
గొడుకులఁ జూచి మనంబున
నుడు కించుక దీఱి యుండె నుర్వీసుతయున్. 97

శ్రీరాము లశ్వమేధంబు జేయ నారంభించుట

మ. అనఘుం డంతట రాఘవుండు జను లాహ్లాదంబునం బ్రస్తుతిం
ప నయోధ్యాపుర మేలుచుండి మది నప్పాల స్త్యసంహారజా
తనికృష్టం బగు బ్రహ్మహత్య బలవంతంబైనఁ దద్దోషపం,క ని
దాఘంబు తురంగమేధమని కాంక్షించి యూహించుచున్.

క. తలపోసి తపతి యను భూ
తలపతి హయమేధసస్తతంతువు నిష్ఠ
జలిపి తన బ్రహ్మహత్యా
కలుష మడఁచుకొని ప్రశస్తిఁ గనఁడే యనుచున్. 99

ఆ. అనుజహితపురోహితామాత్యరాజలో
కమ్ము గొలువ నోలగమున నుండి
యావసిష్ఠవామదేవగాలవగాధి
సుతులఁ జూచి పలికె నతులఘణితి. 100

క. హయమేధ మఖిలపాప
క్షయ మని నిగమములు చెప్పుఁ గావున నాకుం
బ్రియ మొదవఁ జేయ నయ్యా
జ్ఞియవిధు లెఱిఁగింపుఁ డన వసిష్ఠుం డనియెన్. 101

సీ. జననాథ బహుదుఃఖసాధ్య మీయశ్వమే
ధంబు తత్క్రతువిధానంబు వినుము
గోక్షీరతనువుఁ గుంకుమశిరోధియుఁ బీత
వాలంబు నసితశ్రవంబు నైన
వీతి నర్చన చేసి విడిచి తద్రక్షకై
యతిశౌర్యధనులఁ దో డనుపవలయు

వేవురుత్తమకులద్విజులు బుత్విజులు గా
వలయు వేర్వేఱ వారలకు నొక్క
తే. గజము నరదంబు భటచతుష్కమును బూజ్య
గోశతంబును నన్నియ ఘూోటకములు
వేయిబారువు లర్థంబు విశదమూ క్తి
కములు నల్తుము వలయు దానముగ నొసఁగ. 102
క. మహి నసిపత్రం బీవ్రత
మహిమాంశుకులేంద్ర దీని కరయఁగ భార్యా
సహితుఁడు గావలెఁ బత్నీ
రహితునకు నుపక్రమింప రా దని పలుకన్. 103
తే. జాతరూపంబుచే మహీజాతరూప
మమరఁ గావించి చేయుదు యూగ మనుచు
మునివరేణ్యునిసమ్ముఖంబునకు సవన
హాయముఁ దెప్పించె విభుఁడు లాయమున వెదకి. 104
క. వరలక్షణశోభిత మగు
తురగముఁ గని మూని విస్మితుం డయి మూల్యా
భరణాదులతో వేవురు
ధరామరుల కపుడు విహితదక్షిణ లొసఁగెన్. 105
ఉ. నేమముతోడ ఘటకవినిర్మితభూమిసుతాసమేతుఁడై
రాముఁడు దీక్షఁ గైకొని విరాజితచామరరత్నకింకిణీ
దామవిచిత్రమాల్యపరిధానకురంగమదాక్షతాదులఁ
దా మఖవాజి నాగమవిధానసమర్చన మాచరించుచున్. 106
క. మిత్రకులాగ్రణి దివిజ
స్తోత్రపరాక్రముఁడు వీరసూఃకౌసల్యా

పుత్రుఁడు రఘుపతి విడిచిన
సత్రహయముఁ బట్టుఁ డుర్వి సాహసు లున్నన్. 197

క. అంచు లిఖించినమణిమయ
కాంచనపట్టంబు ఘోటకంబునొసలఁ గీ
లించి బహువాద్యరవములు
ముంచుకొనఁ బ్రదక్షిణించి మ్రొక్కినవేళన్. 108

మ. శతమన్యుప్రతిమానవైభవముతో శత్రుఘ్నుఁ డక్షౌహిణీ
త్రితయానీకముతో రఘూద్వహునకర్థిఁ మ్రొక్కినఁ గారవిం
చి తగం గౌఁగిటఁ జేర్చి యాహయము నీచె రక్షణీయంబు ది
క్పటిసందోహముతోడుగా హరిహరబ్రహ్మల్ విరోధించినన్.

క. అని వీడ్కొలిపిన నన్నకుఁ
బునఁగ్రణామంబు చేసి పోయెను వేడ్కన్
ఘనవాద్యనినాదంబులు
వినువీథిం బఱచె దిశల వీడ్వడి మ్రోయన్. 110

మ. క్రతుఘోటంబు సమస్తభూములు నిరాఘాటంబుగం జొచ్చి
మారుతవేగంబునఁబోవఁ గొందలు నరేంద్రుల్ డాసి తత్కా
ల సంస్థితజాంబూనదపత్రికాలిఖిత సందేశంబు వీక్షించి యా
నతులై కొల్వఁగ వామలూరుజనరణ్యానిం బ్రవేశించినన్.

క. ఆకాలమున మఖార్థము
నాకుభవుఁడు వరుణపురమునకుఁ జన ధృతస
జ్జీకృతకార్ముకుఁడై లవుఁ
డాకానన మభయ మత్యయము లే కుండనన్. 112

ఉ. ఆమహనీయపావనవనాంతిక నాకసరిత్తటీశుక
శ్యామలకోమలాగ్రయవసస్తబకాభిరతిన్ జనన్ వటు

స్తోమము చూపఁగా లవుఁడు చూచి తదీయలలాటపట్టికా
హేమనవీనపత్రబిరుదాక్షరపంక్తిఁ బఠించె నర్థితోన్. 113

క. మిత్రకులాగ్రణి దివిజ
స్తోత్రపరాక్రముఁడు వీరసూఁకౌసల్యా
పుత్రుఁడు రఘుపతి విడిచిన
సత్రహయముఁ బట్టుఁ డుర్వి సాహసు లున్నన్. 114

క. అని చదివి లవుఁడు రాఘవ
మనుజేశునితల్లి వీరమా తఁట సీతా
జనని కుశలవుల నిరువురఁ
గనియు నకట గొడ్డు వోయెఁ గడపట ననుచున్. 115

చ. కవకవ నవ్వి యజ్ఞతురగంబు మెడం దనయుత్తరీయముఁ
లవుఁడు దవిల్చి మొక్కలమునం గదళీతరువందుఁ గట్టివే
య వటుకుమారు లేటికి నిరర్థకవైరము దీనివెంబడిఁ
జవగతి వచ్చుసైన్యరభసం బదె చూడుము నీవు నావుడున్. 116

క. మునిసుతులు మీరు సీతా
తనయుఁడ నే నెఱుఁగ రాజధర్మము తలఁగుం
డనిఁ బగఱి గెలుతు నొండెను
మొనతలఁ గైవల్యసౌఖ్యముఁ గనుదు నొండెన్. 117

లవుం డధ్వరఘోటకంబు బంధించుట

సీ. అనునంతలోన సైన్యములు భీకరభంగి
నరుదెంచి కదళికాతరువుతోడఁ
గట్టినక్రతుఘోటకముఁ జూచి యెవ్వఁ డీ
తురగంబుఁ గట్టినదుండగీఁడు

నావుడు జానకీనందనుం డను యజ్ఞ
వాహంబుఁ గట్టినవాఁడ లవుఁడ
వలవదు రి త్త నొవ్వకపోం డనీన నవ్వి
సైంధవబంధమోక్షణము సేయఁ
తే. గనలి కరములు శరములఁ దునుఁగ నేయ
నలమి బలములు ముసలచక్రాసితోమ
రములు పరఁగింప నవియుఁ జూర్ణములు చేసె
గౌతమిస్నాత చెఱిచుపంకములకరణి. 118

మ. పరసేన లవుఁ డటు యాశుగములఁ భంజింప శత్రుఘ్నుఁ డ
ల్కారథంబుద్ధతిఁ దోలుకొంచుఁగదియ లక్ష్మించి నిశ్శంకుఁడై
వరమాహేశ్వరమంత్రసంస్మరణగర్వస్ఫూర్తినేసెఁవడిఁ
శరపంక్తిం బరిపంథిచారుతరవక్షంబుఁ గవాక్షంబుగన్.

క. తూలి వెడ డెలసి విస్మితుఁ
డై లవణాంతకుఁడు లవుని నలుక నలికముం
గీలుకొన నేసె నురవడి
నాళీకనిశాతమార్గణత్రితయమునన్. 120

క. తననొసల నాటి నమ్ములు
వనజంబులరీతి మణులవడువున మెఱయం
గనలి కుశానుజుఁ డుద్ధతిఁ
బినతండ్రిం గదిసి రోషభీషణుఁ డగుచున్. 121

చ. ప్రకటధనుర్గుణారవవిసాటితదిక్కు హరాంతరాళుఁడై, యొక
విశిఖంబునఁ సిడము నొక్కశరంబున సూతు నాల్గుసా, యక
ములఁజక్రరక్షకుల నన్నియకాండములఁ రథంబుఘో, టక
ములఁద్రుంచి భల్లమొకటఁ హృదయం బగలించియార్చినన్.

మ. సమరోర్వీ లవణాసురుం దునిమె నేశస్త్రంబు తద్దివ్యబా
ణము వేఱొండుశిలీముఖాసనమునఁ సంధించి యోవత్స మే
గమసంగ్రామముఁ బాసిపో మ్మిది యమోఘుంబేను నీమీఁదిప
క్షమునఁ జెప్పితినన్న నవ్విశిఖముఁ జై తేయుఁ డీక్షించుచున్.

క. భ్రాత కుశుఁ డున్న నిది ని
ర్ధూతముగాఁ జేయు నైనఁ దునిమెద నేనుఁ
మాతల్లి యగుమహీసుత
పాతివ్రత్యంబు ధర నుపాస్యం బైనన్. 124

మ. అని సంధాపరతంత్రుఁడై నిలువ నయ్యస్త్రంబు శత్రుఘ్నుఁడే
సిన నాతం డెడఁ ద్రుంచినఁ జెడక తచ్ఛేషంబు సీతాతనూ
జునికోదండము రెండుగా నఱికి వక్షోభాగముం దూఱఁజెం
దినమూర్ఛఁ ధరఁ వ్రాలె నిశ్చలునిరీతిఁ రక్తసిక్తాంగుఁ డై.

క. భేరీశంఖపటహధ్వ
క్కారావము లపుడు దిఙ్ముఖాతీతము లై
భోరు కలఁగ హతశేషచ
మూరక్షకసింహనాదములు గర్జిల్లన్. 126

మ. తురగంబు న్విడిపించి శౌర్యనిధిశత్రుఘ్నుండు చెంతం గుశా
వరజుం గాంచి యురోవిదారణగరుద్వ్యస్తాశుగక్లేశదు, స్తర
సంతాపముఁ దీర్చి రాఘవునిసాక్షాత్కార మానందనుం, డర
యంగేవలమూర్తిగాఁ డసుచు నథ్యాహారముం జేయుచున్.

క. ఒడల నసలుకొనుసెత్తురు
గడిగి రఘూద్వహునిసమ్ముఖము చేయుదు ని
వ్వడఁగు వని తనరథముపై
నిడుకొని చనియె న్హయాశ్వ మేగెడు దెసకున్. 128

ఉ. అక్కడ భూమిపుత్రులవుఁ డాఁకొనె రాఁ డని శోకవేదనం
బొక్కఁగఁ బొమ్ముతెంచి మునిపుత్రులు నీసుతుఁ డధ్వరాశ్వ
ముఁ, గ్రక్కునఁ బట్టిమారొక్కను నరాతిబలంబులఁ ద్రుంచి
వారిచేఁ, జిక్కె ధనుర్ధరుం డొకఁడు చేతిశరాసనయష్టిఁ
ద్రుంచినన్. 129

క. అని మునితనయులు పల్కిన
ఘనమేఘధ్వనికి నళుకుకన్నియరీతిఁ
విని గుండియ పగిలి మహీ
తనయ తనయుఁగూర్చి బహువిధంబుల నడలెన్. 130

తే. కాననంబునఁ గుశుఁ డంతఁ గందమూల
ఫలసమిత్కుశపత్రపుష్పములు గోయ
నచటఁ దనవామలోచనం బదర బెదరి
సమరజయచిహ్నములు చూచి సంభ్రమించి. 131

సీ. గ్రహ్మన మగిడి తస్కరులచే ధనముఁ గో
ల్పోయిన ట్లున్న భూపుత్రిఁ గాంచి
యింతశోకముఁ బొంద నేటికి నంబ నేఁ
గొదురుగా లవుఁడు రాఁ డెందుఁ బోయె
నెఱిఁగింపు మని పలు నెచ్చోటనుండియో
వచ్చినధ్వనిసైంధవంబుఁ బట్టి
కదళికాతరువుతోఁ గట్టి మారొక్కనువీర
యోధులఁ బెక్కండ్ర నుక్కడంప

తే. ధనువుఁ దెగనేసి యొక్కపాతకుఁడు సుతునిఁ
బట్టుకొనిపోయెనఁట చేటు పాటు దెలియ

రాకఁ బొగిలెద నీవు శాత్రవు జయించి
యనుజు మరలించి నాదుగఖ మార్పు మనిన. 132

క. శోకంబు మాను విమతా
నీకంబులఁ ద్రుంచి తమ్మునిం దెచ్చెదఁ దూ
ణీకార్ముకాసిచర్మగ
ధాకవచము లిమ్ము సమ్మదంబిన ననినన్. 133

మూర్ఛితుఁ డైనలవునకు కుశుఁడు తోడ్పడుట

క. కుశలుఁడవై గెలువు నిరం
కుశవృత్తిని రిపుల ననుచుఁ గుంతగదాచ
ర్మశరాసనకవచాదులు
కుశవీరున కొసఁగి వీడుకొలిపిన నతఁడున్. 134

క. తల్లిపదాబ్జములకుఁ బ్రణ
మిల్లి కదలె విలయకాలమేఘు మొదరి గ
ర్జిల్లె నన దిక్కు లద్రువఁగ
మల్ల చఱచుకొనుచుఁ బటుసమరదోహలియై. 135

మ. తరుశైలంబు లదభ్రయానగతిచేతం జూర్ణముల్ గా దిగం
తరము ల్గావిరి చిమ్మచీఁకటుల నీన న్వచ్చునుద్యద్ధను,ర్ధరు
నీక్షించి పతాకినుల్ హరికిశోరంబు న్విలోకించుసిం,ధుర
యూథంబుల భంగిఁ బాఱఁగని శత్రుఘ్నుండు సేనానితోన్.

కుశునియుద్ధము

ఉ. పైకొని లోకముల్ చెఱుపఁ బొల్పడివచ్చుయుగాంతకాలరు
ద్రాకృతి నిక్కుమారుఁ డసహాయత రా నదె చూడు మా

హవో, త్సేకము దక్కి శౌర్యములు చెట్లనుగట్టెడుమాడ్కినీ
వరా, నీకినులుద్ధతిం బజిచె నేల పదాహతిఁ దూలిధూళిగన్.
క. ఉఱుమక పిడుగఁలు పడియెడి
వఱిళులు వాపోవఁ జొచ్చె వాహిని కెదురై
యొఱలందు నాయుధంబులు
విఱిగిపడం దొడఁగెఁ బుట్టె విపరీతంబుల్. 138
క. అదిగాక కాకఘూకస
ముదయంబులు రథికమస్తముల వ్రాలెడుఁ బో
వఁ దలఁచిన జయపతాకల
తుదల నిమిత్తంబు లేక ధూపఁము లెగసెన్. 139
క. నీకార్ముకవిద్యకలిమి
నేకీడును నతనిఁ బొరయనీక రణమునం
జీకాకుపఱిచు మని య
క్కాకుత్స్థుఁడు పనుపఁ జొఱుకుగలసేనలతోన్. 140
శా. సేనావాహుఁడు జానకీసుతుని నాజిం దాఁకి నాళీకబా
ణానీకంబుల ముంచినం గుశుఁడు ప్రత్యస్త్రంబులం ద్రుంచిసా
జానేయధ్వజచక్రరక్షకధనుస్సవ్యేష్ఠపత్రంబుగా
సేనానిం బదహస్తమస్తములు విచ్ఛేదించి మోదించినన్. 141
క. నగుఁ డన్న పాటు గనుఁగొని
దిగిభనిభద్వీపము నలుక దీకొలుపుచు బె
ట్టగుశక్తి వైవఁ గుశుఁ డర
నగుచుఁ దునిమె దాని మూఁడునారాచములన్. 142
సీ. మఱియు నాగ్రహము డింపక విశంకట కార్ముక
కంబునఁ జతురంబకములు దొడిగి

దంతావళంబుపాదములునాలుగు నుర్వీ
దెగ నేయ నది మ్రొగ్గతిలక మున్న
కరి డిగ్గనుఱికి భీకరగదాహస్తుఁడై
కదియ నగ్గదతోడ కరముఁ దునుమ
సవ్యదోర్దండలిఁ జక్రంబు సంధింప
నది ససాధనముగా నట్లు చేయ
తే. రాహు వర్కునిఁ బట్టు నాగ్రహము దోఁప
మలయునగుఁ జూచి కుశుఁడు జిహ్మగముఁ దొడిగి
కర్పరమున కురుండంబుఁ గత్తరింపఁ
బాత్రముగఁ బూనె నది కాలభైరవుండు. 143

చ. నగుపని పోరిలో నడఁగినఁ లయకాలునినూడ్కి సేనవెఁ
దగిలి గజాశ్వసద్భటరథంబులఁ జిత్రవధం బొనర్ప న
ల్క గదిరి లక్ష్మణానుజుఁ డిలాసుతపట్టి నిఘాతభీషణా
శుగనిహతిం దెరల్చినఁ గుశుం డతిరోషకషాయితాత్ముఁ డై.
ఉ. అర్వసమన్వితంబుగ శతాంగముఁ జూర్ణము చేసి యానమ
త్పర్వశరాహతిఁ హృదయతాప మొనర్చుచు నాల్గుతూపు
లఁ,గర్వ మెలర్పఁ బేరుర మగల్చినఁ గూలె నతండు తేరిపైఁ
బర్వతసానుభూస్ఖలితభద్రమదద్విపదంబుచాడ్పునన్. 145

శత్రుఘ్నుఁడు కుశునిచేఁ బడుట

శా. శత్రుఘ్నుండువడఁ హతాశేఁబఱచెఁ సైన్యంబు దైన్యంబునఁ
జైత్రోత్సాహముదక్కఁ తేఁటిలవుఁడన్నఁ జేరితత్ప్రేరణఁ, సతీ
యశ్వమునఁ బార్శ్వభూజముననంటంగట్టిజంఘూమరు, నై
త్రిం బొల్చుహతాశులీలఁ గుశుఁ డుత్సాహించె సోదర్యతోన్.

సీ. హతశేషు లపు డయోధ్యాపురంబున కేగి
హయమేధదీక్షితు యజ్ఞవేది
కాసీను మౌనివర్యపరీతు ననుజన్మ
సేవ్యమానుఁ గురంగశృంగహస్తు
సారంగచర్మవాససు దండమేఖలా
ధరు శాతకుంభసీతాసమేతుఁ
దిలసమిదాజ్యావర్తితహోమధూమావి
లారక్తలలితకర్ణాంతనేత్రు
తే. రామభద్రునిఁ గని సప్రణామము లగుచు
దేవ నీయధ్వరాశ్వ ముద్వృత్తి సకల
దిక్కులను ద్రొక్క నడవిలో నొక్కవటువు
పట్టి బంధించెఁ గదళికాపాదపమున. 147

క. అట్టివడుగుపోలిక మీ
యట్టిద శిశు వయ్యెఁ గ్రతుహయానుగసేనం
గొట్టి తుది నీయనుజుచేఁ
బట్టువడియె విల్లు విఱిగి బడలినకతనన్. 148

క. శాతాసిచాపధరుఁ డపు
డాతని కొకయాప్తబంధుఁ డరుదెంచి బల
వ్రాతములపై కుఱికి తన
చేతులకసిఁ దీర్చి కూలిచెను శత్రుఘ్నున్. 149

క. అను వారిభాషణంబులు
విని రఘువరుఁ డనియె మీకు వెఱ్ఱితనము ప
ట్టైనొ భూతము సోఁకెనొ నా
యనుజుం డట్లేల చిక్కు నహితులచేతన్. 150

క. నావుడు దేవా నీపద
సేవకులకు నెందుఁ గీడు చెందునె నిక్కం
బీవిన్నప మన రామ
క్ష్మావల్లభుఁ డాత్మలోనఁ గళవళపడుచున్. 151

తే. ఎన్నఁడును నాకు నుత్తరం బియ్యఁ డెదుర
లవణు నెక్కటి దునిమె నాలమునఁ గినిసి
యట్టినాతమ్ముఁ డాజిలో నర్భకునకుఁ
జిక్కెనఁట ధైవ మి ట్లెంతచేసె ననుచు. 152

రాముఁడు సౌమిత్రిని యుద్ధమున కనుపుట

ఉ. లక్ష్మణుఁజూచి భాస్కరకులప్రవరుం డనియె న్మహోర్మహుఃపక్ష్మగబాష్పరోధికరపల్లవుఁడై యిపు డధ్వరక్రియా
లక్ష్ముము దాల్చినాడఁ దెరలం జన దీవు హితానుజన్మ జ
న్యక్ష్మనిరుద్ధవాహయమళార్భకజేతవు గమ్ము పొమ్మనన్. 153

సీ. నగరాజములకు నానగరాజసముఁ జూపు
కటుతరాష్ట్రమదాంధ గందకరులు
పవమానగతినేరు పవమానపడ దాఁటు
థాటీనిరాఘాటఘోటకములు
శరదభ్రవిభవమాశరదభ్రమును జేయు
రథికసారథిమనోరథరథములు
హరికిశోరములగోహరికిశోషిలనిదు
ర్వారగర్వాటోపవీరభటులుఁ

తే. గ్రందుకొని సేన నానాముఖముల నడవఁ
బ్రళయభైరవహుంకారభయదపటహ

నాదములతోడ సముదసన్నాహ మయ్యగుచుఁ
గదలె సౌమిత్రి రఘుకులాగ్రణికి మ్రొక్కి. 154

క. ఆక్రమదూర్మిమాలా
తిక్రాంతావధిపయోనిధిప్రతినిధియై
విక్రమరేఖాకృతి భూ
చక్రము గ్రక్కదలఁ గదలు సైన్యముతోడన్. 155

తే. వచ్చి సౌమిత్రి వాల్మీకివనముఁ జొచ్చి
స్రస్తకచభారమేచకాస్తరణపటమ
హవహవక్షోణి వీరశయ్యాగ్రసుప్త
ధూళిధూసరగాత్ర శత్రుఘ్నుఁ జూచె. 156

ఉ. అప్పుడు వచ్చుసేనఁ గుశుఁ డారసి నిర్భయతన్ సహోదరుం
దప్పక చూచి పైకొనెఁ బతాకిను లెయ్యది కార్య మిత్తఱిన్
జెప్పుము నా లవుం డిచటఁ జెప్పెడి దేమి విరోధిసేనలం
బిప్పిరి చేసెదన్ సెలవుఁ బెట్టుము నీవుఁ గడంగు మాజికిన్.

క. అని లవణాంతకుచే ము
న్ననిఁ దనకార్ముకము భగ్న మయినకతన భ
క్తినియమపురస్సరంబుగ
నినుగుఁజీఁచి లలాటతటసమేతాంజలియై. 158

తే. సవిత మూర్తిత్రయాత్మక సప్తతురగ
చండపూషసకామరజలజమిత్ర
హంస ఋగ్వేదరూప మేషాద్యధీశ
ఖప్రకాశ హిరణ్మయ కర్మసాక్షి. 159

లయగ్రాహి.—

భాస్కర భవామయతిరస్కర నమజ్జనయ
శస్కర సహస్రకరమస్కర ధరశ్రే
యస్కర నభోమణియహస్కర చరచ్ఛిదు
పస్కర సదారుణపురస్కర సదేకా
పస్కర తమఃపటలతస్కర కిరీటగశి
రస్కర గృహీతసునమస్కర సహారో
జస్కర జనీపసవయస్కర విసర్వజగ
దాస్కర భజే యని నమస్కరణుఁ డైనన్. 160

క్ష.శూరాగ్రేసరుఁడైనయాలవునకుఁ సూర్యుండు ప్రత్యక్షమై
హైరణ్మీద్రవలిప్తలస్తకము రత్నాలంకృతంబుఁ సమి
ద్వీరారాతివిదారణక్రమకళావిశ్రాణనాహంకృతి
స్ఫారజ్యారవభైరవంబు నగుచాపం బిచ్చి విచ్చేసినన్. 161

క. గురుఁ డగువాల్మీకిమునీ
శ్వరుఁ డొసఁగినసౌరమంత్రజపమువలన భా
స్కరుఁ డిచ్చినవిలు గైకొని
యరిగి కుశున కాధనుర్గ్రహత్వముఁ జెప్పెన్. 162

మ. ధరణీజాతతనూజు లత్తఱి సుమిత్రాపుత్రునిం దాఁకినఁ
గటిస్యందనఘోటవీరభటయుక్తం బైనసైన్యంబు మం
దరమై నాకవహీంధరభ్రమణఘూర్ణం బైనపాథోధికిఁ
దరమై వ్రేల్మిడి యోజనార్ధబల మంతంబొందె నక్కోల్తలన్.

తే. ఆనెగులు చూచి కడిసె నేనాని యైన
కాలజిత్తుఁడు తాను లక్ష్మణుఁడు కుశుని

నొక్క మొగిఁ జుట్టుకొనె లవుఁ బెక్కు వేలు
భ్రములుపరిఘాదిసాధనభ్రములు మెఱయ. 164

క. కరులు పదిపదులు కరి కల
కరవమును సహస్ర మరద మరదంబునకున్
హరిశతము హరికి హరికిం
బరివారము నూటిసంఖ్య భ్రమి యనఁబరఁగున్. 165

క. ముంచి బలము లిట్లువరో
ధించిన లవుఁ డంతకాకృతిం గనలుచు గ
ర్జించి పటుప్రహరణహతిఁ
ద్రుంచె ముహూర్తమున దశచతుష్కభ్రములన్. 166

మ. కరవాలద్రుఘణేళికానఖచక్రప్రాసబాణాసన
చ్ఛురికాపట్టిసకుంతతోమరగదాశూలంబులం బోరి పో
రి రణోర్వీం గుశుఁ గాన కా లవుఁడు వరీ భూతనానాస్త్రజ
ర్జరితాసృగ్ఝ్ఝరగాత్రుఁడైనిలిచెఁబార్శ్వంబుల్వీలోకించుచున్. 167

చ. అతనిపరాకు చూచి రుధిరాక్తనిశాటుఁడు తోల్లి రాఘువ
క్షితిపతి లెంకయై శరణు చెందినవాఁడు భయంకరాహవా
యతబలశౌర్యశాలి లవణాసురుమాతులుఁ డేమఱించి తీ
వ్రతఁ గొనిపోయె నాలనకరస్థశరాసన మభ్రవీథికిన్. 168

చ. అపహృతచాపుఁడై లవుఁ డహంకృతిఁ జక్రముఁగేలఁ బూని
చక్రిపటిమఁ జూపి దేశికవరేణ్యకృపార్జితమాతరిశ్వమం
త్రపఠనశక్తి నుప్పనము దాఁటి విహంగముఁ బట్టుజాలెడే
గపగిది దైత్యునిం దఱుమఁగా మది బెగ్గల మంది సైనికుల్. 169

సీ. గజశరీరములమూర్ధనఖంభ్రములవెంటఁ
జొరఁ బాఱి దివిఁ దొంగిచూచువారు

భగ్నశతాంగకూబరచక్రములక్రింద
నొదిఁగి చప్పుడు సేయ కుండువారు
హయకబంధములఁ బాయఁగఁద్రోచి యెడ లైన
యెడఁ బక్కెరలలోన నీఁగువారు
భటవిగ్రహములకుప్పలక్రేవఁ దలలపై
హరిగలు మాటుగా నడఁగువారు
తే. నై రణస్థలి నీతఁ డెవ్వారిమీఁది
కొఱగునో యని మది వెఱచఱచి ప్రాణ
రక్షణోపాయపరత నస్త్రములు విడిచి
కళవళించిరి శౌర్యంబు గట్టిపెట్టి. 170
తే. అంత దశరథమంత్రిసుమంతసుతులు
సాహసులు పదుగురు సింహ చంద్ర కాల
ధార్మిక మదన శత్రుసూదన జితశ్ర
మాముల శరన్నద సుకేతు లాగ్రహించి. 171
క. ఉదితజ్యాఘోషంబులు
చద లందుకొనంగ నార్చి సమసమయమునన్
బదిపదిశరముల నేసిరి
చిధ్రపలుగా లవునిచేతిశితచక్రంబున్. 172
క. ఆచక్రము హతమైన ని
లాచక్రమువీఁది కుఱికి లవుఁడు లవుడి బా
హాచటులవిభ్రమభ్రమ
రీచండిమరేఖ సంతరించుచు విసరన్. 173
క. ఆశనిసదృక్పరిఘాతన
విశసనములఁ గూలి రొక్కఁ బ్రేల్మిడిలోనన్

దశరథమంత్రితనూజులు
దశరథు నత్యంతశౌర్యదశరథు లాజిన్. 174

ఉ. అంత మదోద్ధతుండు రుధిరాక్షుఁడు క్రమ్మఱఁ బాఱు తెంచ దు
ర్దాంతగదాహతిన్ లవుశిరంబుఁ బగిల్చినఁ గ్రమ్మునెత్తుటన్
గొంతవిసంజ్ఞుఁడై తెలిసి కుంతముఁ ద్రిస్పుచునార్చి దానవుం
గొంతుకద్రుంచి కైకొనియెఁగొంకకతస్మృతార్కచాపమున్.

క. ధైతేయు నిట్లు గెడపిన
సైతేయునిఁ జుట్టు ముట్టి సైన్యము గవిసెన్
మాతృజతరభగసద్యో
జాతార్భకుఁ బొదువుమోహజాలము లీలన్. 176

చ. అడఁగినచండ్రనిప్పు నికటార్జునమున్ దెగటార్చి వేర్చి కా
అడవి దహించుమాడ్కి లవుఁ డంటినసేనలఁ బెక్కుభంగు
లన్,బొడ వడఁగించి మండి బలుమాకల వెంపరలాడుచుండె
నప్పు డెదిరె లక్ష్మణుం గుశుఁ డపూర్వమృగేంద్రపరాక్ర
మాన్నతిన్. 177

ఉ. శూరత నిల్లెదిర్చినకుశుం గని లక్ష్మణుఁ డైదుతూపులన్
బేరురమున్ బగిల్చిన సమీరశరం బరిఁబోయుచున్ సమి
ద్ధీరుఁడవైన నిల్వుమని తెల్పుచునేయ ముహూర్తమాత్ర మ
త్తేరు కులాలచక్రముగతిం దిరిగెన్ గడునిస్మయంబుగన్.178

క. అరదము బిరబిరఁ దిరిగెడు
భరమున రథ్యములు నాల్గుఁ బంచత్వము నొం
ద రణకుతూహలమున నొం
డురథ మ్మపు డెక్కి లక్ష్మణుఁడు కట్టలుకన్. 179

క. క్రమమునఁ గిరీటమును గవ
చము నైదస్త్రములఁ దనుమ సంహృతనిర్మో
కమహాహిలీల విగత
క్లముఁడై కుశుఁ డనియె నగుచుఁ గాకుత్స్థునితోన్. 180

తే. మోపుచేటుగ నున్నయీయాముకుటకవచ
భార ముడిపినపరమోపకారి వగుట
నేను బ్రత్యుపకారినై యిపుడ తీర్తు
బాణపంక్తుల నీసైన్యభార మనుచు. 181

శా. ఆగ్నేయాస్త్ర మథర్వమంత్రమున నేయం దన్మహార్చిశ్ఛటా
భగ్నంబై నెఱి దూలుసైన్యముఁ బరిభ్రష్టాశ్వమున్ జేతనా
ముగ్నాగప్రకరంబుఁ జూర్ణితరథంబున్ దగ్ధపాదాతమున్
ద్రాగ్నిర్ధూలితచామరాభరణతూర్యచ్ఛత్రశస్త్రంబుగన్. 182

క. ఆరణమున నిటు శిఖిశర
దారుణశిఖ లాక్రమింప దాశరథి కన
ద్వారుణమార్గణమున నప
వారణ మొనరింపఁ గుశుఁడు వారని కినుకన్. 183

శా. వాయవ్యాస్త్రము వింటఁ గూర్చి విమతవ్యాపాదవైదగ్ధిమై
నేయం దచ్ఛటులాశుగప్రభవబంహిష్ఠభ్రమిధ్వాతవా
త్యాయంత్రోత్థితసైన్యమాకసముడాయంబోయెనా యోధన
శ్రీయోషిన్మణిమండపంబునకు మాంజిష్ఠంపు మేల్కట్టనన్.

క. సేనదురవస్థఁ గని యా
సేనాధీశ్వరుఁడు కాలజిత్తు కుశు నురం
బానతపర్వశరాహతి
చే నంటఁగ నేసి పలికె నెలవుల నగుచున్. 185

క. నా లా వెఱుఁగవు బాలుఁడ
వాలము నీ కేల తోలఁగు మనఁ గుశుఁ డలుకన్
వాలికతూపునఁ బ్రేలెదు
నాలికఁ ద్రెం చుగ్రశరమునం దలఁద్రుంచెన్. 186

ఆ. కాలజిత్తు కలన వ్రాలిన సౌమిత్రి
కనలి బహువిధాశుగములఁ జక్ర
శూలముసలభిండివాలఖడ్గాదిప్ర
హరణముల నిగుడ్వ వరుసఁ దునిమి. 187

సమరంబున లక్ష్మణుఁడు నిహతుం డగుట

చ. హితమతి వామలూరుభవుఁ డిచ్చినవిశ్వాసదుగ్రపన్నగ
ప్రతిభటతేజితప్రదరపంచక మార్చుచు నేయ నుద్ధతా
ప్రతిహతకీల లాకసముఁ బ్రాఁక నురస్థ్నలి గాఁడినఁ రణ
క్షితిఁబడె లక్ష్మణుం డనవశిష్టరుగ స్తమితారుఁడో యనన్.

చ. దురమున లక్ష్మణుండు విహతుం డగుడుఁ గుశుఁ డచ్చలం
బునఁ, హరిగయు వాలుఁ గైకొని కులాద్రుల నింధ్రుఁడు
వజ్రధారచేఁ, బొరిగొనుమాడ్కి నగ్రమునఁ బోరెడుత
మ్మునిఁ గ్రమ్ముకొన్న సిం,ధురములఁ గూల్చ నిద్దఱు నెదుర్ప
డి త్రుంచిరి సైన్య మంతయుఁ. 189

క. పట్టినచలమున నీగతి
మట్టముగా నేనఁ బిలుకుమార్చి కదలిరా
నెట్టికసీలలు మదిలోఁ
బుట్టినహర్షమునఁ దమతపోవనమునకున్. 190

సీ. కాకుత్స్థుఁడపుడు గంగాపుణ్యవాహినీ
తీరయజ్ఞవితర్దిదీక్షఁ బూని
యతులతో నర్హాసనాసీనుఁడై భర
తునిదిక్కుఁ జూచి శత్రుఘ్ను నాజిఁ
గూల్చినహయచోరకులఁ ద్రుంచి రా కేల
తడసెనొకో సుమిత్రాసుతుండు
కల నైన నెదిరింపఁ దలఁకు ముల్లోకంబు
విరసించి యేశూరుఁ డొరయు నతని

తే. జీవితేచ్ఛల శరణుఁ జొచ్చిరో కొమాళ్లు
లేక చలమునఁ బోరి తెల్లిరో ధరిత్రిఁ
గాక వారలతల్లి శోకమున మిగులఁ
బొగలుచును వేఁడుకొనియెనో పుత్రభిక్ష. 191

ఉ. జన్న ముపక్రమింప దివసత్రయమాత్రను ధూర్తబాలకుల్
నన్ను విభీషణాదులఁ బలంపక లక్ష్మణుబాహువీర్యముల్
సన్నముగా గణించి రవిచారతఁ దమ్ముఁడ వేగ బుద్ధిసం
పన్నులఁ బంపు మచ్చటిక్రమం బఖిలంబు నెఱింగిరాఁదగున్.

క. నావుడు భరతుం డేవుర
లావుఁ దెరవుగలుగుదూతలను వెస రామ
క్ష్మావరుసమ్ముఖమునకుఁ
రావించిన వారి కాధరావరుఁ డనియెన్. 193

మ. కొమరుల్ మిక్కిలి సాపరాధు లయినఁ గ్రోధాతిరేకంబునఁ
సమరక్షోణి వధింపఁజూడక దయఁ సమ్మోహనాస్త్రప్రయో
గమునఁ వారలఁ బట్టితెం డిటకు నాకారంబు లస్తవ్యరూ
పములంచుఁ బలుమాఱు వేగరులు చెప్పన్వింటి నిక్కంబుగన్

ఆ. అదియుఁగాక సీతయాస్యలక్ష్మణము ల
క్కువల మొగములందు గలవో తెలిసి
యడవి నేల తిరుగ నంబపే రెద్ది సౌ
మిత్రి నడుగుఁ డనెడునూత్రలోన. 195

శ్రీరాముఁడు లక్ష్మణుంగూర్చి పలవరించుట

ఉ. క్రమ్మెడుశోణితంబు గరగట్టుఁగ గంటులవెంట బెట్టుగా
జిమ్మునఁ బాఱుతెంచి హతశేషులు దీక్షితుఁ డైనరాముపా
దమ్ముల వ్రాలి యోరఘువతంస సుమిత్రసుతుండు నాజిమ
ధ్యమ్మునఁ గూలెఁ దత్కథ శరాభిహతిన్ లవణారికైవడిన్.
ఉ. వీలక కాలజిత్ప్రముఖవీరులు మున్న కుళాశుగాహతిన్
గూలిరి రక్తధారలు బుగులొక్కొన లక్ష్మణు మ్రోల ధాతుకు
త్కీలము నాల్గుసంకల నతిత్వరచూణసమీరవర్తనో
న్మూలితసంప్రఫుల్లసుమనోభరకింశుకవాటికైవడిన్. 197
క. ఇచ్చటికిఁ గుశుఁ డవశ్యము
వచ్చు నతఁడు రాకమున్న వలయు నెదురుగా
విచ్చేయ నేటియాగము
చిచ్చెగసినవెనుక వశమె చేటుగ్రమ్మన్. 198
క. అనుయోధవరులమాటలు
విని రఘువీరుండు వీఁపు విఱిగిపడియెఁ గ్ర
మ్మినమూర్ఛ భరతు నంతిక
మునఁ బరశుచ్ఛిన్న సాలభూజముఁబోలెన్. 199
ఉ. అప్పుడు విన్ననై భరతుఁ డన్నఁ గనుంగొని మే నికుమ్మగాఁ
గప్పిహిమాంబుపూరములు కన్నులఁ బల్మఱు నొత్తి వీనులం

గప్పురమూఁదఁగానెఱయఁ గప్పినమూర్ఛయొకింత దేఱినఁ
దెప్పిఱి లేచి వావిడిచి నిల్వక బెట్టులుఁగెత్తి యేడ్చుచున్. 200

మ. అనురక్తిం బదునాలుగేం డ్లడవులం దాహారనిద్రల్ దొఱఁగి
ననుం గాచితి పెక్కుభంగుల సురల్ గీర్తింపనయ్యింద్రజి
త్తు ననిం ద్రుంచితి నిన్ను మానవకమాత్రుం డెట్లు నిర్జించెరా
యనుఁ దండ్రి యను నీవు లేనిమఖదీక్షాపేక్షలిం కేలనున్.

క. తమ్ములు పడియున్న సమి
కమ్మున కేఁ జనెదఁ గార్ముకము నస్త్రములుఁ
దమ్ముఁడ యెడచేయక నా
కిమ్మనఁ గేల్మొగిచి భరతుఁ డిట్లని పలికెన్. 202

సీ. సంగ్రామభీరులై చారులు పఱతెంచి
విన్నవించిరి గాని వినఁ బొసంగ
దది మూర్ఛ గాఁబోలు నమ్మహాభుజులకు
మరణ మెక్కడిది రామలక్ష్మీతీళ
లక్ష్మణశత్రుఘ్నులకు సహాయుండనై
చని తేర తురగతస్కరులఁబట్టి
బంధించి నీప్రతాపము చూపి యజ్ఞవా
హమ్ముఁ దెచ్చెద నన్ను నంపు మనిన
తే. నధిపుఁ డిట్లను నీకుఁ దోడసుత వి
భీషణులు తక్కఁ దక్కినవేరుగలుగు
వృక్షచరయామినీచరవీరయోధ
వరులు దోకొని చను మాహవమున కనిక. 203

భరతాదులు యుద్ధంబునకు వెడలుట

తే. భరతుఁడు రఘూద్వహునకు సద్భక్తిమ్రొక్కి
సాసితూణీరచాపుఁడై యరదమెక్కి
వెడల నేనలతో జాహ్నవీవిశాల
తటమునను నిల్చి పవమానతనయుఁ బిలిచి. 204

క ముందఱఁ జని సౌమిత్రుల
చంద మరసి రమ్మనిన వెసం బాఱి మరు
న్నందనుఁడు వారిఁ గని తన
సందిటఁ గొని వచ్చి భరతుసన్నిధిఁ బెట్టెన్. 205

తే. పెట్టి సౌమిత్రి కుశలప్రశ్నఘట్టనముల
నెంత కదునొచ్చుఁ జూచితే యితఁడు నాఁడు
నింద్రజిత్సాయకములచే నింత నొవ్వుఁ
డనుచు భరతేశునకుఁ జూప నతఁడు పొగిలి. 206

క. శూరా గ్రగణ్యు లగుని
వ్వీరుల శరనిహతిఁ బరిభవించిన వారిం
దారకు లనరాదే బృం
దారకులో కాని యని రథముపై నిగుడన్. 207

శా. ఆఘూర్ణించుతదుగ్రశంఖపటహోద్యద్ధ్వానముల్ దిక్తట
వ్యాఘూర్ణంబులుగా ననూనకృతిఁ గుశుం డాలించి కోదండ
మూర్ధ్వీభూతావయముల్ చెలంగ రభసోద్రేకంబునఁ వచ్చు
చో, నాఘూరాజి దురీక్షు మన్నటు లినుం డస్తాద్రికిఁ వే
చనెన్. 208

క. ప్రాంతవననీడములను శ
కుంతములు శయించె నిరవుకొనె మృగములు వే

శంతతటకుంజముల భా
స్వంతుఁడు చనమాద్రిఁ గ్రుంకుసమయమునందున్. 209

ఉ. క్రమ్మెడుచిమ్మచీఁకటులు కార్కొన మార్కొనుచోఁ బరస్పరా
స్త్రమ్ములు గానరాక విరసమ్ముగఁ గైగొనునట్టిసాంపరా
యమ్మునఁ జెంగలించి లవుఁ డన్నకుఁ దోడయి దీప్తబాణజా
లమ్ముల నంధకారపటల మ్మఖిలమ్ము ఖిలమ్ము చేయుచున్.

క. నెఱిగొడ్డటఁ గాష్ఠంబులు
నఱికినగతి లవుఁడు వారణవిషాణములం
గఱికుటసి వ్రేయఁ గ్రొమ్మిడుఁ
గుఱు లెగసి బలంబుఁ జుట్టుకొని దహియించెన్. 211

మ. కుశుఁడుం గార్తకటంకృతుల్ మెరయ నక్షుద్రక్రుధాహవ్య
భుక్పిశునభూరికుటిన్తనుం డగుచు నాభీలప్రచండార్కశ
రశబాణంబుల నేనలంబిలుకుమార్పన్ సైనికుల్వొందుదు
ర్దశ వారింప నశక్తుఁడై భరతుఁ డాత్మం బెద్ద చింతింపఁగన్.

క. మారుతి యను వీరలయా
కారంబులు రామునట్ల కాదేని హరి
ద్వారణకమఠాహికుభృ
ద్భారమునగా దనుము మెట్లుపారబలంబున్. 213

తే. అనఁగ లవుఁ జూచి కుశుఁ డను ననఘు వీరు
సంభ్రమించెడుగతి యుద్ధసరణిగాదు
హాయము నేమఱికుండు సైన్యముల నేన
ఖేచరులుమెచ్చ నుక్కడఁగింతు ననుచు. 214

క. భరతునిఁ గనుఁగొని నిజసో
దరులు వడినచోటి కిపుడు ధైవము నిన్నున్

బెరరేఁచి తెచ్చె నిపు డెం
దరిగెదు కుశు నెదుర నచుచు నాటోపమునన్. 215

సీ. కై కేయిసుతు నేడుకాండంబుల నొగిల్చి
యన్నింటనె సుషేణు నవశుఁ జేసి
వాలిపుత్రుని వేయికోలల నొప్పించి
నూట సమీరసూనునిఁ దొల్చి
నీలుని నేనూఱువాలుఁదూపుల గ్రుచ్చి
యిన్నూట గవయుని నేపు మాపి
పనసునిమేనఁ దొంబదిబాణములు నించి
కుముదుని మున్నూటఁ గుంటుపఱచి

తే. జాంబవంతునిఁ ద్రిసహస్రసాయకముల
బీర మెడలించి యనిఁ బ్రతాపించి నిలువ
నచ్చెరువు నొంది కురియించి కపుడు సుర్కలు
కుశునివిూఁదను మందారకుసుమవృష్టి. 216

క. ఘోరతర మైనయక్కుశ
వీరునిసమరంబుఁ జూచువేడుక వచ్చెన్
గోరి యనఁ బొడుపుగుబ్బలి
పై రవి పొడచూపుటయుఁ బ్రభాతం బైనన్. 217

మ. భరతప్రేరిత మైనసైన్య మెదిరింపన్ రాముతమ్ముల్ లవుం
డిరుమూఁడమ్ములఁ జాపముం దునుమ భగ్నేష్వాసనుం డైన
భాస్కరవంశుం గుశుఁ డుగ్రవూర్ణములం గారింపఁగాఁ
దేరిపై, సొరుగం బాఱెడువానిఁ గన్గొని మరుత్సూనుండు
కట్టల్కతోన్. 218

క. పెకలించి యొకగిరి దా
రకులపయి నైవ్వ నంతరమునన దానిక్
శకలములుగఁ జేసి బల
ప్రకరంబుల నెల్లఁ గుశుఁడు పరిమార్చుటయున్. 219

భరతుఁడు పడుట చెలిసి శ్రీరాముఁడు యుద్ధభూమికి వెడలుట

క. హతశేషులు చని రామ
క్షితిపతి కవ్విధము దెలియఁ జెప్ప వగచి యు
ద్ధతి వెడలె విభీషణసూ
ర్యతనూజులతోడ నమ్మహారథుఁ డనికిన్. 220

క. చతురంగవాహినీపరి
వృతుఁ డై యరుదెంచి కనియె వీతభయుల న
ద్భుతచాపధరుల నాత్మ
ప్రతిబింబములై వెలుంగుబాలుకఁ బ్రీతిన్. 221

ఉ. వారలఁ జూచి పల్కె రఘువర్యుఁడు మీ కిట జాతకర్మసం
స్కారము లెవ్వ రుక్తవిధిఁ జల్పి రొగిన్ ధనురాదిశస్త్రవి
ద్యారతు లైతి రెవ్వరికతంబున నేగతి యుద్ధచాతురి
న్నేరుచుకొంటి రెవ్వ రవనిం దలిదండ్రులపేరు నావుడున్.

తే. పోరి కెదిరించి మాపుట్టుపూర్వములసు
దెలియఁ బని యేమి మీకు నీతేటలకును
హాయము విడుతుమె యైన మీయంతవార
లడుగఁ జెప్పమి తగవుగా దని కుశుండు. 223

మ. సరవిం జేకొని జాతకర్మముఖసంస్కారంబులున్ వేదశా
స్త్రరహస్యంబులుఁ గార్ముకాదివివిధాస్త్రప్రౌఢియుం బాపని

ర్హారణంబై నుతికెక్కు రామకథయుఁ రాజేంద్ర వాల్మీకి స
త్కరుణఁ మాఁ కెఱిఁగించెఁ గాంచె మము సీతాదేవి యి
క్కానలోనన్. 224

క. అనునప్పుడు జానకిఁ బే
రొక్కనుటయు రాఘవుఁడు మూర్ఛఁ గుంది రథముమీఁ
ద నొఱగి యొక్కముహూర్తం
బునకుఁ దెలిసి పలికెఁ దరణిపుత్రునితోడన్. 225

మ. తెలియం జూడుము వీర లెవ్వరన నాదిత్యోద్భవుం డిమ్మహా
త్ములు భావింపఁ బురాణపూరుషుని మూర్తుల్వోలికఁ మీ
కుమారులు సందేహము లేదు సంగరసమర్థుల్ నాఁగ సీతా
తనూజులకై యత్తటి నీలుఁ డొక్క విపులక్షోణీధ్రముఁ
వైచినన్. 226

ఉ. తూలక వారలన్నగముఁ దూపులఁ జూర్ణముచేసి యొక్కబ
ల్లోల నురంబునొంపఁ గుటిలుండగునీలుఁడుకూలెఁగూలుడు
న్నీలునిరక్తబిందువులు నీలునిరూపులు దాల్పఁగాఁ గుశుం
డాలములోన నందఱిను నన్నిశరంబుల రూపుమాపుచున్.

మ. నరడై తేయకపీంద్రసైన్యముల నానాశస్త్రజాలంబులఁ, బరి
మార్వఁ రఘురాముఁ డగ్రనిహతభ్రాతృవ్యథాక్షోభని,ర్భ
రుఁడై యక్కుశుమీఁద హాలహాలకల్పక్రూరనారాచముల్
పరఁగింపఁ విఫలంబులై యతని నొంపఁ లేక కేడించినన్.

తే. అలిగి మఱియును నేయ దివ్యాశుగములు
కవలు నాలుగు నాల్గు దున్కలుగఁ జేయఁ
దనతనూజులసమబలత్వమ్ముఁ దెలిసి
రాముఁ డవ్వేళ యుద్ధవిరక్తుఁడగుచు. 229

శ్రీరాముఁడు మూర్ఛితుఁడగుట

చ. అదయత నేయునక్కుశునుదగ్రశరాహతిఁబ్రాణమర్మముల్
వదలి శతాంగయష్టి నొఱవం బడఁ గన్గొని మైథిలేయు లే
కొదయును లేక కన్గొని రఘుప్రవరుం బొరలించి కుండలాం
గదమణిహారవల్లికలు గైకొని యుల్లము పల్లవింపఁగన్. 230

క. పడినభరతాదియోధుల
తొడవులుఁ గొని లవుఁడు ముదముతోఁ గనె నొకచోఁ
గడునొచ్చి గుక్కుమి క్కున
కడఁగిన భల్లూకనాథు ననిలతనూజున్. 231

క. కని కుశునితోడ దశరథ
తనయులయాదివ్యమణిరథము లెక్కి ముదం
బున మనయాశ్రమమున కి
వ్వనచరులం గొంచుఁ బోవవలయు ననంగన్. 232

తే. అనిలజుఁడు జాంబపంతుఁ గన్గొనుచు నల్ల
పలికెఁ గంటివె రాఘువాదులయనస్థ
మన మనఁగ నెంత వనజగర్భునకు నైన
ననుభవింపక చనవు శుభాశుభములు. 233

చ. కీఱికుల బెట్టి వీరి నడకించి తొలంగుద మన్న వట్టిక
కుఁజేతియు కాని దైవ మనుకూలము గాదు లవుండు
మొక్కలిడుటకినఁ బ్రాణహానియును నొప్పమి వచ్చు
నటంచుఁ బ్రాణముల్, దొఱఁగినభావ ముల్లమునఁ దూ
కొని చేష్టలు దక్కి యుండఁగన్. 234

ఉ. చిందములన్నభంబుగరిసించుశతాంగము లెక్కి జానకీ
నందను లేగి యాశ్రమమునక రథముల్ దిగి పర్ణశాలికా

లింబము చేరి తెచ్చినవలీముఖపుంగనజాంబవంతులక్
ముంగటఁ బెట్టి తల్లికిని మ్రొక్కి సమస్తను విన్నవించినన్.

సీ. విని యమ్మహీకాంత విస్మయాక్రాంతయై
కదనరంగమున రాఘవుని మీరు
గెలుచుట జింకపిల్లలు సింహాము జయించు
తెఱఁగు దైవిక మెట్లు తెలియవచ్చు
వనమున నజ్ఞాతవాసనై పడియెడు
పాటు మీచే బయల్ పడియె ననుచు
లవుఁ జూచి వరుణసంభవుఁ డిచ్చటికిచాక
మునుప యీజాంబవంతుని సమీర

తే. సూను నభిమానధనుల నచ్చోన విడిచి
వేగ రమ్మన్న నట్ల కావింపఁ గద్వి
ధంబు నారదువలన నంతయు నెఱింగి
వచ్చె వాల్మీకి నిజతపోవనమునకును. 236

తే. వచ్చి యన్మౌనియాశ్రమద్వారభూమి
మూర్తివంతంబులై లోకములు హరింపఁ
గడఁగునస్త్రవేదములకైవడి వెలుంగు
నతులతేజుల జానకీసుతులఁ గాంచి. 237

మ. తనకుఁ వందన మాచరించినఁ బ్రమోదం బార దీవించి ము
ట్టినకయ్యంబు ఘటిల్లె మీకు నని వింటిఁ గొంత నానాస్త్రశ
స్త్రనిపాతంబులచేత నొవ్వరుగదా సంగ్రామ మే లయ్యెఁబో
రినచందంబదియెద్ది చెప్పుఁడిఁకఁదద్వృత్తాంతమాద్యంతమున్.

తే. అనినఁ గుశవీరుఁ డమ్మునీంద్రునకు లవుఁడు
హాయముఁ బట్టుట సౌమిత్రు లంతరించు

టగచరులతోడ భరతుండు తెగుట రామ
విభుఁడు నిధనంబగుట విన్నవించుటయును. 239

వాల్మీకి శ్రీరాములను స్తోత్రముఁ జేయుట

శా. హాహాకారమునన్ మునిప్రవరుఁ డభ్యర్ణక్షమాఖండిత,పూర్ణా
హం బత్తఱిఁ జొచ్చి హస్తకరకాయుగ్మంత్రతోయంబునన్
దేహక్లేశన మాచరింప సుఖసుప్తిం జెంది మేల్కాంచి న,ట్లా
హ్లాదైశ్వర్యంబుదొలంగి రాఘవుఁడు బాలార్కప్రభన్ బొల్చినన్.

తే. మొరసె సురదుందుభులు గళత్సుమభిదుగ్ధ
కుసుమవృష్టులతోనతారొక్కనుచుఁ గురియు
నమృతధారాభిషిక్తసర్వాంగ మగుచు
బ్రదికె నవవానరాసురప్రబలబలము. 241

మ. ప్రతిసమ్రాడనుగవ్యమానుఁ డగునవ్వాల్మీకిజన్యక్ రథు
డితినాథుండు బహూకరించి యనురక్తిం దమ్ములుం దానమ
స్కృతిఁ గావించిన నత్తపోధనికుఁ డాశీర్వాదముం జేసి సం
భృతమాధుర్యసుధాపరిస్ఫురితగంభీరోక్తిమై నిట్లనున్.

శా. మృదైశ్వర్యము కుంభకారఘటనోన్మేషంబునం బోలెఁ ద
త్తద్వేళం దిలకించు నీభువనసందర్భంబు నీచేత రా
గద్వేషాదులు నిన్నుఁ బొంది నిలువంగా నేర్చునే నీవు సా
క్షాద్విష్ణుండవుసీతలక్ష్మినిగమోక్తంబుల్ భవత్కృత్యముల్.

చ. తనయుఁడు చాపలప్రకృతిఁ దప్పి యొకానొకతప్పుచేసినన్
గని కరుణింపఁగా వలయుఁ గాని చలంబున విగ్రహింపఁగాఁ
జనదటులుండెఁ బుత్రు లనిశంబునుజూపెడుశౌర్యతేజముల్
జనకున కెయ్యెడం బరమసౌఖ్యవిశేషము లెన్నిచూచినన్.

సీ. చిఱుత ప్రాయమున నెహ్చినతాటక వధించి
జమదగ్ని సూనుగర్వము గుదించి
ఖరదూషణాదులఁ గాలుని పురికన్చి
మారీచుచర్మవర్మములు చించి
యోజనబాహు నత్యుగ్రత వధియించి
యనిమిషాధీశునందను హరించి
లవణపయోరాశి నవలీల బంధించి
దశకంఠు నాహవస్థలి నడంచి
తే. నట్టిభవదీయచటుల బాహాప్రతాప
విక్రమాటోపమున కంగవించి నిలువఁ
బద్మగర్భాదులకు నీతబంటి యనినఁ
జెక్కుమీటిన వసవల్చుశిశువు లెదురె. 245

క. పాతాళమునకు వరుణా
హూతుఁడనై యేను బోవ సుద్వృత్తి నప
ఖ్యాతి యిటు సంభవించెను
నీతనయులు ని న్నెఱుంగ నేఁనికతనన్. 246

తే అనినఁ బరితోషమానసుఁ డగుచు రాముఁ
డనఘ మీదర్శనం బైనయపుడ మాకు
నన్ని పనులును సఫలంబు లయ్యె వారిఁ
జూడవలెఁ బిల్వఁబంపుఁ డిచ్చోటి కనిన. 247

తే. సంతసము నొంది ముని శిష్యసమితి ననుప
నతులకోదండవల్లకీహస్తు లగుచు
జానకీసుతు లరుదెంచి సమయ మెఱిఁగి
కౌతుకంబున గురుసమక్షమున నిలిచి. 243

క. ఘోరదురితాపహం బగు
శ్రీరామాయణము చదివిరి వివిధ మగునా
నారాగరచనఁ దుంబురు
నారదు లన నఖిలజనమనఃప్రమదముగన్. 249

మ. మనువంశాగ్రణి యక్కుమారవరులన్ మన్నించి ప్రేమన్
బునఁ, బునరాలింగన మాచరించుచుఁ బరిస్ఫోటించు సీతావి
యోగనిమిత్తజ్వరదాహముం దొఱఁగి గాఢద్యంబునన్
హర్షబాష్పనిరోధాలసపక్ష్మనేత్రుఁడగుచున్ సౌమిత్రితో
నిట్లనున్. 250

ఉ. ఆననవిభ్రమంబు రుచిరావయవాదికసౌకుమార్యమున్
జానకియట్లు దృష్టభుజశౌర్యజితశ్రమదివ్యబాణసం
ధానసమగ్రశక్తియును దంటతనంబును మద్విధంబ యీ
సూనులయందుఁ దేరకొనఁజూచితి వేయనఁ బల్కనన్నతోన్.

ఉ. దేవరయానతిన్ వసుమతీసుత నుత్కటగర్భవేదనా
ప్లావభరాలసాంగి నకృపామతి నొంటియుఁ గొంచువచ్చి నా
డీవిపమాటవి న్విడిచి యే మగుడన్ జనుదెంచునప్పు మా
ర్ఛావివశాత్మ యయ్యెనన సంయమి రామునితోడ నిట్లనున్.

చ. అట మఖయూపదారుహరణార్థముశిష్యులు నేముజాహ్నవీ
తటమున కేగుదెంచి యెడబవ్వుల నొంటివిలాపమాత్తసం
కట మొనరింపఁగా వెదకి కంటిమి శోకపరీతయున్ రజఃప
టలవివర్ణకీర్ణకచభారయునైనవధూలలామమున్. 253

తే. కాంచి నీ వెవ్వ రేల శోకమునఁ బొందె
దనిన నెటేఁగించె నాకు నయ్యబల జనక

తనయను రఘూద్వహుండు మద్భర్త నింద్య
నైతినని నన్నుఁ ద్రోయించె నడవి ననుచు. 254

. ఏని యూరడించి యాశ్రమ
మునకుఁ గొనిపోయి యుటజమున నుంచి తప
స్వినుల నియమించుటయు వా
రనువునఁ బోషింపఁ గతిపయదినంబులకున్. 255

తే. కనియె వైదేహి వంశవర్ధనుల వీరి
నాగమోక్తిన జాతకర్మాదివిధులు
సలిపితిమి పుత్రులెడ మేము జనకవిభుఁడు
దశరథుఁడు నీవు నొక్కచందంబకాన. 256

ఏ. చదివిరి వేదముల్ సకలశాస్త్రములుఁ బఠియించి రాహవో
న్మదరిపువాహినీ విదళనక్రమధూర్ధర దివ్యబాణసం,పనలఁ
బ్రసిద్ధులైరి నరపాలక నీతనయుల్ ప్రసన్నతా,హృదయులు
నీయభాగ్యమున కెయ్యది మేర తలంచి చూడఁగన్. 257

ఏ. అనవుడు రాఘవుం డనుమహాత్మభవత్కృప యెవ్వరందుఁ గ
ల్గిన గణుతింప వారు కృతకృత్యులు నిత్యము నీయనుగ్రహం
బునభివృద్ధిఁ బొందుమముబోంట్లను బేరొకానన నేల నాఁగన
మ్మునికనుసన్న నర్భకులు మ్రొక్కి కరంబులు మోడ్చి తండ్రి
తోన్. 258

క. మోహపరవశుల నూహా
పోహపరిజ్ఞానమూఢబుద్ధుల నాత్మ
ద్రోహుల మముఁ బ్రోవుము వై
దేహీనందనుల నన ముదితహృదయుండై. 259

{ శ్రీరాములు సోదరపుత్రసైన్యసమేతముగా నయోధ్యాపురంబు చేరుట }

క. కమలాప్తకులీనుఁడు దన
కుమారకులఁ గౌఁగిలించుకొని మూర్ధఘ్రా
ణము చేసి యధికవాత్స
ల్యమునను మన్నించి యధ్వరాశ్వముతోడన్. 260

ఉ. దానవమర్త్యవానరపతాకిను లిమ్ములఁ గొల్చిరా నయో
ధ్యానగరంబుఁ జొచ్చి రచితాధ్వరమండపవేది నిష్ప్రభ
త్వానుజపుత్రబాంధవసమన్వితుఁడై కొలువుండి యాత్మవి
ద్యానయశీలు నమ్మునివతంసముఁ గన్గొని రాముఁ డిట్లనున్.

తే. వరుణసంభవ నీపుత్రి పరమసాధ్వి
లంకలో నాఁడు లోకపాలకు లెఱుంగ
హవ్యవాహనముఖమునం దైనవిధము
ప్రజ లెఱుంగరు మిగుల దూరంబుగాన. 262

క. ఇందలిజనముల కెల్లను
సందేహనివృత్తి యొదవుచందముఁ జేయిం
పందగు మీరు ధరిత్రీ
నందనఁ గొనిరండు పో మ్మడన హితబుద్ధిన్. 263

ఉ. ఆరఘురామువీడ్కొని మహర్షివరుం డగుదెంచి కాంచెఁ బె
ల్లారటఁ బెట్టుశోకవిరహంబులు రూపగుమాడ్కి నాశ్రమ
ద్వారనివిష్టదృష్టియు వివర్ణయునుం జిరబద్ధవేణికా
భారయుఁ బ్రోచ్చలద్గళితబాష్పవినేత్రయు నైనజానకిన్. 264

సీ. కని పర్ణశాల డగ్గఱి జూచి యమ్మహీ
తనయ వాల్మీకిపాదముల కెరఁగి

తనయులు రా కేలతడసిరి పతివి యో
గమకాక పుత్రశోకంబు నకట
సిద్ధించె ననుఁ సృజించి విరోధులకు బొరి
గొరియలఁ జేసెనొకో విధాత
యని విలాపింప నూరార్చి యేటికిఁ గ్రేపుఁ
బాసి గొ డ్డొఅలెడుపగిది నడలె
తే. దబల నీవలె దుఃఖార్త లైనవార
లెంత మము దూఅనాడిన నెగ్గుగాదు
నీతనూభవు లున్నారు నెయ్య మలరఁ
దండ్రి మన్నింపఁగా నయోధ్యాపురమున. 265
క. కాకుత్సకులుఁడు నినుఁ బు
త్రీ కొనిరమ్మనియె నరుగుదెమ్మని కడఁకన్
సాకేతనగరమున క
న్నాకుభవుఁడు జనకనందనం దెచ్చుటయున్. 266
మ. సుతభార్యాయుతుఁడై రఘూద్వహుఁడు చక్షుఃప్రీతిసంధిల్లఁ
దత్కృతశేషంబు సమగ్రదక్షిణలఁ బర్యాప్తంబు గావించి
యం,చితరత్నాంబరభూషణావళులఁ బూజించెన్న ృపశ్రేణి
నా,శ్రితమౌనీంద్రవిశిష్టబాంధవధరిత్రీదేవతాకోటులన్.
క. ఏసరవిఁ గుశలవులతో
రాసి దుర మొనర్చి దాశరథి చేసె రణం
బాసరవిన జనమేజయ
వాసవనందనుఁడు బభ్రువాహనుతోడన్. 268
మ. అని సూతుండను శౌనకాదులకు నిట్లైతిహ్యముం దొల్లి జై
మిని చెప్పెఁ జనమేజయుం డడుగ నిమ్మేనేతదాఖ్యానముఁ

వినినఁ బ్రాసి పఠించినఁ బలుకులకుఁ సిద్ధించు నశ్రాంతముఁ
ధనధాన్యాదికపుత్రపౌత్రసుఖనానాభోగభాగ్యోన్నతుల్.
క. వెలయఁగ నీకథ వినుథ
న్యులు తక్కినకథలు వినఁగ నొల్లరు మదిఁ గా
కులరొదలు విన రుచించునె
కలకంఠధ్వనులు విన్నకర్ణంబులకున్. 270
మ. కనకాద్రిప్రతిమానదైర్య జగదేకస్తుత్యసౌభాగ్యమో
హనలీలాననపంచబాణ నిజబాహాశౌర్యపీఠావిరా
జినయోపాయవిహార బోనగించెంచీకొమ్మథారాపురీ
పెనుగొండాద్యఖిలైకదుర్గహరణప్రేంఖత్ప్రతాపోదయా.
క. అహితనృపాలమదాంబుధి
బహులహరీవిహరదంఘ్రిభాగ్యాంకసరో
రుహమానసశంఖచక్రని
వహవిశదీభూతచక్రవర్తివిలాసా. 272

తోటకము.—

బలభిద్విభవామణిభాలలితాం
చలిసంకులకీలితశత్రుకుభృ
త్కలహధ్వనితక్కవిథాయిరుళం
రుళనాదపదాంగదసవ్యపదా. 273


గద్యము.—

ఇది భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్య
పుత్ర వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైనజైమిని
భారతంబునం బళ్వమేధపర్వంబున షష్ఠాశ్వాసము.

శ్రీ

జైమినిభారతము

అశ్వమేధపర్వము, సప్తమాశ్వాసము



చికురబంధగంధష
లీచంచద్గంధభరమల్లుచ నుతవా
చాచణకవికర్ణసుధా
సేచనసల్లాప నారసింహమహీపా. 1

వ. అవధరింపుము జైమినిమునీంద్రుండు జనమేజయనరేంద్రున
కిట్లనియె నివ్విధంబున బభ్రువాహనుండు పాండవమధ్య
ముం దొడరుసమయంబున. 2

తే. హంసకేతుండు సుతుఁడు గయ్యమునఁ బడిన
యపుడు తనుశౌరి మన్నించినట్టితగవు
హృదయమున మాటిమాటికి నెచ్చరింప
నచ్చలంబున బభ్రువాహనునిఁ దాఁకి. 3

మ. బలిమిఁ వేవురుపార్థ్వరక్షకు లెదుర్పఁ దున్మితూఁటాడి బి
ట్టులుకఁ వానిఁ దెగల్చి తీవ్రతరబాణౌఘంబులఁ దేరు చె
క్కలుగా నేసి తదస్త్రముల్ విఫలము ల్గావించి సంగ్రామదో
హలియై గీటణఁగించె ఘూర్ణానినపంచాక్షౌహిణీసైన్యమున్. 4

వ. అప్పుడు. 5

చ. చలమున నొండుతేరు రభసంబున నెక్కి కిరీటినందనుం
డలమి మరాళకేతను శతాంగము రూపఱి నేయుచుక శరం
బులు నిగిడించి వానిఁ బెనుమూర్ఛితుఁ జేసి సహస్రమేదినీ
శులఁగలనక సరథ్యరథిసూతముగాఁ దెగటార్చి యార్చినన్.

చ. కినుక సువేగుఁ డడ్డపడి క్రీడికుమారునురంబు గాఁడ బా
ణనవక మేసి మూఁడుబలునారసమ.ల్ దొడి గాతపత్రముక
ధనువుఁ బతాకయుం గెడసి తద్రథయోధసహస్రముక
బృషత్కనిహతిఁ గూల్చుచుక దశశతప్రదరంబుల ముంచె
నాతనిన్. 7

వ. ఇవ్విధంబున సువేగుండు శరవేగంబు చూపిన. 8

మ. సురరాట్పౌత్రుఁడు దావపావకపరిస్ఫూర్తి విజృంభించి ని
ర్భరశౌర్యోన్నతి వానిబాహుబలగర్వప్రౌఢి వారించుచుక
శరజాలంబుల శుభ్రవారణఘటాసంఘంబులం ద్రుంచి త, త్కరి
మూర్ధాశ్వకళేబరోత్కరములన్ గప్పెక సమిద్భాగమున్.

ఉ. వెండియు నాగ్రహంబున సువేగునిమధ్యము ద్రెవ్వ నొక్క
బ్ఱాండ మడర్చె వానికరలాఘవ మేమనిచెప్పఁ దూఁచిన
ట్లుండ సమంబుగాఁ దెగి రణోర్వీపయిం బడ కంతలోఁ జతుఃఖండమునై సుశీల్ బెదరఁ గవ్వడిపట్టి యురంబుఁ దాఁకినన్.10

క. నిలుపోప కతఁడు మూర్ఛా
కలితుఁ డగుచుఁ దోన తెలిసి ఘనభుజశక్తిం
బొలియించెఁ బార్థయోధవ
రులఁ బలువురఁ బ్రళయకాలరుద్రుఁడు పోలెన్. 11

తే. బభ్రువాహనుచే నాజిఁ బడినదొరలఁ
దత్పురంబునఁ జిత్రాంగదాసపత్ని
యగునులూచి క్రమంబున నరయుచుండఁ
దగువిశల్యాదివివిధౌషధములచేత. 12

{ అర్జునుఁడు దనకుఁ దోచినదుర్నిమిత్తంబులు వృషకేతనుతోఁ జెప్పుట }

సీ. అప్పుడు ధనంజయుం డను వృషకేతుతో
సైన్యనాశమకాక సకలవస్తు
వులు నష్ట మయ్యె నీవును నేను శేషింపఁ
బడిరి హంసధ్వజప్రముఖు లాజిఁ
బ్రద్యుమ్నుఁడును బట్టువడియె నయ్యనుసాల్వ
క్రమ మేమియును గానరాకపోయెఁ
దనతనుచ్ఛాయ మస్తకహీనమై తోఁచెఁ
గనుఁగవ విస్ఫులింగములు దొరఁగె
తే. దుర్నిమిత్తంబు లివిగాక తోఁచెఁ బెకుఁ
చావునకు నింక లంకెగాఁ జనదు మొదల
నస్త్రజర్జరితాంగుఁడ ననన్యాభి
వృద్ధికై నీల్వ నీవైన విద్రుప నీరు. 13

వ. అసిపత్రవ్రతదీక్షాపరుండై పాండవాగ్రజుండు మద్భుజా
విక్రమంబు నిర్వ్యక్రంబగు నని యొనర్చినక్రతూపక్రమం
బపక్రమం బయ్యె చషాలకలితం బగుఖదిరబదరీపలాశబిల్వ
యూపకలాపంబు లోపం బయ్యె వసుమతీనిలింపజంపతీ
జనంబు సంపాదించు చతుష్షష్టిసలిలపాత్రాభిషేచనవిధానంబు

తిరోధానం బయ్యె నధ్వరారంభసముత్తంభితం బగువిహిత
శతశలాకాకచితశార్దూలాజినోప యోజితాతపత్రవిలాసంబు
నిరాసంబయ్యె సవనమండపాభ్యంతరంబున హవ్యమాణు
లయిన ప్రసూనలాజప్రవర్షిమహర్షిపుంగవుల మంగళాశీ
ర్వాదంబు లధ్వర్వాదంబులయ్యె నవభృథస్నానసమయంబున
సముచితమాల్యానులేపన మణిమయవిభూషణాంబర విరాజ
మానం బైన గౌరీసహస్రంబు కరకమలంబుల ధరియించు
కాంచనదండమండితచమరహాలచాలనప్రచారంబు దూరం
బయ్యె రుక్మిణీసహాయుం డగు పుండరీకాక్షు నగ్రపూజా
ప్రసంగంబును భంగంబయ్యె కావున మదీయజీవనం బప్ర
యోజనంబు తనకు సంగరమరణంబ శరణంబు నీవు కృష్ణ
ధ్వజులపాలికిం జనుమనిన వృషకేతనుండు కపికేతనున కి
ట్లనియె. 14

మ. పలుకఁ బోల్ చేయును నేల తూలి రవిబింబం బుర్వీపై వ్రాలినఁ
గలఁకఁ బోరికి వెన్ను సూపుదునె మోఁకాల్ గట్టి బృందార
కుల్,దలపడ్డఁ బలిమిఁ జయింపఁగల నేతన్మాత్రు లీ మాత్ర
వుల్,నిలుఁవఁ శక్తులె న న్నెదిర్చి కలనఁ నీప్రాపు నా
కుండఁగన్. 15

తే. స్వామి సఖి గోపహింసుపర్వాప్రయోజ
నార్థమై మేను దొఱఁగుధన్యాత్ముఁ డెవ్వఁ
డతఁడు కైవల్యసౌఖ్యంబు లనుభవించు
ననుచుఁ జెప్పుదు రఖిలధర్మార్థవిదులు. 16

క. నను జిత్తగింపు మని చ
య్యన మ్రొక్కి రథాధిరూఢుఁ డై భుజగర్వం

బున బభ్రువాహు నెదిరిం
చెను వృషకేతుండు రెండుసేనలుఁ బొగడఁగన్. 17

తే. అక్కటికిర్చిన వృషకేతు సపుడు క్రీడి
సుతుఁడు మారొక్కని సాయకత్రితయ మేయ
నవి యురము గ్రుచ్చి ధరఁ దూఁటె నధికతృష్ణ
భోగవత్యంబువులు గ్రోలఁ బోవునట్లు. 18

క. నరసూను నపుడు కర్ణజుఁ
డిరుమూఁడుశిలీముఖంబు లెద నించిన నొ
చ్చి రయంబునఁ గోలొక్కని వా
నరదముఁ దునిమెఁ సకేతుహయసూతముగన్. 19

ఉ. ఆరవిపాత్రుఁ డొండొకశతాంగముఁ గైకొని హేమపుంఖ
వి,స్ఫారశిలీముఖౌఘములఁ బార్థసుతుం దెరలించి క్రమ్మఱఁ
దే రిలఁగూల్ప వెండియును దీవ్రత నొండురథంబుతోడ న
వ్వీరుఁ డెదుర్వఁగాఁదునిమె పేయిరథంబులచాఁక నాతఁడున్.

మ. నరరాధేయతనూభవుల్ షడియు నానాదివ్యబాణంబులఁ
సరిపోరఁ వృషకేతసుం డనలసన్నద్ధాంతకార్కాదిని,ష్ఠుర
నారాచపరంపరం బొదువ నాటోపంబు మీఱఁ బురం,ధర
పౌత్రుండవిత్రుంచె నన్నియును దా నారాయణాస్త్రంబునన్.

తే. కర్ణజునిఁ జూచి యిట్లనుఁ గార్ష్ణియపుడు
పొలిసె నీసేన యుద్భుజావిలసనమున
వృత్రుఁ డమరేంద్రు నెదిరించు విధముగాక
యెందుఁ బోవచ్చు నీకు నాయెదుర ననుచు. 22

మ. దరహాసంబున బభ్రువాహనుఁడు రాధాపౌత్రు మాద్యద్భుజాం,తరముఁ దూఱి మరుచ్ఛిలీముఖముసొప్పఁ దూలి బ్రహ్మాండక,ర్పరముం దాఁకి ధరిత్రిపైఁ బడక సర్వత్రోభృదావళావధిఁ, శరధుల్ చుట్టుక మున్ముహూర్తమున కాజాన్యస్థలిఁ బ్రాలుచున్. 23

తే. కుదురుకొని కృష్ణజుఁడు క్రీడికొడుకు నుద్ధు
రాస్త్రహతి నొంప నతఁడుఁ జోద్యముగఁ దరణి
బింబ మొరయంగ నెగసి రథంబు దిరిగి
పడియె ధరమీఁద సంపాతిపక్షిఁబోలె. 24

వ. ఇత్తెఱంగునం బడినబభ్రువాహను నవలోకించి. 25

చ. తొడరి మరాళకేతనునిఁ ద్రుంచినదుష్కృతిఁ దీర్తునంచు బ
ల్వీడివృషకేతనుం డురుశిలీముఖమున్నిగిడింపఁ ద్రుంచి క
వ్వడితనయుండు బిట్టెగసి వానిపయిం దరికొండకైవడిఁ
బడి వడి గెంటి మింట శరపంచకముం దొడిగేసి యార్చినన్.

తే. క్రీడితోడుత నను వృషకేతనుండు
అరద మిలఁ గ్రుంగ రాధేయునంతవాఁడు
నిలువు మనె నిన్ను నివ్వీరునలవుగంటె
యొక్క మొగినప్రతాపించు చున్నవాఁడు. 27

క. అనునెడఁ బార్థజుఁ డొకశర
మునఁ బగిలించెఁ గర్ణసుతునిమూర్ధ మతఁడు నా
తని ముంచెఁ బెకుళ్ళశరముల
జనమేజయ యిట్లు భయదసమరం బయ్యెన్. 23

చ. అరుదుగ ధాత్రిఁ గొంతదడ వంబరమూర్ధమునందుఁ గొంత
ప్రోద్ధరదము లెక్కియుఁ విరథు లయ్యును బోరిరి పంచ

శాత్రములో, శరములు తచ్ఛరీరపలలంబులఁ ద్రెంచుకపాఅ
నల్లడఁ, గెరలి యహార్నిశంబుఁ దమకించుచుఁ బైకొనఁ
గాకఘూకములో. 29

క. ఇప్పరుసున నయ్యిరువురు
డెప్పరముగఁ బోరునెడఁ గడిఁది బాణములఁ
గొప్పించి బభ్రువాహనుఁ
డప్పుడు వృషకేతుఁ బలికె నాగ్రహ మెసఁగన్. 30

క. ఇన్నిదినంబులు మారొఁకని
నన్నెదిరితి నిలిచి మే లనందగుఁ గలనఁ
నిన్నుఁ బొరిగొనక విడువ మ
ది న్నిలుపము నేఁడు వాసుదేవుని ననుచున్. 31

చ. కనుఁగొని యర్ధచంద్ర విశిఖం బడరించినఁ గర్ణసూతి ము
త్తునియలు సేయుచుం జెలఁగఁ దోడనె హేమవిచిత్రసా
యకఁబున మెడఁద్రుంపఁ దచ్ఛిరము మొండెమువై నటి
యించి చెండుభం,గి నెగసి కృష్ణుఁ బేరొఁకనుచుఁ గ్రీడి
పదంబులమీఁద వ్రాలినన్. 32

తే. అక్కబంధంబు నడుచుఁ బ్రత్యర్థినేన
నద్భుతంబుగ మడియించె నపుడు పార్థుఁ
డతనిమణికుండలాన్వితమగుశిరంబు
కరమున ధరించి మిగుల శోకము వహించి. 33

అర్జునుఁడు వృషకేతనుని మరణంబునకు శోకించుట

సీ. రక్తాక్తమౌక్తికారాతిమూర్ధాబ్జాంఘ్రి
శాలి నాఅడి రిత్తచంపుకొంటిఁ

బుత్రపౌత్రాలంభమునకు మైకొని యజ్ఞ
హితునితోడ విరోధ మియ్యకొంటి
నభిమన్యుపిమ్మట నన్యాయస్థితికి నె
న్నఁగ నీవు గలవని నమ్ముకొంటి
గుణనిధానము నిన్నుఁ గోల్పోయి హరియుధి
ష్ఠిరులచిత్తము దప్పఁజేసికొంటి
తే. నకట మఖవాజిసాధించినపుడు భీము
నెదురఁ బ్రతిషక్తులను సమయించి నేఁడు
నాకుఁ దోడయి వచ్చి జన్యమున సమసి
యిచట: బక్తులపాలైతివే కుమార. 34

తే. అంబుజాప్తుఁడు లేనినభంబు దివియ
లేనిగేహంబు లింగంబు లేనిపీఠ
మప్రయోజన మైనయట్లనఘ నాకు
నీవు లేనిజయం బది నిష్ఫలంబు. 35

వ. అని ధనంజయుండు తచ్ఛిరంబు శరీరంబునం జేర్చి మూర్ఛి
తుండై తెలిసి బహుప్రకారంబులం బలవింప నతనిం గసుం
గొని బభ్రువాహనుం డిట్లనియె. 36

తే. వైశ్యజుఁడఁగాన సంగ్రామవనధిలోని
వీరకోటీరమణులకు విలువఁ గంటిఁ
గర్ణసూనునిశిర మనర్ఘంబు దీని
భవున కర్పించి పడయుము పాశుపతము. 37

క. అన విని కిరీటి కర్ణసు
తునిమస్తము రథముపైఁ గుదుర్పఱిచి మదిం

గనలుచును బభ్రువాహనుఁ
గని యిట్లనుఁ జటులసజ్యగాండివధరుఁడై. 39

చ. బిరుసుగ నేటికిఁ దఱుచు ప్రేలెదు శూరుఁడ వైన నిల్చి నీ
పరుసఁదనంబు చూపు మని పాండుతనూజుఁడు చిత్తజల్లుగాఁ
గురియు పయోధరంబు క్రియ ఘోరశిలీముఖవృష్టిముంచినఁ
దురమునబభ్రువాహనుఁడుతూలె బలంబులుగూలె నల్లడన్.

శా. మూఁకల్ గట్టినయోధయూథపహరుల్ మొండెంబులై రా
లఁగాఁ,దూకంబుల్ నెడి తేరు లాకసమునఁ దూలంబులై
తూలఁగా, నాకౌంతేయుశరాగ్ని మించి జటిలంబై గోపురా
ట్టాలక, ప్రాకారంబులు మున్నుగా మణిపురిఁ భస్మంబు గా
వించినన్. 40

శా. ఆసంరంభము బభ్రువాహనుఁడు బాహాశక్తిమాయించి తో
డ్తోసూతాశ్వకపీంద్రులఁ వరుస మూఁడున్నాల్గునేనమ్ములఁ
వే సోలించుచు నుగ్రభల్లముల నవ్వీరుండు గారింపఁగా
గాసిం బొందెఁ గిరీటి సన్నిహితగంగాశాపసంవిష్టుఁడై. 41

క. ఉవ్వేళ దివ్యబాణము
లెవ్వియుఁ బని సేయకున్న నెదవడి మదిలోఁ
గవ్వడి తూలఁగఁ గని యెల
నవ్వుచుఁ జిత్రాంగదాతనయుఁ డిట్లనియెన్. 42

శా. మాతల్లిఁ వనితామతల్లిని సభామధ్యంబునం దొల్లియ,ప్రీ
తుల్ పలికినపాతకంబునకుఁ జేరెం గాల మివ్వేళ ని, న్నా
తంకంబునఁ బెట్టుచున్న పితృపుత్రాశల్ విసర్జించి నీ, సూతుం
గృష్ణుఁ దలంచుకొ మ్మనఁగ నచ్చోఁ బుట్టె నుత్పాతముల్. 43

సీ. నెత్తురు వర్షించె నీరదంబులు వీచె
శర్కరాభీలజంఝామరుత్తు
విరివిగాఁ గప్పెఁ గావిరి దిగంతముల సం
గ్రామభూస్థలి మూఁడుప్రయ్యలయ్యె
రాలె నుల్కాసహస్రము లెల్లెడల నిల్చి
దట్టించె భూతబేతాళగణము
పొగ లేక యాయుధంబులు మండె నుజ్జ్వల
ప్రతిసూర్యమండలప్రభలు వెలిఁగె

ఆ. బభ్రువాహనుండు పాండవమధ్యమ
ప్రాణహరణనిష్ఠురప్రచార
జాగ్రదుగ్రశరధిసంచితజ్వాలాభి
ధానశరము వింటఁ బూనుటయును. 44

శా. ఆవిఖ్యాతశరంబు హాలహాలసప్తార్చిశ్ఛటల్ క్రాయుచుఁ
రా వీక్షించి సురేంద్రసూతి వివిధాస్త్రప్రౌఢి వారింప ది
గ్ధ్వాపృథ్వ్యవరోధమై నిగిడి క్రౌర్యస్ఫూర్తియై బంధుర
గ్రీవంబుఁ వడిఁ ద్రుంచెఁ దచ్ఛిరము లక్ష్మీనాథుఁ గీర్తింపఁగన్.

అతి బభ్రువాహనుం డర్జునుఁ దెగనేయుట

తే. అహిమకరుఁ డుత్తరాగతుం డైనశుక్ల
పక్షకార్తికై కాదశీభానువాస
రమున నిను నస్తమయవేళ వ్రాలె నతని
తలయు నట్టయు వృషభకేతనుని మ్రోల. 46

క. అప్పుడు కర్ణజపూర్వక
కుప్పసుతాస్యములు రత్నకుండలకోచుల్

గప్పుకొని మెఱసె ధరఁ బడి
యొప్పారెడు సూర్యబింబయుగళముఁబోలెన్. 47

వ. ఇవ్విధంబునం బభ్రువాహనుం డాహవముఖంబున వృషకేతన కపికేతనుల వధించి జయోత్సాహంబునం బొదలి మగుడునప్పు డప్పురంబున.

సీ. కొలఁదిఁగాఁ బన్నీరు చిలికించి కప్పురం
బున గృహాంగణముల మ్రుగ్గు దీర్చి
సమకట్టుచీనాంబరములతోఁ బెరయఁ జి
త్రములుగా మకరతోరణము లెత్తి
యెడనెడ వారమ్మగేఱణానృత్యయో
గ్యము లైనవివిధయంత్రము లమర్చి
సాంబ్రాణిధూపవాసనఁ గదంబించునీ
థుల మంగళద్రవ్యములు ఘటించి

తే. భూరిజయవాద్యఘోషముల్ బోరుకలఁగఁ
బౌరజను లెదురొక్కనెడు సంభ్రమము బభ్రు
వాహుఁచే నింద్రసుతుఁ డాహవమునఁ దెగుట
గా విచారించి చిత్రాంగదావధూటి. 49

{ అర్జునునిమరణంబు విని చిత్రాంగదాదులగు
నంతఃపురస్త్రీలు దుఃఖించుట }

ఉ. ఉల్లము వ్రక్కలై కలఁగ నొత్తినమూర్ఛ వహించి ధారణిం
ద్రెల్లినఁజేరి యత్తరుణిఁదేర్చి యులూచి యురంబు మోముజో
త్తిల్లఁగ మోఁదుకొంచుఁ బరిదేవన మొందఁ బురీవధూజనం
బల్లుక చేయురోదనము లంతిపురంబున నిండఁబర్వినన్. 50

వ. తతోఽలాహలం బాలకించి బభ్రువాహనుఁ డంతఃపురంబుం
బ్రవేశించునప్పుడు. 51

శా. నేలఁ రాలినహారవల్లికలు ఖండీభూతపాటీరదూ
ర్వాలాజాక్షత హేమపాత్రికలుఁ బ్రభ్రష్టార్ద్రినీరాజన
జ్వాలాకోరకితాంగణంబులు ననిశ్వాసంబునఁ భూవిభుం
డాలోకించుచు వచ్చి కన్గొనియె శోకాక్రాంతలం దల్లులన్. 52

తే. కాంచి యిట్లును నర్హాశ్మృంగారరచన
లెడల నేటికి నింత వావిడిచి యేడ్వ
నసదృశానంద కారణంబైనమద్వి
జయమునం దిట్లు శోకింపఁ జనునె యనిన. 53

క. తరువున జనించి వైశ్యా
నరుఁడు తరువుఁ గాల్చువిధమునను బుత్రుఁడవై
నరున కుదయించి తండ్రిన
పొరిగొంటివి విధవ కేల భూషణ మింకన్. 54

క. కాంత ధనంజయముఖమునఁ
గాంతు ధనంజయముఖంబుఁ గావునఁ గొనిపో
మ్మంతముఁ బొందినవిజయా
భ్యంతికమున కన్నఁ బన్న గాత్మజ వలికెన్. 55

ఉ. నాయెలదోఁటలో మొదల నాటినదాడిమపంచకంబు నీ
పోయినరేయి దగ్ధ మయిపోయె నిమిత్తము లేక యల్లకొం
తేయుని కీడుఁ గంటిఁ దరుణీ యనఁ దల్లి కుమారుఁజూచి పు
త్రాయెఱిఁగిట్లు చేయుపితృహత్య జయంబని కోరె దేమనన్.

క. అన బభ్రువాహనుఁడు ప
ర్యనభయమునఁ గలఁగి మోము వెలవెల వాఱన్

గొనిపోయె నపుడ తల్లుల
జనకుఁడు పడియున్నఘోరసమరస్థలికిన్. 57

ఆ. చేర నరుగుదెంచి చిత్రాంగదయు భోగి
రాజసుతయు దివిజరాజసుతుని
పాదపంకజములపైఁ బడి యంచంద
పొదలు శోకవహ్నిఁ బొగిలి పొగిలి. 58

సీ. దివిజులఁ దజేమి ఖాండవము సప్తార్చికి
ధారవోసినయశోధనుఁడు వీఁడె
నిటలాక్షుతోడ నెక్కటి పోరి పాశుప
తము గొన్నవిక్రమోద్ధతుఁడు వీఁడె
కాలకేయాదిరాక్షసుల ను క్కడఁగించి
జయము గైకొనినదుర్జయుఁడు వీఁడె
కలన భీష్మాదియోధులగర్వ మెడలించి
పసి మరల్చినబాహుబలుఁడు వీఁడె

తే. యగ్రజునకును రాజసూయాధ్వరప్ర
శస్తి నెరపినభ్రాతృవత్సలుఁడు వీఁడె
యదుకుమారుల సరకుసేయక సుభద్రఁ
గడిమిఁ జేకొన్న హరిచెలికాఁడు వీఁడె. 59

తే. అని విలాపించి వృషకేతునిశిరంబుఁ
గాంచి తల్లులు దిగిచి వక్షమునఁ జేర్చి
తండ్రిపనిఁదీర్ప కిట్లు నాతండ్రి నిలువ
నగునె నీ కంచు బభ్రువాహనునిఁ జూచి. 60

మ. తనయా చంపితి కర్ణసూను బుధమందారంబు నిం దేమికీ
ర్తి నినుం జెందె హయంబువెంట నిఁక గూర్మిం హస్తినా

పట్టణం,బునకుం బోవఁగఁగల్గె బంధువితతిం బూజింపఁగా
గల్గె నం,దు నిజేశుం గలయంగఁగల్గె ననఁ దోడ్తోఁ ద్రుంచి
తయ్యాసలన్. 61

క. జనకునిఁ జంపిననూడ్కొని
జనయిత్రుల మమ్ము నిపుడ చంపుము జననీ
జనకవధం బొనరించినఁ
గనియెదు భార్గవునికన్న ఘనతరకీర్తుల్. 62

తే. ప్రియుఁడు పరలోకగతుఁ డైనపిదప సతుల
కనుగమన మెందు నగ్నాకృత్యంబు తగిన
తెఱఁగు గావింపఁ బనుపుము తీర్చికొనెద
మగ్నిముఖమునఁ బతివియోగాగ్ని యనిన. 63

శా. అంబా తండ్రికి మ్రొక్కి హాయంబుఁ గొనుచున్ సాష్టాంగ
దండప్రణా,మం బేఁ జేసిన నాదరింపక సభామధ్యంబునన్
దుచ్ఛవా,క్యంబుల్ పల్కఁగ సంభవించెఁ బిత్పహత్యాలబ్ధి
యిక్కీడు నా, శంబైపోదు తపోవ్రతానశనయజ్ఞదాన్యన
దానాదులన్. 64

క. మును దా నుదయించినవే
ళనె పితృఘాతుకుఁడు గాఁ గలఁడు వీఁ డని నె
మ్మనమున నెఱిఁగిన ఫణిసుత
ననుఁ జంపక పెనుప నఘమునకు లో నైతిన్. 65

క. కావున నిత్తను వనలము
లో వేల్చెద ననిన విని యులూచి వలికె నే
లా వేగపడెదు మృతసం
జీవనమణి గలదు తండ్రి శేషునినగరన్. 66

తే. కులికవాసుకిశంఖకరోటకాది
ఫణులు మణిదీప్త ఫణపరంపరలు మెఱయఁ
గాతు రది మృతభోగిరక్షణము గాన
గరుడభయపన్నగుల కిచ్చెఁ గాళగళుఁడు. 67

{ ఉలూచి చిత్రాంగద నూరార్చి మృతసంజీవనీరత్నంబు
దెచ్చుటకు పుండరీకుని పాతాళంబున కనుచుట }

మ. బలిమిం జేకొనరాదు సామమునఁ దప్పక బుండరీకుండు దే
గలఁడా రత్నమమత్ప్రిథానుఁడనియక్కలాక్షణితాటంకమం
గళసూత్రంబులు చేతి కిచ్చి ఫణిలోకస్వామి కీదుర్ధశల్
తెలియంగావినిపించి యమ్మణి వెసం దెమ్మంచు వీడ్కొల్పినన్.

తే. వికృతిఁ బొందకయుండ నవ్విజయకర్ణ
సుతులమేనులు మూర్కొని యతఁడు వీరి
నేమఱిక యుండుమఁ డని వారి నెచ్చరించి
కదలి వెసఁజొచ్చె వసుమతీగహ్వారంబు. 69

సీ. అయుతయోజనసువర్ణాశ్వత్థగహనఖే
లత్పన్నగము వితలంబు సొచ్చి
ఫలితకాంచనశిమీపాదపచ్ఛాయావి
లాసవాసము సుతలంబు గడచి
శాతకుంభరసాలసాలచిత్రానేక
తరుసంకులము మహాతలము దాఁటి
మరకతమాణిక్యమయచందనద్రుకాం
తారాంతరము రసాతలము వెడలి

తే. కనియె భోగవతీతీరవనవిహార
హాటకేశ్వరభవనడోలాధిరూఢ
గూఢపాతక్రన్యకాగానగుంభమాన
తాళకోలాహలమ్ము పాతాళతలము. 70

వ. కనుంగొని. 71

తే. అచట భోగవతీస్నాన మాచరించి
నియతకృత్యంబు లెన్ని యన్నియును దీర్చి
పుండరీకుఁడు హాటకపుండరీక
షండముల హాటకేశు నర్చన మొనర్చి. 72

మ. ముకుటన్యస్తకరారవిందుఁడగుచుఁ ముగ్ధేందుచూడావతం
సకునిఁ వీడ్కొనినూత్నరత్న ఖచితాస్థానిఁ విలోకించె వా
సుకికరోటకతక్షకాదిభుజగేశుల్ గొల్వ దీపించునం
దకపాణిస్మరణవ్యపోదయతవిద్యాశేషు నాశేషునిన్. 73

చ. కనివినయంబు గ్రందుకొనఁగాఁ బ్రణమిల్లి యులూచి దా
ల్చుకుం,దనపు మెఱుంగుఁగమ్మలును దాళియుఁ జూపి కిరీటి
ధర్మనం,దన మఖవాహరక్షణచణస్థితి నేగుచు బభ్రువాహు
మా,రొక్కని హతుఁ డయ్యె నీతనయకుం బతిదానము సేయ
గాఁదగున్. 74

చ. ధరణితలంబు మస్తమునఁ దాల్చి యొనర్చితి జీవకోటికిఁ
బరమసుఖానుకూలముగ మధ్యమలోకము శైలధన్వికిం
బురజయ మిచ్చి వేలుపులఁబ్రోచితి వేగతి నెన్ని చూచినఁ
బరపురుషోపకారములు పన్నగనాయక నీవిహారముల్. 75

క. కావున నీనిలయమున స
దా విషధరముఖ్యరక్షితం బగుమృతసం

జీవని యొసఁగినఁ బునరు
జ్జీవితుఁ డగుఁ బార్థుఁడనిన శేషుఁడు పల్కెన్. 76

క. హరిభక్తిపరాయణుఁ డ
న్నరుని జయింపంగ నాదినారాయణుఁ డొ
క్కరుఁడును దక్కఁగ నెవ్వరి
తర మతని నెదుర్పఁ నద్భుతం బిది యనినన్. 77

క. ఆపుండరీకుఁ డనుఁ బృ
థ్వీపతు లెనగారు విజయు దీకొన గంగా
శాపహతిఁ బుత్రచేతన
రూపఱెఁ గా కనిన విని కరుణ దళుకొత్తన్. 78

క. మృతసంజీవనమణియు న
మృతకుంభము నొసఁగెదను సమీకహతు శత
క్రతుసుతు బ్రతికించి జగ
త్త్రితయంబునఁ గీర్తి విస్తరించెద ననుచున్. 79

క. కృతనిశ్చయుఁ డగుశేషుని
ధృతరాష్ట్రుం డనెడుఫణి గదిసి యి ట్లను సం
చితవస్తుజాతములలో
వితరణులకు నొసఁగరానివియు లే వెచటన్. 80

తే. అయిన నొకవిన్నపము మర్త్యు లనృతవాదు
లిచ్చినను వారియెడ ఫలియింపనేర
దమృతమును రత్నమును బోయినపుడ ఫణుల
బైసిచెడిపోవుఁ దుది నీరుపాములగును. 81

క. గరుడుఁడు తోలుక తిరుగఁగ
పురముల నాడింతు రుదరపోషణములకుఁ

బరిజోగులు పెట్టెల నిడి
తరుణు లొలుచుకొండ్రు మణులు తలతలవారిన్. 82

ఆ. మును మతంగశాపమున వైనతేయుఁ డి
కడికి రాక తక్కెఁగాక యివ్వి
ధం బెఱింగెనే సుధారసరత్నంబు
లేల మనకు మగుడ నిచ్చునతఁడు. 83

క. మత్తకరివిభుఁ డమాత్యుఁడు
మెత్తనియంకుశము మేరమీఱి నడచెనే
నొత్తి మరలింపఁదగు నీ
చిత్తం బిఁక ననిన నగుచు శేషుఁడు పలికెన్. 84

తే. గోపసూనులఁ గ్రేపుల గోధనములఁ
గమలజుఁడు దాఁచి సత్యలోకమున నున్న
నపుడె ప్రతిసృష్టి యొనరించె నాప్తుఁ డైన
క్రీడి బ్రతికించు టేమొడ్డు కేశవునకు. 85

క. పూరిపుడక కులిశం బగు
నారాయణుకరుణ గలిగినను లేకున్నఁ
మేరువు తృణ మగు నవ్విభు
కారుణ్యము గాదె వజ్రకవచము మనకున్. 86

వ. అనిన ధృతరాష్ట్రుండు శేషున కిట్లనియె. 87

క. వనజోదరుండు వాసవ
తనయుని బ్రతికించునఁట సుధారసమణులఁ
బనిలేనిప్రయోజన మి
చ్చి నిరర్థక మేల ఫణులఁ జెఱిచెద వనినన్. 88

{ పుండరీకుఁడు శేషునిచేఁ దిరస్కృతుండై మరల నులూచికడకు వచ్చుట }

తే. పుండరీకునిఁ జూచి శేషుండు పలికె
మాకులమువారు సంజీవమణియు సుధయు
నీరు హరి క్రీడిఁ బ్రోచు నీవేగు మనినఁ
దిరిగి యాతండు వచ్చినతెరువుఁ బట్టి. 89

ఉ. సంగరభూమిఁ జేరి ఘనసారసముజ్జ్వలదీపమాలికా
సంగతబభ్రువాహనిజసైన్యసురక్షితుఁ డైనపార్థమ్రో
లం గడుఁ దూలి దీనదశలం బలవించెడు నయ్యులూచి చి
త్రాంగదలం గనుంగొని దురంతవిషాదముతోడ ని ట్లనున్. 90

శా. తల్లీ నీజనకుండు శేషఫణి రత్నం బీక లోభంబు సం
ధిల్లం బల్కిన రోసి వచ్చితి విరక్తిం బుత్రదత్తాగ్నిలోఁ
జెల్లుం డిందఱు నన్నఁగార్ష్ణి చెవికిం జేఁదై కఠోరక్రుధా
వేల్లద్భ్రుకుటిమండలుం డగుచుఁ జేవి ల్లంది పెల్లీసునన్. 91

శా. ఎట్రా శేషుఁడు పోతరించి సభ న న్నెగ్గాడెనా రత్న మీఁ
డట్రా వాసుకితక్షకాదిధృతరాష్ట్రామాత్యకరోటకుల్
చుట్రా నిల్తురుగాక నన్ను సమరక్షోణిక విజృంభించి మా
గట్రాచూలివిభుం డెడిర్చిన నహంకారంబు వారించెదన్. 92

క. అని జనయిత్రులదెసఁ గ
న్నొని యిట్లను బభ్రువాహసుఁడు చిత్రనుగాఁ
గొనివచ్చెద మృతసంజీ
వనమణియు సుధారసంబు వగవకుఁ డనుచున్. 93

బభ్రువాహనుఁడు నురగులతోడ యుద్ధంబున కేగుట

క. మాతంగరథభటాశ్వా
రితుఁ డగుచుఁ ద్రోవ పుండరీకుఁడు చూపన్
బాతాళంబున నిలువక
పాతాళంబునకుఁ బోయి పాఁజులు సేయన్. 94

తే. శంఖభేరీమృదంగనిస్సాణభయద
రావములు దిక్తటంబుల వ్రక్కలింప
శేషుఁ డిట్లనుఁ దక్షకమూషకాద
కులికవాసుకికరోటకులఁ గనుఁగొని. 95

ఉ. తెంపున బభ్రువాహుఁ డరు దెంచె రణంబునఁ బన్నగంబులన్
ద్రుంపక పోఁడు కట్టలుకతో ధృతరాష్ట్రు నిదుర్వినీతు లా
లింపఁగఁబట్టి పుట్టుఁ బనిలేనివిరోధము మీర లెల్ల నా
పంపునఁ బోరికిం జనుఁ డపారబలంబులతోడ నావుడున్. 96

ఉ. కుండలితాజునాజ్ఞభుజగుల్ వరరత్నకిరీటముద్రికా
కుండలమాల్యచందనదుకూలములన్ ధరియించి వాహవే
దండరథాధిరూఢు లయి తారొక్కని మారొక్కన నొప్పె సేన
లా, రెండులయాంతకభ్రుకుటిరేఖల పెంపుదృణీకరించుచున్.

మ. అనికిం దూకొని దందశూకచతురంగానీకముల్ పంచయో
జనజన్యస్థలి నించి భీషణవిషజ్వాలావళిన్ బభ్రువా
హనుసేనం బరిమార్పఁ దోన ధృతరాష్ట్రామోఘదివ్యాస్త్రశ
స్త్రనిపాతంబు లనేకవింశతిసహస్రవ్యూహముల్ మ్రగ్గినన్.

తే. విజయసుతుఁ డల్గి మాయూరవిశిఖ మేయ
ద్వాత్రింశతసంఖ్యఫణములవిషధరముల

శిఖులు మర్దింపఁ జెదరుతచ్ఛిన్నమణులు
విలయమున రాలునులక్కలవిధము మెఱసె. 99

వ. ఇత్తెఱంగునం గేకిలోకంబు గదిసి చీకాకుపడం గాకోదరం బుల యుదరంబులు చంచూపుటంబులం జించినఁ బ్రేవులు ప్రోవులువడం గెడసి నాలికలు పేలికలవిధంబునం దూలం దూలుట గనుంగొని యక్కుమారుండు మధువర్ష బాణంబు ప్రయోగించి. 100

క. నిలువక పిపీలికాస్త్రం
బలుక మెయిం దొడిగి యేయ నందువలనఁ బె
క్కులు చీమలు వెలువడి వడిఁ
దొలిచె శరీరాస్థు లెల్లఁ దొఱఁతలువాఱన్. 101

క. చిలువదళ వాయు లప్పుడు
తలబీకనకాయలై యథాయథలై కూ
కులువత్తులు నై మొనతల
నిలువక శేషాహికడకు నెఱిచెడి పాఱన్. 102

వ. వారలం గనుంగొని భుజంగపుంగవుం డిట్లనియె. 103

క. మృతసంజీవని సుర రా
ట్సుతునకు నిండన్న నప్పుడు కుయుక్తులు చె
ప్పితిరి నకసూనుమగఁటిమి
ధృతరాష్ట్రప్రముఖు లెఱిఁగితిరె నేఁడాజిన్. 104

బభ్రువాహనుఁడు సురగుల నోడించి జీవమణిఁ గొనివచ్చుట

సీ. అంచు వారల నిరసించి యాఋణము సు
త్రామపౌత్రునకు నీఁదగినదివ్య

కవచంబు శతశలాకాఛత్రము నమూల్య
కుండలాభరణదుకూలమాల్య
పరిలేపనములు నుపాయనంబుగ నిచ్చి
గారవించి మనంబుకందు వాపి
గాండీవికిని మేలుకట్టనంబు లమర్చి
స్వర్ణపేటికలందు సంతరించి
తే. తక్షకాదులు గొల్వఁ బాతాళగహ్వా
రంబు వెలువడి జీవరత్నంబుఁ గొనుచు
బభ్రువాహనుఁ గూడి ప్రాభవము మెఱసి
మణిపురంబున కేతెంచె ఫణివరుండు. 105

తే. అపుడు ధృతరాష్ట్రుఁ డాత్మగేహమున కరిగి
దుఃఖితుం డయి దుర్బుద్ధి దుస్స్వభావు
లను సుతులఁగాంచి బభ్రువాహనునిచేత
బవరమున నైనతనపరాభవము దెలిపి. 106

క. పాండవులకు మనకు మొదల
నుండియు నెడతెగనివైర మురగవిభుం డా
ఖండలసుతు బ్రతికించును
రం డిందుకుఁ దలపుఁ డంతరాయం బనినన్. 107

వ. వారలు తండ్రికిఁ బ్రణమిల్లి యిట్లనిరి. 108

ఉ. రుండము దాఁచినఁ ఫణివరుం డొకఁ డేల కిరీటిఁ బ్రోవఁ గృ
ష్ణుండును జాలఁ డింద్రసుతుచొ ప్పణఁగఁ మఖసైంధవంబు
నెవ్వండయినఁ హరింప నిలువంబడు జన్నము యజ్ఞకర్మహీ
నుం డయి చెల్లు నయ్యమతనూజుఁడు నీపగదీఱు నంతటన్.

తే. అనిన ధృతరాష్ట్రుఁ డలరి శేషాహిఁ గొల్వఁ
జనియె నెఱుఁగనియట్లు తత్క్షణమ శక్ర
తనయుతలఁ గొంచుఁ దత్సుతుల్ చనిరి గరుడ
వర్జితంబైన బకదాల్భ్యవనమునకును. 110

{ నాగకుమారులచే నపహరింపఁబడిన యర్జునుకల గానక చిత్రాంగదాదులు శోకించుట }

వ. అప్పుడు. 111

క. అదరి యులూచియుఁ జిత్రాం
గదయును గాండీవిశిరముఁ గానక కలయఁగా
వెదకి వదనోదరము లద
వదలుగఁ బాఁటించుకొనుచు వసుధం బొరలన్. 112

వ. తత్కాలాహలంబు బభ్రువాహనుం డాలకించి. 113

క. అరుదెంచి శక్రసూనుని
శిరము వెదకి కానలేక చెందినమూర్ఛఁ
ధరవ్రాలె నచటఁ గుంతియుఁ
గరిపురి నారాత్రి కీడు కల గని భీతిన్. 114

క. విన్ననయి ధర్మజాచ్యుతు
లున్నెడ కరుదెంచి యదుకులోత్తంసునకుఁ
విన్నపము చేసె మునుకుచుఁ
గన్నులఁ గ్రొవ్వేఁడిబాష్పకణములు రాలన్. 115

తే. కంసమర్దన నేఁడు నాకలఁ గిరీటి
తైలదీర్ఘిక మునిఁగి గాత్రమున గోమ
యం బలందుక రక్తమాల్యములు దాల్చి
యరిగె ఖరవాహనము నెక్కి యామ్యదిశకు. 116

క. అప్పాండవమధ్యమునకు
నొప్పమి పుట్టంగవలయు నుల్లము కలఁగెఁ
దప్పదు నాకల నీసఖు
నొప్పి పరిహరించి దయఁ గనుంగొను చునినన్. 117

తే. సంస్మరించిన నెదుర సాక్షాత్కరించు
తార్క్ష్యపై దేవకీయశోదలును గుంతి
యును బకారియురా హుటాహుటిను వేంద్రుఁ
డరిగె మణిపురమునకు నయ్యపరరాత్రి. 118

చ. ఒఱిగినవారణంబులను నున్నమితాతపవారణంబులఁ
నుఱుమగుభీకరాసుల నణూకృతభూషణవత్నరాసులఁ
దఱచగుదీపకోటుల గుణచ్యుతకర్కశచాపకోటులఁ
మెఱసినబభ్రువాహనుసమిత్స్థలి శౌరి సుపర్ణు డిగ్గఁగన్. 119

క. బకదనుజాంతక దనుజాం
తకజననులుఁ బన్న గాశనరథంబు నిరు
త్సుకత డిగి పార్థనకమూ
ర్ధకళేబరమెదురఁ గని రొదవు శోకమునన్. 120

శ్రీకృష్ణుఁడు మొదలగువా రర్జునుకడకు వచ్చుట

ఉ. శ్రీవరుఁ డప్పు డర్జునునిఁ జేరి ధనంజయ వీరె కుంతియుఁ
దేవకియుఁ యశోదయును నిన్నుఁగనుంగొని పోకుచుండ
నే,లావగ పార్వవంచు నడలఁ విని భీముఁడు కృష్ణుఁజూచిదే
వా విజయుండు మేలఁను నవశ్యమునీవిటు వేఱఁబల్కుటన్.

సీ. అనునంత సూర్యోదయం బైన బభ్రువా
హనుఁడు దల్లులు దాను నలముకొనిన

మూర్ఛలు పర్యాయమునఁ దేఱి దురములోఁ
జిక్కినప్రద్యుమ్ను చే నెఱింగి
కృష్ణునకును దేవకీయశోదలకుఁ గుం
తికిని భీమునకు సవినయభక్తిఁ
బ్రణమిల్లె నప్పు డప్పన్న గాధీశుండు
చక్రసన్నిధిఁ జేరి సమయు మరసి
తే. దేవ జీవదరత్నంబుఁ దెచ్చినాఁడఁ
గరుణ రక్షింపు నీచెలికాని నితని
మస్తకము దొంగిలిన నీచమతులఁ బట్టి
తునుము తొల్లిటిరహుకేతువులబలెను. 122
తే. ధర్మజునియన్వయము రసాతలములోన
మునుఁగ కుండఁగ నుద్ధరింపును కీరిటి
శిరమునకుఁ ద్రోవ గానము చిత్తగింపు
దేవకీపుత్ర నీదివ్యదృష్టి ననిన. 123
మ. వినుఁడీ నాదుప్రతిజ్ఞయే నఖిలపృథ్వీ బ్రహ్మచర్యవ్రతం,బునఁ
బెంపొందితి నేని కవ్వడిశిఁబుక వచ్చుఁదచ్ఛోరకుల్, పును
కల్ప్రయ్యలువాసి చత్తురున నాలోఁగ్రీడిమస్తంబుచ,య్యున
వచ్చెక విగతాసులైరి ధృతరాష్ట్రాపత్యముల్ కానలోన్.
వ. అంత. 125

శ్రీకృష్ణుం డర్జునుని బ్రదికించుట

క. నరవృషకేతనుల తలల్
సిరివరుఁ డంగములఁ జేర్చి జీవదమణి వే
రురమున మోప నదిక్షే ద
చ్ఛిరము లయస్కాంత మినుముఁ జెందినమాడిన్. 126

ఉ. జీవదరత్నవైభవముచే వృషకేతుఁడు లేచి శ్రీహరిం, దా
వినుతించుచుఁ రిపు నదల్ప ముకుందుఁడు గౌఁగిలించె గాం
డీవియు నట్లదేఁ సుతు నెమ్మిఁ గనుంగొనెఁ దల్లివాడు స,స్యా
వలి వానఁ దెప్పిలుక్రియఁ గనెఁ బొండవసైన్య ముత్తఱిన్.

చ. మెఱసె నసంఖ్యశంఖరవముల్ దివిఁ బువ్వులవాన సోనగాఁ
గురిసెఁ బునఃప్రజాతసుతఁ గుంతిఁ గనుంగొనువేడ్క వా
హినుల్, బెరసె మురారి పట్టి కదలింపఁ జమూపసమూహ ము
బ్బుగా, నెరసెఁ బురోపకంఠసరణిం దరుణీపరిణీతలాస్యముల్.

ఉ. అన్నగరీజనంబు నెరయం గని వాళిగఁజల్లురత్నసం,పన్న త
యుం దదంతికహిమఋతిభృత్తటసీమ నోలగం,బున్న కుమా
రుఁ జూచి తల లూఁచి నృపుల్ గొనియాడఁ గ్రీడియుఁ
వెన్నుఁడుబభ్రువాహరమణీయసభాస్థలిఁజొచ్చి యచ్చటన్.

క. ఘనరత్నభద్రపీఠం
బున నిరువురు నుండి రితరభూపతు లర్హా
సనులై రప్పుడు నమితా
ననుఁ డగు నరుఁ జూచి భోగినాయకుఁ డనియెన్. 130

క. ధాత్రీశుల కర్జున స
ర్వత్ర జయముఁ బుత్రుచేఁ బరాభవముఁ గనం
బాత్రము భవదీయసుత
క్షాత్ర మెఱిఁగి మెచ్చు కిటు తగదు లజ్జింపన్. 131

వ. అదియునుంగాక నీకు గంగాశాపనిమిత్తంబున నిట్టివిపత్తు సంభవించె. చిత్తంబున నుత్తలంబు నొందక ముకుందుని కరుణావిశేషంబునం జెందినభవన్నందను సకలరాజ్యభోగం బులు ననుభవింపుము. నీకళత్రంబు లైనచిత్రాంగదాభుజంగ

రాజపుత్రికల హృజ్జనితశోకంబు లుజ్జగింప బుజ్జగింపుము.
లజ్జితుం డైనబభ్రువాహను నుపగూహనంబున నాదరింపు
మని వారిజోదరుం గనుంగొని. 132

ఏ. దేవ కవ్వడినొప్పె దీఱ బోధింపు మి
త్తఱి దేవకీయ శోదలును గుంతి
యును దండ్రిబిడ్డల నొడ్డిక నేయంగ
వలయు వీరుఁడు బభ్రువాహనుండు
విష్ణుభక్తుని దయాన్వీతుని భాగ్యైవ
త్సలుని సూర్జితయశోధనుని నాత్త
జనకుని మారొక్కన్న పెనుఁబాతకము వాయఁ
బ్రాచితంబుగఁ దుషారాచలంబు
తే. దండఁ దనమేను విడువంగఁ దమకపడెడు
ననినఁ జిత్రాంగదాతనూజునిమనంబు
తెంపుఁ గనుఁగొని యది నివారింపఁదలఁచి
పవనజుఁడు పల్కె గంభీరభాషణముల. 133

తే. గురుఁ బితామహుఁ దోఁబుట్టుగుల వధించి
దురితములఁ జెంద మాయచ్యుతుని భజించి
కలుషమతి వైననిన్ను డగ్గఱునె శౌరి
జీవపిత వీవు నెఱయంగఁ బావనుఁడవు. 134

క. విను నాలవయుగమున నీ
తనినామస్మరణమునఁగదా మర్త్యులు పా
వను లైరి కృష్ణుఁ గొలిచిన
మనలకు భయశోకదైన్యమగ్నత గలదే. 135

క. అనిపెక్కుచందములఁ బా
వని తెలిపిన నపుడు బభ్రువాహనుఁడు మనం
బున నెగులు విడువ నంచఱుఁ
గొనియాడిరి విజయుపట్టిగుణకథనంబుల్. 136

క. నానావిధభోగంబుల
నేనుదినము లుండి రేక హేల మణిపురిఁ
దానములచేత బహువిధ
గానంబులచేతఁ గౌతుకము రెట్టింపన్. 137

క. ఆసమయంబునఁ గృష్ణుఁడు
వాసవితో ననియె నిట భవత్సూనుని యా
వాసమున సుఖింప సునా
యాసంబుగ నేగె వరుస నైదుదినంబుల్. 138

క. మనతల్లుల నీదేవుల
ననిలతనూభవునిఁ గూర్చి యర్ఘ్యము లగు నీ
ధనకనకవస్తురాసులఁ
బనుపుఁదగు నజాతశత్రుపట్టణమునకున్. 139

క. వీరలు ధర్మజుయజ్ఞ
ప్రారంభము జరపెదరు తురగరక్షకు నీ
భూనమణులు భవదీయకు
మారులు రావలయుఁ గదలి మనబడి నచుచున్. 140

ఉ. దేవకి మున్నుగాఁగలసతీనివహంబు ధనంబుఁ గూర్చి య
ప్పావనివెంట నంపుటయుఁ బన్నగరాజును బభ్రువాహన
శ్రీవరుచేతిపూజ బహుమానముగాఁ గొని సంతసిల్లి ల
క్ష్మీవరుఁ డంప భోగవతికిం జనియెన్ బరమానురక్తుఁడై. 141

క. అనవగతము నీ కృష్ణా
గ్రనయుతసంజీవకథ వరుస నాకర్ణిం
చిన వ్రాసిన బొతము చే
సిన ధర నపమృత్యుభ్యభయముఁ జెందరు మర్త్యుల్. 142

క. జనమేజయ నిను గోవిం
దునియనుమతి నిడువఁబడినతురగము నానా
జనపదములు గడచి క్రమం
బున బర్హిధ్వజునిరత్నపురమున కరుగన్. 143

క. శ్రీవ మయూరధ్వజవసు
ధావరు క్రతుహయముఁ బుత్రుఁ డామ్రధ్వజునిం
గావలిగా నిడి విడిచిన
దైవికముగ రెండు నెదురుతాఁకై నిలువన్. 144

ఉ. అమ్మఖవాజిఁ బొండుతనయాధ్వరవాహ మెదిర్చి మోము
మోనమ్మసి వెట్టి హోషితరహమ్మునవక్షముఁ బూర్వపుత్రా
గ్రమ్మున వ్రేయు తోసి యది కందము వట్టి విదల్పఁ బోన మి
త్ర మ్మయి కేలికిం గడఁగి దంతములఁ గళ మప్పళింపఁగన్.

క. తామ్రధ్వజభూవరుఁ డా
తామ్రనయనుఁ డగుచుఁ గనలి తంత్రాధిపు నీ
సామ్రాణి యెవరి దనవిని
నమ్రుఁ డగుచు లీలఁ గదలి నకులధ్వజుఁడున్. 146

నకులధ్వజుఁడు పాండవహాయంబుఁ బట్టుట

ఆ. చొకళింపకుండఁ జతురంగబలముల
సొరిది వేడె వెట్టి చుంచు బిగియఁ

బట్టి చదివె నొసలిపట్టికమీఁదఁ గ
న్నట్టి మెఱయు బిరుదపద్య మపుడు. 147

ఉ. దుర్జయరాజమండలవిధుంతుదమూర్తి యుధిష్ఠిరక్రతూ
త్పర్జిత మైనయాహయవతంసము ద్రిమ్మర నంగఁజేఁగా
నర్జునుఁ డేగుదెంచె నిటలాక్షుని గెల్చినజోదువిక్రమో
పార్జితలీలఁ బట్టుఁడు రయంబున శూరులు ఛాత్రిఁ గల్గినన్. 148

క. అది విని నృపసూనుం డను
నదనఁ గ్రతువు లేడు జరపె నధిపతి మును నేఁ
డిది దొరకుటచే నెనిమిద
వదియును సిద్ధించె ననుచు హరిఁ బట్టింతున్. 149

క. రేయి సుమా మని చెప్పెఁ
బ్రాయఃపౌరుషులు లేరు పాండవసేనఁ
బ్రాయి గలమగలు నరరా
ధేయసుతులుదక్క ననుచుఁ దెలియఁగ నాకున్. 150

మ. నరనారాయణు లర్జునాచ్యుతులు జన్యం బబ్బెడిం గావుఁ డీ
హరి నన్నం దళవాయి సీబలములో నాసేన గానంగరా
దరయఁ శూరుఁడు బభ్రువాహనుఁడు గాఁడా పెట్టుముక్తా
మణుల్, పురినంతఃపురిఁ జూపుకేళికలకుం బుష్పాంజలుల్
సేయఁగన్. 151

కృష్ణార్జునులు తామ్రధ్వజునితోఁ బోరుట

క. ఆహవ మొనరింపఁగ నీక
సాహసు లం దెవ్వ రనుచు సైన్యాధీశుం
డాహాయము నగ్ధచంద్ర
వ్యూహంబునఁ బదిలపఱచె నొడయనిచొఁజ్ఞన్. 15

ఆ. తామ్రకేతుఁ డనిఁ బ్రతాపించి మారొక్కన్న
శౌరి పలికె సవ్యసాచిఁ జూచి
వీరయోధకు లనికారణంబున కెల్ల
కారణంబు తప్ప దీరణంబు. 153

క. వారు లయాంతకనిభులు మ
హారథు లని కార్ష్ణిఁ బిలిచి యస్మద్బలముల్
బోరికి గృధ్రవ్యూహము
గా రచియింపు మన నట్లకాఁ జేయుటయున్. 154

వ. వారిజోదరుండును దారకప్రేరితం బైనతే రెక్కి మిక్కుటం
బగురవంబుల దిక్కుడుంగంబులు వ్రక్కలింప నొక్కమొగిఁ
బాంచజన్యంబు పూరించె నమ్మహావ్యూహంబునకు నను
సాళ్వుండు కంధరంబును హంసధ్వజుం డీక్షణంబులును
ప్రద్యుమ్నానిరుద్ధులు పక్షంబులును భోజవర్ధనుం డైన
శైనేయుండు చరణమధ్యంబును జంచువు చిత్రాంగదా
పుత్ర చిత్రభానుపౌత్రులును నపరిమితసేనాసమేతుం డైన
కపికేతనుం డుదరంబును దదీయరథ యోవనాశ్వమేఘు
వర్ణులుగా నెదిర్చినం గనుంగొని తామ్రధ్వజుండు గరుడ
ధ్వజున కిట్లనియె. 155

క. శూరత నను నెదిరించితి
పోరికి దివ్యాయుధములు పూని నిజముగాఁ
బౌరుషము గలిగె నేనియు
నారాయణ పట్టనలదె నాహరి ననుచున్. 156

మ. అలుకం గన్నులు విస్ఫులింగములఁ గ్రాయం డామ్ర కేతుక్ష
మాతలనాథుండు శతాంగముం దఱిమి పార్థవ్యాఘ్రహగక్షం
బులక్ బలి చల్లెఁ నెలవంకబాణముల దృశ్యాడాకినీహా
తిక్ర్గలితజ్యారవఘూర్ణి తాఖిలదిశాకాశావకాశంబుగన్.

సీ. కంసారి నేడంబకంబుల స్రుక్కించి
యేనింట సూతుని నేపడంచి
తేరివాజుల నాల్గునారాచములఁ ద్రుంచి
త్రిదశేంద్రజుని దెబ్బనటఁ గలంచి
శైనేయుఁ దొమ్మిదిశరముల సొరిగించి
కృతవర్మ నిరునాలుగింట నొంచి
ప్రద్యుమ్ను వేయుమార్గణములఁ దూలించి
శతసహస్రములఁ దత్సుతుని ముంచి

తే. యంతఁ దనియక నుదిఁ జాల నాగ్రహించి
మఱియుఁ దక్కినయోధుల మద మడంచి
పగటిసూర్యునిగతి ప్రతాపమున మించి
సింహనాదంబు గావించెఁ జెంగలించి. 158

వ. అప్పుడు. 159

క. తనతనువున నంతట గిఱి
కొనినశరవ్రజము దుల్చుకొని యుద్ధతుఁడై
యనిరుద్ధుఁ డాదిరిపుల
ననిరుద్ధులఁ జేసి భీషణాకృతి నిహతిన్. 160

క. గ్రమ్మిన నెత్తురు టేఱులు
గ్రమ్మ నఖండప్రచండకాలానలకీ

లమ్ములఁ దెగడుమెఱుఁగువా
లమ్ముల నక్షౌహిణీత్రయము మడియించెన్. 161

క. ఆయదువీరుఁడు మఱి విలు
మ్రోయుం చరిఁ జూచి తురగమును విడు లేదా
నాయెదుర బంటువై నిలు
మా యోధనమునకు నన్న నక్షఁ డరనగుచున్. 162

క. అలరువిలుకాసికొడుకవు
బలివారఁడె నాఁడె పట్టి బాణుఁ డుపాయుం
గళసూత్రవైభవము నీ
తల గాచెం గాక నాకు దయలే దనినన్. 163

చ. కటువుగ నల్గి బొడబసఖం బగు క్రొవ్విశిఖం బడర్చి హృ
త్పుటముఁ బగిల్చి తొమ్మిదిటఁదొట్టిన క్రొవ్వుఁగదల్చి సూతునొ
క్కటఁదలడుల్చి తేరితురగంబుల నాల్గిటఁ గూల్చి యార్చినఁ
దటుకునవాలుఁ గేడెమునుదాల్చి సుచిత్రుఁ డదల్చినిల్చినన్.

క. అరిగయుఁ కృపాణియును నతఁ
డురవడిఁగొని రథము డిగ్గసుఱికిన నపు డ
య్యిరువురు సింగపుఁగొదమల
కరణి విజృంభించి రాఁక ఖడ్గాఖడ్గిన్. 165

క. లాసియుఁ బొడిచియు: దట్టియు
వ్రేసియు నొడ్డించుకొనియు విసరియు మిగులం
డాసియు నొక్కటఁ గయ్యము
చేసిరి నిజసాధనములు చిద్రపలుగాఁగన్. 166

క. జేగురుఁ గోరాడినమఱ
నాగంబులరీతి మార్గణవ్రణజాస్రృ

గ్రాగములఁ దొప్ప దోఁగియు
లాగమునకుఁ జొచ్చియచ్చలంబునఁ బెనఁగన్. 167

క. దగదొట్టి శౌరిమనుమఁడు
జగతిం బడి మిగులఁ బరవశత నొంద దిశల్
వగులఁగ నార్చి సుచిత్రుం
డగలిచెఁ బ్రద్యుమ్ను వఱ మైదస్త్రములన్. 168

ఆ. అపుడు కర్ణసూనుఁ డాసుచిత్రునిమేన
శరము లాఱు గ్రుచ్చి విగథుఁ జేయఁ
దెమల కాతఁ డొండుతే రెక్కి విలుగుణ
ధ్వని యొనర్పఁ దనిమె దద్రథంబు. 169

క. తిశతశక్రాంగము లీరీ
తి శకలములు సేయ వేఱుతే రెక్కి నిగు
డ్చుశరాలిఁ గర్ణజుని దు
ర్దశఁబెట్టెను వ్యాధిగణము తనువునుబోలెన్. 170

వ. మఱియును. 171

క. అనుసాల్వ నైదిటను యకా
వనాశ్వ నొక్కటను భోజవరు రెంట నొగి
ల్చిన సాత్యకి మూర్ఖుని య
జ్ఞపతిరథ్యములఁ దునిమి శంఖం బొత్తెన్. 172

శా. ఆనాథచమునున్న సాత్యకియురం బొడ్డసుచిత్రుండునా
నానారాచపరంపరల్ వెగడు నందంజేయ మూర్ఛావశుం,డై
నిల్వంబడి లోచనంబు లకమూయం దోన చిత్రాంగదా,సూ
నుం డేనుశరంబు లేయ నవియుం జూర్ణంబుగాఁ జేయుచున్.

5. చిఱునగ వొప్ప ని ట్లను సుచిత్రుఁడు నీ విపు డింతలోపలఁ
మఱచితె బభ్రువాహనుఁడమాకును పాయనమిచ్చుముత్యము
ల్వెఱికలఁ దెచ్చు టంచునదలించి శిలీముఖవృష్టి ముంచి క్రే
ళ్గుఱికి మరాళకేతను మహోగ్రశరంబులఁ దూల నేసినన్.

సుచిత్రార్జునుల ద్వంద్వయుద్ధము

6. అప్పు డప్పాండవసైనికు లకాండతాండవోద్దండఖండపర
శుండునుం బోలె విహరించు తామ్రధ్వజుం గనుంగొని గత
ప్రాణులై పదలుక్కపాణబాణాసనాదిసాధనంబులు వీడ యో
ధయూథప తురంగమాతంగంబులం దొఱఁగురుధిరప్రవా
హంబులకు జలగ్రాహంబుల యొఱవు గఱప నాలంబునకు
నూలుకొనక నరునిపాలికిం జని గోత్రవధపాతకనివారణా
ర్థం బశ్వమేధంబు సేయ సమకట్టి మమ్ము నెల్ల వీని గొఱ
యలంజేసి తిందు నేషలంబు గట్టుకొంటి వని ముట్టనాడినం
గ్రీడి యొడకుండుఁడని వారి నూఱడించి తేరు హరిసమ్ము
ఖంబు చేయించి సాయకనికాయంబుల నతని కాయంబు
గాయంబుగాఁ జేసి విరథునిం జేసిన జేసి యతండు వే
ఱొండురథంబెక్కి యింక నెక్కడవోయె దీనవనసైంధవం
బుతోడన బంధించుకొని నీన్నుఁ గొనిపోయెద నని వసుం
ధరాధరంబుపైఁ గంధరంబులు వర్షించుచందంబున సంక్రం
దననందననిమ్నోద్ధ నందంద విశిఖబృందంబుఁ గ్రందు
కొల్పిన శరవేగంబున నతండాజిరంగంబునకు యోజనంబు
దక్షిణంబున కరిగి యాక్షణంబ తిరిగి నిజబలంబుల సము
యించునవ్వీరునిం దేరితోన తారాపథంబున కెగయ ఘోర

నారాచంబులు పఱపి దేవదత్తం బొత్తె నిత్తెఱంగున నెత్తిన
చలంబున నేడహోరాత్రం బొత్తె నిత్తెఱంగున బోరినం
బోగు ఘోరం బయ్యె సయ్యాసరంబున. 175

క. వరుచే సుచిత్రుఁ డొక్కెడు
నరదము లిరువేయి జమిలియక్షౌహిణియున్
ధరఁ బడియె నల్ల పౌరం
దరబలములు నట్ల మడిసెఁ దామ్రధ్వజుచేన్. 176

చ. పలలము సాళువంబు కొనుభంగి సుచిత్రుఁడు క్రీడిఁ దేరితో
నలమి వియత్తలంబు గనియన్ రభసంబున దాఁటి సంగర
స్థలిఁ జపియంగవైవ నిజసైన్యము కవ్వడి చచ్చెఁ జచ్చె నం
చలఁగ మురిగ్రక్కునఁ గరాబ్జమునన్ బడకుండఁబట్టినన్.

క. కలుషించి తామ్రకేతుఁడు
పలికె గదాధరునిఁ జూచి పాండవుతో న
చ్చులమునఁ బోరఁగ దొమ్మికిఁ
దలపడితివి నీకు వీరధర్మమె యనుచున్. 178

క. అదిరిపడి వింట భాస్వ
త్ప్రిదరము సంధింప శౌరి తామ్రధ్వజునిన్
గడిసి వడి నురమునఁ దన్ను చు
గదఁ గొని మస్తకముగాతు కలఁగఁగ నడిచెన్. 179

క. అందుఁ జలింపక చటుల
స్యందనముం దఱిమి పాండుసైన్యవరుల నిం
దంద పరిమార్చ నపుడు ము
కుందుఁడు గాండివిఁ బేరుకొని యిట్లనియెన్. 180

తామ్రకేతునితో నర్జునుఁడు పోరుట

చ. దళములు వీనిఁ గన్గొని యథాయథలయ్యె మరాళకేతనా
దులు సమరస్థలిం బడి రెదురొక్కని నీవును నేను వీనితోఁ
దలపడి పోరనున్నఁబని తప్పు నిజం బని శార్ఙ్గి శింజినీ
కలకలముల్ కిరీటికరగాండివరావము నెచ్చరింపఁగన్. 181

క. బరవసముగ శరవిసరము
గురియఁగ నవి దునిమి సరకుగొనక సుచిత్రుం
డిరువురవిలునారులు ని
ష్ఠురగతిఁ దెగనేయ నింద్రజుఁ డుపేంద్రునితోన్. 182

క. ఇన్నీచునకై దేవర
పన్ని పెనఁగ నేల యేన పరిమార్తు ననుఁ
మన్నించి సారథివి గ
మ్మన్న హరిసుతు నియ్యకొని శక్రాంగముఁ దఱుచున్. 183

క. అలిగి సుచిత్రుఁడు పదితూ
పులఁ గృష్ణుని నొంచి పాండుపుత్రునరద మ
మ్ములఁ ముంచి గొడుగుఁ ద్రుంచిన
బలభిత్సుతుఁ డతనితేరు భగ్నము చేసెన్. 184

క. అరదము రూపఱిన మద
ద్విరదము వెస నెక్కి విశిఖవితతి పఱిపఁ ద
ద్గిరిదనిలాహత జిఱిజిఱి
హరిహయసుతుకథము తిరిగె నాసన్నయమునన్. 185

క. తమమార్చ్ఛ లుడిగి కార్ష్ణి
ప్రముఖు లతని నిశితశరపుంజ మొంపఁ

దెమలక సుచిత్రుఁ డతివి
క్రమమునఁ బద్మావరులఁ గలనం గూల్చెన్. 186

క. అందులకుఁ జాల నలిగి ము
కుందుఁడు చక్రంబు కేలఁ గొని పాండుసుత
స్యందనము డిగ్గి నుఱుక ర
వీందుగ్రహతారకములు నిలయుఁ జలించెన్. 187

శా. మాయూరధ్వజిశౌరిఁ జూచినగిరిమ్మా కృష్ణ మున్నాజిఁగెం
తేయుం గావఁగఁబూని నీసుకృతము న్వెచ్చించి తివ్వేళ నీ
కాయంబుక్ దెగనిమ్మునాయెదురఁ జక్రంబెత్తితేచూడువా
లాయంబు న్నిసుఁగ్రిడి నిప్పు డవలీలం గట్టి కొంపోయెదన్.

క. అని కరి డిగ్గ నుతీకి కృ
ష్ణునిచక్రము కేలువట్టి నులి వెట్టుఁగ న
ర్జునుఁ డచ్యుతుపనుపున నా
తని నూఅస్త్రముల నొంపఁ దామ్రధ్వజుఁడున్. 189

{ తామ్రధ్వజుఁడు కృష్ణార్జునుల జయించి హయంబుఁ గొని పురంబునకుఁ బోవుట }

క. లెక్కగొనక నరుఁ గృష్ణుని
నుక్కణఁగ బిగించి మూర్ఛ నొందించి ధర
గ్రక్కదల వైచి హయము
న్నెక్కొనఁ గొనిపోయి జనకునిం గని మ్రొక్కెన్. 190

క. మ్రొక్కినఁ గని నకులధ్వజు
దిక్కగనుంగొనిన వాసుదేవార్జునులన్

స్రుక్కించి హాయము దెచ్చిన
యక్కథ వినిపించె నృపతి కాతఁడు తెలియన్. 191

క. విని కన్నులఁ గెం పొదవఁగఁ
దనయుని వీక్షించి సమగతలమునఁ గృష్ణా
ర్జునుల నటు డించి తురగముఁ
గొనివత్తురె యింతపడుచుగొడుకవు గలవే. 192

చ. క్రతుఫలదాత యైనహరిఁ గయ్యములోనఁ బరిత్యజించిహా
రతఁ గొనివచ్చి తీమఖతురంగము నెవ్వరిఁగూర్చి చేయనీ
క్రతు వికఁ నంచుఁ దానుఁ గులకాంతయుఁ గూడిమయూర
కేతుఁ డీ,గతి వెతఁ బొందఁ బ్రొద్దు మసకంబడె నంతటుఁ
బాండునైనికుల్. 193

ఉ. బన్నపుమాఱుఁ గానని విచారపుమోములఁ బంకజంబుల,న్వ
న్నియజాఱిమార్గణగణవ్రణజాస్రముసంధ్య పెంపు సం,పన్న
తమిాఱి నిద్రయుఁ దమంబుఁ గ్రమంబునఁ జేర మోడుపుం
గన్నులఁ గైరవంబులవికాసము దేఱఁగ మూర్ఛ దేలుచున్.

క. హరిఁ జూచి నరుఁడు మనతో
దురము సలిపినతఁడు సవనతురగముఁ గొని యే
తెరువునఁ జనె నా కెఱిఁగిం
పుఁడనె నా కెఱిఁగిం
పుఁడనె నా కెఱిఁగిం
పుఁడ

కృష్ణార్జునులు మాయావిప్రరూపంబుల మణిపురంబు ప్రవేశించుట

సీ. కటిఁ బ్రాతముతుకనీ ళ్కావిదోవతిపంచె
భూమిమధ్యమున నూర్ధ్వపుండ్రకంబు
వక్షఃస్థలమునఁ బద్మాక్షమాలిక కర్ణ
బిలమున నులివాడుతొడసియెస్ను
నంసభాగంబున నాయవారపుసంచి
దోర్మూలమున నిత్తితోలు సజ్జ
కుడికరంబున నటుగుడు వేణుదండంబు
గునివీఁపునఁ జింపిగొడుగుఁ దడక

తే. తనకునలవడవృద్ధవిప్రనివిధంబుఁ
బాల్చుటయుఁ గూర్మసఖుఁడు సుగ్రామసుతుఁడు
బ్రహ్మచారియై తనవెంట రా మురారి
రత్ననగరంబు సొచ్చి పూర్వత్రియామ. 197

క. పరిమళధూపము జాలక
సరణిఁ బిసాళింప సంతసముతోడుత న
న్నరనారాయణు లిరువురుఁ
జరియింపఁగఁ జంద్ర కాంతసౌధములందున్. 193

చ. సురతసుఖంబులఁ మిగులఁ జొక్కుచునొక్కవిటుండుకాంతనీ
కురులకుఁ గృష్ణవర్ణమును గుంకుమగుబ్బల కచ్యుతత్వముఁ
దొరకె నన న్నిజేశుకరతోయరుహంబుఁ దెనుల్చి నిన్ను నీ
కరముల శంఖచక్రములుగా పురుషోత్తముఁ జేసె నావుడున్.

క. సరసిజలోచనుఁ డిట్లను
హరిహయసుతుతోడఁ జూడు మాశ్చర్యం బీ
పురజనముభక్తి సురతపు
సరసతలను మామకప్రశంసలె యెపుడున్. 200

క. తలఁపులు హరిచింతనములు
పలుకులు హరికీర్తనానుభవములు పనిపా
టలు హరికృత్యంబులు భూ
తలవైకుంఠంబు పొగడఁదగు నిది యనుచున్. 201

ఉ. వేడుకతోడ నన్నగరవీథుల నీగతి సంచరించుచుఁ
గ్రీడియుఁ బాను వేకువతఱిఁ జని నర్మదలోన మజ్జనం
బాడి గమించి చొచ్చెను దదంతికరాజమరాళకూజితా
మ్రేడితకింకిణీరవపరిష్కృతభూటము యజ్ఞవాటమున్.

క. చొచ్చి తదాస్థానమహిమ
కచ్చెరు వందుచు వియచ్చరాహ్వానోద్గా
త్రుచ్చరితసామమంత్రము
ఖోచ్చధ్వను లంతరిక్షమూటాడింపన్. 203

మ. క్రతుదీక్షాపరు విశ్వభూవలయప్రఖ్యాతి మాణిక్యభూ
షితపాదాంబుజు ఋత్విగావృతుఁ గుశాసీనుఁ వధూసంయు
తుఁ, గితవబ్రాహ్మణు లిర్దలుం గదిసి కెంగే లెత్తి బర్హిధ్వజ
క్షితినాథోత్తమ భద్రమస్తనుచు నాశీర్వాదముం జేసినన్.

క. అవనినాథుఁడు ప్రత్యు
త్థానం బొనరించి మ్రొక్కి ధరణీసుర ము
న్నేనతి గావింపక మును
పే ననుఁ దీవించు టిది శపించుట గాదే. 205

క. ఎందుండి యరుగుదెంచితి
విందుల కేఁ జేయునేవ యెద్ది యన మహీ
బృందారకుండు పరమా
నందహృదయుఁ డగుచు ధరణినాథునితోడన్. 206

క. భూవల్లభ కార్యార్థుల
మై వచ్చుటఁ జేసి మాకు నాశీర్వాదం
బీవలసె నమస్కారము
గావింపకమున్న యెగ్గుగా దిది యనినన్. 207

క. జనవరుఁడు పురాణములం
దనఘూ 'యభ్యాగతస్స్వయం విష్ణువు'నా
వినఁబడు నినుఁ జూచిన నా
జనార్దనునిఁ జూచినట్లు సంతస మయ్యెన్. 208

క. కొంచక వేఁడుము తగ న
ర్పించెద నిపు డెద్ది నీయభీష్టము నాకున్
గించి త్తయిన మనోధన
వంచన మిచ్చోటలే దవశ్యం బనినన్. 209

సీ. భూపాల విను ధర్మపురినుండు కృష్ణశ
ర్మాభిధానుఁడ మదీయాత్మజుని వి
వాహంబునకు నీపురోహితుండు సుశీలు
నింటఁ గన్నియ గల్గు టెఱిఁగి యడుగఁ
బయనమై వచ్చుచో భయదాటవీమధ్య
సీమ నాఁకలి గొన్న సింహ మొకటి
కలిసి పుత్రుని ఘోటకముఁ గూడఁ బట్టిన
విడిపింప నా కొండువెరవు లేక

తే. చింతతో 'నటవ్యాం నాకసింహ' యనుచు
నూఁటయొనిమిదిమాఱు లెన్నుకొని వరుస
నలఁతఁ గుత్తుక యొండఁగా నవ్విభుండు
కరుణఁ బ్రత్యక్షమై నన్నుఁ గావఁ డయ్యె. 210

వ. ఇవ్విధంబున మహోవ్యథం బరితాపించుచున్న నన్ను రూక్షో
ష్ణంబుల నిరీక్షించుచు హర్యక్షంబు వాలవిక్షేపణంబుల
నధిక్షేపించి పుత్రగాత్రంబు నఖరదంష్ట్రాంకురంబుల నప్ప
ళించుచు మనుష్యభాషణంబుల గద్దించుచు నన్ను నుద్దే
శించి నాచేఁబడిన జంతువుం గృతాంతునంతవానికైన బల
వంతంబున విడిపింప నీఁతబంటి శిష్యుండును నీవు నింటికిం
జనుం డని నిరాశంబుగాఁ బలికినఁ గ్లేశంబున నా శిశువుం
బాసి పోవంజాలక బాలకవిహీనులకు మానవులకు నౌర్ధ్వ
దైహికంబులు లేవు గావున నీవు మచ్ఛరీరంబు కబళంబు
గొని సుతశరీరంబు విడువు మనిన విని యక్కంఠీరవం
బకుంఠారవంబున మావంటిదుష్టజంతువు లాసన్న మృత్యువు
నకు మూలభృత్య లగుటంజేసి యిట్టిగతాయుష్ప్రాణులం
గని మీవంటి దీర్ఘాయుఃప్రాణులం బట్టము పట్టికొఱకింత
పట్టిపెనంగి వట్టిదురవస్థలం బొరలక మరలు మనిన మత్కృ
తంబు లగు సుకృతంబు లర్పించెద నెప్పాట నిప్పాపని
నొప్పింపక నాకు నొప్పింపవే యనిన నీయకొనక నీయెడ
నాకు నయ్యెడు ప్రయోజనంబు లెయ్యవియు లేవు మయూర
ధ్వజునివలనం గాని యనియె నది నీ వంగీకరించెద వేని
నెఱింగించెద ననిన భూసురోత్తమునకు రాజసత్తముం
డి ట్లనియె. 211

క. ఆకేసరి నరకేసరి
గాకున్న మదీయదేశకాననగిరులన్
భీకరహరిదర్వీకర
సూకరనికరముల కెట్లు సుడియఁగ వచ్చున్. 212

క. అడిగినపదార్థ మెల్లను
దడయక నీ కిత్తు నని మొదల నాడితి నా
నొడువు వృథ గాదు వలసిన
నడుగుము నీ వన్న భూసురాగ్రణి విభుతోన్. 213

క. నీయెడ మముబోంట్లకు నే
లా యేసంశయము 'దుర్బలస్య బలం రా
జా' యని పలుకు విశిష్ట
న్యాయము గలుగుట మదార్తి హరియింపఁదగున్. 214

క. ఆసింహము నీదేహము
దా సగ మిచ్చినఁ గుమారు దండింప ననన్
గాసిలి రాజులతనువులు
గో సిమ్మనఁ దగునె వూనుకొని విప్రులకున్. 215

ఉ. నావుడు సింహా మిట్లను మనంబున నన్న రనాథచంద్రముల్
గేవలుఁగాఁ దలంపకు మకించనరక్షణశీలుఁ డాత్మ వి,ద్యా
విదుఁడుత్తమోత్తముఁ డుదారుఁడు సూనృతవాది గావునన్
నీ విటు సంశయింప కతనిం గని వేఁడు ఫలించుఁ గోరి
కల్. 216

క. నీతనువు ముదిసి తపముల
చేతఁ బలలశూన్యమై కృశించిన దాఁటా

త్రితలపతిగాత్రము నవ
నీతసమము బహుసుఖప్రణీతం బగుటన్. 217

క. ఇది సింహభాషితము ము
న్ను దశరథాత్మజుఁడు బ్రాహ్మణుని మృతశిశువుం
బ్రదికింపఁడె రామున కే
కొద నీ వెట్లయినఁ బుత్రకునిఁ గావు మనన్. 218

సీ. కువలయేశ్వరుఁ డియ్యకొని మంత్రిహిత పురో
హితబంధుజనమహీపతులఁ జూచి
రాజున కర్హ్యంబు రణమునం దైన బ్రా
హ్మణు నెడ నైన దేహంబు విడువ
మును శిబికర్ణజీమూతవాహులు పరా
ర్థకాదె నిజశరీరములు విడిచి
రే నీమహత్త్వునకై నాతనువులోన
నగ్ని మిచ్చితి దీని కడ్డపడకుఁ

తే. డని సుచిత్రుని సకలరాజ్యాభిషిక్తుఁ
గాఁ బ్రతిష్ఠించి మేఖలకన్యకాంబు
వులఁ గృతస్నానుఁడై దానమేలు బహుప్ర
కారములఁ జేసి విప్రపుంగవునిఁ బిలిచి. 219

రాజు విప్రకార్యార్థంబు దనశరీరంబు నిచ్చుట

క. పూతజలాప్తుతములు గొని
దాత 'మదీయార్థదేహదానేన హరిః
ప్రీతో భవ' తని భూసుర
చేత నృపతి ధారవోసి చిత్త మెలర్పన్. 220

ఉ. సత్రవితర్దికాస్థలి విశంక దృఢాసనుఁడై ముకుందు లో
కత్రయవందితుఁ హృదయకంజమునం బదిలించి కేతకీ
పత్రములీల మాళిఁ గరపత్రము పూనెడునంతఁ బుణ్యచా
రిత్రకుముద్వతీసతి యెటోంగి వడిఁ జనుదెంచి భర్తతోన్.

క. నీయర్ధశరీరము కా
నా యేను మదీయదేహ మర్పించి నిజం
బీయెడ నిలుపు మనిన విని
యాయవనీసురుఁడు పలికె నధిపునితోడన్. 221

క. సింగము నాతో నృపవా
మాంగము స్త్రీభాగ మది యనర్హాము భుజియిం
పం గొఱగా దనె నీపు
ణ్యాంగదతను విచ్చగింప దమ్మృగ మనినన్. 222

సీ. సుతుఁ డైనతామ్రధ్వజుఁడు శాంబరీవిద్యి
నకు నిట్టు లనియె వందన మొనర్చి
భూసుర 'యో వైపితాసపుత్ర' యటంచు
ననియెడు శ్రుతిరహస్యంబు వినవె
జనకునిదేహంబు సగ మేల నాశరీ
రము సింహమునకు సర్వంబు నిత్తుఁ
దడయ కేనును ఋణత్రయవిముక్తుండనై
తండ్రి గైకొన్న సత్యంబు నెఱపి

తే. శాంతనవరాఘవులకీర్తిఁ గాంతు ననిన
బ్రాహ్మణుఁడు పల్కు మృగరాజుపలుకు వినుము

రాజదేహంబుఁ దత్క్షత్రంబు సుతుఁడుఁ
గోయవలె ననె నది గల్లసేయఁదగునె. 224

తే. అనిన దరహసితాస్యుఁడై యవ్విభుండు
సుతునిఁ దనరాణివాసంబుఁ జూచి యట్లు
చేయుఁడని చేతి అంప మిచ్చిన సుచిత్రుఁ
డందనోడెఁ గుముద్వతి యందుకొనియె.
వ. అ ట్లందుకొని. 226

లయగ్రాహి—
ఆరమణీయుం దనకుమారకు నదల్చి యతి
దారుణతరక్రకచధార పతిమాళిం
జేరిచి మదిక్ హరిహరీ రఘుపతీ యనుచు
వా రిరువురుక్ దఱుగఁగా రుధిరముల్ ధా
త్రీరమణుగాత్రమున మేరుశిఖరిం దొరఁగు
గైరికఝరంబులప్రకారముగ హాహా
కారములుచేసె హితసూరిజనబంధుపరి
వారనికరంబులు మహారవముతోడన్. 227

ఉ. ఇమ్మెయి వ్రక్కలింప ధరణీశ్వరుఁడాపలికంట బాష్పతో
యమ్ములుగ్రమ్మఁ గన్గొని ధరామరుఁ డిట్లను నార్తి నిచ్చుదా
నమ్ము పరిగ్రహింపఁ దగునా యనపత్యతవంక నూర్ధ్వలో
కమ్ములు లేకపోయినఁ బొ కాలఁ గనిమ్మని యల్గి పోవఁగన్.
తే. కాంత ప్రాణేశుమస్తంబుఁ గదియఁబట్టి
యకట నీదేహ మూర కిట్లయ్యెఁగాని

బ్రాహ్మణుఁడు నిన్ను లేనినెపంబు వెట్టి
యలిగిపోవుచు నున్నవాఁడన విభుండు. 229

మ. అపు డావిప్రునిఁ జూచి యిట్లను మహాత్మా మచ్ఛరీరంబులో
నపసవ్యాంగము దానయోగ్య మయి సవ్యాంగంబు గా
కున్న దుఃఖపడెక యింపమునొప్పి నైన నిగువంకం బొప్ప
ముల్ రావె స,త్కృప నీభాగముఁ గొ మ్మనక విజయు
తోఁ గృష్ణుండు ప్రత్యక్షమై 230

కృష్ణార్జునులు స్వస్వరూపంబులతోఁ బ్రత్యక్షం బగుట

శా.ఆరాజన్యునిఁ గౌఁగిలించి ధరణీశా నీవు ధన్యుండ వీ
ధీరత్వంబునకుఁ వదాన్యతకుఁ బ్రీతిం బొందితిఁ బుత్రసా
ధ్వీరత్నంబులతోడ నధ్వరము వీతిద్వంద్వయుక్తంబుగాఁ
బ్రారంభింపుము కర్మకర్త నయి నిర్వర్తింతు నే సర్వమున్.

క. పోర నెదిరి భవదీయకు
మారుం డొక్కరుఁడ గెల్చె మమునిద్దఱ నీ
వీరీతి దేహ మొసఁగితి
వేరీ మీసాటి వీరవితరణగరిమన్. 232

చ. అనిన నృపాలవర్యుఁ డను యజ్ఞఫలప్రదుఁ డైనదేవరం
గనుఁగొనఁ గల్గె నేటికి మఖం బొనరింపఁగ డప్పిగొన్న మ
ర్త్యునకు మనోహరాంబువులు గ్రోలక మంచున దాహ
మాఱునే, ననుఁ బ్రహసింపవే బుధజనప్రవరోదితవేదమం
త్రముల్. 233

తే. నేర్పు దప్పి నిధానంబు నేలఁ గ్రుమ్మ
రించి కొప్పెర దెచ్చు వీఁడివిధమున

నాకుమారుఁడు మిమ్ము జన్యమున నెఱుఁగ
లేక వాహంబుఁ దెచ్చె వివేక ముడిగి. 234

క. డూహింప మర్త్యకోటికి
దేహము లస్థిరము లగుటఁ దెలియఁగ నిక్కం
బీహరిఁ జేపట్టి కదా
శ్రీహరిఁ నినుఁ గంటి హరిహరీ కృతి నైతిన్. 235

క. శరధిచరకమఠకిటినర
హరివామనభృగుజరామహాలభృజ్జినక
ల్కిరుచిరరూపాయ జగ
ద్భరణాయ నమోనమోఽస్తు భవతే యనుచున్. 236

వ. బహుప్రకారంబులఁ బ్రస్తుతించి సమస్తవస్తుజాతంబుల
నమ్ముకుందుఁ నానందితుంజేసి పురందరనందనుం గౌఁగిలించి
బంధుజనసమన్వితుండై నిజపురంబునకుం దోడ్కొనిపోయె
నందు నగ్గోవిందుండు గాండీవికి మయూరధ్వజునిభక్తిఁ
దెలుపవలసి బలసమన్వితంబుగా దివసత్రయం బధివసించె
ననిన విని జనమేజయుండు జైమినిం గనుంగొని తరువాతి
వృత్తాంతం బానతీఁ డిత్తగింపు మని యడిగిన. 237

శా. పాంచాలద్రవిళాంగమాళవశక ప్రాగ్జ్యోతిషక్ష్మాభృ
త్పంచాస్యప్రతివర్ష దత్తవివిధోప గ్రాహ్యరత్నాంశుమ
త్కాంచీవేంకటకాళహస్తినగరీకల్యాణసౌధాంచల
ప్రాంచచ్ఛాసనసాళ్వశంకితశశ ప్రాలేయరుజ్మండలా. 238

క. రాథాతనూజశిబిథా
రాధరకల్పద్రుఖేచరప్రకటయశో
గాథాధికరణకృతసం
థాధికరణదానశౌండ యైవరగండా. 239

భుజంగప్రయాతము —
స్థిరశ్రీమనోహారిశృంగారగేహా
గిరీశప్రభాహాసికీర్తిప్రవాహా
నిరూఢారిబాహాసినిర్వాపణేహా
రిరంసోగ్రవాహాధరిత్రీవరాహా. 240

గద్యము.—
ఇది భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్య పుత్ర వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైనజైమినిభారతంబునం దశ్వమేధపర్వంబున సప్తమాశ్వాసము.

శ్రీ

జైమినిభారతము

ఆశ్వమేధపర్వము, అష్టమాశ్వాసము

శ్రీలలితశ్రవణకళా
నాళీకప్రభవపాదనఖచంద్రరుచి
క్షాళితపరనరపాలక
ఫాలఫలక నారసింహపార్థివతిలకా. 1

వ. అవధరింపుము జైమినిమునీంద్రుండు జనమేజయనరేంద్రున కిట్లనియె నిత్తెఱంగున రత్ననగరంబున వాసుదేవవాసవ తనూజులు వాసరత్రయంబు గడపి మఱునాఁడు సముద్ధత ధ్వజినీపరంపరలతో మయూరధ్వజుండు గొలిచి రా నధ్వ రాశ్వంబులఁ గదలింప నవియు నానాజనపదంబు లతిక్ర మించి క్రమక్రమంబున. 2

సీ. ఏరాజు పాలించు ధారుణీమండలి
ధర్మంబు నాల్గుపాదముల నడచుఁ
గలవరించియు బొంకు పలుకనేరనిసత్య
సంధు లేరాజురాష్ట్రంబు ప్రజలు
యముఁ డిల్లఁటపుటల్లుఁడై యుండి సాక్షాత్క
రించి యేరాజపుత్రిక వరించె

నేరాజు దానాంబుధారాధునీకోటి
చేత మేదిని నదీమాతృకయ్యెఁ
తే. దత్పరత 'బ్రాహ్మణో మమ దైవ' మనెడు
బుద్ధి నేరాజు పూజించు బుధులు నట్టి
రాజరత్నంబు వీరవర్మకుఁ బ్రథాన
పురము సారస్వతముఁ జేరఁ బోవుటయును. 3
క. ఈరీతి ధర్మతనయమ
యూరధ్వజయజ్ఞవాహయుగళవిహారం
బారా జెఱింగి తనపరి
వారము నెల విచ్చె వారువంబులఁ బట్టన్. 4

వీరవర్మ పాండవహయంబుఁ బట్టుట

తే. అపుడు దివ్యరథారూఢులై సులోల
కుషలసులలాఖ్య లారాజుకూర్మసుతులు
సైన్యములతోడ నరుసేన సరకుగొనక
హరులఁ బట్టింప బభ్రువాహనుఁడు దాఁకి. 5
క. వాహినుల నిష్ఠురాస్త్రస
మూహములఁ దెరల్చె నపుడు ముష్టాముష్టిక
బాహాబాహిఁ గచాకచి
నాహవ మెనరింపఁ జొచ్చె నయ్యిరువాఁగున్. 6
శా. శక్రప్రోద్భవసూతిపై దశసహస్రస్యందనాన్వీతులై
విక్రాంతిక్ నృపనందనుల్ గవిసి రవ్వేళ సమీకంబు రు
ద్రక్రీడ దలపింపఁ గార్ష్ణి విశిఖవ్రాతంబుచే వీతిహో
త్రక్రోడంబునఁ బడ్డచక్రముగతిక్ మ్రగ్గెక్ బలం బత్తఱిన్. 7

క. అంతకుఁడు గదిసి నేనల
నంతముఁ బొందింపఁ గ్రీడి యచ్చెరువడి కం
సాంతక చూడుము వీఁడు దు
రంతపరాక్రముఁడు మర్త్యుఁ డనరా దనినన్. 8

ఆ. జముఁడు వీరవర్మజామాత నృపతికూఁ
తురు సుకుమాలినీచధూటిమగఁడు
రాజుచేత నితఁడు ప్రార్థితుండై పాసి
చనఁడు తద్విధంబు వినుము తెలియ. 9

ఆ. వీరవర్మనరకుమారి సుమాలిని
పెండ్లి కెదుగఁ దండ్రి బిడ్డఁ జూచి
తల్లి యేనృపాలతనయుఁడు నీకోర్కి
యనిన నరులమీఁద మనసు లేక. 10

అతి కృష్ణుఁడు విజయునకు యమునివృత్తాంతంబు చెప్పుట అతి

చ. జనులకు నెల్లఁ జావు సహజంబు నరుఁ వరియించి వానితో
ననుగమనం బొనర్చి తుది నంతకుచేఁ బడి పాపకర్మసం
జనితఫలంబు లంది బహుజన్మములం బడుకంటె కాలునిం
బెనిమిటిఁగా వరింతు నది మిక్కిలి ధర్మము నాకు నావుడున్.

చ. అలరి సుమాలినీతనయ కంతకుపైఁ దలఁ పంత కంతకుఁ, బలి
యు టెఱిఁగి నిచ్చలు నుపాసనకై యమసూక్తములన్ వినిశ్చల
తఁ బఠింపఁ దత్సుతయు సంతతముఁ జముఁగూర్చి నేమముల్
సలుపఁగ నారదుం డెఱిఁగి సంయమనీపతిఁ గాంచి యిట్లనున్.

క. చిత్రపురి వీరవర్మని
పుత్రి సుమాలిని విలాసభూమి కమలినీ

మిత్రతనూభవ నీకుఁ గ
శత్రము గావలదె యీలలన యని మఱియున్. 13

ఉ. ఆసతి పుణ్యశీల హరిణాయతలోచన నిన్నుఁ బొంద నా
సాసలఁ జేయుదానము లనంతము లింతిఁ బరిగ్రహించినఁ
నీసవ తెవ్వరన్నను మునీ భవదాజ్ఞ యలంఘనీయమం
చాసమవర్తి నవ్వి చతురాస్యతనూభవుతోడ నిట్లనున్. 14

తే. నీవు ముందఱి నెఱిఁగింపు నృపతి కేను
గదలి వైశాఖశుక్లపక్షమున వత్తు
ననినఁ జని నారదుఁడు చెప్ప నచట వీర
వర్మ సంభ్రమపడియె వైవస్వతుఁడును. 15

క. దళవాయి రాజయక్ష్మం
బిలిచి మనము చిత్రపురికిఁ బెండ్లికిఁ బోవఁ
వలె నీబలఁగము నీవుఁ గ
దలి రమ్మని పలుకి నులికి తత్సభలోనన్. 16

సీ. ఆమయాగ్రణిరాజయక్ష్మథాతువులు వీ
డ్వడి తాఁటఁ బెదవులు దడుపుకొనియె
నష్టోత్తరశతవ్రణాదృక్కుఁ డగురాజ
పిటకునకును వీఁపు నెటుకు రనియెఁ
దల్లడంబునఁ ద్రయోదశవిధజ్వరునకు
విన్నమాత్రన వెఱవేఁకి దాఁకె
నుల్ల మెల్లను బెల్లగిల్లి వింశతిరూప
థారిమేహునకు విదాహ మొదవె

తే. నచట విప్రార్చకులె కాని హంత లేమి
గుణనిధులె కాని గురుదూషకుండు లేమి

సదయులే కాని బాలహింసకుఁడు లేమిఁ
బూజకులె కాని దేవస్వభోక్త లేమి. 17

క. మఱియు విశ్వాసవిషదానకన్యకాగమనస్వర్ణభక్షణరక్షిత
త్రిశత భేదవిశాలుం డగుశూలుండు చోరకానిరుద్ధపంజ
రస్థపక్షిమోచకులు గలుగుటం బొలయ రా దనియు వాపీ
కూపతటాకభేదనఁబులవణిగల గ్రహణిజీర్ణజలాశయోద్ధార
కులు మీఱుటను రా సమకూఱి దనియు సాధుజనబాధా
సముద్భూతం బగువాతంబు మాపమేరుతైలవాపీదాన
తత్పరులు తఱిచు గలుగుటం దఱియఁ గూడ దనియు
భ్రూణహత్యాకృతాదరుఁ డగుమహోదరుం డుదకదానావ
ధానులు చెంగలించుటం దొంగిచూడరా దనియు దాతృ
నిందాకందళితశరీరుం డగునపస్మారుండు కృష్ణధేనుదాన
పరులు హెచ్చుటం జొచ్చి మెలఁగరా దనియు నివ్విధం
బున సకలరోగవిసరంబులు గుసగుసలం బోవ సమవర్తి వార
లం గనుంగొని. 18

క. పాపులకు నుగ్రవిగ్రహు
లై పుణ్యుల కమలమూర్తులై మీరు మహిం
జూపట్టెద రేటికిఁ బరి
తాప మిపుడు కామరూపధరు లగుఁ డనుచున్. 19

ఉ. మోహనమూర్తి గైకొనియముండునరాకృతి సంగతామయ
వ్యూహము గొల్వ చిత్రపురి కుత్సుకతం జని మాలినీవరా
రోహ వివాహమై నరవరుం గని నీకు నభీష్ట మెద్ది సం
దేహము లేక వేఁడు కరుణింతు ననన్ ధరణీశుఁ డిట్లనున్.

చ. ఇతరవరంబు లెవ్వియును నేటికి నత్యయవేళ దేవకీ
సుతునిపదారవిందములు చూపు మనఁ దయచేసి మామచిం
తితము ఫలించునంతకును నిల్చిన యంతకుఁ డీతఁ డాజిదీ
క్షితుఁ డయివీరవర్త్మయును నేనలత్రో నిటనచ్చోఁ గావునన్.

వ. ఇత్తఱి సముత్తుంగమత్తమాతంగనిపాతభయదయుద్ధంబు సిద్ధంబు గాఁగలదు నీవు వేడుక చూడవలయు బలీయు రైనబభ్రువాహానానుసాల్వకర్ణజప్రద్యుమ్న మయూరధ్వ జానిరుద్ధాది యోధవీరుల సన్నద్ధులం జేసి పోరికిం బనుప వలయు నని పలికి కృష్ణుండు జిష్ణురథం బారోహంబు సేయ నవ్వీరవర్త్మయుం గదిసి వారిజోదరుం బీరుకొని పురందర నందనుండును నీవును మదీయశౌర్యంబును ధైర్యగుణుం గనుంగొనుం డని పుండరీకలోచను నాజ్ఞానారాచంబులం గ్రీడి నేడువాలమ్ములను మయూరధ్వజాదుల నైదైదు బాణంబులఁ గంఠగతప్రాణులం జేసిన జేసి వాసవసుతుండు నవ్వీరవర్త్మమర్మంబులు దూఱిపాఱఁ గఱకుటమ్ములువఱపినఁ బిఱుతివియ కతఁడు తెఱపిగొని మాధవధనంజయుల విశిఖ పుంజంబులం జిక్కుపఱిచి సకలజలధరంబువిధంబు గర్జింప నర్జునుండు దోర్జవంబునఁ దచ్ఛరవ్రాతంబు జర్జరీభూతంబు గావించి సారస్వతపురాధీశ్వరువక్షంబు నిశితక్షురప్రపంచ కంబునం జించిన నతం డించుకేనియుం జంచలింపక వివ్వచ్చు నఱువదింట నచ్యుతాంజనేయుల సాయకశతంబుల నొంచి తేరివారువంబులం దక్కినవీరవరులం దెరలిచి మొనతలఁ దరలం బొరల నేసినఁ బాండవసమూహంబు సమోహం బయ్యె నప్పు డప్పురుషోత్తముండు గాండీవిం గనుంగొని.

ఉ. వంచన చేసి సైంధవువివాహములో శిశుపాలునట్లు న
మ్మించి రణంబునం గమలమిత్రజుతేరు ధరిత్రిఁ గ్రుంగఁ ద్రొ
క్కించిజయించినట్లిచటఁగృత్రిమముల్ గొనునంచుమారుతిం
బంచినఁ దేరితో నతని బద్ధునిఁ జేసి విశాలవాలధిన్. 23

క. ద్రోణాద్రిఁ బెల్లగించిన
త్రాణ నతనియరద మంబరంబునకు జగ
త్ప్రాణజుఁ డెత్తుక చన నా
క్షోణీశ్వరుఁ డతని మొఱఁగి చూడఁడు బెదరన్. 24

చ. రయమునఁ దేరితో నరు ముఁరద్విషునిం గుదియంగఁ బట్టి ని
ర్భయగతి నభ్రముం దఱిసి పావనితో ననుఁ శౌరి పార్థుపై
దయ నెడబాసి రా విరహతాపమునం బొరలాడులక్ష్మికిం
బ్రియముగఁ బట్టివైచెద హరిం గలశాంబుధి శేషశయ్యపై.

క. విడు నారథ మని హరిఁ గ
వ్వడినిక వడిఁ జంక నిటకి వాయుతనూజుం
బిడికిటఁ బొడిచిన గ్రుడ్డులు
మిడుకఁ గెడసి కాలు చెయ్యి మెదలుప కున్నన్. 26

అ వీరవర్మ కృష్ణుని తనపురంబునకుఁ దోడ్కొని పోవుట ఆ

క. అప్పుడు మధుమథనుఁడు వా
తప్పక నవ్వీరవర్మ తల పాదమునన్
గుప్పునఁ దన్నిన ధరఁ బడి
తెప్పిలి కృష్ణార్జునులఁ గదిసి యి ట్లనియెన్. 27

సీ. బవరాన దేవదానవుల కైనను నవి
జేయుండ మును వి శేషించి యిపుడు

కృష్ణునిపాదపంకేరుహంబు శిరంబుఁ
జెందెఁ గావునఁ జిరంజీవి నైతి
ననుటయుఁ బ్రీతుఁడై యచ్యుతుండు కిరీటి
తోడ నిట్లను వీఁడు దుర్జయుండు
సత్త్వసంపన్నుఁ డజుయదివ్యమార్గణ
కృతహస్తుఁడు మయూరకేతుముఖ్య
తే. యోధుల జయించె మద్భక్తియుక్తుఁ డనిన
నరుఁడు గొనియాడె నమ్మహీవరుఁడు వారి
కిట్టు లను ముజ్జగములు మీకెదురుగావు
మిమ్ము గెలువంగ నేనెంత మేటిననుచు. 28

క. విల్లెక్కఁ డించి యదుకుల
వల్లభునకు మ్రొక్కి వాసవసుతు ముదము సం
ధిల్లఁ గవుఁగిలింప బలము
లెల్ల నిలిచె నతనివీట నేనుదినంబుల్. 29

ఉ. ఆమఱునాఁడు సప్తతిసహస్రసితేభములుఁ దురంగముల్
శ్యామలకర్ణముల్ నవసహస్రము లష్టవిధంబు లైనము
క్తామణిరాసులుఁ మొదలుగాఁ గలసంపద లెల్ల నిచ్చి య
త్తామరసాక్షుఁ గొల్చి వసుధావరుఁ డశ్వములం దరల్చినన్.

క. కతిపయదినములకు హయ
ద్వితయము గజకబళనప్రవీణయుష్మ్రా
హాతిమితిమింగిలలహరిహా
సితజలనిధి యగునదంబుఁ జివ్వన దాఁటెన్. 31

ఆ. క్రీడి వీరవర్మతోడ హయంబులు
సరసి దాఁటె నెద్ది వెర వటన్న

నతఁడు నావలను రయంబున దాఁటింప
సేన కౌంతలంబుఁ జేరి విడిసె. 32

క. అచ్చట హారులం గానక
ఆచ్చనడి దొరలు నిలుచుతఱిఁ వెలుఁగుచు వై
యచ్చరపథమున సురమని
వచ్చి నమస్కృతులు గాంచి వారలతోడన్. 33

వ. హాయములు చంద్రహాసవసుధాధిపుకౌంతలకంబుఁ జేరె దు
ర్జయుఁ డగునాన్యపాలునిపరాక్రమలీలకు రాజు లెల్ల నా
రయ సరి పోడళాంశమును రారు తదీయచరిత్ర మన్న వి
స్మయమిదివేళ గాదువినన్సైంధవముల్ గడుదూర మేగెడున్.

వ. అనుటయుఁ బార్థుఁ డిట్లనుఁ బ్రియంబున నారద శౌరి చెప్ప
ముఁ,వినమె కథాసుధారసము వీనుల కింపుగఁ బోరిలోన స
జ్జనులచరిత్రముల్ వినుట జన్మఫలంబులు గావె చంద్రహా
సనృపవరేణ్యపుణ్యకథ సత్కృప నా కెఱిగింపు నావుడున్. 35

నారదుఁడు చంద్రహాసుని వృత్తాంతంబుఁ జెల్పుట

కే. వినుఁ కేరళాధీశ్వరున కాత్మజుఁడు సభా
గ్యుఁడు మూలతారయం దుదయమయ్యె
నొక కొన్నిదివసంబులకు వైరుల నెదిర్చి
జనకుండు గండదోషమునఁ దప్ప
జనయిత్రి చి చ్చుఱికిన దాదు లాబాల
కునిఁ గౌంతలమునకుఁ గొంచువచ్చి
వప్రత్రయము పెంచి వా రంతరించినఁ
బౌరభామిను లాకుమారుఁ జూచి

తే. కరుణ నొకపుణ్యసతి జలకంబుఁ బట్టుఁ
గూర్మినొకలేమ కడుపారఁ గుడువఁ బెట్టు
దయ నొకవధూటి మొలపన్నెతడుపుఁ జుట్టుఁ
గోర్కి నొకయింతి కూఁకట్లు గూడఁ గట్టు. 36

క. ఈరీతిఁ బౌరకాంతలు
గారవమునఁ బెనుచుచుండఁగా నొక్కవినం
బారాకొమరుండు యదృ
చ్ఛారతిఁ జనె దుష్టబుద్ధిసదనంబునకున్. 37

క. ఆమంత్రికొలువులోని మ
హామును లీక్షించి ముదితులై యెవ్వరివాఁ
డీముద్దులాడు నిఖిల
స్తోమండల మేలురేఖ గలవాఁ డనినన్. 38

క. విని విననివానిచందం
బున గీటునఁ బుచ్చి దుష్టబుద్ధి యతుల స
ద్వినయమున ననిపి యప్పు డా
తనయునకును ఋషులపలుకు తథ్యం బనుచున్. 39

క. దండింపఁ దలఁచి యప్పుడు
చండాలభటాలిఁ బిలిచి సచివుఁడు మీ రీ
కొండికపాపని బలి వా
రుం డని సెల వొసఁగఁ గింకరులు రభసమునన్. 40

ఉ. పట్టి మదేభసింహశరభప్రముఖోగ్రతరాటవీతటిక్
బెట్టి కృపాణిఁజేత జలిపింపఁ గుమారుఁడు శౌరి నెమ్మదిక్
గట్టిగ నిల్వ నప్పు గొడికాండ్రు కృపక్ వలకాలిపిల్లవ్రేల్
ముట్టుగఁగోసి మంత్రివరు ముందటఁబెట్టి కృతప్రణాములై.

క. దేవర చెప్పినయుడిగము
గావించితి మనిన మంత్రి కౌతుకహృదయుం
డై వరమునిభాషితము మృ
షావాదం బయ్యె నని విశంకత నుండన్. 42

చ. అచటఁ గుమారుఁ డంఘ్రివికలాంగులిఖేదముఖాశ్రుజాలసం
కుచితముఖాబ్జుఁడై పదశకుంతమృగీనదేవతల్ దయా
రచితహితోపచారముల రక్షణ సేయఁ గులిందకుండు త
త్సచివునకుఁ విధేయుఁ డగుశాబరదేశవిభుండు వేఁటమైన్.

ఉ. అక్కడి కేగుదెంచి చరణాంగులివేదనఁ జాలఁ గుందియుఁ
స్రుక్కక శ్రీహరిం దలఁచుసూనునిఁ జూచి కృపాసమగ్రుఁడై
యెక్కడివాఁడొ వీఁడు జగదీశ్వరలక్షణలక్షితాకృతిఁ
జక్కనిపిన్న వాఁడనుచు సైంధవముఁ డిగి బుజ్జగించుచున్.

క. హరిభక్తుఁ డితఁడు నేనును
హరిపదసేవకుఁడ నయ్యు ననపత్యుఁడనై
హరిఁ బలుమఱు సొలయఁగ శ్రీ
హరి నా కిటు కరుణ చేసె నర్భకు ననుచున్. 45

క. కుండుఁడు కానీనుఁడు కృత
కుండు సహోఢజుఁడు గోళకుఁడు క్రీతుఁడు ద
త్తుండు స్వయంప్రాప్తుఁడు సూ
నుం డౌరసహీను లగుజనుల కట్లగుటన్. 46

క. ఇతఁడు స్వయంప్రాప్తుండను
సుతుఁడని యంగీకరించి శోకము వారిం
చి తురంగముపై నిడి నం
దితుఁడై తనచందనావతీపురి కరిగెన్. 47

సీ. అరిగి సైనికుల నర్హప్రకారంబుల
నునిపి యంతఃపురంబునకు నరిగి
జ్యోత్స్నల యనుమతి శుభముహూర్తంబున
రాణి మేధావినీరమణి కిచ్చి
చంద్రుని నవ్వుహాసంబు గల్గుటఁ జంద్ర
హాసుం డనెడునామ మర్థిఁ బెట్టి
దాదులచే నిరంతరము సంరక్షణ
చేయింపఁ గట్టిడ చేసి వేడ్కఁ
తే. బెనుపఁగాఁ దల్లిదండ్రులు ప్రేమమునను
విదియచంద్రునిగతి నభివృద్ధిఁ బొంద
నవని దున్నక పండెఁ జన్నవిసి పిదికె
సురభులు జనంబు లానందభరితు లైరి. 48

మ. కర మర్థిఁ సుతునిం గృతోపనయనుం గావించి వేదాగమా
ర్థరహస్యంబులు దెల్పి కార్తుఖముఖాస్త్రప్రౌఢిమల్ నేర్పి సిం
ధురగంధర్వరథాధిరోహణసమర్థుం జేసి ధాత్రీధురం,ధరుఁ
గావించెఁ గులిందకుండు జనులానందంబునం బొందఁగన్. 49

క. ఆచంద్రహాసవిభుఁ డు
ర్వీచక్రము ప్రజల నెల్ల శ్రీవైష్ణవమా
ర్గాచరణతత్పరులుగాఁ
బ్రోచెఁ రుక్మాంగదప్రభువు చందమునన్. 50

మ. పదియాఱేఁడులసూఁగుమీసముల లేఁబ్రాయంబునం దండ్రి
పం,ప దిగంతంబుల రాజులం గెలిచి కప్పంబుల్ వధూకాం
చనో,న్మదమాతంగతురంగరత్ననికురుంబం బాదిగా సర్వ

సం,పదలుఁ బ్రాక్తనరేఖ మీఱఁ గొని దృష్యత్తైన్యముల్
గొల్వఁగన్. 51

చంద్రహాసుఁడు రాజ్యము చేయుట

చ. శతమఖవైభవుండని ప్రజల్ జయపెట్టుచు మ్రొక్కఁ జందనా
వతి కరుదెంచి తండ్రిపదవారిరుహంబులు గాంచి విక్రమా
ర్జితబహుసంపదల్ నగరు గ్రిక్కఁజేయించి కృతప్రణామఁడై
యతివినయంబునఁ జనని యంఘ్రిలకుఁ బ్రణమిల్లి భక్తితోన్.

క. జననీజనకులపాదము
లనవరతముఁ గొల్వఁ జంద్రహాసకుమారుం
గనుఁగొని కుళిందభూపతి
తను వెల్లను నివురుచును ముదంబునఁ బలికెన్. 53

క. జాలెలఁ బట్టింపుము పది
వేలు నయిదువేలు రెండువేలు నశయ సొ
న్నా లరి కుంతలునకు మన
యేలిక తన్మంత్రి యతనియింటికిఁ బనుపన్. 54

క. అనిన విని చంద్రహాసుఁడు
జనకుని వీడుకొని ధన మసంఖ్యము బహువా
హ్యానరోష్ట్రికర బలీవ
ర్దనివహాములచేతఁ గన్ను దనియఁగఁ బంపెన్. 55

ఆ. మూఁడువగలపగిదిముడుపులు దెప్పించి
కలయ నొక్కబదరికమున నుంచి
కొంతలేళ్వరునినగరిపురోహితుఁ డైన
గాలవునకుఁ గౌతుకమునఁ బనిచె. 56

ఉ. పంచినఁ దీర్పరుల్ సచివుపాలికి నేగి కృతప్రణాములై
కాంచనరత్నభూషణసుగంధజటావళి వేఱువేఱ యం
ర్పించి కుళిందనందనుఁడు పెట్టినపత్రిక చూపి రాజుకుం
గొంచక దీని కేడుమణుఁగుల్ గొనివచ్చితి మంచు నిచ్చినన్.

చ. ఇకొని చని కుంతలేశ్వరునకున్ వివరంబుగఁ జూపి చారుల
న్నన మలరించి పంచి జననాయకు డగ్గఱి చంద్రహాసుఁ డి
చ్చినవివరంబు విన్నపము చేసి కుళిందకుఁ బట్ట రాజుచే
ననుమతుఁడై యమాత్యుఁడు రహస్యము చిత్తము నొత్త
రింపఁగన్. 58

ఆ. తమక మినుమడింప దళముతోడుత నాఱు
యోజనములపయన మొక్కనాఁడె
తెరలి చందనావతీపురిముందటఁ
గాంచి యోధవరులఁ గలయఁ జూచి. 59

క. ముందు మహాటవి యిది యీ
సందున నమరావతీవిశంకటమహిమన్
గ్రందుకొనిన దౌరార కు
ళిందునిసౌభాగ్య మని యళీకప్రీతిన్. 60

క. ఆరుదేర దుష్టబుద్ధి కై
దురుగఁ గుళిందకుఁడు ప్రియసుతునితోఁ జని త
చ్చరణముల వ్రాలి నిజమం
దిరమున విడియించి భక్తి నివ్వటిలంగన్. 61

క. బహువిధమనోజ్ఞ వస్తుని
వహములఁ బూజింపఁ గృతకవాత్సల్యభర

ప్రహసితముఖాబ్జుఁడై చం
ద్రహాసుఁ గన్గొని కుళిందునకు నిట్లనియెన్. 62

క. చందురునివంటివాఁ డీ
నందనుఁ డతిభాగ్యలక్షణయుతుఁడు నీ కే
చందమునఁ గల్గె ననినఁ గు
ళిందకుఁ డాద్యంతమును దెలియ వినిపించెన్. 63

ఉ. ఏ మృగయావినోదరతి నేగుచుఁ గౌంతలకంబుదండ రెం
డామడఁగల్గు నొక్కభయదాటవిలోనఁ బదాంగుళీవ్యథ
వేమఱు శ్రీహరిం దలఁచువీనిఁ గసుంగొని విష్ణుభక్తునిం
గా మదిఁ గాంచి యాసనకన్న విశేషముగాఁగఁ బెంచితిన్.

క. నాఁటి కయిదేండ్లవాఁ డను
మాట విని కృతంబు దలఁచి మానసమున న
త్తోటులమీఁదను బండులు
గీఁటుకొనుచు దుష్టబుద్ధికృత్రిమబుద్ధిన్. 65

క. ఇచ్చోట నేమి దలఁచిన
వచ్చు నపాయంబు తన కవశ్యము వీనిఁ
బుచ్చెదఁ గౌంతలకంబున
కచ్చట మత్స్యతుఁడు విషనిహతుఁ గావించున్. 66

క. అని తలఁచి యొక్కపత్రిక
తనతనయునివేఁ డనేకతమ్ము స్వహస్త
మ్మున వ్రాసి ముద్ర పెట్టి స
వినయుఁ డగుచుఁ జంద్రహాసవిభునకు ననియెన్. 67

క. ఈపత్రిక నీ వొకఁడవ
నాపుత్రున కిమ్ము శోభనం బగు నచటన్

నీపను లన్న వినతుఁడై
వే పోయె నతండు పవనవేగాశ్వముపైన్. 68

ఆ. నిమిషమాత్రఁ గొంతలముఁ జేరి తత్పురీ
సవిధవివిధపుష్పసౌరభప్ర
మత్తచంచరీకమండలీముఖరితా
రామమధ్యగతిసరంబుఁగదిసి. 69

క. యువహంసచక్రసారస
నివహగరుద్భూపవికచనీరేజపుట
స్రవదమలమధుసురభిగం
ధవహాంకురసపది వారితపథశ్రముఁడై. 70

క. తురగమును నీరు జలజా
కరమునఁ ద్రావించి తా వికచపుష్పఫలో
త్కరభరవినమ్రచూతాం
తరమరకతవేది నలవునం బవళింపన్. 71

కుంతలేశునికూఁతురు వనవిహారమునకు వచ్చుట

ఆ. కుంతలాధినాథుకూఁతురు చంపక
మాలినియును నయ్యమాత్యవరుని
తనయ విషయయును మదను నోమఁ దద్వన
స్థలికి వచ్చి రాత్మసఖులతోడ. 72

సీ. అలపతఁ జూపునొయ్యారంపునడపులు
వనమయూరమునగర్వముఁ గుదింప
సఖుల వేమఱుఁ బిల్చుసరసంపు మెలుఁగులు
మత్తకోకిలములమనసుఁ గలఁప

నిటలంబుల నటించుకుటిలాలకంబులు
షట్పదంబులవిలాసముల గెలువఁ
దరళలోచనములధాళధళ్యంబులు
హరిణులసౌభాగ్య మవఘళింప
తే. దందడించుమనోరథోద్ధతవిహార
సరణిఁ జంపకమాలినీతరుణిఁ గూడి
మానినులు గోసి రవ్వనమంజరులను
సరసిసరసిజములఁ బెక్కుచందములను. 73
ఆ. సచివపుత్ర విషయ శారీరవాసన
వనము గంధసారవనముఁ జేసె
గళితహారమణులఁ గమలాకరంబు ర
త్నాకరంబుఁ జేసె నలసగతుల. 74
క. అంగన లపుడు చతుర్విధ
శృంగారము లలవరించి చెఱుకువిలుతు నో
మంగ విషయ తత్పరసీ
ప్రాంగణనిద్రితునిఁ జంద్రహాసునిఁ గాంచెన్. 75
చ. కని రశనాంఘ్రిరత్నకటకంబులు మ్రోయకయుండ నల్లన
ల్లనఁ జని యక్కుమారునివిలాసము లేకటవాయఁ జూచి
మ్రో,ల నడవసంచిత్రాటఁ బదిలం బగుపత్రిక వీడ్చి తండ్రివ్రా
సినకపటంపుఁబద్ధతికిఁ జిత్తమునం బరితాప మందుచున్. 76
క. విషమాస్త్రసమానునకు
న్విష మొసఁగఁ వ్రాసెఁ దండ్రి నిర్దయుఁ డని య
వ్విషమాక్షరపంక్తిదుడిచి
విషయి నొసఁగు మనుచు వ్రాసి వేడుకతోడన్. 77

క. పెన్నిధిఁ గని పోవఁగ లే
కున్న కృపణుమాడ్కిఁ జిత్తమూటాడఁగ నా
కన్నె పరాధీనత నతి
ఖిన్న యగుచు నింటి కెట్టకేలకుఁ జనియెన్.
క. ఆలోనఁ జంద్రహాసుఁడు
మేలు కనుచు నపుడు తత్సమీపసరగ్ప్ర
క్షాళితముఖుఁడై నడగని
బోలెమునఁ గదల్చి నగరముఁ బ్రవేశించెన్. 79
క. ఎడనెడ శుభశకునంబులు
పొడ గనుచును జొచ్చి దుష్టబుద్ధి నగరిచా
వడికడవాకిటఁ దురగ
మ్ము డిగం బణిహారి గని ప్రమోదముతోడన్. 80
క. కొలు వున్న మదనుఁ గని చే
తులు మొగిచి కులిందకునిసుతుఁ డమాత్యునిలే
ఖలు గొనుచు మననగరిమో
సల నున్నాఁ డనిన విని ససంభ్రముఁ డగుచున్. 81
ఆ. కూర్మి నతని నెదురుకొని కౌఁగిలించి యే
కాంతమండపమున నధివసించి
యటఁ గులిందుసేమ మరయుచుఁ దండ్రివ్రా
యసముఁ జూచి భక్తి నంది యందు. 82
సీ. స్వస్తిసమస్తప్రశస్తగుణాన్వితుం
డవు దుష్టబుద్ధి నిజాత్మజుఁ డగు
మదను దీవించి ప్రేమముగఁ బుత్తెంచిన
శుభలేఖ చంద్రహాసుఁడు కులిందు

పట్టి కులస్థానపౌరుషాధికుఁడు సి
ద్ధంబుగా మనకు నీతండ హితుఁడు
కాన సందేహంబు మాని యీపత్రిక
వీక్షించినప్పుడె విషయ మొసఁగు
తే. మనెడుసద్ధతిఁ జదివి భాగ్యంబు చేసె
నస్మదీయసహోదరి యనుచు దైవ
ఘటన నారాత్రిఁ గలుగులగ్నంబునన వి
వాహ మొనరించె దేవేంద్రవైభవమున. 83
ఉ. అంతట దుష్టబుద్ధి హృదయంబున నింతకుఁ జంద్రహాసుఁడుం
గొంతలకంబుఁ జేరుఁ దనకైతవముఁ ఫలియించు నంచు ని
శ్చింతమతిం గులింద్రకుని శృంఖలబద్ధునిఁ జేసి దుర్గమా
ద్యంతము చూఱగైకొనిరయంబున మూఁడవనాఁటివేకువన్.
క. అంచల బైస్తల వడి జం
కించుచు బంగారుపల్లకీ యెక్కి ప్రయా
ణించునెడం గొంతలక
ప్రాంచలమున నొకమహోగ్రఫణి యెదు రగుచున్. 85
క. మానుషభాషల నిట్లను
నే నీసదనంబులోని నిక్షేపములం
బ్రాణమువలెఁ గాచితి నీకఁ
బో నగు నని చెప్పి కుతలముఁ బ్రవేశించెన్. 86
ఆ. పాముమాటఁ బాటిఁ బట్టక కొంతల
కంబు చొచ్చి నగరిక్రందుఁ జూచి
చంద్రహాసునకు విషయఁ బెండ్లి సేయున
ద్ధముగా నెఱింగి వీఁపు విఱిగి. 87

క. ఏనేమి చెప్పి పంపినఁ
దా నేపని చేసె నని మదనుఁ బిలిచి దురా
త్మా నేఁటిదాఁకఁ ద్రోయవు
గా నాయానతి నిదేమి గావించి తనన్. 88

క. దేవరయానతిఁ దప్పిన
యావివరం బేది యని స్వహస్తలిఖితలే
ఖావాచకంబుఁ జూపిన
నావక్కాణంబుఁ జూచి యద్భుతపడఁగన్. 89

ఆ. మఱియుఁ దండ్రితోడ మదనుండు దేవర
యాజ్ఞఁ బ్రాణ మైనయనుజ నొసఁగి
హితజనంబు లెదుర నీతని కెడ రెనఁ
బ్రాణ మిత్తు ననుచుఁ బ్రతిన గొంటి. 90

క. అనుటయుఁ దనతనయునిమీఁ
ద నవిశ్వాసంబు పొడమి తన కపటము లో
నన పదిలపఱిచె నంతటఁ
దనుజయు నల్లుఁడును వచ్చి దండముఁ బెట్టన్. 91

క. బొలహారిణములఁ జూచిన
క్రోలుపులిగతిఁ మనంబు గుబ్బతిలఁగ మి
థ్యాలాలనములు సేయుచు
నాలవదివసంబు శోభనము సాగించెన్. 92

చ. మఱుసటినాఁటి వేకువ నమాత్యుఁడు మేల్కొని వంళ మంత
యుం, జెఱిచిరి కూఁతురుం గొడుకుఁ జెల్లరె మీఁదటఁ జంద్ర
హాసుఁ డె,చ్చిరినఁ బ్రమాద మా ననుచుఁ జిత్తమునం దల

పోసి వీని నే, తెఱఁగునఁనైన జంపెద యతిప్రవరోక్తులు
బొంకు చేసెదన్. 93

సీ. అని నిశ్చయించి బ్రహ్మఘ్ను శిశుఘ్ను గో
ఘ్నాదులఁ బలువు రంత్యజులఁ బిలిచి
కృతపడ్డతప్పి గాచితి నేఁడు నగరంబు
వెలుపలికోటలోపలికరాళ
కాళికాభవనంబులో లీనులై యుండుఁ
డచ్చోటి కపరసంధ్యాముఖమున
నొంటి వచ్చినవాని గెంటి పోవఁగనీక
నటికుండు కండతుండములుగాఁగ

తే. నట్లు చేసిన నర్థరాజ్యంబు మీకు
నిత్తు మదనునితో డన నియ్యకొనుచు
నరిగి మూఁడవజామున నడఁగియుండెఁ
జండిగృహమునఁ జండాలమండలంబు. 94

దుష్టబుద్ధి చంద్రహాసుని కాళికాగృహమునకుఁ బంపుట

క. ఆవేళఁ జంద్రహాసుని
రావించి కరగ్రహాంతరంబున దుర్గా
దేవి భజించు టవశ్యము
గావున నీ వేగు చండికాగృహమునకున్. 95

చ. అనుటయుఁ జంద్రహాసవిభుఁ డట్టులకా కనె నంతఁగుంతలుం
డు నిజపురోధ గాలవుఁ గనుంగొని రాజ్యముమీఁదికోరి
గ్రొంటినది నిజంబుగాఁ దనువునీడకు మూర్ఖము గానరాదు క
న్గొనఁగ నరిష్టలక్షణము కోరిక నా కెఱిఁగింపు నావుడున్. 96

క. దత్తాత్రేయుఁ డలర్కున
కిత్తెఱఁ గెఱిఁగించె వసుమతీశ్వర వినుఁ నీ
వుత్తల మందకు మది నీ
చిత్తసమాధాన మిపుడ చేయఁగఁజాలున్. 97

సీ. ధృవవసిష్ఠారుంధతులఁ దనుచ్ఛాయయుఁ
గాననివాఁ డేఁటిలోనఁ గడచుఁ
గిరణాన్వితాగ్ని నిష్కిరణార్కుఁ గనువాఁడు
మడియు నేకాదశమాసములను
బనిలేని పని బక్కబలిసిన బోసుక చి
క్కిన వాఁడు దెగు నెల లెనిమిదింట
నడుగుచొప్పునఁ బొట్టియైన వ్రేళ్లయిన ఖం
డిత మైనవాఁ డేడునెలలఁ దప్పుఁ

తే. గాకియైన గ్రద్దైన నులూక మైన
నెత్తి సోఁకిన వాఁ డాఱునెలలఁ గెడయు
స్నానమర్దనవేళల మేనిచర్మ
మదరువాఁ డైదునెలలకు నంతరించు. 98

క. తనసీడ వేఱె యొకలా
గున నుండిన వాఁడు నాల్గునెలలకు నీల్గుఁ
ఘనరహిత మైనమెఱిపు జ
మునిదెసఁ గనువాఁడు త్రెళ్లు మున్మాసములనిఁ. 99

క. తనబింబ మద్దమునఁ జూ
చినఁ దల లేకున్న వాఁడు చెల్లును రెన్నె

ల్లను దనతనువు గమరు వల
చిన పక్షములోన వాఁడు జీవము దొఱఁగున్. 100

తే. జలక మాడిన నవయవములకు మించి
హృదయమధ్యంబు జివ్వని యెండెనేని
నీరు గ్రోలిన దాహంబు నిలువ దేని
వాఁడు వేంచేయు నీరైదువాసరముల. 101

క. మనుజులలోచనములలోఁ
దనరూపముఁ గానకున్నఁ దనవీనులలో
ననువ్రేళ్లు వెట్టి చూచిన
ధ్వని వినఁబడ కున్న వాఁడు తడయక పోలియున్. 102

సీ. ఋక్షవానరముల నెక్కి పాడుచుఁ దాన
కాలునిదెస కేగఁ గంటి ననియుఁ
దనమూర్ధమున బొగ్గులును శిరోజంబులు
నుముకయు భక్షించుచుంటి ననియు
నగ్నుఁడై జైనసన్యాసి నవ్వుచు వ్రాల
గంతులు వేయంగఁ గంటి ననియుఁ
దైల మాపాదమస్తమునందు వడియంగ
నుర్విపై నిద్రించుచుంటి ననియు

తే. నతిభయంకరమూర్తులై యస్త్రధరులు
వాలఁ గొని యువ్వి రనియును నీలిచీర
కాంత బడి దక్షిణము వోవఁగంటి ననియు
స్వప్నమునఁ గన్న వారికిఁ జావు ధ్రువము. 103

చ. జనవర యి ట్లరిష్టములు సంభవ మైన గురుద్విజామరా
ర్చనజపహోమదానముల శాంతియొనర్తు రొనర్చి సర్వసం

గనిరసనంబు నింద్రియనికారముఁ జేయుచు నీరు నీరుగూ
ర్చినగతి జీవునిం బరముఁ జేర్తురు తత్త్వరహస్యకోవిదుల్.
క. అని గాలవమునిఁ జెప్పిన
జనపతి మదిఁ బొమ్ము కుప్పసం బూడ్చువిధం
బున రాజ్యము విడువఁదలఁచి
తనమంత్రికుమారుఁ డగుమదనుఁ బిలిపింపన్. 105
క. చనుదెంచి మ్రొక్కి పని యే
మన మీయల్లుఁ డగుచంద్రహాసుని వెసఁ దో
కొని రమ్మిటఁ జంపకమా
లిని నిచ్చెద ననినఁ గుట్మలితహస్తుండై. 106
చ. పనివిని ప్రొద్దు గ్రుంకుపరిపాటిఁ బురాంతరవీథిఁ గాళికా
ర్చనమునకొంటినేగెడిమఱుందిఁ గనుంగొని మంత్రియాజ్ఞ చే
కొని గమనించులా గెఱిఁగి కుంతలనాథుఁడు నిన్నుఁబిల్చి తె
మ్మనెఁ జను మేను నీప్రతిగ నర్చన చేసెదఁగాని శాంభవిన్.
తే. అని యతనిచేతి గంధపుష్పాక్షతములు
వరుసఁ గైకొని తా నెక్కు వారువంబుఁ
జామరచ్ఛత్రములు నిచ్చి సచివతనయుఁ
డనిపి పంపిన నాచంద్రహాసుఁ డరిగి. 108

కుంతలుండు చంపకమాలినిఁ బెండ్లిచేయుట

చ. వినతి యొనర్చి నిల్వఁ బృథివీపతి గాలవసంయమీంద్ర శా
సనమునఁ జంద్రహాసునకుఁ జంపకమాలినిఁ బెండ్లి చేసి యు
ల్లసనకు సమస్తరాజ్యమును లోలత నిచ్చి విరక్తుఁడై తపో
వనమున కేగెఁ బ్రాగనుభవక్షతసౌఖ్యము లేవగించుచున్.

క. అంతట మదనుఁడు నగర
ప్రాంతవనీచండికాగృహమునకు నిబిడ
ధ్వాంతమున నొంటిఁ జనఁ బఱు
హంతలు పైఁబడి వధించి రాయుధహతులన్. 110

వ. ఇవ్విధంబునఁ జంద్రహాసుండు చంపకమాలినీ వివాహం
బునఁ గుంతలరాజ్యసింహాసనారోహంబునను సముత్సా
హంబు నొంది వందిబృందంబు పొగడ ముందటం గ్రందు
కొనుసంచడి జడియ వారించువేత్రహస్తులయస్తోకసాహో
నినాదంబు రోదసీభేదనంబు సంపాదింప శంపాపరంపరాను
రూపదీపకలాపంబు లుద్దీపింప శచీసమేతుం డగునాఖండ
లుండునుంబోలె వధూసమేతుండై పాండురమత్తవేదం
డంబు నెక్కి యక్కజం బగువైభవంబునం జనుదెంచి దుష్ట
బుద్ధి నగరిముందటఁ గుంజరంబు డిగ్గి యంతకుమున్ను
వచోహారులవలనం దనరాక యెఱింగి కలంగియున్న
మామకుం బ్రణమిల్లి యతనికిం దనవృత్తాంతంబును మద
నుండు కాళికాసదనంబున కరిగినవిధంబునుం జెప్ప నిప్పు
డ్రొక్కినపోలికం బొక్కిపడియుఁ గళవళంబు వక్కి తక్కరి
ప్రియంబున నల్లునియుల్లంబు పల్లవింపం జేసి యనిపి యయ్య
మాత్యవరుం డతాశ్వహితంబున. 111

మ. తలయుం గోకయు వీడఁగాఁ బఱచి సంతాపంబునం గాళికా
నిలయం బొక్కఁడ చొచ్చి చచ్చినసుతు న్వీక్షించిశ్రీవిష్ణు భ
క్తులకుఁ రెండు దలంచు ద్రోహులకు యుక్తుల్ గొల్పు నే
యంచుఁ ద,ద్బలిపీఠోపలపాతభగ్నశిరుఁడై ప్రాణంబులం
బాసినన్. 112

బరమపావనవేదపారాయణఫలంబు
వచ్చు సాలగ్రామవర్ణననున
తే. యతి యనంగ సాలగ్రామ మనఁగ భోగి
తల్పునకును జరాచరతనువు లనుచు
సంతతము బ్రహ్మ గొనియాడునంతకంటెఁ
దుర్యమని చెప్పుచుండు శ్రీతులసిమహిమ. 121

క. శిరమునఁ బించముఁ జెవ్వుల మ
కరకుండలములు నురమునఁ గౌస్తుభ మర్థిఁ
ధరియించు నంతకంటెను
హరిశ్రీతులసీదళంబు నవలంబించున్. 122

ఉ. ఈకథ విన్నమర్త్యుల కభీష్టచయప్రద మంచుఁ జెప్పి నా
లీకభవాత్మసూనుఁడు నిలింపపురంబున కేగె విస్మయో
ల్లేకితఁ జంద్రహాసనృపశేఖరుభవ్యచరిత్రముల్ నృపా
నీకముతోడఁ బార్థుఁడు గణించుచుఁ గొంతలకంబు చేరినన్.

క. అన్నృపతిసుతులు బలసం
పన్నులు మకరధ్వజుండు బద్ధాక్షుండున్
మున్నాడి పాటు తెంచిన
జన్నపుహారులఁ వయాళిఁ జని కనిరెదుటన్. 124

చ. కనికొనిపోయి తండ్రిసముఖంబునఁ బెట్టినఁ జంద్రహాసుఁ డి
ట్లను నిది ధర్మనందనుమఖాశ్వము దీనికినై ప్రయాసమొం
దనిమిషరాట్సుతుండు తిరుగాడెడు సేనలతోడనంచుమున్
వినఁబడుఁ బట్టినం గ్రతువు విఘ్నమగున్ మనధర్మసూతికిన్.

క. మీరలు పడైదుదివసము
లీరెంటి సురక్షసేయుఁ డింతటిలోనే

వారలు రాకున్న మఖ
ప్రారంభమువేళ కనిపింపుద మనుచున్. 126

క. పలుకునెడఁ బార్థసేనా
కలకలములు నిజపురోపకంఠసరణి ది
క్కుల వ్రక్కలింపఁగా నల
బలములతో మోహరించి బలములు నెదురనీ. 127

క. శ్రీహరి సంతోషింపఁగ
నాహవ మొనరింపఁ గలిగె నర్జునుతో నం
చూహించి నృపతి రణ స
న్నాహంబునఁ దత్పురాంగణంబున నిలువన్. 128

తే. అతనిఁ గని కృష్ణుఁ డనునింద్రసుతునితోడఁ
జంద్రహాసునిఁ బరమవైష్ణవునిఁజూడు
వీఁడు జ్ఞానతపోవయోవృద్ధుఁగాని
క్రూరసమరాంగణమునఁ దారుణ్యతనుఁడు. 129

మ. అని కృష్ణుండు కిరీటికిం దెలుపుచో నాచంద్రహాసుండు సై
న్యనికాయంబులముంగలన్వరశతాంగారూఢుఁడైవచ్చుదే
వునిఁ జక్రాసి గదాబ్జహస్తు మునిసేవ్యున్భక్తితోఁ గాంచిగ్ర
క్కునమాణిక్యరథంబుడిగ్గి చని సాష్టాంగంబుగామ్రొక్కినన్.

చ. హరియును జంద్రహాసునిఁ బ్రియంబునఁ గౌఁగిటఁ జేర్చి
చుం బురం,దరసుతుఁజూచి నా కితఁడు నమ్మినభక్తుఁ డవధ్యుఁ
డీవు సం,గరకుతుకంబు ద క్కితనిఁ గౌఁగిటఁ జేర్చి మటన్న
నేఁడు నా, కురుకుల మెల్లఁ బొవనతఁ గూడె నిజం బని
కౌఁగిలించినన్. 131

తే. చంద్రహాసుండు నరుతోడ శమనసూను
నధ్వరాశ్వంబు మామకరధ్వజునివ
శంబు చేసితి ననఁ దురగంబుఁ గొనుచు
నతఁడు నేతెంచి మ్రొక్కెఁ గృష్ణార్జునులకు. 132

వ. తదవసరంబున రాజసమాజపూజితుండై చంద్రహాసుండు వాసుదేవు సుధామధురవాగ్విలాసంబులం బ్రస్తుతించి మహోత్సవంబున నిజపురంబునకుం గొనివచ్చి దుష్టబుద్ధి మదనపద్మాక్షసహితంబుగా సమస్తబంధునివహంబుం గవి పించి కృష్ణపూజానిమిత్తంబునం జిదానందచిత్తుం డగుగాలవ మునిసత్తముఁ బిలిపింప నయ్యోగివరుండు సచ్చిదానంద మూర్తి యగు నద్దేవునిం గీర్తించి ముహూర్తమాత్రంబు తన్మయుండై యుండెఁ గుంతలేశ్వరుం డొనర్చు నర్చనల సంతసిల్లుచుఁ గంతుజనకుం డచ్చట దివసత్రయం బధివ సించి నాలవనాఁడు కుళిందనందనుండు తనకు నర్పించిన రాజ్యంబునం దదీయకుమారకుల మకరధ్వజపద్మాక్షులం బట్టంబు గట్టి నట్టియెడ. 133

క. నందనులఁ జూచి పరమా
నందుఁ డగుచుఁ జంద్రహాసనరపతి యిట్లో
విందుని భజించి మోక్షముఁ
జెందెద నాయట్ల కీర్తిఁ జెందుఁడు మీరల్. 134

మ. అని దీవించుచు బుద్ధి చెప్పి చతురంగానీకినుల్ గొల్వఁ బా
ర్థునకుం దోడయి రా మఖాశ్వములు తోడ్తోఁ జూచ్చె నే
భూము ల,జ్ఞననాథుల్ గని కప్పములొ గొనుచు శశ్వద్భ క్తి

సేవింప వా,రనివేగంబునఁ దేజు లుత్తరసముద్రం బుద్ధతిం
జొచ్చినన్. 135

ఆ. అపుడు సకలనృపులు నంబుధి సాధించు
వెరవు దెలియలేక విహ్వలింప
హరి మయూరకేతనార్జునస్రద్యుమ్న
హంసకేతుకారులర్ష్ణి వ్రా లగుట. 136

క. ఆయేవురయరదములకు
నేయెడ నడ్డంబు లేమి యెఱిఁగి దరి మహీ
నాయకుల నిలిపి తా న
త్తోయధి వెస నమ్మహారథులతోఁ జొచ్చెన్. 137

క. మకరాలయ మటు సొచ్చి వె
దకి యొండొకదీవి జీర్ణ తరఘనవటప
ర్ణకృతావకుంఠనుం డగు
బకదాల్భ్యుం గనియె వరతపఃప్రాగల్భ్యున్. 138

క. అందఱు నచ్చోట నిజ
స్యందనములు డిగ్గి మ్రొక్క సంయమి మదిలో
నిందులకును హరి యొక్కఁడి
సందడి గొనివచ్చె నని యసహ్యపడంగన్. 139

ము. నరుఁ డత్తాపసుఁ జేరి కేల్మోగిచి వింతల్ నీశరీరంబునం
దిరుగం బుట్టలువెట్టె సర్పములు వర్తింపఁ దరుల్ జానుకూ
ర్పరదేశంబులఁ బుట్టె గూండ్ల శకునవ్రాతంబు వర్తింప నీ
కరయఁ వాసము లేక నీచివికిమట్టా కేమి ప్రాపయ్యెడున్.

తే. అనినఁ బార్థునిఁ గని పల్కు మునివరుండు
సంగ మతిదుఃఖ మని బ్రహ్మచర్య మున్న
నాకుఁ జాల దె యింతమట్టాకునీడ
యాయు వల్పంబు గృహా మేమి సేయ ననిన. 141

మ. బలభిత్సూనుఁడు విస్మయాత్ముఁ డగుచుఁ బ్రాయంబు నీ
కెంత ని,ర్మలచారిత్ర యనం దపోధనుఁడు సుత్రామాత్మజుం
జూచి లె,క్క లెఱుంగఁ మృతు లైనరోమశుల మార్కొం
డేయులం బేరొ్కనఁ, నలువల్ వింశతిసంఖ్యు లే నెఱుఁగ
నంతం బొంది రీసందునన్. 142

సీ. కంనిధు లేకోదకం బైన నిచటికి
వెల్లి వెంబడి వచ్చు వేల్పునగర
మాసమయమున శాఖసహస్రాండ
పూర్ణమై యొకమట్టి పాదలుచుండు
నందు నేకదళంబునందుఁ జక్కనిపిన్న
బాలకుం డొక్కఁడు పవ్వళించుఁ
గోమలతరపదాంగుష్ఠంబు చిబుకుచు
నెడనెడ నవ్వుచు నేడ్చుచుండు

తే. నతనిదర్శనమున విలయాగ్ణవమున
నుడివడక సంచరింతు నా సుద్దు లేల
నాఁటిపిన్నాతఁ డీయదునందనుండు
సరవి మిముఁ గూడి విరిగి యీచంద మయ్యె. 143

క. బాలకుఁడు తొల్లి యిప్పుడు
తా లక్ష్మిం బెండ్లి యాఁడి తనయులఁ గని యీ

త్రైలోక్యగృహస్థుం డై
క్రాలెడు ననిఁ గృష్ణుఁ బిలిచి కొఁగిటఁ జేర్చెన్. 144

తే. మదనజనకుండు మునికి నమస్కరించి
వింశతిబ్రహ్మకల్పసంవీక్షణుఁడవు
కాన విష్ణుండ వీవు నీకతన ధర్మ
పుత్రుమఖ మింక సఫలతఁ బొందు ననిన. 145

క. ఈగతి ననుమతి యిచ్చి మ
హాగర్వభరంబు వెట్టి నగునే నీకున్
వాగీశ్వరుగర్వంబును
నాగర్వ ముడిగినకథ వినవె నీ వనుచున్. 146

తే. పద్మకల్పంబునం దొక్కపద్మభవుఁడు
రాజహంసంబు నెక్కి యగ్రమున నిలిచి
చింపి మఱొకుచాటునఁ జివికి తపము
చేసి బడలక వేఁడు వాంఛితము లనిన. 147

క. ఆతనిఁ గని యే నెఱుఁగ వి
ధాతలు చని రికునదిటఁ గృతముకడపట నీ
చేతివరముఁ గొనుకొఱకునె
యీతప మని నవ్వ నప్పు డిరువురనడుమన్. 148

మ. ధరణీచక్రము వ్రక్కలించు కొకయుత్పాతోగ్రవాతంబు ని
ర్భరవృత్తిం జనియించి వే ఱొకమహాబ్రహ్మాండభాండంబు
లోఁ,జొరు గాకుల్పలెఁ బొఱిపైచుటయు నచ్చో నొక్క
పద్మాసనుం,డిరునాల్గోములవాఁడు మమ్ముఁగని మీరెవ్వారు
పూర్వం బనన్. 149

మ. చతురాస్యుండను సత్యలోకనిజవాస్తవ్యుండ నాశిష్యుఁడీ
యతివర్యుండన నవ్వినాయెదుర నీవా బ్రహ్మనే నంచుఁ బ్రే
లితి నీశిష్యుఁడు నీవు నాయుడిగములన్ నేయుండు నాఁదన్నరు
ద్ధతినాతండును నేము వేఱె యొక బ్రహ్మాండంబునఁ ద్రెళ్లినన్.

సీ. అచ్చోట సుకృతులు నతివదాన్యులు నైన
పురుషులు మమ్ము మువ్వురను జూచి
యొక్కఁడివారు మీ రేలోకమున నుందు
రనిన నిట్లనియె నయ్యష్టముఖుఁడు
బ్రహ్మలోకంబు మద్భవనంబు వీరు నా
శిష్యులు నే సకసీజభవుఁడ
నన వారు మోడఖాస్యవిరించిఁ గనిపింప
నతఁడు గర్వమున మమ్మట్లుపలుక

తే. నెత్తుకొని యమ్మహావాయు వేమిచెప్ప
నతని మమ్మును ద్వాత్రింశదాస్యధాత
లోకమున వైచె నిట్లు దూలుచుఁ గ్రమక్ర
మమునఁ బలువురు పద్మసంభవులతోడ. 151

క. చని కడపట సనకసనం
దనమునినేవితుని వేయితలలవిధాతం
గన నయ్యధోక్షజుం డే
పని కిట వచ్చితిరి మీకు భద్రమె యనుచున్. 152

క. మీకృపకారణముగ నీ
లోకమ్మున నిలుతు ననిపలుక నంచఱు నా
లీకభవులు మద ముడిగి వి
వేకమతిన్ మ్రొక్కి పెక్కువినుతులు సేయన్. 153

తే. ఆసహస్రాననుఁడు వారి నాదరించి
కమలజుల నెల్లఁ దత్తత్పదముల నిలిపె
నాఁటనుండియు నిచట నున్నాఁడ నేను
వారిరుహనేత్ర గర్వ మెవ్వరికి మేలు. 154

మ. అనఁ గృష్ణార్జును లాత్మఁ జొక్కుచు మునిం బ్రార్థించి య
య్యాశ్రమా,వనివర్తించుహయంబులఁ గొనుచు నవ్వా
చంయముం గొల్చి వా,రినిధిఁ వెల్వాడి రాజలోకము ప్రహ
ర్షింప న్నిరాఘాటతం,జని పైత్రోవ జయద్రథాత్మజుని
రాజ్యం బేపునం జొచ్చినన్. 155

క. చారులచే గాండీవి మ
హారథికులతోడ వచ్చె ననివిని గుఱిలో
నీరై సైంధవతనయుఁడు
పేరోలగ ముండి బిట్టుపిఱుఁవడి చచ్చెన్. 156

చ. తనయునిఁజూచి దుస్సలపదంబులు తొట్రుపడంగనేడ్చుచుఁ
దననగరంబు వెల్వాడి పృథాతనయుం డనిలోన మున్ను నా
పెనిమిటిఁ ద్రుంచి యిప్పు డిదె బిడ్డనిఁ జంపె ననాథఁ గావవే
ననుఁగృపనంచుఁ గృష్ణచరణంబులపైఁ బడఁబార్థుఁడత్తఱిన్. 157

క. అరదము గుప్పిన డిగి సో
దరికిం బ్రణమిల్లి వలదు తనయవియోగా
తురత మనపాలిటికి నీ
హరి గలఁడు కృపాసముద్రుఁ డడలకు మనుచున్. 158

క. అంబుజనాభునిఁ గొల్చి ర
యంబునఁ బురి కరుగుదెంచి యాస్థానములో

నం బొలిసినసుతు శౌరిక
రంబున నిమురంగ లేచి ప్రణమిల్లుటయున్. 159

క. సభవా రందఱు నాశ్చ
ర్యభరితులై మున్ను ద్రుపదరాజసుతకు నీ
వభిమానము గాచిన భ
క్తిభయత్రాతవుగదా గదాధర యనుచున్. 160

సీ. కృష్ణార్జునులకు మ్రొక్కి నుతించి బహుగీత
వాద్యనృత్యములతో వైభవములు
సేయించి రఘుడు కౌంతేయుండు సుతసమ
న్విత యైనసోదరి కతిముదమున
దంతావళాశ్వయూథములు మున్నుగఁగల్గు
ధన మసంఖ్యం బిచ్చి ధర్మతనయు
యజ్ఞంబుఁ జూడ రమ్మని వేఁడుకొని వారిఁ
గదలింప నేఁడు డగ్గఱుటఁ దెలిసి
తే. వారువంబుల స్వేచ్ఛావిహార ముడిపి
కంసమథనుఁడు రాజలోకంబుఁ జూచి
ధర్మజుం డసిపత్రవ్రతంబు బడలి
సలుపుచున్నాఁడు కూర్చికాసనమునందు. 161

క. తురగములఁ గూర్చికొని నృపు
లరుదెంచు నిశాముఖంబు నప్పటికిని మీ
పరిణామస్థితులు యుధి
ష్ఠిరునకు నే నరిగి తెలియఁజెప్పెద ననుచున్. 162

కృష్ణుండు దా నొక్కరుండు కరిపురంబు ప్రవేశించుట

చ. కరిపురి చేర నేగి కుతుకంబునఁ దన్నికటస్థజాహ్న వీ
సరిదుపకంఠ నిర్మితవిశేంకట కాంచనరత్నమండపాం,తరమున
సంయమిశ్వర సనాథుని ధర్మతనూజుఁ గాంచి య,మ్మురమథ
నుండు నెయ్యమున మ్రొక్కి ప్రమోదముతోడ నిట్లనున్.

క. జననాథ నీప్రతాపం
బునకును సవ తెద్ది సకలభూపాలుఁ న
ల్లనగెల్చి హాయముఁ గొని నీ
యనుజన్ముఁడు వచ్చె నిదె మహావిభవముతోన్. 164

ఆ. అని మరాళకేతుఁ డాదిగాసకలరా
జన్యవరులఘోకసమరవిధము
జలధిలోనఁ దపము సలిపెడుబకదాల్భ్యుఁ
దెచ్చుటయును వరుసఁ దెలియఁ జెప్పి. 165

వ. అచ్చటం బరివేష్టించినవిశిష్టజనంబులకుం గుశలప్రశ్నపూర్వ
కంబుగా నమస్కరించి కుంతికిం దల్లులకుం బ్రణమిల్లి తనకు
మ్రొక్కినభీమమహాద్రేయసుభద్రాద్రౌపదుల నాదరించి వృకో
దరసహితంబుగా నిజగృహంబునఁ బ్రవేశించి రుక్మిణీ
సత్యభామాదిభామాజనంబులయుల్లంబులు పల్లవింప నక్ష
పటువల్లవుం డించుకవడి వినోదించి మణిమకరతోరణపట్టపట
ధ్వజవితానధూపధూమంబులం బురంబు శృంగారింప నియ
మించి ధర్మజానుమతంబునఁ బౌరజనబంధుపురోహిత వార
వధూజనంబు లగ్రప్రకారంబులం గదల భీమాదియోధ
వరులతోడం జతురంగబలసమన్వితుండై బకదాల్భ్యు

నెదురుకొనువేడుకం గదలి నిరర్గళసౌరభోద్ధారివిహారవనీ
సమీపంబున నర్ధచంద్రవ్యూహాంబు వన్నించి నిలిచె నంతట
భానుమంతుం డపరసరస్వంతంబు చెంత నిలిచె. 166

సీ. సురభిచంపకతైలపరిషేచనోజ్జ్వల
తక్కరదీపికాపరంపరలతోడ
నభినవాంబరపుష్పహారాంగరాగశ్రీం
గారితరాజలోకంబుతోడ
మందరమంథానమథితాంబునిధిఘుమం
ఘుమిత నాసీరసంకులమతోడ
నిబిడాంబుధరగర్భనిర్భేదనారంభ
చటులమాణిక్యధ్వజములతోడ

తే. హాటకానర్ఘ్యమణిశిబికాధిరూఢుఁ
డైన బకదాల్భ్యతోడ మాద్యత్కరాళ
సవనహాయములతోడ గాండివధరుండు
కౌతుకముతోడ హరిసేనఁ గదిసె నపుడు. 167

తే. ఎదురుకొని పౌరభామిను లింద్రసుతుని
మౌళిపైఁ జల్లుకొవ్విరుల్ మానికములుఁ
గ్రమ్ముకొని యమ్మహాస్థలి గంధవతియు
రత్నగర్భయు ననుట సార్థకముచేసె. 168

క. బకవైరిముఖ్యు లత్తఱి
బకదాల్భ్యమునీంద్రుపాదపద్మములకు వే
డుక మ్రొక్కి యపుడ సైన్య
ప్రకరంబులఁ గలసి కరిపురము సొచ్చుటయున్. 169

క. భూపాలకు లండఱు వివి
ధోపాయనహస్తులై యనూనక్రతుదీ
క్షోపరుఁ డగుధర్మతనయు
శ్రీపాదంబులకు నెఱఁగిరి ప్రమోదమునన్. 170

ఆ. అపుడు విదురముఖ్యు లైనబాంధవసము
త్కరముతోడ నోలగమున నున్న
యాంబికేయునకుఁ బ్రియంబున నెఱఁగించె
శౌరి వరుసతోడ సకలనృపుల. 171

సీ. ఇతఁడు నీలధ్వజుం డీశౌర్యనిధిపుత్రి
స్వాహాకు మగఁడు వైశ్వానరుండు
బభ్రువాహుఁ డితండు పార్థుని బ్రదికించె
రణములో జీవదరత్నమునను
జంద్రహాసుండు విస్మయచరిత్రుం డితం
డలిగినఁ బంకింతు రమరులైన
బర్హికేతనుఁ డీనృపాలుఁ డే నడిగిన
సగ మిచ్చెఁ దనువు నిశ్శంకఁ గోసి

తే. యితఁడు హంసధ్వజుఁడు వీనిసుతులశిరము
లాజి రుద్రుండు ధరియించె హారములుగ
వీరవర్మ జమునిమామ వీరియట్ల
యొకరికిని నొక రధికు లీయున్ననృపులు. 172

చ. అని వినిపింప నప్పు డమరాధిపసూనుఁడు వచ్చి ధర్మనం
దనునకు నమ్రుఁడై కెళవునఁ భజియింప ముదశ్రు పూరలో
చన యయి కుంతి క్రీడిబహుశస్త్రగణవ్రణితాంగమున్ గరం
బున నిమిరెం దనుం గదిసి మ్రొక్కినకర్ణజుఁ గౌఁగిలించుచున్.

ఉ. ద్రౌపదియోషధుల్ గొనుచు రా ననుయాయిమురారి
ముఖ్యనా, నాపృథివీశ్వరుండు యమునందనుఁ డధ్వరభూమి
శుద్ధిగాఁ, బొపఁదొడంగె నాఱువృషభంబులఁ బూనినమేటి
నాఁగటం, దాపసకోటి మంత్రపఠనంబులతోఁ జనుదేర నత్త
ఱిన్. 174

క. ఆదీక్షితు మణికుంభ
స్వాదువిమలగంధసారసలిలంబులఁ గుం
తీదేవకీయశోదలు
సాదరులై చేసి రప్పు డభిషేకంబుల్. 175

ఆ. తొలుత నెనుమనూటతొమ్మిదివై డిట్టి
కల సుపర్ణరూపుగా నమర్చి
యిట్టు లొకటి కొకటి కినుమడిసంఖ్యగా
గరుడవేదిపంచకంబు దీర్చి. 176

సీ. శాస్త్రోక్తి నిష్టకాచయనంబు చేసి య
ష్టద్వారసవనమండపము నట్ల
కనకంపుటిటికలఁ గట్టించి వివిధర
త్నవితానతోరణధ్వజము లెత్తి
బదరిబిల్వపలాశబహువారయూపంబు
లాఱునైదును నైదునైదు నిలిపి
స్రుక్స్రువోలూఖలజుహూవులు మొదలైన
యజ్ఞసంభారంబు లలవరించి
తే. వింశతిబ్రహ్మకల్పజీవితు వివేక
పారగుం డగుబకదాల్భ్యు బ్రహ్మఁ జేసి

యాగమరహస్యనిస్సంశయక్రియాతి
చతురు సాత్యవతేయు నాచార్యఁ జేసి. 177

ధర్మజుం డశ్వమేధంబు కావించుట

ఏ. వసిష్ఠ వామదేవ రోమశ సుమంత గాలవ కపిల పౌరి భరద్వాజ భాగురి వైభ్య జమదగ్ని జతుకర్ణ కౌండిన్య గౌతముల ఋత్విజులంగా వరియించి, అరుణి పులహోప మన్యు విశ్వామిత్ర మధుచ్ఛంద విభాండక ధౌమ్యవాయు భక్తుల రక్షోఘ్నమంత్రంబులు పఠియించుచు బహిర్ధా రంబుల నుండ నియమించి ధర్మనందనుండు మృగశృంగ ధరుండును రురుచర్మవసనుండును గుశాసనుండును నై యున్నసమయంబునఁ బరాశరాత్మజుండు రాజలోకంబు నవ లోకించి మీరు కళత్రసమేతులై జాహ్నవీపవిత్రోదకం బుల నజాతశత్రునభిషేకింపనలయు నన ననసూయాత్రులును నరుంధతీవసిష్ఠులును రుక్మిణీకృష్ణులును హిడింబాభీమసేను లును సుభద్రార్జునులును మాయావతీప్రద్యుమ్నులు నుషా నిరుద్ధులును బ్రభద్రావృషకేతులును నీలావతీయయూప ధ్వజులును బ్రభావతీయౌవనాశ్వులును సునందానీలకేతు లును ధమ్మిల్లానుసాల్వులును మొదలుగాఁ జతుష్షష్టిదంప తులు బద్ధపల్లవకలశంబులు గొనుచు మందమందగమనం బునఁ గదలి ముందటఁ గ్రందుకొని గీతవాద్యనృత్యంబులు పెరయ గజాధిరూఢలై విప్రకన్యలు చల్లుమౌక్తికంబులు నెరయ మునిపఠితవేదమంత్రంబులు మొరయఁ గుంతీదేవకీ యశోదలం బురస్కరించుకొని యరుగునవసరంబున. 178

క. నారదుఁడు సత్యభామా
గారంబున కరిగి పూజఁ గైకొని హరి నీ
కూరిమిప్రియుఁ డందు విపుడు
దా రుక్మిణి కిచ్చుఁ బెద్దతన మెట్లనినన్. 179

శా. రాజన్యుల్ సకళత్రులై యరుగుదేఱం జూచరచ్ఛత్రవి
భ్రాజిష్ణుం డగుకృష్ణుఁ గూడుకొని దాంపత్యంబునఁ రుక్మిణీ
రాజీవానన యేగ నీచనవు వ్యర్థం బయ్యెఁ బొమ్మన్న స
త్రాజిత్పుత్రియనుఁ దనున్నఱచునే ప్రాణేశ్వరుండయ్యెడన్.

క. అని తనకేళీసౌధం
బున నున్నమురారిఁ జూప మని విస్మితుఁడై
వనజోదరుఁ డెయ్యెడ లేఁ
డని కొనియాడుచు నిజేచ్ఛ నరిగెఁ బిదపనన్. 181

తే. మేలములతోఁ జతుష్షష్టిమిథునములును
బద్ధచేలాంచలంబులై ప్రసవగంధ
పూజితస్వర్ణకుంభసంపూర్ణజాహ్న
వీపవిత్రోదకంబులు వేడ్కఁ దెచ్చి. 182

సీ. శుభతూర్యరవము భూనభములఁ బూరింప
విహితమంత్రములు ఋత్విజులు చెప్ప
మఖవాహమునకు హేమకటాహమునఁ బోసి
యమసూతి కభిషేక మాచరింపఁ
బూతాత్ముఁ డగుధర్మపుత్రుండు పరమసం
యమివరేణ్యులపదాబ్జములు గడిగి
కనకాసనము లిడి కాశేయగంధమా
ల్యవిభూషణముల నలంకరించి

తే. యుక్తదక్షిణ లర్పించి యూపబద్ధ
హాయమునఁ బొంచాలియును దాను నర్థిఁ బూజ
చేసి వలగొని వహ్నిరోచిర్ముఖమునఁ
జెంది గంధర్వలోకంబుఁ జేరు మనిన. 183

క. సాభిప్రాయత నది ప్రో
థాభినయమునఁ జూప నకులుఁ డశ్వహృదయత
త్త్వాభిజ్ఞుఁ డగుట ధర్మత
నూభవునకు విన్నవించెను విచిత్రముగన్. 184

తే. క్రతువులకు నెల్ల హరి కర్మకరుఁడు గామి
స్వర్గఫలమాత్ర మిపుడు సాక్షాత్కరించి
శౌరి యున్నాఁడు మాముకాస్యమున ననుచు
సభికులకుఁ జెప్పె ననఁ గృష్ణసహితబుషులు. 185

మ. క్రతుగంధర్వము మంత్రపన్నముల సంస్కారంబు గావించి
దివ్యతపోగణ్యుఁడు ధౌమ్యుఁ డాహాయము సవ్యశ్రోత్ర
కోణంబు పీడితముం జేయఁ బయఃకణప్రకర ముద్గీనంబుగాఁ
జూచి విస్మితులై పాండవముఖ్య నధ్వరసభాసీనుల్ ప్రశం
సింపఁగన్. 186

క. మారుతి పురోధయనుమతి
దోరసిచే హాయముశిరముఁ దునిమిన నది య
ద్ధారణిఁ బడక దివికిఁ దే
జోరూపముతోడ నెగసి సూర్యునిఁ గలసెన్. 187

క. మురహారుఁ డత్తురగకళే
బరము విశేసనంబు సేయఁ బటుతర మగు నా

హరితేజము హరిఁ గలసెను
గర మరుదుగఁ బలలరాశి కప్పుర మయ్యెన్. 188

క. మును లయ్యపఘనసారము
ఘనసారం బైనఁ జిత్రకర మిది కుంతీ
తనయాగ్రజి నీభాగ్యం
బున కెయ్యది మేర యనుచుఁ బొగడుచు నుండన్. 189

క. ఆహాయకర్వారము ప్రథ
మాహుతిగాఁ జేసి స్రువము నాచార్యుఁడు కా
తూహలమున నింద్రాయ
స్వాహా యనఁ జేయి సాఁచి శతమఖుఁ డందెన్. 190

సీ. అట్లు వేదవ్యాసుఁ డాహూతు లొసఁగఁ బ
ర్యాయంబున నిలింపు లందుకొనిరి
యాహోమమున సచరాచరత్రైలోక్య
మునఁ జాల సంతృప్తి పొందలె నపుడు
సురభి పురోడాశసోమపానముల నా
నందించె బుతిర్వ్గణంబు వరుస
యమతనూభవుఁడు పూర్ణాహూతి వేల్చి బాం
ధవులతో నవభృథస్నాన మాడ

తే. సోమయాజులఁ జూచి కృష్ణుండు నగుడుఁ
గదిసి యందంద బిగియారఁ గౌఁగిలించె
నాయరుంధతి యనసూయ లాదియగువ
ధూజనం బిచ్చె వివిధనీరాజనములు. 191

తే. మౌని బకదాల్భ్యనకు రత్నమయవృషంబు
దాన మిచ్చి పరాశరాత్మజున కఖిల

వసుధ యాచార్యదక్షిణ యొసఁగ నతఁడు
తిరుగ నమ్మినధన మిచ్చె దీనులకును. 192

చ. అరదము సింధురంబు ననుయాయిచతుష్కము భార మర్థము
న్నరిదశకంబు గోశతము నాలుగుమానలు ముత్తియంబులుక్
గురుకులమౌళి ఋత్విజులకుఁ బ్రతిహారుల కర్థి నిచ్చి యం
దఱకుఁ దదర్థముఁ ధనము లన్యసదస్యుల కిచ్చె దక్షిణల్.

తే. కోటిసొన్నాలు దశశతఘోటకములు
వారణశతంబు నొక్కొక్కవరుస తొడవు
లిచ్చె వేర్వేఱనృపతుల కిందు రెట్టి
యాదవుల కెల్ల నర్పించె నాదరమున. 194

క. అనిలసుతపార్థమాద్రీ
తనయులు మన్నించి బహువిధము లగుమణిమం
డనముల రుక్మిణి మొదలగు
వనితలఁ బూజించి రధికవాత్సల్యమునన్. 195

చ. అతులితభక్తిఁ గృష్ణుఁ గనకాసనసంగతుఁ జేసి రత్నసం
తతుల నలంకరించి యమనందనుఁ డర్మిలి ధారవోసెఁ ద
త్ప్రీతిఫలమ్మహత్తునికరంబున నప్పు డనల్పకల్పక,క్షితిరు
హాపుష్పవృష్టి గురిసెఁ మొరసెఁ దగ దివ్యదుందుభుల్. 196

చ. మఖపరిపూర్తిఁ గన్గొని సమస్తజనంబులు నుబ్బి వేనవేల్
ముఖముల ధర్మనందనుఁ బ్రమోదమునం గొనియాడి రప్పుడ
య్యఖిలనృపాలకోటికి మహర్షులకుం దనపాకచాతురీ,సుఖ
మెఱిఁగింప గంధవహసూనుఁడు విందని చెప్పె నేర్పునన్.

క. బిరు సింతగాక నడిమికి
మురియక ననుఁ బ్రాయి వడి చిమిడఁబాఱక యే

బెరికియును లేక మిక్కిలి
గరగర నగు నేఱుప్రాలకలమూన్నంబుల్. 198

చ. సరములరీతిఁ గ్రొన్నెలలజాతి బిసంబులభాతిఁ బద్మకే
సరములభంగిఁ దారకలసంగతిఁ దామ్రపులమూడ్కిఁ బుష్పమం
జరులవిధంబునఁ మణులచామ్పునఁ బెక్కులుగంధతైలపా
కరచితముల్ విచిత్రములు కమ్మనిసైఁ దపుఁబిండివంటలున్. 199

ఆ. పత్రపుష్ప మూలఫలశాటువులచే
బహువిధములశాకపాకములును
భిన్నరుచులు గానిపింప నిమేషమా
త్రంబులోన నాయితంబు నేసె. 200

క. పరిపరిధూపంబుల నవ
విరులతెరల రత్నదీపవితతుల నూత్నా
స్తరణములఁ బొలుచుతావులఁ
బరమఋషులు నృపులు వరుస బంతులు సాగన్. 201

తే. పసిఁడియొడ్డెనలను మించుపద్మరాగ
భాజనంబుల వడ్డించుబహుపదార్థ
వితతు లమరెను మేరుసంగతసహస్ర
రునిఁ బొదివినచిత్రమేఘములకరణి. 202

క. అత్తఱి షడ్రసయుతము
ల్చిత్తమలర భక్ష్యభోజ్యలేహ్యాదికముల్
మత్తచకోరాక్షు లిడం
గుత్తుకబంటిగ భుజింపఁ గొందఱుతపసుల్. 203

సీ. చింపివలఁకము లేమిచేనెడి దనఁ గావు
నెఱవైనకండమండెఁగలుగాని

తెగినజందెము లేల తెచ్చెద రనఁ గావు
వినుఁ డివి సన్న నేనియలుగాని
యాదుంబరము లనర్ఘ్యము లొల్ల మనఁ గావు
నమలిచూడుఁడు మోదకములుగాని
ఫేనపుంజను లేల పెట్టెద రనఁ గావు
నీపాదమాన ఫేనికలుగాని
తే. యంచు వాచంయములు వల్కి నబ్జముఖులు
నగుచు నొడఁబడఁజెప్ప నందఱు యథేష్ట
రుచుల భుజియించి వార్చి కర్పూరవీటి
కాసుగంధప్రసూనసౌఖ్యములఁ దనిసి. 204
క. అనిలజునిఁ బెక్కుభంగులఁ
గొనియాడుచు పవనవాటిఁ గొలు వున్న తఱిన్
జనుదెంచిరి తమలోపల
నెనయక కలహించుకొనుచు నిరువురువిప్రుల్. 205
శ. ఆవిప్రు లపుడు ధర్మజు
దీవించి వివాద మొకటి తీర్పఁ నగు ననఁ
మీవాదము దీర్చెదరు స
భావరు లీయరణిపులహబకదాల్భ్యు లనన్. 206
తే. వినుఁడు నే యజ్ఞశర్మ నీవిష్ణుశర్మ
చేత నొకవృత్తిఁ గొంటి నా క్షేత్ర మిపుడు
దున్న నం దొకనిక్షేప మున్నఁ దన్నుఁ
బిలిచి కైకొను మన్న నొప్పించుకొనఁడు. 207
క. నావిష్ణుశర్మ యిట్లను
నే వృత్తి క్రయంబునకును నిచ్చినపిదప

నావిత్తమె ధర్మ మెఱుఁగఁ
డీవెట్టి యటన్న వెన్నుఁ డిట్లనె నగుచున్. 208

క. తెగ దిప్పుడు మూన్నెల్లకుఁ
దగ వడుగఁగ రండు దీర్చెదను బొండు వృథా
జగడింపకుఁ డన వారలు
నగరికె నిక్షేప మొప్పనముచేసి చనన్. 209

మ. యమసూనుం డనుఁ గృష్ణుఁ జూచి బకదాల్భ్యవ్యాసకణ్వా
దిసం,యము లుండఁ దెగుఁదెంపు సేయ కిటు లేలా వారిఁ
బొమ్మంటి వన్న ముకుందుం డను నీసమక్షమున నానాసౌ
ఖ్యగోష్ఠిఁ వినో,దములఁ బ్రొద్దులు పుచ్చ నెక్కడివా
దం బంచు న ట్లంపితిన్. 210

క. అంతఁ గలియుగము చొర నీ
శాంత ముడిగి వారు మగుడ జగడింప ధనం
బంతయును బంచి యిచ్చెద
నంతియకాదు వినుఁ కలియుగాచరణంబుల్. 211

సీ. ఆమ్నాయపథవిహీనాచారములచేతఁ
బ్రబలు ననోన్యవైరములచేతఁ
ననాయవర్తను లైనరాజులచేత
సమకొన్న దుర్వ్యసనములచేత
ధర్మపత్నీనిరాదరకృత్యములచేతఁ
బ్రభవించు వేశ్యాభిరతులచేతఁ
బరధనపరదారహరణబుద్ధులచేత
నలమినఘోరమోహములచేత

తే. జాలికాదులచేత దూషకులచేతఁ
బ్రల్లదులచేత వంశనాపకులచేత
డాంబికులచేతఁ బచ్చిబండగులచేతఁ
గల్లరులచేత దర్పించుఁ గలియుగంబు. 212

క. సొరిది ననాచారంబుల్ఁ
మురు వగుచుం బ్రథమపాదమునఁ గలిమహిమం
బెరుఁగును వడ్డును గలిపిన
కరణిఁ వర్ణాశ్రమములు కత్తరి గలయున్. 213

క. ఆసమయంబున ధర్మజ
నే సోమకులంబుననను జనించి కుటిలులఁ
శాసించి ధరణి పాలన
చేసెదఁ దగ సాశ్వనారసింహుఁడ నగుచున్. 214

చ. ఆని వినిపించి శౌరి శమనాత్మజుఁ డర్మిలి నిచ్చువూజ గై
కొని సకుటుంబుఁడై నృపతికోటి భజింపఁగ ద్వారకాపురం
బున కనురక్తితో నరిగి పూర్వపదంబుల నిల్పె రాజులఁ
జననుతుఁ డాయుధిష్ఠిరుఁడు సర్వధరిత్రియు నేలె నున్నతిన్.

మ. అనువారంబు నజాతశత్రుహయమేధారంభముఁ యావనా
శ్వనృపాలాదిమహీశవర్తనములుఁ సద్భక్తిఁ బొటించి వి
న్నను రామాయణభారతశ్రవణకన్యాగోసహస్రప్రమా
ధనదానాధికపుణ్యముల్ దొరకు మర్త్యశ్రేణికశ్రాంతమున్.

క. ప్రేమమున శ్రోత వక్తకుఁ
జామీకరహయము ధవళచామరములు నా
నామణివిభూషణంబులు
గ్రామముఁ గృపనేయవలయు గ్రంథసమాప్తిన్. 217

క. అని జైమిని వినిపించిన
జనమేజయజనవిభుండు సంతసమున న
మ్మునివరుని గారవించుచు
వినియెం దరువాతికథలు వేడుక ననుచున్. 218

సీ. నీకును మల్లమాంబాకుమారునకు సో
మకులాంబునిధివూర్ణిమావిధునకు
భరతకీర్తికిఁ దులాపురుషాదిదానాంబు
జంబాలితాస్థానసౌధునకును
బరరాజభీకరధరణీవరావాసున
కాత్రేయగోత్రపవిత్రునకును
గుండయనరసింహమండలేశ్వరునకు
నభ్యుదయపరంపరాభివృద్ధి
తే. కరముగా భారతీతీర్థగురుకృపాస
మృద్ధసారస్వతుఁడు సత్కవీంద్రసఖుఁడు
కుకవిమల్లకపోల్లసత్కలిశహా స్త
పల్లవుఁడు చెప్పెఁ బినవీరభద్రసుకవి. 219

శా. గౌళీమానసరాజహంసకుకురీకందర్ప చోళీకపా
లాలంకారశకీకగార్వితవిలాసాకల్ప లాటీకళా
కేళీకౌతుకమాళవీమధురసంగీతాదరస్వాంత నే
పాళీకుంకుమపంకలిప్తకుచకుంభన్య స్తహాస్తాంబుజా. 220

పాదభ్రమకము.—

క. వీరవరకైరవరవీ
సారసభరసౌధయూథసౌరభసరసా

వారణరథ్యరణరవా
తారభవనతానమావతానవభరతా. 221

మత్తకోకిల.—

శర్వరీశకులావతంసయశఃప్రతాపవిభూషణా
గర్వితాహితరాయమీసరగండభీకవిక్రమా
పూర్వవిశ్వవసుంధరాభృదపూర్వదిక్తటహార కా
నిర్విశేషవిషానుబంధురనిత్యసత్యగుణోదయా. 222

గద్యము.—

ఇది భారతీతీర్థ శ్రీచరణకరుణాపాత్ర గాదయామాత్యపుత్ర
వినయవిద్యాసముద్ర పినవీరభద్రప్రణీతం బైన్నజైమినిభార
తంబునం దశ్వమేధపర్వంబున సర్వంబును అష్టమాశ్వాసము.

—

చెన్నపురి: 'శ్రీరామా' ప్రెస్సున ముద్రితము—1957

పద్యకావ్యములు

		ప్రతి 1-కి రూ.	అ.
అచ్చతెనుగురామాయణము	...	2	8
అధ్యాత్మరామాయణము	...	2	0
అనంతునిచ్ఛందము (ఛందోదర్పణము)	...	2	0
అనిరుద్ధచరిత్రము, అబ్బయామాత్యునిది	...	1	0
అనుభవసారము, పాలకుఱికి సోమనాథప్రణీతము		1	0
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	8
ఆముక్తమాల్యద (విష్ణుచిత్తీయము) సటీక	...	8	8
అన్యాపదకోలాహలము, ద్విపద, లఘుటీక	...	0	12
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము, 2 సంపుములు		15	0

ఆంధ్రమహాభారతము :—

ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు	...	1	8
,, టీక (పాతది)	...	8	0
ఆదిపంచకము	...	11	4
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...	7	8
శాంతిసప్తకము	...	7	8
ఆది సభాపర్వములు గలసంపుటము	...	4	0
ఆరణ్యపర్వము	...	4	0
విరాటోద్యోగపర్వములు	...	4	0
భీష్మద్రోణపర్వములు	...	4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...	4	0
శాంతిపర్వము	...	4	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు...		4	0

		ప్రతి	1	కి	రూ.	అ.
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...				0	4
ఆనందరంగరాట్ఛందము	...				2	8
ఆంధ్రనామసంగ్రహము, మూలము	...				0	4
,, టీకతో	...				0	10
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబ నిఘంటువు (నిఘంటుత్రయము) కాలిఁకో	...				2	0
ఆంధ్రభాషాభూషణము, విమర్శతో	...				0	6
ఆంధ్రశ్రీమద్రామాయణము, శ్రీజనమంచి శేషాద్రి శర్మగారిది, 3 సంపుటములు	...				15	0
డిటో 7 ,,	...				18	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...				1	4
ఉత్తరరామాయణము, చక్కనికూర్పు	...				6	0
కవికంఠోక్తి	...				0	4
కవిజనాశ్రయము	...				1	0
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవి	...				1	4
కవిరాజమనోరంజనము	...				1	4
కవిజనరంజనము	...				0	12
కృష్ణదండకము	...				0	2
కవిగజాంకుశము	...				0	4
కృష్ణరాయవిజయము	...				0	12
కాశీఖండము, శ్రీనాథునిది	...				3	8
క్రీడాభిరామము, శ్రీవల్లభరాయప్రణీతము	...				1	8
కుచేలోపాఖ్యానము, సటీక (భాగవతము)	...				0	8
కుమారసంభవము, నన్నెచోడకృతము	...				5	0

	ప్రతి	రూ.	అ.
గజేంద్రమోక్షము, సటీక	...	0	10
గద్యపద్యసంగ్రహము, విద్వాన్ జి. వే. సుబ్రహ్మణ్య శర్మగారిది	...	0	12
గయోపాఖ్యానము, రామనామాత్యకవి	...	0	12
గయోపాఖ్యానము, ద్విపద (కృష్ణార్జునసంవాదము) గోపమంత్రిది	...	0	8
గణికాగుణప్రవర్తనతారావళి	...	0	4
గీతమంజరి, శ్రీచిలకమర్తి లక్ష్మీనరసింహము	...	0	4
చిత్రభారతము, చరిగొండ ధర్మనగారిది	...	1	8
చెన్నపురీవిలాసము	...	0	8
చెన్నబసవపురాణము	...	2	8
ఛందోదర్పణము (అనంతుని ఛందస్సు)	...	2	0
తెనుఁగుసమస్యలు	...	0	3
దసరాపద్యములు	...	0	3
దేశింగురాజుకథ (జంగంకథ)	...	0	8
ధనాభిరామము	...	0	12
ధర్మఖండము స్కాందపురాణాంతర్గతము, 1,2 భాగములు	...	5	0
ధ్రువోపాఖ్యానము, సటీక	...	0	12
నలోపాఖ్యానము, సటీక	...	0	12
నిర్వచనోత్తర రామాయణము	...	2	8

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి-1

		ప్రతి	రూ.	అ.
మాఘము, సవ్యాఖ్యానము, 6 సర్గలు	...		2	8
,, 9 సర్గలు, సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితము	...		5	0
రఘువంశము, 10 సర్గలు, సవ్యాఖ్యానము	...		2	0
రఘువంశము, 6 సర్గలు ప్రతిపదటీకాతాత్పర్యము శబ్దసమాస వ్యాఖ్యానసహితము	...		8	0
రూపావతీ, సంస్కృతపద్యాత్మకచిన్నకథ	...		0	4
విలాపకరంగిణీ	...		0	4
వసంతతిలకభాణము, చక్కనితూరుపు	...		0	6
విక్రమార్కచరిత్రము, సటీక	...		2	0
శివకంఠమాలిక, సటీక	...		0	4
సీతాపరిణయశ్లోకవ్యాఖ్య (సంస్కృతము)	...		0	4
సూర్యశతకము, ఆంధ్రపద్యలఘుటీకాసహితము	...		0	8
హంససందేశము, సవ్యాఖ్యానము	...		0	6
హితోపదేశము (సంస్కృతము)	...		1	8

నాటకములు

ఉత్తరరామచరిత్రము, సవ్యాఖ్యానము	...		2	8
ప్రహసనము, కాళిదాసకృతము	...		0	6
ముద్రారాక్షసకథాసారము, రవికర్తన సూగివిరచితము	...		0	4
వేణీసంహారము, సవ్యాఖ్యానము	...		2	8
శాకుంతలనాటకము, సవ్యాఖ్యానము	...		4	0

చంపువులు

భారతచంపు, సవ్యాఖ్యానము	...		4	0
రామాయణచంపు, సవ్యాఖ్యానము	...		3	8
భాగవతచంపు, సవ్యాఖ్యానము	...		అమ్మ	
విశ్వగుణాదర్శచంపు	...		2	8

నిఘంటువులు

వావిళ్ల నిఘంటువు	(అ కో వఱకు)	I సంపుటము	...	10	0
డిటో	(క-ఘ వఱకు)	II	...	12	0
డిటో	(ట-వ)	III	...	10	0
డిటో	(శ-ఱ)	IV	...	అచ్చుపడుచున్నది	
శ్రీవేంకటేశాంధ్రము, పద్యకావ్యము			...	0	37
బాలచంద్రోదయము, అలఘుకొమ్మది			...	1	0
షడ్భాషామంజరి, (ఆరుభాషల ఒకేమ్యాలరి)			...	2	0
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బారాయశర్మక సంధ నిఘంటువు				10	0
Sankaranarayana's English-Telugu Dictionary, శ్రీశంకరనారాయణగారి నిఘంటువు, (ఇంగ్లీషు పదములకు తెలుగు అర్థములు కలది) ...				15	0
Sankaranarayana's Telugu-English Dictionary, ,, (తెలుగు పదములకు ఇంగ్లీషు అర్థములు కలది) ..				12	0
English-Telugu Pocket Dictionary ఇంగ్లీషు - తెలుగు పాకెట్టుడిక్షనరి			...	5	0
Translation Guide [English to Telugu & vice versa] useful for Revenue officials				అచ్చు	
సంస్కృతాంధ్రనిఘంటువు (సంస్కృతపదములకు తెలుగు అర్థములు కలది)				5	0
డిటో ద్రావిడ అర్థములతో			...	4	0
త్రికాండశేషము, సటీక			...	1	75
విశ్వకోశము, (విశ్వనిఘంటువు) సటీక			...	అచ్చు	
మేదినీకోశము ,,			...	4	0

☞ ఇవిగాక అనేక సంస్కృతాంధ్రగ్రంథములు, సాగరిలిపి గ్రంథములు, వచనగ్రంథములు, ఇంగ్లీషుగ్రంథములు మావద్ది దొరకును.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372, మద్రాసు. 1.